9-12Pg1exHMNWJQE.qxd:9-12Pg1exHMNWJQE.qxd 1/1/02 6:55 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45 years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 308 పేజీలు: 16 వెల: 6.50


# విధ్వంసం నుండి అభివృద్ధిలోకి

**వ్యవస్థలను మళ్లీ దారిలోకి తెస్తున్నాం**

**కేంద్ర జిడిపి కంటే రాష్ట్రంలో వృద్ధిరేటు అధికం**

**పరిశ్రమల రంగంలో 12.20%, సేవల రంగంలో 11.30% వృద్ధి**

**సుపరిపాలన, సూపర్ సిక్స్‌తో సంక్షేమం: సిఎం చంద్రబాబు**



**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** విధ్వంసమైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. టిడిపి అనేక విజయాలను చవిచూసినప్పటికి 2024 విజయం నమ్మకం, విశ్వాసంమీద వచ్చిందనితెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జిఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నా మని తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ నిర్వా కంతో ఐదేళ్లపాటు అభివృద్ధి ఆగిపోయిందని, ఆదాయం తగ్గిపోయిందని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. సోమవారం సచివాల యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పలు అంశాలను ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. అదేవిధంగా కక్షపూరిత రాజకీయాలతో గత పాలకులు ప్రజాధనాన్ని నష్టం చేశారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

2024-19 మధ్య 13.5 శాతంగా ఉన్న వృద్ధిరేటు 2019-24 మధ్య కాలంలో 10.32 శాతానికి పడిపోయిందని తెలిపారు. గత ప్రభుత్వం వారస త్వంగా ఇచ్చి వెళ్లిన 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించడానికే ఎక్కువ సమయం పడుతోందన్నారు. జనవరి 1 నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేయాలని లక్ష్యంతోపనిచేస్తున్నామని తెలిపారు. ప్రతీ త్రైమాసికం, ఆర్థిక సంవత్సరంలో సాధిస్తున్న రాష్ట్రస్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకుని అభివృద్ధి చేస్తామని సిఎం చంద్రబాబు స్పష్టంచేశారు. ఆస్తులను, భవిష్యత్ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారన్న ఆయన, మూలధన వ్యయం చేయకపోవటంతో గతంలో ఎక్కడా ప్రాజెక్టులు ముందుకు వెళ్లలేదని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాకే వాటిని ముందుకు తీసుకు వెళ్లగలిగామన్నారు. స్వల్ప,మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూల ధన వ్యయాన్ని గణనీయంగా పెంచి ప్రాజెక్టులు చేపట్టామని చంద్రబాబు తెలిపారు.

**తొలి, రెండో త్రైమాసికం ఫలితాలు విడుదల**

అలాగే 2025-26 తొలి అర్ధ సంవత్సరం (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్), 2వ త్రైమాసికం (జూలై నుంచి సెప్టెంబర్) ఫలితాలను సిఎం చంద్రబాబు విడుదల చేశారు. రెండోత్రైమాసికం ప్రస్తుత ధరల్లో రాష్ట్ర జిఎస్డీపీ మొత్తంగా 11.28 శాతం

>>2



## వందేమాతరం.. భారత్ వికాస మంత్రం

- స్వాతంత్ర్య ఉద్యమానికి ఆ గీతమే ప్రేరణ
- నేటి తరానికి అదే నిరంతర స్ఫూర్తి
- లోక్‌సభ ప్రత్యేక చర్చలో ప్రధాని మోడీ
- జాతీయగీతాన్ని నెహ్రూ ముక్కలు చేశారని విమర్శ
- ఎమర్జెన్సీని చీకటి అధ్యాయమన్న ప్రధాని
- కాంగ్రెస్ సభ్యుల తీవ్ర అభ్యంతరం
- ఆందోళనల మధ్యే కొనసాగిన ప్రధాని ప్రసంగం

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** వందేమాతర మంత్రం స్వాతంత్ర్య సమరోత్సాహ సమయంలో యావత్ దేశ ప్రజలకు శక్తిని, ప్రేరణను ఇచ్చింది. వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛ కోసం జపించిన మంత్రం కాదని, భరత మాతను వలసవాద అవశేషాల నుంచి విముక్తి చేయడానికి రూపొందించిన పవిత్ర యుద్ధ నినాదమని ప్రధాని మోడీ అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలపై లోక్‌సభలో ప్రధాని మోడీ ప్రత్యేక చర్చ ప్రారంభించిన ఆయన, యేడాది పొడవునా వందేమాతరం వేడుకలు జరుపుకొంటున్నట్లు వివరించారు. ఇవాళ్టి చర్చలు భవిష్యత్తు తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయన్న ప్రధాని, స్వాతంత్ర్య ఉద్యమానికి శక్తి, ప్రేరణనను ఇచ్చిన వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో మనం భాగం కావడం గర్వకారణమన్నారు. వందేమాతరం.. ఆజాద్ భారత్‌కు విజన్‌గా మారిందని వెల్లడించారు.

>>2

# సంక్రాంతినుంచి అన్ని సేవలు ఆన్‌లైన్

## డ్రోన్ సేవలు మరింత విస్తృత పరచాలి: ఆర్టీజిఎస్ సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** వచ్చే సంక్రాంతి నుంచి రాష్ట్రంలో పౌరులకు అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ఆయా శాఖలన్నీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీజీఎస్‌పై సిఎం సోమవారం సమీక్ష నిర్వహించారు. సంక్రాంతి నుంచి ప్రజలకు అన్ని సేవలు ఆన్ లైన్‌లోనే అందజేయాలన్నారు. ఆన్‌లైన్‌లో సేవలు అందించడం ద్వారా ప్రజలకు సేవలు పారదర్శకంగా అందడంతో పాటు వారిలో ప్రభుత్వ పని తీరు పట్ల సంతృప్త స్థాయి పెరుగుతుందన్నారు.

ఇప్పటికీ కొన్ని శాఖలు భౌతికంగానే సేవలందిస్తున్నాయని అలాంటి శాఖలు వెంటనే తమ పంథా మార్చుకుని ప్రజలకు ఆన్‌లైన్‌లో సేవలందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలకు కావాల్సిన ప్రభుత్వ సేవలన్నీ, ప్రభుత్వ కార్యాలయాలకు తిరగనవసరం లేకుండా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందజేస్తున్నామని, దీనిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రిజిస్ట్రేషన్ల అనంతరం డాక్యుమెంట్లు కొరియర్ ద్వారా నేరుగా సంబంధిత వ్యక్తుల ఇళ్లకే పంపే ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్టీసీ సేవలు మరింత మెరుగయ్యేలా చూడాలన్నారు. బస్టాండు ప్రాంగణం, పరిసరాలు, టాయ్‌లెట్ల వద్ద పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు ఉండాలని సీఎం అన్నారు. డ్రోన్ సేవలు మరింత విస్తృత పరిచాలని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

భవిష్యత్తులో డ్రోన్ల ఉపయోగం గణనీయంగా పెరుగుతుందన్నారు. పురుగు మందుల వినియోగం తగ్గించేందుకు డ్రోన్లను ఎలా వాడుకోవచ్చోననే అంశంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్యం నిర్వహణ ద్వారా వ్యాధుల వ్యాప్తి లేకుండా చేయవచ్చని తెలిపారు. కొన్ని జిల్లాల్లో కొంతమంది అధికారులు మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని... అలాగే కొందరు అవలంభించే మంచి పద్ధతులను గుర్తించి మిగిలిన జిల్లాల్లో కూడా అమలయ్యేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**పి4 జీరో పావర్టీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష..**

పి4జీరో పావర్టీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష అధికారులతో సమీక్షను నిర్వహించారు.పి4 అమల్లో బంగారు కుటుంబాలకు అవసరమైన సాయంపై నిర్వహించిన సర్వేపై అధికారులతో సిఎం సమీక్షలో పలు అంశాలపై మార్గదర్శకాలు చేసారు. మార్గదర్శకులు ఈ కార్యక్రమంలో మనింతగా ముందుకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పీ4 సర్వేలో వైద్యసాయం, ఉద్యోగం, చిరు వ్యాపారాల విస్తరణ, వ్యవసాయం, నూతన ఆవిష్కరణలు, ఉన్నత విద్య, నైపుణ్యాల పెంపుపై సాయం

>>2

# నిరుపయోగ స్థలాలు ఇక వాడకం

## వాటినుంచి ఆదాయం పొందేలా ప్రణాళికలు: ప్రభుత్వం

**విజయవాడ, డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.ఈ నిర్ణయాన్ని అనుసరించి రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న పట్టణ. నగరపాలక సంస్థలకు చెందిన విలువైన భూములు, స్థలాలు వినియోగంలోకి రానున్నాయి. వీటి ద్వారా ఆదాయం పొందేలా పట్టణ .నగర అభివృద్ధిశాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి)లో వీటిని నివాస, వాణిజ్య అవసరాలకు కేటాయించనున్నారు.

రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలు, 17 పట్టణ అభివృద్ధి సంస్థలకు వేల ఎకరాల్లో భూములు, భవనాలు ఉన్నాయి. ఇవి ఆక్రమణలకు గురవుతున్నాయి. భవనాలు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. వీటిని గుర్తించి పిపిపి విధానంలోనే కేటాయించనున్నారు. ఇప్పటికే ఆరు పట్టణాభివృద్ధి సంస్థల్లో 685.81 ఎకరాల భూములను అధికారులు గుర్తించారు. వీటిలో వివిధ వ్యాపారాల నిర్వహణ జరిగే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు. ఇందుకుగానూ ఆసక్తి గల సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానిస్తున్నారు. దీనికి సంబంధించి నెలాఖరుకు మరో 10 పట్టణాభివృద్ధి సంస్థల్లో భూములు సిద్ధం చేయనున్నారు.

**ఖాళీ స్థలాల గుర్తింపు:**

పట్టణ స్థానిక సంస్థలు ప్రభుత్వంపై ఆధారపడకుండా ఉన్న వనరుల సద్వినియోగం చేసుకోవాలి. తద్వారా ఆదాయం సాధించాలి. దీనికి సంబంధించి సిఎం చంద్రబాబు ఆదేశాలు జారీచేశారు. పురపాలక, పట్టణాభి

>>2

మీ పాత బ్యాంక్ అకౌంట్స్‌లో ఉన్న డబ్బుని మర్చిపోయారా?



మీ సొమ్ముని తిరిగి పొందడానికి ఆర్‌బిఐ మీకు సహాయపడుతుంది.

మీ బ్యాంకులో ఉన్న (2 సంవత్సరాలకు పైగా మరియు 10 సంవత్సరాల వరకు నిష్క్రియంగా ఉన్న) ఉపయోగంలో లేని ఖాతాలలోని డబ్బు / క్లెయిమ్ చేయని డిపాజిట్లు (10 సంవత్సరాలకు పైగా) ఆర్‌బిఐ యొక్క డిఇఎ ఫండ్‌కి బదిలీ చేయబడుతుంది. మీరు లేదా మీ చట్టపరమైన వారసులు ఎప్పుడైనా దాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు.

మీ డబ్బును క్లెయిమ్ చేసుకోవడానికి 3 సులభమైన విధానాలు

1. మీ రెగ్యులర్ బ్రాంచ్ కాకపోయినా, ఏదైనా మీ బ్యాంక్ బ్రాంచ్‌ని సంప్రదించండి.
2. కెవైసి పత్రాలతో (ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు ఐడి లేదా డ్రైవింగ్ లైసెన్స్) ఫారమ్‌ను సమర్పించండి.
3. ధృవీకరణ తర్వాత మీ డబ్బును వడ్డీతో సహా స్వీకరించండి.

మీ క్లెయిమ్ చేయని డిపాజిట్లను కనుగొనడానికి

మీ బ్యాంక్ వెబ్‌సైట్‌లో వెతకండి లేదా ప్రస్తుతం 30 బ్యాంకులను కలిగి ఉన్న ఆర్‌బిఐ యొక్క UDGAM పోర్టల్ (https://udgam.rbi.org.in) లో చూడండి.

అక్టోబర్ నుండి డిసెంబర్ 2025 వరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహించబడుతున్న అన్‌క్లెయిమ్డ్ ఆస్తులపై ప్రత్యేక శిబిరాలను సందర్శించండి.




మరిన్ని వివరాల కోసం, https://rbikehtahai.rbi.org.inని సందర్శించండి
అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకు వ్రాయండి.
క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి
అధికారిక వాట్సాప్ నం. 9999041935

ప్రజా హితార్థం జారీ చేయబడింది
भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

## ఇండిగోదే తప్పు : సిఎం చంద్రబాబు నాయుడు

2లో

## గూడ్స్ రవాణా బంద్! నేటి నుంచి లారీ యజమానుల ఆందోళన

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లారీ యజమానుల సంఘం ఆందోళన బాట పట్టింది. వాహనాల టెస్టింగ్, ఫిట్‌నెస్ ఫీజులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి నిరసనగా.. డిసెంబరు 9 నుంచి షిప్ యార్డులు, రైల్వే షెడ్లలో గూడ్స్ రవాణా నిలిపివేస్తామని ఎపి లారీఓనర్ల సంఘం హెచ్చరించింది. 13 ఏళ్లు దాటిన వాహనాల టెస్టింగ్, ఫిట్‌నెస్ ఫీజులను కేంద్రం ఇటీవల పెంచింది. ఆ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే ఈ ఫీజులను తగ్గించాలని లారీ యజమానులు కోరుతున్నారు. కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ వెంటనే నిలుపుదల చేయాలని కోరుతున్నారు. నోటిఫికేషన్ నిలుపుదల చేయకపోతే మంగళవారం అర్ధరాత్రినుంచి షిప్ యార్డులు, రైల్వేషెడ్లలో గూడ్స్ రవాణా నిలిపివేస్తామని హెచ్చరించారు. మరోవైపు వాహనాల టెస్టింగ్, ఫిట్‌నెస్ ఫీజులపై కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్ నిలిపి

>>2

## నకిలీ మద్యం కేసు నలుగురు నిందితులు అబ్కారీ కస్టడీకి

**విజయవాడ, డిసెంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో నలుగురు నిందితులను కస్టడీకి అప్పగిస్తూ విజయవాడ కోర్టుఆదేశాలు జారీ చేసింది. అబ్కారీ అధికారులు నిందితులను పదిరోజులు తమ కస్టడీకి పంపాలని కోర్టును అభ్యర్థించగా.. న్యాయస్థానం అంగీకరించింది. కోర్టు ఆదేశాల మేరకు నిందితులు.. కట్టా రాజు, సయ్యద్ హాజీ, అంథా దాస్, మిథున్ దాస్‌లను ఈ నెల 11

>>2



సోమవారం ఆలయ దోపిడీ వివరాలను మీడియాకు వివరిస్తున్న డీఎస్పీ శివనారాయణ స్వామి

# ఇఒ చోరీ ఘటనపై సిఎం సీరియస్

## సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు

## మురళీకృష్ణను అరెస్టు చేసిన పోలీసులు

**కదిరి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** కదిరి రూరల్ పరిధిలోని గంగమ్మ గుడిలో విలువైన వస్తువులను ఇఒనే చోరీ చేసిన ఘటనపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఇఒ మురళీకృష్ణను సస్పెన్షన్ చేస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయంలోని వెండి ఆభరణాలు, విలువైన చీరలతో సహా ఇతరాత్ర విలువైన వస్తువులను అదే దేవాలయంలో ఎగ్జిక్యూటివ్ అధికారిగా విధులు నిర్వహించే మురళీకృష్ణ, కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో తీసుకెళ్తూ రెడ్ హ్యాండెడ్‌గా గ్రామస్తులకు దొరికిపోయాడు. ఆలయ ఇఒ ఇలాంటిఘటనకు పాల్పడటంపై సిఎం చంద్రబాబునాయుడు

>>2

## జనవరి 19న దావోస్‌కు సిఎం చంద్రబాబు

2లో

**ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూలు ఖరారు**



సోమవారం న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇండిగో ప్రయాణికుల లగేజి బ్యాగ్‌లు

# ఇండిగోదే తప్పు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నిబంధనలు పాటించకపోవడం వల్ల విమానాల రద్దు, ప్రయాణికుల ఇబ్బందులు ఏర్పడ్డాయని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అన్నారు. ఇది ఎయిర్‌లైన్ మేనేజ్‌మెంట్ లోపమని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఎపి సెక్రటేరియట్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఇండిగో ఎయిర్‌లైన్స్ సంక్షోభంపై స్పందించారు. డిజిసిఎ వ్యవధి ఇచ్చినా ప్రమాణాలను ఇండిగో పాటించలేదు. దీంతో విమానాలు రద్దు అయ్యాయి, ఇబ్బందులు వచ్చాయి. క్షమాపణలు చెప్పినా ప్రయాణికులకు అసౌకర్యం కలిగిందని అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. నా హెలికాప్టర్ కూడా నిబంధనల మేరకు కొన్ని గంటలే ప్రయాణం చేస్తుందని గుర్తు చేశారు. తాము ఈ వ్యవహారాన్ని పర్యవేక్షి ంచడం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. జాతీయ మీడియాతో మాట్లాడిన ఓ టిడిపి నేత.. నారా లోకేష్ కూడా మానిటర్ చేస్తున్నారని చెప్పడం వివాదాస్పదమయింది. ఈ అంశంపై చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. తాము మానిటర్ చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంక్షోభాన్ని త్వరలోనే పరిష్కరిస్తుందన్నారు.



ఇఒ నుంచి స్వాధీనం చేసుకున్న వెండి, బంగారు, చీరెలు

# రూ.827 కోట్లు రిఫండ్

## ఖచ్చితమైన కారణాలు ఇప్పుడే చెప్పలేం: ఇండిగో

## అంతర్గత సమస్యలతోనే సంక్షోభం: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ఇండిగో విమానాల టికెట్ల రీఫండ్‌కు సంబంధించి కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ కీలక వివరాలు వెల్లడించింది. సంక్షోభం కారణంగా రద్దైన, ఆలస్యమైన విమానాల టికెట్ల రిఫండ్‌కు సంబంధించి ఇప్పటి వరకూ రూ.827 కోట్లను ఇండిగో చెల్లించినట్లు ప్రకటించింది. రెండు వారాల్లోనే ఈ మొత్తం రిఫండ్ చేసినట్లు తెలిపింది. నవంబర్ 21 నుంచి డిసెంబర్ 7 మధ్య రెండువారాల్లో మొత్తం 9,55, 591 టికెట్ల రద్దకు సంబంధించి రూ.827 కోట్లను తిరిగి చెల్లించినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 7 మధ్య ఆరు లక్షల టిక్కెట్ల రద్దుకు సంబంధించి రూ.569 కోట్లను తిరిగి రీఫండ్ చేసినట్లు తెలిపాయి. 9,000 బ్యాగుల్లో ప్రభావిత ప్రయాణికులకు ఇప్పటి వరకూ 4,500 సామగ్రిని ఇండిగో తిరిగి ఇచ్చినట్లు పేర్కొన్నాయి. రాబోయే 36 గంటల్లో బ్యాలెన్స్ బ్యాగులను డెలివరీ చేయడమే లక్ష్యంగా ఉన్నట్లు ఎయిర్‌లైన్స్ వర్గాలు వెల్లడించాయి.

**మరికొంత గడువు కావాలి....**

విమానసర్వీసుల అంతరాయంపూ వివరణ ఇవ్వాలని డిజిసిఎ జారీచేసిన షోకాజ్‌నోటీసులకు ఇండిగో స్పందించింది. తాముచేసిన పొరపాటుకు క్షమాపణలుచెపుతున్నామని వివరించింది. ఖచ్చితమైన కారణాలు గుర్తిం చేందుకు మరికొంత సమయం కావాలనికోరింది. కొన్ని ప్రాథమిక కారణా లను అదిస్తున్నట్లు డిజిసిఎకువివరించింది. సిఇఒ, సిఒఒ సంతకాలతో కూడిన వివరణ సోమవారం డిజిసిఎకు అందించింది. పరిస్థితి సంక్లిష్టత, కార్యకలాపాలను విస్తరించిన దృష్ట్యా కచ్చితమైన కారణాలను స్పష్టంగా చెప్పలేమని తెలిపింద.ఇ మూల కారణాలు విశ్లేషించేందుకు తమకు మరింత గడువుకావాలని కోరింది. మాన్యువల్‌లో షోకాజ్ నోటీసుకు 15 రోజుల గడువు ఉందని గుర్తుచేసింది. ఆర్‌సిఎ పూర్తి అయిన వెంటనే వివరాలు అందచేస్తామని ఇండిగో తెలిపింది.

**అంతర్గత సమస్యలతోనే ఇండిగో సంక్షోభం**

అంతర్గత సమస్యలతోనే ఈ ఇండిగో సంక్షోభం తలెత్తినట్లు కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు. పార్లమెంట్ శీతా కాలసమావేశాల సందర్భంగా రాజ్యసభలో ఎంపీ ప్రమోద్ తివారీ లేవనెత్తిన ప్రశ్నకు రామ్మోహన్ నాయుడు సమాధానమిచ్చారు. ఇండిగో సంక్షోభాన్ని తేలిగ్గా తీసుకోవడంలేదు. దీనిపై ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాం. పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకున్నాం. సమస్య పరిష్కారానికి వెంటనే అప్రమత్తం చేశాం. ఇండిగో సంక్షోభానికి దాని సిబ్బంది రోస్టరింగ్, అంతర్గత ప్రణాళిక వ్యవస్థలోని సమస్యలే కారణం. ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నియమాలతో ఎలాంటి సమస్యలూ లేవు. అందరితో చర్చించాకే ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను రూపొందించాం. నెలవరకూ సజావుగానే విమాన సర్వీసులు నడిచాయి.ఈనెల 1న జరిగిన సమావేశంలోనూ ఇండిగో ఎలాంటి సమస్యనూ లేవనెత్తలేదు. మూడవతేదీనుంచే సమస్య మొదలైంది. ఇండిగో విమానాలరద్దు, ఆలస్యం కారణంగా లక్షలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రయాణికులకు కలిగిన ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాం అని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత సంక్షోభం నేపథ్యంలో టికెట్ ధరలు పెంచకుండా పరిమితి విధించినట్లు ఆయన తెలిపారు.

# అన్ని సేవలు ఆన్‌లైన్

>> కోరిన బంగారు కుటుంబాలకు ఆ దిశలో మార్గదర్శకుల నుంచి సాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పేదరిక నిర్మూలన దిశలో మనం చేపట్టిన ఈ కార్యక్రమం ఇప్పటికే మంచి ఫలితాలను ఇస్తుందన్నారు.10లక్షలకు పైగా మార్గదర్శకులు ఈ కార్యక్రమంలోకి రావాలనే లక్ష్యదిశను అధిగమించడంతో పాటు ఇప్పటికే ఉన్న బంగారు కుటుంబాలతో పాటు రెట్టింపు సంఖ్యలో కుటుంబాల అవసరతల తీరాలన్నారు.

# జనవరి 19న దావోస్‌కు సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. వచ్చే ఏడాది జనవరి 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దావోస్‌లో సిఎం చంద్రబాబు పర్యటించ నున్నారు. ఈ టూర్‌లో దావోస్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు సిఎం హాజరుకానున్నారు. చంద్రబాబుబృందంలో మంత్రులు నారా లోకేశ్, టిజి భరత్ ఉన్నారు. ఈ మేరకు సిఎం దావోస్ పర్యటన షెడ్యూల్‌ను ఖరారైనట్లు అధికారికంగా ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. దావోస్ పర్యటనలో పలువురు పారిశ్రామికవేత్తలను సిఎం చంద్రబాబు కలిసే అవకాశాలు ఉన్నాయి. ఎపిలో పెట్టుబడులపై పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు చర్చించే అవకాశముంది.

# అబ్కారీ కస్టడీకి

>> నుంచి 15 వరకు కస్టడీలోకి తీసుకోనున్నారు ఎక్సైజ్ అధికారులు. నకిలీ మద్యం తయారీ, పంపిణీకి సంబంధించి లోతైన సమాచారాన్ని రాబట్టే దిశగా అధికారులు దర్యాప్తు చేపట్టను న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఈ నకిలీ మద్యం కేసులో.. అన్నమయ్య జిల్లా సహా పలు ప్రాంతాల్లో నకిలీ మద్యం తయారీ కేంద్రాలు బయటపడటంతో ప్రభుత్వం దీనిపై విచారణకు సిట్‌ను ఏర్పాటుచేసింది. ఈకేసులో ఇప్పటికే పలు వురు నిందితులు అరెస్ట్ అయ్యారు. వారిలో జోగి రమేశ్, జోగిరాము సోదరులూఉన్నారు. తాజాగా.. మరో నలుగురు నిందితుల కస్టడీద్వారా ఈ కేసుపై మరింతలోతైన విచారణజరిగి కీలక అంశాలు బయటపడే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

# సిఎం సీరియస్

>> సీరియస్‌గా తీసుకున్నారు. ఘనటనకు పాల్పడిన ఇఒ మురళీకృష్ణను సస్పెండ్ చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఇఒను సస్పెన్షన్ చేస్తూ దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. దేవాదాయ శాఖ ఇనన్స్‌పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇఒపై కేసు నమోదు చేశారు.

**ఇఒ అరెస్టు రూ.6,23,600 విలువ చేసే వస్తువులు స్వాధీనం : డిఎస్పీ శివనారాయణస్వామి**

కదిరి రూరల్ పరిధిలోని ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయ ఇఒ మురళీకృష్ణను అరెస్టు చేసి అతని నుంచి రూ.6,23,600 విలువ చేసే వెండి, విలువైన చీరలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. సోమవారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను డిఎస్పీ వెల్లడించారు. ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా భక్తులు కానుకల రూపంలో ఇచ్చిన వెండి, బంగారు, చీరలను కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ఇఒ ఆటోలో తీసుకెళ్తుండగా గ్రామస్తులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ విషయంపై దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆలయ ఇఒను అదుపులోకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారించి ఆలయ ఇఒ చోరీకి పాల్పడినట్లు తమ విచారణలో వెల్లడైంద న్నారు. ఇఒపై కేసు నమోదు చేసి ఐదు కెజిల వెండి రెండు గ్రాముల బంగారం, 15 చీరలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఆలయ ఇఒ మురళీకృష్ణ గతంలోకూడా తాను విధులు నిర్వహించిన తాడి పత్రిలో ఇలాంటి అక్రమాలకు పాల్పడినట్లు తెలిసిందని, ప్రస్తుతం పాలపాటిదిన్నె ఆంజినేయస్వామి, ఎర్ర బదొడ్డి గంగమ్మ ఆలయంలో గతంలో హుండీ చోరీ జరిగిందని, ఇందులో కూడా అతని పాత్ర ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయన్నారు. ఆలయ ఇఒ అవినీతి ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని డిఎస్పీ తెలిపారు. సమావేశంలో రూరల్ సిఐ నిరంజన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# గూడ్స్ రవాణా బంద్!

వేసే అధికారం రాష్ట్రాలకు ఉందని.. లారీ ఓనర్ల సంఘం చెప్తోంది. 13 ఏళ్లు దాటిన పాత వాహనాలపై ఫీజులను భారీగా పెంచడం సరికాదని.. దీనివలన గూడ్స్ రవాణా చేసే వాహనాల యజమానులపై పెనుభారం పడుతుందని లారీ ఓనర్ల సంఘం వాదిస్తోంది. నోటిఫికేషన్ నిలిపివేసే అధికారం రాష్ట్రాలకు ఉన్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు.. దీనిపై నిర్ణయం తీసుకోవాలని లారీ ఓనర్ల సంఘం కోరింది. లేని పక్షంలో రాష్ట్రంలోని 10వేల గూడ్స్ లారీలు నిలిపివేస్తామని హెచ్చరించింది. తమపై భారం పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలని లారీ ఓనర్ల సంఘం కోరింది.

ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి. ఈశ్వరరావు ప్రకటించిన వివరాల ప్రకారం, ఈ నెల 9వ తేదీ అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైల్వే గూడ్స్ షెడ్లు, షిప్ యార్డుల నుంచి నడిచే సుమారు 10 వేలకు పైగా గూడ్స్ రవాణా వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేయనున్నారు. లారీలు రోడ్డెక్కకపోతే ఎగుమతులు, దిగుమతులు పూర్తిగా స్తంభించిపోయి వ్యాపార వర్గాలకు, సామాన్య ప్రజలకు ఇబ్బందులు తప్పేలా లేవు.బీఎస్2, బీఎస్3 వంటి పాత వాహనాలు ఉంటే, వాటి స్పేర్ పార్ట్స్ దొరక్క ఆటోమేటిక్‌గా మేమే ఆపేస్తుంటాం. ఇప్పుడు 15 ఏళ్ల క్రితం నాటి వాహనాలు కూడా రోడ్డు ప్రమాదాలకు గురై స్క్రాప్ కిందకు వెళ్లిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పాత వాహనాలపై అదనపు భారం వేయడం తగదు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని మార్చుకోవాలి. లేకపోతే 9వ తేదీ అర్ధరాత్రి నుంచి దాదాపు పది వేల వాహనాల కార్యకలాపాలు నిలిపివేస్తామని లారీ యాజమానుల సంఘం నాయకుడు ఈశ్వరరావు స్పష్టం చేసారు.

# నిరుపయోగ స్థలాలు ఇక వాడకం

>> వృద్ధిశాఖ కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ మేరకు పుర, నగరపాలక, పట్టణాభివృద్ధి సంస్థలకు చెందిన వినియోగంలోని ఖాళీ స్థలాలు, భూములను సంబంధిత అధికారులు గుర్తిస్తున్నారు. పట్టణ నగరపాలక సంస్థల స్థలాలు, భూములను వివిధ వ్యాపారాల నిర్వహణకు కేటాయించనున్నారు. ప్రత్యేకించి శివారు ప్రాంత భూముల్లో రెసిడెన్షియల్ లేఔట్ల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వనున్నారు. గోదాములు, లాజిస్టిక్ హబ్‌లు, పరిశ్రమలు, సోలార్ ప్లాంట్లు కూడా ఏర్పాటుచేసే అవకాశం ఉంది. నగరాలు, పట్టణాల మధ్యలోని విలువైన స్థలాల్లో పెట్రోలు బంకులు, దుకాణాలు, షాపింగ్ మాళ్లు, హోటళ్ల అభివృద్ధి చేసేందుకు భూము లను కేటాయించనున్నారు.ఆ విధంగా పట్టణ స్థానిక సంస్థలకు తగిన ఆదాయం రానుందని అధికారులు చెబుతున్నారు. తిరుపతి, అనంతపురం, కడప, కాకినాడలో గుర్తించిన స్థలాలకు మంచి డిమాండ్ ఉంది. వీటిలో వ్యాపారాల నిర్వహణకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. విశాఖ, విజయవాడ, కర్నూలు, నెల్లూరు, గుంటూరు తదితర నగరాల్లో రెండో విడతలో వివిధ ప్రాజెక్టుల ఏర్పాటుకు టెండర్లు సైతం పిలవనున్నారు.

# విధ్వంసం నుండి అభివృద్ధిలోకి

>> వృద్ధి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రూ. 4లక్షల 377 కోట్ల విలువైన జిఎస్డీపీ నమోదు అయ్యిందని వెల్లడించారు. ఇదే సమయానికి భారతదేశ జిడిపి 8.7 శాతంగా ఉందని గుర్తుచేశారు. ఈ త్రైమాసికంలో జిఎస్డీపీ గత యేడాదితో పోల్చుకుంటే 1.11 శాతం పెరిగిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగాల జివిఎ 10.70 శాతం, పరిశ్రమల రంగం 12.20 శాతం, సేవల రంగం 11.30 శాతం వృద్ధి నమోదైందని తెలిపారు. గత పాలకుల విధ్వంస పాలన వల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ.7 లక్షల కోట్ల జిఎస్డీపీ కోల్పోయామని ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ. 76,195 కోట్ల ఆదాయం కోల్పోయామన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలుగుతోందని ఆక్షేపించారు. రుణాల రీషెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బ్రాండ్ తగ్గి, వడ్డీ రేటు పెరిగటం వల్ల రెవెన్యూ జీఎస్డీపీలో రాష్ట్రం చాలా నష్టపోయిందని చంద్రబాబు తెలిపారు.

**ప్రజల చేతుల్లోకి పాలన :**

సుపరిపాలన ద్వారా ప్రజల వద్దకు వెళ్లామని, వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రజల చేతుల్లోకి పాలనను తీసుకెళ్లామని గుర్తుచేశారు. గత ప్రభుత్వం పిపిఎలు రద్దు చేయడం వల్ల ఎలాంటి విద్యుత్ వాడుకోకుండా రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చిందని ఆరోపించారు. 950 టిఎంసిల నీరు నేటికి రిజర్వా యర్లలో నిల్వఉందన్నారు. ఎస్ఐపిబిల ద్వారా రూ.8 లక్షల కోట్ల పెట్టుబడు లకు పైగా ఆమోదం తెలిపామన్నారు. అస్తవ్యస్తం చేసిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. గత పాలకులు విద్య శాఖలోనూ బిల్స్ పెండింగ్ పెట్టారని మండిపడ్డారు. పల్లెపండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 25 ఏళ్ల క్రితం రూపొందించిన పాలసీల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు ఆదాయం సాధిస్తోంది. విభజన తర్వాత వ్యవస్థీకృతంగా ఎపికి వచ్చిన ఇబ్బందులను సరి చేసే సమయంలో వైఎస్సార్సీ వచ్చి రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. తెలుగు రాష్ట్రాలు ఎప్పుడూ అభివృద్ధి సాధించాలని ఇవాళ కూడా ట్వీట్ చేశాను. ఎక్కువ వడ్డీకి అప్పులు తెచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. ఇప్పుడు రీషెడ్యూలు చేస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, విద్యుత్ సహా వివిధ మౌలిక సదుపాయాలు కల్పించటం వల్ల పరిశ్రమల రంగంలో వృద్ధి నమోదైంది. రాష్ట్రంలో నీటి భద్రత, అగ్రిటెక్, లాజిస్టిక్స్ వ్యయం తగ్గింపు, ప్రాడెక్టు పర్ఫెక్షన్, డీప్ టెక్ లాంటి 10 సూత్రాలను సమర్ధంగా అమలు చేస్తున్నామని అన్నారు.

**ఎపి బ్రాండ్ పునరుద్ధరణ**

వచ్చే ఏడాది కూడా విద్యుత్ చార్జీలు పెంచకుండా సమర్థత పెంచుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. భూమినే జలాశయంగా మార్చుకుని భూగర్భజలాలు పెంచుతున్నామన్నారు. ఎపి బ్రాండ్ పునరుద్ధరించి తిరిగి పెట్టుబడులు రాబడుతున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే యత్నం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర విభజన తరువాత టిడిపి అయిదేళ్లు అధికారంలో ఉందన్నారు. ఇక్కడ సరాసరి జీఎస్టీ 13.5 శాతం సాధించామని... కేంద్ర జిఎస్డీపీ కన్నా ఎక్కువ సాధించామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక 12.02 శాతం వృద్ధి సాధించామని.. ఆల్ ఇండియా లెవల్‌లో 9.8 శాతంగా ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**సుపరిపాలన, సూపర్ సిక్స్ సమన్వయం**

ఈ ఆర్థిక సంవత్సరం రెండో క్వార్టర్ జూలైసెప్టెంబర్ మధ్య జిఎస్డీపీ ఫలితాలు వచ్చాయని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిన పడుతుందా అని ఎందరో అనుమానం వ్యక్తం చేశారని గుర్తుచేశారు. చేయలేమని పారిపోమని మాత్రం హామీ ఇచ్చి నిరంతరం కష్టపడ్డామని చెప్పారు. సుపరిపాలన, సూపర్6 రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని వెల్లడించారు. వ్యక్తులు చేసిన తప్పులకు వ్యవస్థల్లో మార్పులకు కేంద్రం శ్రీకారం చుట్టిందన్నారు. నిరుపయోగం చేసిన 93 కేంద్ర ప్రభుత్వ పథకాలను తిరిగి పునరుద్ధరించామని సిఎం చంద్రబాబు తెలిపారు.

**రాజకీయ ముసుగులో నేరాలు**

బురద చల్లితే కడుక్కునే పరిస్థితుల్లో లేమని, ప్రక్షాళన చేసేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసిన వ్యక్తుల పై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పరకామని చోరీని ఎవ్వరూ సమర్ధించరని తేల్చిచెప్పారు.

దేవుడి డబ్బుల కాపలా దారులు తప్పులు చేస్తే ఎలా అని ప్రశ్నించారు. దేవుడి మీద నమ్మకం ఉంది కాబట్టే ఒక వ్యాపారి రూ.122 కోట్లు బంగారం వెంకటేశ్వర స్వామికి ఇచ్చారని గుర్తుచేశారు. ఓ దేవాలయంలో ఇఒ చోరీ చేస్తే తక్షణం సస్పెండ్ చేశామని చంద్రబాబు తేల్చిచెప్పారు. కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయంలోనే చోరీ జరిగితే అది చిన్నదని ఎలా సమర్థిస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

నాసిరకం ప్రసాదాన్ని భక్తులకు ఇచ్చిన దానిని కూడా సమర్థిస్తారా అని నిలదీశారు. ఇలాంటి వాటినా సమర్థిస్తున్న వ్యక్తులు ప్రతిపక్షంలో ఉన్నారని ఆక్షేపించారు. ఇలాంటి వారితో రాజకీయం చేయడానికి సిగ్గు అనిపిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. హైదరాబాద్ నుంచి మద్యం సేవిస్తూ వచ్చి ప్రమాదంలో మరణిస్తే, ఆ ఘటనను కూడా హత్యకింద చిత్రీకరించే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. వైఎస్సార్సీ తలాతోకలేని పార్టీ అన్నారు.జగన్ కేవలం అభివృద్ధిని చూసి దుగ్ధతో మాట్లాడుతున్నారన్నారు.

# భారత్ వికాస మంత్రం

>> జననీ జన్మభూమిశ్చ అన్న రాముడి మాటలకు మరోరూపం వందేమాతరం అంటూ భావోద్వేగానికి గురయ్యారు. 1875లో బంకించంద్ర చటోపాధ్యాయ రాసిన ఈ పాట ప్రయాణాన్ని స్వాతంత్ర్య పోరాటంలో దాని పాత్ర, వందేమాతరం దేశాన్ని ఐక్యంగా బంధించే భావోద్వేగ ప్రవాహంగా మారిందని మోడీ వివరించారు. వందేమాతరంకు 50 ఏళ్లు నిండిన సమయంలో దేశంలో అప్పుడు బ్రిటీషు పాలనలో ఉందని, ఇక వందేళ్లు నిండిన సమయంలో అప్పుడు దేశంలో ఎమర్జెన్సీ ఉందని ప్రధాని పేర్కొన్నారు. ఇవాళ మనం ఇక్కడ కూర్చున్నామంటే, లక్షలాది మంది వందేమాతం ఆలపించడం వల్లే అని, వాళ్లంతా స్వాతంత్ర్యం కోసం పోరాడారని తెలిపారు. బ్రిటీష్ పాలకులు గాడ్ సేవ్ ద క్వీన్ అన్నగీతాన్ని ప్రతిఇంటికి తీసుకెళ్తున్న సమయంలో వందేమాతరం గీతాన్ని రాసినట్లు ప్రధాని మోడీ తెలిపారు. వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛా మంత్రం కాదు అని, బ్రిటీష్ పాలకుల ఆధీనం నుంచి భరతమాత స్వేచ్ఛ కోసం జరిగిన పవిత్ర యుద్ధం అన్నారు. వందేమాతరం రచించిన సమయంలో భారతదేశంలోని ప్రతీ ఇంట్లో బ్రిటిష్ జాతీయ గీతమైన "గాడ్ సేవ్ ద క్వీన్"ను ఆలపించేలా చేయాలని యత్నించారని మోడీ గుర్తుచేశారు. వందేమాతరానికి 50 ఏళ్లప్పుడు దేశం బ్రిటిష్ పాలనలో ఉందని, అది వందేళ్లు పూర్తిచేసుకున్నప్పుడు దేశం ఎమర్జెన్సీలో ఉందని వివరించారు. ఆ విధంగా బెంగాల్ మేధో సంపత్తి దేశానికి ప్రేరణనిచ్చిందన్న మోడీ, బ్రిటిష్ దాన్ని విచ్ఛిన్నం చేయాలనే కుట్రతో విభజించు పాలించు విధానాన్ని తీసుకువచ్చారని తెలిపారు. 1905లో వారు బెంగాల్‌నైతే విభజించారు, కానీ వందేమాతరం ఒక ధృడమైన రాయిలా నిలిచి దేశ ఐక్యతకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వందేమాతరం గేయంపై కవితలు చదివి వినిపించారు.

**కాంగ్రెస్‌పైనా, నెహ్రూపైనా ఆరోపణలు**

వందేమాతర జాతీయ గీతంపైనా కాంగ్రెస్, జవహర్ లాల్ నెహ్రూ దాడి చేశారని మోడీ ఆరోపించారు. వందేమాతరం ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని జవహర్ లాల్ నెహ్రూ భావించారని ప్రధాని అన్నారు. జాతీయ గేయం వందే మాతరాన్ని కాంగ్రెస్ ముక్కలుముక్కలు చేసిందని, ఎందుకంటే ముస్లింలను రెచ్చగొడుతుందన్న ఉద్దేశంతో ఆ గేయాన్ని ముక్కలు చేశారని మోడీ అన్నారు. ప్రధాని వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆందోళనల మధ్యే ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని కొనసాగించారు. జాతీయ గేయాన్ని ముక్కలు చేసిందెవరన్న విషయాన్ని రాబోయే తరాలకు తెలియజేయాలని, మొహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ 1937లో వందేమాతరం గేయానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిందని, కానీ కాంగ్రెస్ పార్టీ, నెహ్రూ ఆ ఉద్యమాన్ని వ్యతిరేకించలేదని, బదులుగా వందేమాతరం గీతాన్ని ముక్కలు చేశారని ఆరోపించారు. గేయంలో ఉన్న హిందూ దేవతల ప్రస్తావన ముస్లింలకు నచ్చడం లేదని, అందుకే పూర్తిగేయాన్ని వాడవద్దు అని అప్పట్లో నెహ్రూ పేర్కొ న్నట్లు తెలుస్తోంది. వందేమాతరం గీతంతో విభజన చేపట్టిన కాంగ్రెస్ పార్టీ.. ఎప్పుడో దేశవిభజనకు బీజం వేసిందని మోడీ తన ప్రసంగంలో అన్నారు. వందేమాతరం రాసిన వేళ భారతదేశం బానిసత్వంలో ఉందని, 100 ఏళ్లు పూర్తయిన వేళ భారత్ రాజ్యాంగం గొంతు నొక్కేశారని, 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారని మోడీ గుర్తుచేశారు. వందేమాతర గీతం గొప్పతనాన్ని పునరుద్ధించుకునే గొప్ప అవకాశం ఇప్పుడు వచ్చిందని చెప్పారు. ఈ అవకాశాన్ని వదులుకోరాదని సూచించారు. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతర గీతానికి పునర్వైభవం రావాలని, ఇవాల్టి చర్చలు భవిష్యత్ తరానికి స్ఫూర్తి కావాలని, 2047 వికసిత్ భారత్ నెరవేరాలంటే వందేమాతరం స్ఫూర్తి అవసరమని ప్రధాని ఉద్బోధించారు.

**బంకిమ్ దా కాదు.. బంకిమ్ బాబు..**

ప్రధాని ప్రసంగంలో బంకిమ్ గురించి ప్రస్తావిస్తూ.. బంకిమ్ దా అని మోడీ అనగా, బెంగాలీ ప్రఖ్యాత కవి, కంపోజర్‌ను బంకిమ్ దా అని పిలవడాన్ని.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగత రాయ్ తప్పుపట్టారు. బంకిమ్‌ను దాతో సంబోధించడాన్ని ఆయన వ్యతిరేకించారు. దా అంటే బెంగాలీలు దాదా అని అంటే సోదరులను, స్నేహితులను సంబోధించేందుకు ఆ పదాన్ని వాడుతుం టారు. ప్రధాని మోడీ తనప్రసంగంలో బంకిమ్ దా అనడం అగౌరవపరచడమే అవుతుందని, బంకిమ్ దా అనడంకాదు, బంకిమ్ బాబు అని పిలవాలని తృణ మూల్ ఎంపి సూచించారు. ఎంపి సౌగత్‌రాయ్ చేసిన సూచనకు ప్రధాని మోడీ తక్షణమేస్పందించారు. సరే బంకిమ్ బాబు అనిపిలుస్తానని, థ్యాంకూ.. మీ మనో భావాలను గౌరవిస్తానని ప్రధాని మోడీఅన్నారు. ఆ తర్వాత తన ప్రసంగంలో టిఎంసి ఎంపిపై వ్యంగ్యాస్త్రం వేశారు. మిమ్మల్ని దాదా అని పిలవ వచ్చా అన్నారు. దీనికేమైనా అభ్యంతరాలు ఉన్నాయా అని ప్రధాని అన్నారు.

## వారం - వర్జ్యం

09-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
పంచమి మ.2.35,
ఆశ్లేష రా.2.26, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : మ.2.37-4.14
దు.ఉ.8.40-9.25, 2) రా.10.04-10.49
శుభసమయం : ఉ.10.15-11.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందు తారు. అనుకున్న పనులలో విజయం సాధిస్తారు.భూ వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**వృషభం:** దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు. ఉద్యోగులకు పదోన్నతులు.

**మిథునం:** శత్రువులు సైతం మిత్రులుగా మారతారు. తనఖాలు విడిపిస్తారు. వివాహాది కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** కొత్త ఋణాలు చేస్తారు. పాత ఋణాలు తీరుస్తారు. ఇంటా బయట అనుకూలంగా ఉంటుంది. ధన లాభం.

**సింహం:** స్వజనుల వలన కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**కన్య:** ఎవ్వరినీ ఎదిరించకుండా సర్దుకు పోవటానికే ప్రయత్నించండి. ఆరోగ్య సమస్యలు ఎదురై అధిగమిస్తారు. స్థిరాస్తి విలువ పెరుగుతుంది.

**తుల :** వృత్తి ఉద్యోగ వ్యాపార విద్యారంగంలో ఫలితాలు సానుకూలంగానే ఉంటాయి. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** మన పని మనం చేసుకుపోతే ఏనాటికయినా అనుకూల ఫలితాలు వస్తాయని భావిస్తారు. విదేశీయాన అవకాశాలు కలిసివస్తాయి.

**ధనుస్సు:** ఇష్టం లేకపోయినా తాత్కాలి ప్రయోజనాల కొరకు కొందరితో కలసి పనిచేయక తప్పనిసరి పరిస్థితులు ఏర్పడుతాయి.

**మకరం:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకు కలిగించవచ్చును. కుటుంబ సమస్యలు ఎదురౌతాయి. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడుతాయి.

**కుంభం:** పట్టుదలతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. ఆలోచనలు మాత్రం స్థిరంగా వుండవు.వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం :** కొత్త వస్త్రాలు, గృహం, స్థలం కొనుగోలు యత్నాలు వాయిదా వేస్తారు. ఋణ వత్తిడులు ఉంటాయి. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'కు సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు

**విజయవాడ, డిసెంబరు 8, ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కు సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సదస్సు విజయవంతం కావాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షి ంచారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ప్రత్యేక పోస్టు పెట్టారు. "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ వేదిక తెలంగాణ రాష్ట్రంలో వృద్ధి, ఆవిష్కరణలు, పురోగతికి సరికొత్త మార్గాలను తెరుస్తుందని ఆశిస్తున్నాను" అని ట్వీట్ చేశారు. పొరుగు రాష్ట్రంలో జరుగుతున్న కీలకమైన సదస్సుకు ఏపీ ముఖ్యమంత్రి అభినందనలు తెలపడం రాజకీయ వర్గాల్లో సానుకూల వాతావరణాన్ని సూచి స్తోంది. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలకు ఇటువంటి సంకేతాలు దోహదం చేస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఇసుక కుంభకోణం కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో కీలక పరిణామం

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గత ప్రభుత్వం హయాంలో జరిగిన ఇసుక కుంభకోణం కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్జీటీ విధించిన రూ.18 కోట్ల జరిమానాపై జేపీ వెంచర్స్ సోమవారం సుప్రీంలో ఐఎ దాఖలు చేసింది. ఎన్జీటీ విధించిన జరిమానాను తాము చెల్లించాల్సిన అవసరం లేదంటూ సుప్రీంలో జేపీ వెంచర్స్ వాదనలు వినిపించింది. ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు తీసుకున్నది ప్రభుత్వమే కాబట్టి తాము జరిమానా ఎందుకు చెల్లించాలని వాదించింది.చిత్తూరు జిల్లాలోని ఆరణీయార్ నదీ పరీవాహక ప్రాంతాల్లో బి2 కేటగిరీలో 18 రీచ్‌లలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపినందుకు జేపీ వెంచర్స్‌కు ఎన్జీటీ రూ.18కోట్లు జరిమానా విధించింది. ఈ క్రమంలో ఎన్జీటీ తీర్పుపై సుప్రీంను జేపీ వెంచర్స్ ఆశ్రయించింది. ఎన్జీటీ విధించిన జరిమానాను సుప్రీంకోర్టులో డిపాజిట్ చేయాలని జేపీ వెంచర్స్‌కు ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే సుప్రీం ఆదేశాలలో సవరణ కోరుతూ తాజాగా జేపీ వెంచర్స్ ఐఏను దాఖలు చేసింది.

# జాతీయ సంస్కృత వర్సిటీ వివాదంపై హోంమంత్రి ఆగ్రహాం

## ఒడిశాకు ప్రత్యేక పోలీసు బృందం

**తిరుపతి,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో మొదటి సంవత్సరం విద్యార్థినిపై అసోసియేట్ ప్రొఫెసర్ లైంగిక వేధింపులపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా పరిగణించారు.ఈ ఘటనకుదారితీసిన పరిస్థితులు, విద్యార్థిని ఫిర్యాదు, తదుపరి పోలీసు కేసు నమోదు విషయాలను తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడుని అడిగి తెలుసుకున్నారు. సోమవారం ఉదయం ఆమె ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. లైంగిక వేధింపుల ఘటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. దీంతో ఓ ప్రత్యేక పోలీసుబృందాన్ని ఒడిశాకుపంపి బాధితవిద్యార్థినితో మాట్లాడి మరిన్ని వివరాలు తెలుసుకోవాలని ఆదేశించారు. ఈ బృందం వచ్చిన తరువాత జాతీయ సంస్కృత విశ్వవిద్యా లయంలో వేధింపులకు గురిచేసిన అసోసియేట్ ప్రొఫెసర్‌పై చర్యలకు ఉపక్రమించాలని ఆదేశించారు. ప్రాథమిక దర్యాప్తులో బాగంగా సాక్ష్యాధారాలు, కీలక సమాచారం సేకరించాలని ఎస్పీని ఆదేశించారు.

09-12Pg3exHMNWJQEP.qxd:09-12Pg3exHMNWJQEP.qxd 1/1/02 6:43 AM Page 1





## అలిపిరి నుండి ఆనందనిలయం వరకు
# సంతృప్తికర సేవల దిశగా అడుగులు

- త్వరితగతిన శ్రీవారి దర్శనాలపై వేగంగా అడుగులు!
- రద్దీకి అనుగుణంగా క్యూలైన్ల క్రమబద్ధీకరణపై అధ్యయనం
- ఆలయం వెలుపల క్యూలైన్లనూ నియంత్రించేలా ప్రణాళికలు

**తిరుమల,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు మరింత సంతృప్తికరంగా స్వామివారి దర్శనం చేయించే విధానం, అలిపిరిలోఅడుగుపెడితే ఆనందనిలయంలోనికి చేరుకునే వరకు పూర్తిస్థాయిలో భక్తుల సౌకర్యాలపై టిటిడి దృష్టి సారించింది. సామాన్యభక్తులు నేరుగా తిరుమలకు చేరుకున్నా వారికి సాధ్యమైనంతవరకు ఎన్నిగంటల్లోపే దర్శనం చేయించవచ్చనే కోణంలో ప్రయోగాలను పరిశీలనలు మొదలయ్యాయి. వారాంతం రోజుల్లో, ప్రత్యేక పర్వదినాల్లో, విశేషమైన రోజుల్లో 1.30లక్షలమందివరకు భక్తులు చేరుకుంటే శిలాతోరణం, పాపవినాశనంమార్గం, కృష్ణతేజ విశ్రాంతి గృహం, సేవాసదన్ ప్రాంతాల్లో వెలుపల క్యూలైన్లలో ప్రవేశించే భక్తులను వీలైనంత వరకు దగ్గరగా అనుమతించేలా కూడా ఈ కసరత్తు చేస్తున్నారు. తిరుమలకు ప్రతిరోజూ లక్షమందివరకు సామాన్యభక్తులు వస్తున్నారు. రోజుకు 15వేలనుండి 20వేలమంది వరకు సర్వదర్శనం టైమ్‌స్లాట్ భక్తులు, మరో 25వేలమంది వరకు ప్రత్యేక ప్రవేశదర్శనాలు భక్తులు, వీరేగాక మరో మూడువేలమంది వరకు విఐపి బ్రేక్ దర్శనాలు, 30వేలమందినుండి 40వేలమందిపైగా సామాన్యభక్తులు కొండకు చేరుకుంటున్నారు.

గంటల తరబడి క్యూలైన్లలో, కంపార్టుమెంట్లలో నిరీక్షణ తప్పడంలేదు. పైగా సాధారణరోజుల్లో శ్రీవారి దర్శనానికి 10నుండి 12గంటలు సాధారణ సర్వదర్శనం నిర్దేశించింది వస్తుండగా టైమ్ స్లాట్ భక్తులు ఆరేడుగంటలు సమయం పడుతోంది. వీటన్నిటి వల్ల భక్తులు దర్శన కష్టాలు తప్పడంలేదు. సామాన్యభక్తుల దర్శన సమస్యలకు చెక్‌పెట్టేందుకు కృత్రిమ మేధస్సు(ఏఐ)ను వినియోగించుకోవాలని టిటిడి కసరత్తు వేగవంతం చేసింది. ఇందుకోసం దేశంలోనే తొలిగా వైకుంఠం క్యూకాంప్లెక్స్- 1లో 25వ కంపార్టుమెంట్‌లో ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ఐసిసిసి) కేంద్రీకృతం చేసి నిరంతరం విజిలెన్స్ విభాగం పర్యవేక్షిస్తోంది. అక్కడ నుండే తిరుమలకు భక్తులు వస్తున్న వాహనాలతో బాటు సంఖ్యను వారి కదలికలను నిశితంగా పరిశీలిస్తోంది. వెలుపల క్యూలైన్లతోబాటు వైకుంఠ కమ్ కంపార్టుమెంట్లలో భక్తుల రద్దీ నియంత్రణ, భద్రతపై కూడా దృష్టి పెడుతున్నారు. ఐసిసిలో పెద్ద డిజిటల్ స్క్రీన్‌లు, అలిపిరి నుండి ఆనందనిలయం వరకు అన్ని విభాగాలకు చెందిన సిసికెమెరాల పనితీరు పర్యవేక్షణ చేస్తున్నారు. సాంకేతిక సిబ్బంది పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు దర్శన సమయం, కంపార్టుమెంట్ల స్థితి, క్యూలైన్ల కదలికలను అధికారులకు వాస్తవ పరిస్థితులను తెలియజేస్తున్నారు. కొత్తగా అమర్చిన సిసికెమెరాలతో అలిపిరి వద్ద నుండే భక్తుల రద్దీని ఏఐ అంచనా వేస్తుంది. క్యూలైన్లలో ఎంతమంది భక్తులు ఉన్నారు,ఎంత సమయం వారు నిరీక్షిస్తున్నారు, సర్వదర్శనం పరిస్థితి తదితర అంశాలను ట్రాకింగ్ చేస్తున్నారు. ముఖ గుర్తింపు పరికరందర్వారా భక్తులను గుర్తించడం కూడా సులభమైంది. తప్పిపోయిన భక్తులను క్షణాల్లోకనిపెట్టే వ్యవస్థ అందుబాటులో ఉంది. క్యూలైన్లు, వసతి ఇతర సౌకర్యాలను వాస్తవ పరిస్థితులతో చిత్రాలతో చూపుతోంది. కొండపై రద్దీ ఉన్న ప్రాంతాల్ని రెడ్‌స్పాట్‌లుగా చూపడంతోబాటు చర్యలకు సంకేతాలిస్తుంది. ఆన్‌లైన్లో నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు భక్తుల అనుభవాలను తెలుసుకుని శ్రీవారి దర్శనాన్ని మరింత సౌకర్యవంతం చేసేందుకు చూస్తున్నారు. ఇంటిగ్రేటెడ్‌కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరు, ప్రస్తుత పరిస్థితులను మీడియా ప్రతినిధులకు వివరించారు.

## తిరుపతి సంస్కృత వర్సిటీ ఘటన
## బాధ్యులను వదలం: హోంమంత్రి అనిత

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ఈ కేసు దర్యాప్తు పురోగతిపై తిరుపతి ఎస్పీ, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో ఆమె ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలోనిందితులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని హోంమంత్రి తెలిపారు. తిరుపతి ఎస్పీ స్వయంగా ఈ కేసును పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. బాధితురాలికి న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అనిత పునరుద్ఘాటించారు. మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఇలాంటి దారుణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆమె హెచ్చరించారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రతిష్టను దిగజార్చేందుకు భారీ కుట్ర

### పాలకవర్గ విధానాల ఫలితమే ఇండిగో సంక్షోభం: సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** రూ. లక్షల కోట్లు పెట్టు బడులు, లక్షల ఉద్యోగాలంటూ చంద్రబాబు ప్రభుత్వం కబుర్లు చెప్పి అందుకు తగ్గట్లు కార్యాచరణ లేకుండా వ్యవహరిస్తుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివిరాఘవులు ఎద్దేవా చేశారు. సోమవారం జగదాంబ జంక్షన్ సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో వేల ఏకరాల భూములను రైతుల నుంచి తీసుకున్నా, ఏ పరిశ్రమా రాలేదని, భూముల కోసం తప్ప పెట్టుబడి ఆసక్తి కనిపించడం లేదన్నారు. ఐటి మంత్రి లోకేష్ కూడా గడచిన 17 నెలల్లో రూ.20లక్షల కోట్లు పెట్టుబడులను తెచ్చామన్నారని, ఈ డబ్బంతా ఎక్కడికి వెళ్లిపోయిందో చెప్పాలని కోరారు. 20ఏళ్ల క్రితం రైతులు నెల్లూరు జిల్లా కృ?పట్నంలో అదానీ కోసం 2800 ఎకరాలు, కాకినాడలో సెజ్ ల పేరుతో 10వేల ఎకరాలు, అనంతపురంలో 8వేల ఎకరాలు లేపాక్షి కోసం, ప్రకాశం జిల్లా పనుకొండలో 80వేల ఎకరాలు ఇచ్చారన్నారు. ఈ భూములన్నీ పెట్టుబడిదారుల స్పెక్యులేషన్ వ్యాపారానికి వాడుకున్నారు తప్ప, పరిశ్రమలు రాలేదని, భూములిచ్చిన రైతులకు ఏం పరిహారం ఇచ్చారంటూ ప్రశ్నించారు. డేటా సెంటర్లలో వచ్చే ఉద్యోగాలు 300 కంటే మించవని, గూగుల్ కి చౌకగా నీరు, విద్యుత్ ఇవాల్సి న అవసరం లేదన్నారు.

ఆదాని, టాటా కోసం కాకుండా, నిజంగా ఉపాధి కల్పించాలనుకుంటే ఉపాధి స ష్టించగల ఫుట్వేర్, గార్మెంట్, టెక్స్టైల్ ఇండస్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు పెట్టాలని రాఘవులు డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రతిష్టను దిగజార్చి, కార్మికుల జీతాల్లో కోత పెట్టడానికి యాజమాన్యం ఉత్పత్తితో లింకు పెట్టి ఉద్యోగాలను కార్మికులు అంతిమంగా వదులుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యం కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తుందని తెలిపారు. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమన్నారు. కేంద్రం స్పందించకపోవడం వెనుక ప్రైవేట్ విమాన యాన సంస్థతో కుమ్మక్కయిందా?

అని ప్రశ్నించారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం, జిల్లా కార్యదర్శి ఎం జగ్గు నాయుడు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ హక్కులపై ఢిల్లీ కోర్టుకు జూ.ఎన్టీఆర్

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** టాలీవుడ్ స్టార్ హీరో నందమూరి తారకరామారావు(జూనియర్ ఎన్టీఆర్)తాజాగా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించేలా సోషల్‌మీడియాలో పోస్టులు చేస్తున్నారని, అలాంటి పోస్టులు క్రియేట్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా, సదరు ఖాతాలపై విచారణ జరిపి నిందితులపై మూడు రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా సంస్థలను ఆదేశించారు., ఎన్టీఆర్ వ్యక్తిగత ప్రతిష్ఠ, హక్కులకు భంగం కలిగించేలా, ఆయన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సోషల్‌మీడియా, ఈ కామర్స్ ప్లాట్ ఫామ్స్ లో అనేక పోస్టులు వైరల్ అవుతున్నాయని అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ తరపు న్యాయవాది జె.సాయిదీపక్ ఈ సందర్భంగా న్యాయస్థానాన్ని కోరారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం, 2021 ఐటీ చట్టం ప్రకారం సదరు ఖాతాలపై విచారణ జరిపి నిందితులపై 3 రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని ఆయా సోషల్ మీడియా సంస్థలను కోర్టు ఆదేశించింది.వ్యక్తిగత హక్కులకు భంగం కలిగేలా ఉన్న అభ్యంతరకర పోస్టుల వ్యవహారంలో,

అలాంటి పోస్టులను తొలగించాలని ముందుగా సోషల్‌మీడియా సంస్థలను సంప్రదించాలని జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ ఈ సందర్భంగా సూచించారు. ఆ తర్వాతనే కోర్టును ఆశ్రయించాలని అన్నారు. అయితే గతంలో బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్‌కు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురవ్వగా అప్పట్లో న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను న్యాయవాది ఈ సందర్భంగా కోర్టు దృష్టికి తీసుకొచ్చారు ఈ కేసులో తదుపరి విచారణను డిసెంబరు 22కు వాయిదా వేసింది.



కూచిపూడి ఆస్పత్రిని సందర్శించి బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ సాధినేని యామినీ శర్మ

## కూచిపూడి ఆస్పత్రిలో
# ఫీజులుండవు

### - ఆసుపత్రి అద్భుతం: ప్రశంసించిన బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ సాదినేని యామినీ శర్మ

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని అంతర్జాతీయ ప్రఖ్యాత నాట్య క్షేత్రం కూచిపూడిలో ఎటువంటి రుసుము లేకుండా ప్రవాసాంధ్రుల సౌజన్యంతో వైద్య సేవలు అందిస్తున్న ఆధునీక ఆసుపత్రి నిర్వహణలో ఉంది.సిలికానాంధ్రకు చెందిన తెలుగువారు ఏర్పాటు చేసిన ఈ ఆస్పత్రి క్షేత్ర ప్రాశ్యస్థానికి తగినట్లుగానే దివి సీమకు వరంగా మారింది.ఇటీవల ఏపీకి చెందిన బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ సాధినేని యామినీ శర్మ ఈ ఆస్పత్రిని సందర్శించారు.ఇటువంటి ఆస్పత్రి మారుమూల ప్రాంతంలో అభినందనీయమని ప్రశంసించారు. తాను సందర్శించిన ఈ ఆసుపత్రిని చూసి నిశ్చేష్టురాలినయ్యానని ఆమె తన ట్విట్టర్ ఖాతాలో పేర్కొన్నారు. ఇది కేవలం ఆసుపత్రి మాత్రమే కాదని, మానవత్వానికి నిలువుటద్దమని ఆమె కొనియాడారు. ఈ ఆసుపత్రి పూర్తిగా విరాళాలతో నడుస్తోందని యామినీ శర్మ తెలిపారు. ఇక్కడ రోగ నిర్ధారణ పరీక్షల నుంచి పెద్ద పెద్ద శస్త్రచికిత్సల వరకు అన్నీ రూపాయి ఖర్చు లేకుండా అందిస్తున్నారని ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎలాంటి బిల్లులు, షరతులు, వివక్ష లేకుండా ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని ఆమె అన్నారు. అధునాతన వైద్య పరికరాలు, పరిశుభ్రమైన వాతావరణం ఇక్కడి నిబద్ధతకు నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. సిలికానాంధ్ర వ్యవస్థాపకులు ఆనంద్ కూచిభొట్ల దార్శనికత, సీనియర్ జర్నలిస్ట్ రవిప్రకాశ్ వంటి ఎందరో దాతల సహకారంతో ఈ అద్భుతమైన వైద్యాలయం రూపుదిద్దుకుందని యామినీ శర్మ వివరించారు. ఇది కేవలం ఆసుపత్రి మాత్రమే కాదని, మానవత్వం, సేవ, నిజమైన దేశ నిర్మాణం అంటే ఇదేనని తాను భావిస్తున్నానని చెబుతూ.. ఈ సంస్థను చూసి గర్వంగా, భావోద్వేగంగా ఉందని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు.

# వల్లభనేని వంశీ ప్రధాన అనుచరుడు కొమ్మా కోట్లు అరెస్ట్

### - పోలీసులకు తానే లొంగిపోయానని ప్రకటించిన కొమ్మా

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాత వార్తప్రతినిధి:** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత వల్లభనేని వంశీమోహాన్‌కు గట్టిదెబ్బ తగిలింది. వంశీ ప్రధాన అనుచరుడు కొమ్మా కోటేశ్వరరావు అలియాస్ కోట్లును విజయవాడ పటమట పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏ2గా ఉన్నారు కొమ్మా కోట్లు.గత కొంత కాలంగా ఆయన అజ్ఞాతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది. ఎట్ట కేలకు కొమ్మా కోట్లును పటమట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, కొమ్మా కోట్లును ఇవాళ అరెస్ట్ చేసినట్లు చూపనున్నారు పోలీసులు. విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించిన అనంతరం కోర్టుకు పోలీసులు తీసుకువచ్చారు. న్యాయాధికారి ముందు కొమ్మా కోట్లును హాజరు పరిచారు పోలీసులు. ఈ సందర్భంగా కొమ్మా కోట్లు మీడియాతో మాట్లాడారు.సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో తన ప్రమేయం ఏమీ లేదని కొమ్మా కోట్లు స్పష్టం చేశారు. తాను ఏ తప్పూ చేయలేదని, తన మీద పోలీసులు కేసు నమోదు చేశారన్నారు.అందువల్లే ఈరోజు పటమట పోలీస్టేషన్‌కు వచ్చి తాను లొంగిపోయానని తెలిపారు. కోర్టులో తనకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందని కొమ్మా కోట్లు పేర్కొన్నారు.



కోర్టులో హాజరు పరుస్తున్న సందర్భంలో మీడియాతో మాట్లాడుతున్న కొమ్మా కోట్లు

# గ్రామీణ ప్రాంతాలకు సైతం డిజిటల్ సేవలు
### - స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రారతాలకు సైతం డిజిటల్ సేవలను విస్తరించేరదుకుగాను అమలు చేస్తున్న డిజిటల్ నెట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎస్పివి (స్పెషల్ పర్పస్ వెహికల్)ను ఏర్పాటుచేస్తూ నిర్ణయం తీసుకుంది,ఇరదులో కేంద్ర ప్రభుత్వానికి సంబంధిరచి ఐదుగురు, రాష్ట్రం నురచి ఐదుగురు డైరెక్టర్లుగా ఉరటారు. ఈ ఎస్పీవీకి ఎపి భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌గా (ఎపిబిఐఎల్)గా నామకరణం చేశారు. దీనికి సంబంధిరచిన మార్గదర్శకాలు కూడా శుక్రవారం విడుదల చేశారు. ఈ ఎస్పివిలో కేంద్రం నురచి డిజిటల్ భారత్ అడ్మినిస్ట్రేటర్ ఎక్స్ అఫిషియో ఛైర్మన్‌గా ఉరడగా, టెలికామ్ రాష్ట్ర సిజిఎం, స్పెషల్ డైరెక్టర్, రాష్ట్రానికి చెరదిన కమ్యూనికేషన్ అక్కౌరట్స్ కంట్రోలర్‌తోపాటు ధన్‌బాద్‌లోని ఐఐటిలో పనిచేస్తున్న ప్రొఫెసర్ రవి గంగ్వార్ ఉరటారు. అలాగే రాష్ట్రం తరఫున రాష్ట్ర పెట్టుబడులు మౌళికాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇరధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి, ఐటి శాఖ కార్యదర్శి, రాష్ట్ర ఫైబర్‌నెట్ ఎరడి డైరక్టర్లుగా ఉంటారు.గత 2023లోనే కేంద్ర ప్రభుత్వం అమెరడెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ కిరద రూ.1,39 579 కోట్లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిరచేరదుకు నిర్ణయిరచగా, 2.64 లక్షల గ్రామ పంచాయితీలకు ఫైబర్‌నెట్ అనసంధానం చేసేరదుకు లక్ష్యరగా నిర్దేశిరచుకున్నారు. ఇరదులో రాష్ట్రానికి సంబంధిరచి రూ.2,428 కోట్లు వ్యయం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 664 బ్లాక్‌లకు బిఎస్ఎన్ఎల్ ద్వారా కనెక్టివిటీ అరదిరచాలని నిర్ణయిరచారు. అలాగే ఇప్పటివరకు ఉన్న ఫేజ్ 1లోని నెట్ వర్క్‌ను అభివృద్ధి చేయడం, కొత్తగా 480 పంచాయితీలకు కనెక్టివిటీ ఏర్పాటుచేయడం, వాటి నిర్వహణపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

## విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేది లేదంటూనే అప్పనంగా అదానీ చేతిలో పెడుతున్నారు : పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేది లేదంటూనే అప్పనంగా అదాని చేతిలో పెడుతున్నారని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని, అమ్మబోమని బిజెపి చెప్పేవన్నీ కల్లబొల్లి మాటలేనని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త నియామకాలు లేకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. ప్లాంట్ భూములను అదానికి ధారాదత్తం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఒక్కొక్కటిగా అదానికి అప్పగిస్తూ రాష్ట్రాన్ని అదాని ప్రదేశ్‌గా మార్చాలని చూస్తున్నారన్నారు. విశాఖ ఉక్కును అమ్మే కుట్రలో కర్త మోడీ అయితే క్రియ చంద్రబాబు అని పేర్కొన్నారు. పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా నష్టాల సాకు చూపి ఉద్యోగులను వేధిస్తున్నారని తెలిపారు. పనికొద్ది జీతమని ప్రపంచంలో ఎక్కడా లేని రూల్స్ అమలు చేస్తున్నట్లు చెప్పారు. స్టీల్ ఉత్పత్తికి కావాల్సి న ముడి సరుకును ఇవ్వకుండా ముప్పు తిప్పలు పెడుతున్నారని పేర్కొన్నారు. విశాఖ ఉక్కును అమ్మేది లేదనిప్రధాని మోడీతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.

# ఆర్టీసి బస్సు ఢీకొని విద్యార్థి దుర్మరణం



విద్యార్థి ఫైల్‌ఫోటో

**ఇందుకూరుపేట (నెల్లూరు), డిసెంబర్ 8, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సు ఢీకొని ఆరవ తరగతి చదువుతున్న పులి కిరణ్(9) అనే విద్యార్థి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. మండలంలోని గంగపట్నం మజారా వెంకటరెడ్డి కాలనీకి చెందిన పులి ప్రదీప్ 9వ తరగతి, పులి కిరణ్ ఆరవ తరగతి చదువుతున్న అనే ఇద్దరు అన్నదమ్ములు సైకిల్ పంచర్ వేసుకునేందుకు గంగపట్నం వెళ్తుండగా వేపచెట్టు సెంటర్ వద్ద ఆర్టీసీ బస్సు వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొనడంతో కిరణ్(9) అనే బాలుడు అక్కడే మృతి చెందాడు. ప్రదీప్ స్వల్ప గాయాలతో భయపడ్డాడు. గత 7 నెలల కిందట తండ్రి పులి మురళి విద్యుత్ ఘాతంతో మృతి చెందడంతో తల్లి సంరక్షణలో ప్రదిప్ కిరణ్ జీవనం సాగిస్తున్నారు. అన్న ప్రదీప్ కళ్ళ ఎదుట మృతి చెందిన తమ్ముడు కిరణ్ మృతదేహాన్ని చూసి విలవిలాడిపోయాడు. భర్తను కోల్పోయి కూలీ, నాలి చేసుకుని తన ఇద్దరు బిడ్డలతో జీవనం సాగిస్తున్న తల్లి మృతదేహం వద్ద తల్లడిల్లిపోయింది.

# తిరుమల సమాచారం

## 16 నుండి సుప్రభాతసేవకు బ్రేక్

### - ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలతో వెంకన్న మేల్కొలుపు



**తిరుమల,డిసెంబర్8 ప్రభాతవార్తప్రతినిధి :** వైఖానస ఆగమోక్తంగా పూజలందుకుంటున్న తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి వేకువజామున నిర్వహించే సుప్రభాతసేవ ఈనెల 16వతేదీ నుండి రద్దుచేశారు. ఆ స్థానంలో ధనుర్మాసం సందర్భంగా నెలరోజులపాటు గోదాదేవి తిరుప్పావై పాశురాలను వేదపండితులు ,ఆలయ అర్చకులు పారాయణం చేసి శ్రీవారిని మేల్కొలుపుతారు. ప్రతి ఏడాది ధనుర్మాసంలో సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై పాశురాలు పఠించడం ఆనవాయితీ. తిరుమల, తిరుపతితో పాటు దేశవ్యాప్తంగా 233 కేంద్రాలలో తిరుప్పావై పారాయణం జరుగుతుంది. ఈనెల 16 నుండి 2026 జనవరి 14వ తేదీ వరకు పండితులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తిరుపతితో పాటు ఆంధ్రప్రదేశ్ 76 కేంద్రాలు, తెలంగాణ 57కేంద్రాలు, తమిళనాడు 73, కర్ణాటక 21, పాండిచ్చేరి 4, న్యూఢిల్లీ, ఒడిశాలో ఒకొక్క కేంద్రంలో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించనున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలోనూ ధనుర్మాసంలో సుప్రభాతం బదులు తిరుప్పావై నివేదించడం విశేషం. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కెటి రోడ్డులోని శ్రీ వరదరాజస్వామివారి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. 12 మంది ఆళ్వారులలో ఒకరైన గోదాదేవి ధనుర్మాసం వ్రతం చేశారు. ఈ వ్రతం చేయడం వల్ల దేశం సమృద్ధిగా, సుభిక్షంగా ఉంటుంది. ద్వాపరయుగంలో గోపికలు ఈ వ్రతాన్ని ఆచరించి శ్రీకృష్ణుని కృపకు పాత్రులయ్యారని భాగవతం దశమ స్కందంలో పేర్కొనబడింది. ఈ తిరుప్పావై సారాంశం భగవంతునికి కైంకర్యం చేయడమే. దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాలలో తిరుప్పావై శాత్తుమొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## బ్రహ్మోత్సవాల తరహాలో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజుల్లో సేవలు

### - భక్తుల భద్రతకు ప్రాధాన్యత : ఎస్పీ సుబ్బరాయుడు



**తిరుమల,డిసెంబర్8 ప్రభాతవార్తప్రతినిధి :** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి జరిగిన బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం వెనుక పోలీసుశాఖ నుండి సహకారం అందించినట్లే రానున్న వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాల్లోసేవలందించాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సూచించారు. ఆ రెండురోజులతోబాటు జనవరి 1న కూడా భక్తులు అశేషంగా తిరుమలకు వచ్చే అవకాశం ఉన్నందున భద్రత పరంగా, భక్తులకు సేవలందించే విషయాలపై సోమవారం సాయంత్రం తిరుపతిలో పోలీస్ అధికారులతో సమీక్షించారు. తిరుపతి అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, రామకృష్ణ, నాగసుబ్బన్న, కులశేఖర్, ఎస్‌బి డిఎస్పీ జె.వెంకటనారాయణ, డిఎస్పీలు విజయశేఖర్, భక్తవత్సలం, శ్యామ్‌సుందర్, రామకృష్ణమాచారిలతో కలసి ఎస్పీ సుబ్బరాయుడు సమావేశం నిర్వహించారు. వైకుంఠద్వార దర్శనాల కారణంగా తిరుమలలో పెరగనున్న భక్తుల రద్దీని దృష్టిలోపెట్టుకుని ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ స్థలాలు, క్యూలైన్ల నియంత్రణ, చిన్నపిల్లలు,వృద్ధులు తప్పిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెల్ప్‌డెస్క్‌లు,ప్రత్యేక టీమ్‌లు విజిలెన్స్ సిబ్బందితో సమన్వయంగాపనిచేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో క్విక్‌రెస్పాన్స్ టీమ్స్, వైద్యసిబ్బంది సేవలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

## భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి: ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్8 ప్రభాతవార్తప్రతినిధి :** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందరిపై ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు.ప్రభుత్వ విప్ గణబాబు,మాజీ మంత్రి ఆర్‌కెరోజా వేర్వేరుగా సోమవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కల్తీనెయ్యికేసులో సిట్ కస్టడీకి మరో ఇద్దరు నిందితులు





**తిరుమల,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరాచేసిన కేసులో లోతైన దర్యాప్తుచేపట్టిన సిబిఐ సిట్ అధికారులు ఇప్పుడు కీలకమైన ఇద్దరు నిందితులు కాంట్రాక్టర్ సుగంధి, టిటిడి పూర్వ మార్కెటింగ్ జిఎం సుబ్రమణ్యాంలను కస్టడీకి తీసుకున్నారు. ఆ ఇద్దరి కస్టడీ పిటిషన్‌పై నెల్లూరు ఏసిబి కోర్టు న్యాయమూర్తి అనుమతివ్వడంతో సుగంధిని, సుబ్రమణ్యంను సిట్ అధికారులు నేడు నెల్లూరు జైలునుండి కస్టడీకి తీసుకోనున్నారు. నాలుగురోజులు వారిని మరింత లోతుగా విచారణ చేసిన తరువాత కొంతమంది టిటిడి మార్కెటింగ్,కొనుగోళ్ళ విభాగం అధికారులను విచారణకు పిలిచి అరెస్ట్ చేసే సూచనలు లేకపోలేదనితెలుస్తోంది. మంగళవారం నుండి శుక్రవారం వరకు ఆ ఇద్దరినీ సిట్ ఏమి ప్రశ్నించి వివరాలు రాబట్టనుందనేది సంచలనమే. ఈ కేసులో మాజీ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిన్నఅప్పన్నను కటకటాల్లోకి పంపిన సిట్ అతని నుండి మరిన్ని ఆధారాలు సేకరించింది. ఇప్పటివరకు అరెస్ట్‌చేసిన నిందితుల నుండి రాబట్టిన వివరాలను పరిశీలించి తదుపరి అనుసరించాల్సి న వ్యూహంపై తీవ్రంగా చర్చించిందనేది సమాచారం. కల్తీనెయ్యి సరఫరాచేసిన పాపంలో అసలు సూత్రధారులైన గత టిటిడి పెద్దల అవినీతిగుట్టు రట్టయ్యే అవకాశం కూడా ఉండటంతో సిబిఐ సిట్ అధికారులు మరింత వేగం పెంచారు. 2022లో అప్పటి టిటిడి బోర్డు లో కొందరు అక్రమాలు భారీగానే ఉన్నాయని సిట్ అధికారులు ఆధారాలు సేకరించారు.మరింత కీలక సమాచారం సేకరించడానికి సుగంధి, సుబ్రమణ్యంలు కస్టడీకి తీసుకుని విచారణచేయబోయే అంశాలు హాట్‌టాఫిక్‌గా మారాయి. బోలేబాబాడెయిరీతోబాటు ఏఆర్ డెయిరీ,వైష్ణవి డెయిరీ, ప్రీమియర్‌అగ్రిఫుడ్స్‌తో ఒప్పందంతో భారీగా కమీషన్లు రాబట్టారనేది సిట్ విచారణలో వెలుగుచూసిన అంశాలు. ఆ ఇద్దరి విచారణతో కల్తీనెయ్యి బాగోతంలో ముందుముందు ఎవరికి నోటీసులు వెళ్తాయో,ఎవరిని విచారణకు పిలిచి చర్యలు తీసుకుంటారనేది అందరిలో ఉత్కంఠే.

## గుజరాత్ వాసి కారులో కోటి హవాలా సొమ్ము స్వాధీనం

**గోరంట్ల (పెనుకొండ) డిసెంబర్ 8 ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని 44 జాతీయ రహదారి పాత చెక్‌పోస్ట్ వద్ద గుజరాత్ రాష్ట్రం సూరత్ నుండి కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు వెళ్తున్న ఒక కారును నలుగురు వ్యక్తులు కార్లతో కొంతమంది వెంబడించి ఆ కారును కొంత మంది అడ్డుకున్నారు. ఇది గమనించిన ఒక సాఫ్ట్వేర్ ఉద్యోగి పోలీసులకు సమాచారం అందించారు.దీంతో సిఐ రాఘవన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు స్వాధీనం చేసుకోగా కారులోఉన్న కోటి 20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

వార్త


పూర్వీకుల ఘనత మీద బతికే వారిని మృతవీరుల జాబితాలో చేర్చవచ్చు.

-లాసన్

# అపూర్వ 'అణు'బంధం!


భారత్ రష్యాల స్నేహం విడదీయలేనిదని, ఎల్లప్పుడూ ధ్రువతారలా వెలుగులీనుతూనే ఉంటుందని మరోసారి వెల్లడైంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కూడా అదే విషయాన్ని నొక్కి చెప్పారు. నిజానికి ఈ రెండు దేశాల మధ్యస్నేహబంధంఈనాటిది కాదు. భారత స్వాతంత్ర్యానంతరం దేశ పారిశ్రామిక ప్రగతికి సాంకేతికతను అందించిన దేశంగా రష్యా పట్లభారతీయులందరికీ కృతజ్ఞత ఉంది. అదే ఇప్పుడు తాజాగా ఆ రెండు దేశాల పాలనాధ్యక్షుల మధ్య భేటీకి దారులు తెరచింది. భారతీయ సంప్రదాయాలను, రుచులను విదేశీ అతిథులకు పరిచయం చేయడంలో మనదేశం ఎప్పుడూ ముందుంటుంది. భారతీయతను చాటి చెప్పిన తర్వాతనే అవతలి వారితో ఒప్పందమైనా, స్నేహశీలతను ప్రకటించడమైనా. భారత్ పై అమెరికా ప్రతీకార సుంకాలు,ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఇరు దేశాలు తమ ఆర్థిక ,వాణిజ్య భాగస్వామ్యాన్ని బలపరచుకునేందుకు ఈ భేటీ బాగా ఉపయోగ పడింది. ప్రధానంగా ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు భారత రష్యాలు కలిసి పని చేస్తాయి.వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పది వేలకోట్ల డాలర్లకు పెంచింది. విశేషంగా ఉక్రెయిన్‌తో యుద్ధానికి శాంతియుతంగా ముగింపు పలకాలంటూ ప్రధాని మోడీ పుతిన్‌ను వేడుకోవడం ఇతర దేశాలతో సంబంధాలు ఎలా ఉండాలో ప్రత్యేకించి చెప్పినట్లయింది. భారత్ రష్యా బిజినెస్ ఫోరంలో మోడీ, పుతిన్‌లు పాల్గోవడం భారత్ సుస్థిరాభివృద్ధికి రష్యా బాసటగా ఉంటుందని పుతిన్ భరోసా ఇవ్వడం చెప్పుకోదగిన సందర్భం. సుదీర్ఘ కాలంగా రష్యా, భారత్‌ల సంబంధాలు సజావుగా కొనసాగడానికి ఢోకా లేనివిధంగా అడుగులు పడ్డాయి. గత 8దశాబ్దాల్లో మానవాళి అనేక సవాళ్ల సంక్షోభాలను ఎదుర్కొంది. వాటన్నింటినీ తట్టుకుంటూ భారత్‌రష్యా మైత్రి ధ్రువ తారలా నిలిచిందన్న భావనల బలిమి కలిగింది.పరస్పర గౌరవం, బలమైన విశ్వాసం, అనే పునాదులపై ఈ బంధం శాశ్వతమైనదని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉద్ఘాటించడంతో ఆయన రెండురోజుల భారత పర్యటన ముగిసింది. అందువల్ల ద్వైపాక్షిక సంబంధాలతోపాటు ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలూ మరింత బలపడతాయని ఆయన ఆకాంక్షించారు. పుతిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో శుక్రవారం జరిపిన శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల మధ్య మొత్తం 16 కీలక ఒప్పందాలు కుదిరాయి. నైపుణ్య కార్మికుల వలసలకు రష్యా వెసులుబాటునిచ్చింది.భారత కూడా అదే స్ఫూర్తితో స్వాగతం పలికింది. ఆరోగ్యం, ఆహార భద్రత, శాస్త్రీయ పరిశోధనలు, నౌకాయానం, ఎరువులు, విద్య వంటి రంగాల్లో పరస్పర సహకారం పెంపునకు దోహదపడే అంశాలే ఉన్నాయి. వాణిజ్య లోటును పూడ్చుకోవడంలో మాస్కో ఢిల్లీకి సాయపడనున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఐలోపేతం చేసుకోవడంపై చర్చించారు. భారత్,రష్యాల మధ్య ప్రస్తుతం ఏటా 64బిలియన్ల డాలర్ల వాణిజ్యం జరుగుతుండగా 100 బిలియన్ డాలర్లకు పెంచుతూ రష్యన్ అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. భారత్ ఇంధన అవసరాలను తామే పూర్తిగా తీర్చగలమని భరోసా దొరికింది. చమురుగా, గ్యాస్, బొగ్గు విషయంలో కూడా ఇదే పద్ధతి అనుసరించేందుకు రష్యా ముందుకొచ్చింది.భారత్ ఉత్పత్తుల కోసం రసాయన మార్కెట్లను నిరంతరం అందుబాటులో ఉంచేందుకు సిద్ధమని ఆయన ప్రకటించారు. వ్యవసాయం, ఔషధ రంగంలో కీలకమైన అణు టెక్నాలజీ వాడుకునేందుకు భారతకు పూర్తి స్థాయిలో సహకరించనున్నామని, ఆ మేరకు ఒప్పందం కూడా జరిగింది.భారత్, రష్యా మధ్య మానవ వనరుల రాకపోకలను సులభతరం చేసేలా రెండు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఇరుదేశాలు కలిసి ఐక్యంగా సాగుదామన్న పుతిన్ ఆలోచనకు భారతీయుల్లో విశేషఖ్యాతి లభించింది. గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న పుతిన్కు ప్రధాని మోడ్స్ స్వయంగా ఎయిర్పోర్టుకు వెళ్లి స్వాగతం పలికినవిషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం పుతిన్కు రారక్షణ, ఇంధనంసహా అనేక రంగాల్లో ఇరుదేశాల సహకారాన్నిమరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్చలు సాగాయి. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌కు ప్రధాని మోడీ వివిధ బహుమతులు అందించారు. ఇందులో భగవద్గీత రష్యన్ ఎడిషన్,కాశ్మీరీ కుంకుమ పువ్వు,అసోం బ్లాక్‌టీ, బెంగాల్ ముర్షిదాబాద్ కు చెందిన వెండి టీ సెట్, మహారాష్ట్ర హస్త కళా తయారీ వెండి గుర్రం, ఆగ్రా నుంచి తెచ్చిన మార్బుల్ చెస్ సెట్ వంటివి ఉన్నాయి. ఇలా దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలకు ఆస్కారమిచ్చే ఆయా దేశాల ప్రాముఖ్యత కలిగిన కానుకలను ఇచ్చి పుచ్చుకోవడం ఓ సాంస్కృతిక మర్యాదగా బాసిల్లుతుంది. భారత్, రష్యాల మధ్య కుదిరిన ఒప్పందాలన్నీ ఐదేళ్ల పాటు ఉండే ఆర్థిక ఒప్పందాలు 'పంచవర్ష ప్రణాళిక'గా చెప్పాలి. తమిళనాడులోని కూడంకుళం అణువిద్యుత్ కేంద్రాన్ని, ప్లాంట్ నిర్మాణాలను త్వరలో వినియోగంలోకి తెచ్చేందుకు రష్యా హామీ ఇచ్చింది.భారత్ ప్రగతికి కాలొడ్డిన అమెరికా ప్రస్తావించిన అన్ని అంశాలకూ రష్యా భరోసా లభించడం ఆహ్వానించదగిన పరిణామం.రష్యాతో ఎలాంటి వాణిజ్య ఒప్పందాలు వద్దన్న అమెరికాను కానీ యూరప్ ఒత్తిళ్లకు గానీ లొంగని భారతీయ పాకుల వైఖరి ప్రశంస నీ యం. భారత్, రష్యాల మధ్య బంధం అత్యంత వ్యూహాత్మకమైనదని, వారి భేటీ ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపినట్లుగా చైనా అభివర్ణించింది.

కోపాన్ని జయించలేని వాడికి ఇతరుల సామర్థ్య లోపాన్ని విమర్శించే హక్కు ఉండదు.



ఇ.గిబ్బన్

పుస్తకాలు మాత్రమే చదవకు. మనుషులను కూడా చదువు. ముఖ్యంగా నిన్ను నీవు చదువుకో.



ఆస్కార్‌వైల్డ్

# పోలీసుల్లో మార్పు ప్రజలే తేగలరు!

**మన దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలలో పోలీసుల ప్రవర్తన వల్ల, అవినీతి వల్ల అనవసరపు కఠినత్వ ప్రదర్శన వల్ల ప్రజలకు దూరమవుతున్నారు. ప్రభుత్వాలు ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టదల్చుకున్నా అవి కాగితాలకే పరిమితమయ్యాయి. సైబర్ నేరాలు కృత్రిమ మేధస్సుతో ఉబికివస్తున్న వైవిధ్య భరిత ప్రశ్నలకు దీటుగా కార్యాచరణ ఇంకా సీరియస్‌గా పాలకులు తలపెట్టలేదు. పైపెచ్చు వారి రాజకీయ ప్రవర్తన రాజ్యాంగ వ్యతిరేకంగా పోలీసులను పార్టీల కార్యకర్తలుగా మార్చే పరిస్థితి ఏర్పడుతున్నది. దీనిని తక్షణం అధిగమించగలుగుతేనే నాలుగు రోడ్ల కూడలి నుంచి నిర్ణీత మార్గంలో సమాజానికి సేవ చేసే మార్గంలో ప్రయాణం చేసే అవకాశం ఉంటుంది. బ్రిటిష్ వారిచ్చిన కాలం చెల్లిన యూనిఫాం మార్చటంతో పోలీసుల్లో మార్పురాదు. మనదేశానికి పనికివచ్చే తీరులో పోలీసుల పని తీరులో మార్పును స్పష్టంగా తేవాలి.పోలీసు చట్టాన్ని కాపాడటంతో పాటు అమలు చేయాలి. చట్టాలను చుట్టాలుగా మార్చుకున్న పాల కుల చట్రంనుంచి పోలీసులు బయటపడ్డప్పుడే పోలీసును సమాజం ప్రేమిస్తుంది. సహకరిస్తుంది. ప్రజలు ప్రభుత్వాలు పూనుకుంటేనే అలాంటి మార్పు సాధ్యమవుతుంది.**



రావులపాటి సీతారాంరావు

ప్రభుత్వంలో ఒక భాగమైన పోలీసు వ్యవస్థ ప్రస్తుతం నాలుగు రోడ్ల కూడలిలో దిక్కుతోచకఉందా అన్న భావన ప్రజల్లో కలుగుతున్నదని చాలా మంది భావిస్తున్నారు. ప్రభుత్వంలోని ఇతర విభాగాలు కూడా ఉదాహరణకు, రెవెన్యూవ్యవస్థ, టాక్స్‌లు వసూలు చేసే వ్యవస్థ వ్యవసాయానికి చెందిన వ్యవస్థ, అడవులకు సంబంధించిన, విజ్ఞానాన్ని ప్రసాదించే చదువుల వ్యవస్థల్లాంటివి నాలుగు కూడళ్ల మధ్యలేవా అని ప్రశ్నించే ఆలోచన ఎవరికైనా కలగొచ్చు. పోలీసు వ్యవస్థకు మాత్రమే ప్రత్యేకంగా ఎందుకీ ప్రస్తావన? అడుగుతే జవాబు మాత్రం ఒక్కటే. దాదాపు కొన్ని వ్యవస్థలకే పరిమితమైన విభిన్న బాధ్యతలతో పోలీసు శాఖ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాల్సిన అవసరం ఉంది. కాబట్టి చట్టాలను అమలు చేసే అతి ముఖ్యమైన బాధ్యత ఆ శాఖకే ఉంది కాబట్టి. వ్యక్తిగత స్వేచ్ఛను అవసరం అనుకుంటే సంస్థల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కూడా కట్టడి చేసేఉద్యోగం, ప్రజాస్వామ్యపరంగా రాజ్యాంగ పరంగా ఆ శాఖకే సంక్రమించింది. కాబట్టి పోలీసు వ్యవస్థ పనితీరు భూతద్దంలో చూడకతప్పదు. ఆశాఖ వ్యవహార దక్షతనూ, పనితీరునూ జవాబుదారీతనాన్ని ప్రతి నిముషమూ ప్రశ్నించక తప్పదు. భూమితోపాటు మానవాళి ఈ ప్రపంచంలో భాగంగా ఉద్భవించి మమేకమై మొదట్లో సర్వ స్వతంత్రంగా గమనాన్ని సాగిస్తూ, తర్వాత తర్వాత చిన్నా భిన్నమైన సమూహాల నియంత్రణ, ధర్మం, న్యాయం, అవసరమని అనుభవం ద్వారా గుర్తించి తమంతట తామే క్రమశిక్షణ, జవాబుదారీతనం కోసం కొన్ని నియమాలు ఏర్పరుచుకొని ఆ నియమ నిబంధనలను అమలు చేసేందుకు ఒక సంస్థ తప్పనిసరి అని గుర్తించి, ఎవరికి తోచిన రీతిలోవారు కట్టుబాట్లు ఏర్పరుచుకొని, నియంత్రించటానికి, రక్షించుకోటానికి ప్రతి దేశంలోనూ, పోలీసు వ్యవస్థను ఏర్పరుచుకున్నారని మానవ చరిత్ర చెబుతున్నది. పోలీసు అన్న పేరే కానక్కర్లేదు. వివిధ పేర్లతో క్రమేపీ రక్షణ కోసం మానవాళిలో పొడచూపుతున్న నేర ప్రవృత్తి కట్టడి కోసం భౌగోళికంగా ఏర్పడిన ప్రతి ఖండంలోనూ ఈ సంస్థ ఉద్భవించి అలరారుతున్నది. పోలీసుల పుట్టుక, గత చరిత్ర ప్రస్తుతం అప్రస్తుతం కానీ రేఖా మాత్రంగా ఏ రూపంలో, ఎందుకోసం పోలీసులు పుట్టుకొచ్చారు అని జ్ఞప్తికి తెచ్చుకోవటానికి మాత్రమే ఈ నేపథ్యం ఇవ్వాల్సివచ్చింది. అసలు విషయానికి వస్తే మనదేశంలోని పోలీసులు అనతికాలంలోనే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మంచి పేరు సంపాదించుకున్న మాటనిజం. నేరాలు నిరోధించటంలోనూ, నేరాల దర్యాప్తులోనూ, పరిశోధనలోనూ, ఇతర దేశాల పోలీసులకు ఏమాత్రం తీసిపోని విధంగా, నైపుణ్యాన్ని ప్రతిభను ప్రదర్శించుకోవటమే కాకుండా ఇతర దేశాల ప్రభుత్వాలు ఎదు



ర్కోని గడ్డు సమస్యలను అతి చాకచక్యంగా పరిష్కరించుకోగలిగారు. దేశంలో ఉగ్రవాదుల చర్యలను తీవ్రవాదుల సమస్యను గణనీయంగా అణచివేయడంలోనూ అతి త్వరలోనే అనుభవాన్ని గడించి,ఫలితాలు సాధించారు. ముఖ్యంగా పంజాబ్‌లో కొన్నేళ్లక్రిందట ఎదుర్కొన్న, ఖలిస్తాన్ వేర్పాటు వాదాన్ని నియంత్రించటంలో శ్రీలంక ఎల్.టి.టి.ఇ సమస్యను పరిష్కరించటంలో ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ లాంటి నాయకులను కోల్పోయినా పోలీసులు సమర్థవంతంగా ఇతర బలగాల తోడ్పాటుతో శాంతి భద్రతలను కాపాడగలిగారు. వి.ఐ.పిల బందోబస్తు, ట్రాఫిక్ సమస్య, ప్రాంతీయవాదాల చిక్కుముడులు, కులమత వర్గవైషమ్యాలు వెలికి తెచ్చే శాంతిభద్రతల సవాళ్లు నిత్యమూ ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. సమస్యలకు తగ్గ బలగాలు అందుబాటులలోని పరిస్థితి. నిష్పత్తి పరంగా ర్యాంకులపరంగా సంఖ్యల్లో కొరత కొట్టొచ్చేట్లు కనపడుతున్నా పోలీసులు వెనక్కి తగ్గకుండా అహర్నిశలూ పనిచేస్తూ ఎత్తిన జెండాను కిందకు దింపకుండా కష్టాలను అధిగమిస్తున్నారు. సానుకూలంగా సమీక్షిస్తే వివిధ రకాల ఇబ్బందులకూ, సవాళ్లకూ, జవాబు ఇవ్వగలుగుతున్నా నిజానికి ఫైర్ ఫైంటిగ్ ఆపరేషన్స్‌తోనే కాలం గడుపుతున్న నిజాన్ని ఎవరూ కాదనలేరు. ఇప్పటివరకూ వ్యవస్థ నిత్యమూ ఏర్పడుతున్న ప్రతిబంధకాలనూ, గడ్డుకాలాన్ని అధిగమిస్తూ అనుభవం వల్ల వెసులుబాట్లు కల్పించుకుంటూ ముందడుగు వేస్తున్నది. అయితే ముందు ముందు ఇలాంటి గుడ్డిలో మెల్లలాంటి సంతృప్తి కలిగించే వాతావరణమూ, పరిస్థితులూ, పరిణామాలు ఉండకపోవచ్చు. ఆధునిక యుగంలో అనుకూల మార్పులతోపాటు వ్యతిరేకత మూటగట్టుకొని వచ్చే మార్పులను కాదనక తప్పదు.పోలీసువ్యవస్థ తనను తాను సంస్కరించుకొని ప్రజలకు సానుకూలంగా తయారుకాక తప్పదు. స్థూలంగా రిక్రూట్‌మెంట్, శిక్షణల్లో మార్పులతోపాటు వ్యవహారశైలి కూడా పోలీసులు మార్చుకోక తప్పదు. సమాజంలో పోలీసుల జోక్యం జనాభావారీగా 10 శాతం మించి ఉండదు. తొంబై శాతం ప్రజలకు పోలీసుల రక్షణ మానసిక తృప్తి కలిగించేదే. ట్రాఫిక్ బందోబస్తు వ్యవహారాల్లో మాత్రమే పోలీసులు ప్రత్యక్షంగా తోడ్పడగలరు.ఆవిధంగా విహంగ వీక్షణంగా పోలీసు చేతలను గమనించవచ్చు. మారిన కాలంలో కొన్ని గడ్డు సమస్యలు పోలీసులు వృత్తిపరంగా ఎదుర్కోక తప్పటం లేదు. ఇతర దేశాల్లో పోలీసులతో భయంతోనో, గౌరవంతోనో ప్రజలు వ్యవహరించగలుగుతున్నారు. మన దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలలో పోలీసుల ప్రవర్తన వల్ల, అవినీతి వల్ల అనవసరపు కఠినత్వ ప్రదర్శన వల్ల ప్రజలకు దూరమవుతున్నారు. ప్రభుత్వాలు ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టదల్చుకున్నా అవి కాగితాలకే పరిమితమయ్యాయి. సైబర్ నేరాలు కృత్రిమ మేధస్సుతో ఉబికివస్తున్న వైవిధ్య భరిత ప్రశ్నలకు దీటుగా కార్యాచరణ ఇంకా సీరియస్‌గా పాలకులు తలపెట్టలేదు. పైపెచ్చు వారి రాజకీయ ప్రవర్తన రాజ్యాంగ వ్యతిరేకంగా పోలీసులను పార్టీల కార్యకర్తలుగా మార్చే పరిస్థితి ఏర్పడుతున్నది. దీనిని తక్షణం అధిగమించగలుగుతేనే నాలుగు రోడ్ల కూడలి నుంచి నిర్ణీత మార్గంలో సమాజానికి సేవ చేసే మార్గంలో ప్రయాణం చేసే అవకాశం ఉంటుంది. బ్రిటిష్ వారిచ్చిన కాలం చెల్లిన యూనిఫాం మార్చటంతో పోలీసుల్లో మార్పురాదు. మనదేశానికి పనికివచ్చే తీరులో పోలీసులపనితీరులోమార్పును స్పష్టంగా తేవాలి.పోలీసు చట్టాన్ని కాపాడటంతో పాటు అమలు చేయాలి. చట్టాలను చుట్టాలుగామార్చుకున్న పాలకుల చట్రంనుంచి పోలీసులు బయటపడ్డప్పుడే పోలీసును సమాజం ప్రేమిస్తుంది. సహకరిస్తుంది. ప్రజలు ప్రభుత్వాలు పూనుకుంటేనే అలాంటి మార్పు సాధ్యమవుతుంది. •

# అవినీతి అంతమే యువత నినాదం

ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి

నేటి ప్రపంచ మానవాళి పలు సవాళ్లు, అసమానతలు, అన్యాయాలు, విషాదాలు, మారణహోమాలు, అపరిమిత అవినీతి చేష్టలు లాంటి సమస్యలతో సతమతం అవుతున్నది. ప్రపంచ యువత అనేక రంగుల కలలు, ఎదగాలనే ఆకాంక్షలతో ముందుకు సాగడానికి ప్రయత్నాలు చేస్తున్నవేళ అవినీతి, లంచగొండితనం లాంటి చెదలు వారిని ఎదుగుదలను/ ఉద్యోగ ఉపాధులను/విద్యా అవకాశాలను/నైపుణ్య ప్రదర్శనలను/వైద్య ఆరోగ్య సంరక్షణను అడ్డుకోవడం,యువతలో అశాంతికి ఆజ్యం పోయడం జరుగుతున్నది. దీనికి తోడుగా అవినీతి చెదలు విస్తరిస్తూ పర్యావరణ విధ్వంసం, ప్రతికూల వాతావరణ మార్పులకు కారణం అవుతున్నది. ప్రపంచవ్యాప్త దాగాపు 2బిలియన్ల యువత అవినీతికి వ్యతిరేకంగా ప్రమాణం చేసి, బలీయ శక్తిగా ఎదిగి, నైతికతకు పట్టం కట్టి, అక్రమాల కట్టడికి నడుం బిగిస్తేనే ఉజ్వలభవిత దర్శనమిస్తుందని తెలుసుకోవాలి. ప్రపంచ యువత నైతిక ప్రవర్తన, పారదర్శకత, జవాబుదారీతనాన్ని డిమాండ్‌చేస్తూ అవినీతి నిర్మూలనకు పూనుకోవాలని, ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ప్రపంచమే ఒక యుద్ధ క్షేత్రంగా మారి మానవత్వం మసకబారుతుందని గుర్తుంచుకోవాలి. ఆధునిక పౌర సమాజంలో వేళ్లూనుకుపోయిన అవినీతి చెదలు, లంచాల పీడలను పెకిలించడానికి యువశక్తి మాత్రమే చొరవ చూపాలి. యువతలో అవినీతి నిర్మూలన పోరాటాగ్నిని రగల్చడానికి ఐరాస నేతృత్వంలో 2004 నుంచి ప్రతి ఏటా 09 డిసెంబర్ రోజున ప్రపంచ దేశాలు అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినం(ఇంటర్నేషనల్ ఆంటీకరప్షన్ డే) పాటించుట జరుగుతోంది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం 2025 ఇతివృత్తంగా అవినీతి నిర్మూలనతో మానవ గౌరవానికి ప్రోత్సాహం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. అవినీతి నిర్మూలనకు యువ యోధుల్లో నైతిక ప్రవర్తన, నీతివంతమైన సమాజ స్థాపన, లంచగొండి గుణాలను పాతరేయడం, నీతి నిజాయితీల ప్రాధాన్యాన్ని పలు వేదికల్లో చర్చించడం, అక్ర మార్కుల భరతం పట్టడం,లంచావతారులను అవినీతి నిరో ధక శాఖ ద్వారా పట్టించడం, నీతిమంతులను సన్మానించడం, పారదర్శక పాలన ప్రయోజనాలను అవగాహన పర్చ డం, అవినీతికి వ్యతిరేకంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా ప్రచారం చేస్తున్నారు. ఈ ఏడాది హాష్‌ట్యాగ్‌గా యునైటెడ్ అగెనిస్ట్ కరప్షన్ అనే నినాదాన్ని తీసుకున్నారు. భారత్‌లో అవినీతి, లంచగొండిత నం నిత్య నినాదంగా, సర్వవ్యాప్తం అయింది. వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు, సర్పంచ్ నుంచి కేంద్ర మంత్రి వరకు ఎవ్వరి చరిత్ర చూసినా అవినీతి, అక్రమార్జనల కంపు కొడుతున్నది. లంచం ఇవ్వనిదే చిన్న చీమైనా కుట్టడం లేదు. అవినీతి చేయని అధికారి కనిపించడం అసాధ్యంగా తోస్తున్నది. నిత్యం అవినీతి నిరోధక శాఖ పన్నిన వలలో అవినీతి తిమింగలాలు పడుతూనే ఉన్నాయి. అనివీతి నిర్మూలనకు చేసిన చట్టాలకు లంచాల కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నాయి. మన దేశంలో అవి నీతి నిర్మూలన చట్టం 1988, భారతీయ న్యాయ సంహిత2023, లోక్‌పాల్, లోకాయుక్త, విజిల్ బ్లోయర్స్ ప్రొటెక్షన్ ఆక్ట్2014, సివిసీ, సిబిఐ, రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ లాంటివి భారత్‌లో అమలు అవుతున్నాయి. ప్రపంచ దేశాల్లో అవినీతిని కొలిచే సూచికలను ట్రాన్స్‌ఫరెన్సీ ఇంట ర్నేషనల్ అధ్యయనం చేసి వివిధ దేశాల జాబితాను తయారు చేస్తు న్నది. 2025లో విడుదలైన 'గ్లోబల్ కరప్షన్ పర్‌సెప్షన్ ఇండెక్స్(ప్రపంచ అవినీతి సూచీ) ప్రకారం 180 దేశాల జాబితాలో భారత్‌కు 96వ స్థానం దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా అవినీతిని అంతం చేయడానికి యువతను ఏకం చేస్తూ శక్తివంతం చేయడం, ప్రపంచ వ్యాప్తంగా సంఘీభావం ప్రకటించడం, చట్టాల అమలు, ప్రభుత్వ పని తీరును మెరుగుపరచడం లాంటి చర్యలు నిరంతరం ఉద్యమంగా కొనసాగాలి. ప్రతి ఒక్కరు 'అవినీతికి నో' చెప్పాలి. అవినీతి, అక్రమార్జన, అధికార దుర్వినియోగం, మోసాలు, లంచాలు లాంటి దురాలోచనలు ప్రపంచాభివృద్ధి కి ప్రతిబంధకాలని తెలుసుకోవాలి. అవినీతి శృంఖలాలను ఛేదిద్దాం,అక్రమార్జన పరుల భరతంపడదాం, నైతిక ప్రవర్తన ఆయుధాలను సిద్ధం చేద్దాం. మనందరం ఏకమైతే, లంచగొండితనం తోక ముడుస్తుంది. అవినీతి ఆలోచన మానవాళి అభివృద్ధికి గొడ్డలి పెట్టు, దేశభక్తి గొడ్డలితో అవి నీతి విష వృక్షాన్ని నిర్దయగా నరికేద్దాం. అవినీతి అంతమే యువత నినాదం కావాలి. •

# నాయకుల ఎంపికకూ వేలం పాటలా?



డాక్టర్ నీలం సంపత్

పల్లెలే దేశానికి పట్టు గొమ్మలు, స్థానిక స్వపరిపాలన ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతుంది. తద్వార దేశ సర్వతోముఖాభివృద్ధికి రాచబాటలు ఏర్పడతాయి.భారత దేశ ఆత్మ పల్లెల్లోనే వుంది.రాజకీయాలకు అతీతంగా గ్రామాలకు ఎన్నికలుజరిపి ఆయా గ్రామాలలో ప్రజల సర్వతోముఖాభివృద్ధికి నిస్వార్థ సేవతో కృషి చేసే సామర్థ్యంతో పని చేయాలని భావించే నాయకులనే ప్రజా ప్రతినిధులుగా ఎంపిక చేసుకునే వెసులుబాటును ప్రజలకు స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన రాజ్యాంగ సంస్థ అయినఎన్నికల కమిషన్ కల్పించిన విషయం బహిరంగ రహస్యమే.ఆ ఎన్నికల ప్రక్రియలో భాగంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల ఎన్నికల జాతర కోలాహలంగా కొనసాగుతోంది. సదరు ఎన్నికల్లో వేలం పాటలతో విజేతల ఎంపిక జరగకుండా, సమర్థులైన అభ్యర్థులను పోటీలకు ఆహ్వానించాలి. వారిలో అత్యంత సమర్థులైన వ్యక్తులనే తమ గ్రామాలకు సర్పంచులుగా, తమ వార్డులకు సభ్యులుగా ఎన్నుకునే వెసులుబాటును ఎన్నికల కమిషన్ కల్పించాలి.ఏక గ్రీవాల ద్వారా ఆయా గ్రామాల ప్రజలందరికీ ఆమోదయోగ్యుడైన నిజాయితీ, నిబద్ధత గల నాయకుల ఎన్నిక జరిగితే అది అభినందనీయమే. ఐతే అది జరుగుతుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా భావించక తప్పదు.నిజానికి అలా జరిగినప్పుడే సమర్థ నాయకత్వం లభించి వారి నేతృత్వంలో పంచాయతీలు ప్రగతి పథంవైపు పరుగులు పెడతాయని చెప్పక తప్పదు. తెలంగాణలోని గ్రామాలలో కొనసాగుతున్న పంచాయతీల ఎన్నికల్లో డబ్బులున్న వారే తమ ఐదేళ్ల పదవీకాలంలో ఓ యాభై లక్షలతో లేదా కోటీ, రెండు కోట్ల రూపాయలతో ఆయా గ్రామాలలో గుడులూ ,చర్చీలు, మసీదులూ, కమ్యూనిటీ హాల్స్,అంతర్గత రోడ్ల నిర్మాణం, రక్షిత మంచినీటి సదుపాయాల లాంటి సౌకర్యాలను సమకూరుస్తామనే హామీలతో గ్రామాలలో ప్రజలతో ఒప్పందాలను కుదుర్చుకుంటూ ఏకగ్రీవాలకు తెరదీస్తుండడం గమనార్హం. ఈ క్రమంలో ఒకవేళ పోటీఏర్పడితే వేలంగా మార్చి అధిక మొత్తం చెల్లిస్తామన్న వారే పదవులను చేజిక్కించుకుంటున్నారనే వార్తలుఆందోళన కలిగిస్తున్నాయి. బెదరింపులూ, బలప్రయోగాలు సైతం ఏకగ్రీవాలకు కారణమౌతున్నాయనే వాదనలు కూడ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తొలి విడత ఎన్నికలలో 395, రెండో విడతలో 415 ఏకగ్రీవాలు ఎలాంటి ప్రలోభాలకు,బల ప్రయోగాలకు,ఒత్తిళ్లకు, బెదిరింపులకు తావు లేకుండా పూర్తి ప్రజాస్వామ్యయుతంగా జరిగినవేనని ఎన్నికల కమిషన్ చెబుతున్న వైనం పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తమోతున్నాయి.రాజ్యాంగ నిబంధనల ననుసరించి ఎన్నికల కమిషన్ నియమాల ప్రకారం ఏ రాజకీయ పార్టీ కూడా తమపార్టీ ఎన్నికల గుర్తుతో ప్రత్యక్షంగా ఈ ఎన్నికలలో పాలుపంచుకోవడానికి వీల్లేదు. ఈ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రాంతీయ,జాతీయ పార్టీలనే తేడా లేకుండా అన్ని రాజకీయ పార్టీలు పోటాపోటీగా ఈ ఎన్నికల సమరంలో పాలుపంచుకుంటూ పెద్ద ఎత్తున డబ్బులను వెచ్చిస్తూ ఏకగ్రీవాల రూపంలో వేలం పాటల



ద్వారా అధికారాన్ని చేజిక్కించుకుంటున్న వైనంతో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉనికికి భంగం కలుగుందనే బుద్ధిజీవుల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది.తద్వారా ధనస్వామ్యం చేతుల్లో ప్రజాస్వామ్యం బందీగా మారుతుందేమోననే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243(జి) స్థానిక స్వపరిపాలన ఉద్దేశ్యంపరిపాలన,రాజకీయ, సాంఘిక సమానత్వాన్ని సాధించడం అనే నిర్దేశాన్ని బడా నేతలు,పెత్తం దారులు తోసి రాజంటూ ధన,కుల,మత ప్రమేయంతో పెద్దఎత్తున ఏకగ్రీవాలను ప్రోత్సహిస్తుండడం ఎన్నికలలో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమే. ఈ చర్యలు అధికార, విపక్ష పార్టీల నేతల సూచనలతోనే ముందుకు సాగుతున్నవైనం బహిరంగ రహస్యమే.ఫలితంగా స్థానిక స్వపరిపాలన డబ్బులున్న వారి చేతుల్లో బందీగా మారుతుందనేది నిర్వివాదాంశమే.ఇలాంటి అప్రజాస్వామిక విధానాలను ప్రభుత్వం, న్యాయవ్యవస్థ నివారించాలంటే తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించాల్సిందేననేది న్యాయ నిపుణుల నిశ్చితాభిప్రాయం. పార్టీల సంస్థాగత ఎన్నికల తంతే ఇక్కడ కొనసాగుతోంది. విశాలమైన ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు స్వేచ్ఛ సమానత్వ సాధనకు సంబంధించి రాజ్యాంగ నిబంధనల స్ఫూర్తితో ధన, కుల,మత, వర్ణ, వర్గ విచక్షణకు అతీతంగా ప్రజల సమాన అభివృద్ధి కోసం ముందుకు సాగే లక్ష్యంతోనే మా రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటిస్తున్న అన్ని రాజకీయ పార్టీలు, వారి పార్టీల నిర్మాణానికి సంబంధించిన సంస్థాగత ఎన్నికలలో మాత్రం ప్రజాస్వామ్య స్ఫూర్తిని తోసిరాజంటూకోట్ల రూపాయల సంపదతో పాటు, కులాలను, మతాలను,వర్ణాలను, వర్గాలనే బలమైన ప్రాతిపదికలుగా భావిస్తూ సీల్డ్‌కవర్ ద్వారానే నాయకుల ఎంపికకు పూనుకుంటున్నారు.పార్టీల నియమావళి ప్రకారంఎన్నికల తంతుని తూతూ మంత్రంగానే కొనసాగిస్తున్నాయి. ఆ అలవాటే ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవాలకు, వేలం పాటలకు ఊపిరులూదుతున్నదేమోననే భావన కలుగుతుంది. రాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి ధన, కుల,మత, వర్ణ, వర్గ విచక్షణకు ఆస్కారమే లేకుండా ప్రజలు తమ ఓటు హక్కులను వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దే. అందులో భాగంగా మాడల్ కోడ్ మానిటరింగ్ ఆఫీసర్ల నియామకంతో పాటు స్ట్రాటజిక్ సర్వేయలెన్స్ టీమ్‌ల ఏర్పాటుకు అదనంగా మొబైల్ టీమ్‌లతో,వ్యయ పరిశీలకుల నియామకంతో నిరంతరపర్యవేక్షణలో వివిధ రకాల ఎన్నికల అక్రమాలను, ప్రలోభాలను అరికట్టే చట్టపరమైన బాధ్యతలను నిర్వర్తించే క్రమంలోఎన్నికల విధినిర్వహణలోభాగంగా మంత్రులూ,ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లను సైతం ఎన్నికల అధికారులు తనిఖీ చేస్తున్నప్పటికీ ప్రలోభాల వరదలో ఎన్నికల నియమాలు కొట్టుకుపోకుండా ఆపలేకపోతున్నాయేమోనని పరిశీలకులనుకుం టున్నారు.ఒకాయన ఐదేళ్ల పాటు ఫ్రీ కేబుల్, ఉచిత వైఫై సదుపాయాలను కల్పిస్తానంటున్నాడు.మరో గ్రామంలో ఐదేళ్లపాటు ఉచితంగా క్షవరంచేస్తానని హామీఇస్తున్నాడు. ఎంత మంది నిజాయితీ పరులైన అభ్యర్థులను తమ ప్రజా ప్రతినిధులుగా ఎంపిక చేసుకుని తమతమ గ్రామాలలో వారికి అధికారాన్ని అప్పగించి గ్రామ స్వరాజ్యస్థాపన కోసం ఊపిరులూదడానికి ఓటర్లుగా తమ వివేకాన్ని ప్రదర్శిస్తారో? లేదా ప్రలోభాల వలలో చిక్కుకుని తమ ఐదేళ్ల భవిష్యత్‌ని చేతులారా తామే కాలరాచుకుంటారో? రాబోయే ఎన్నికల ఫలితాలే తేల్చి చెప్పాల్సి వుంది. •

# ప్రజావాక్కు



## వినూత్న కార్యక్రమాలు

పాఠశాల విద్యార్థుల్లో భూభౌగోళికఅవగాహన, స్థల నిర్ధారణ సామర్థ్యం, విశ్లేషణాత్మక ఆలోచన వంటి నైపుణ్యాలుపెంపొందించాల్సి నఅవసరంరోజురోజుకూ పెరుగుతోంది.పటాల శాస్త్రంపై ఆసక్తి కలిగించే కార్యక్రమాలు విద్యార్థులలో కొత్త అన్వేషణా భావనకు దారితీస్తాయి. ఇటీవలి కాలంలో పటాలఆధారిత ప్రశ్నోత్తర కార్యక్రమాలు, పటం పరిశీలనపై ఆధారితమైన కార్యకలాపాలుపాఠశాల స్థాయిలో మంచి స్పందనను పొందుతున్నాయి. ఇవి విద్యార్థులకు పాఠ్యపుస్తక పరిజ్ఞానాన్ని ప్రపంచంతో అనుసంధానం చేసే అరుదైన అవకాశాన్ని కల్పిస్తున్నాయి. భౌగోళిక స్థితిగతులు, దూరాల అంచనా, దిశలను గుర్తించడం, ప్రకృతి వైవిధ్యాలను పటాల రూపంలో అర్థం చేసుకోవడం వంటి అంశాలు భవిష్యత్తు విద్యా, వృత్తి రంగాల్లో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు చిన్న వయసులోనే పటాల శాస్త్రంపై అవగాహన కల్పించడం అభినందనీయమైన విషయం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ఆలోచించాల్సిందే..

పాలన ఎంత బాగా చేసినా ప్రజలకు ఎన్ని సంక్షేమ పథకాలు అందించినా కొంత కాలానికి ప్రభుత్వాలపై వ్యతిరేకత రావటం సహజం. ప్రజావ్యతిరేకత కారణంతోనే రాష్ట్రాలలోప్రభుత్వాలుమారుతుంటాయి.అయితే ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలోనే ఇలా జరుగుతోందని కాని బిజెపి పాలిత రాష్ట్రాలలో కాదు. ఇదంతా చూస్తుంటే ఎక్కడో ఏదో గోల్‌మాల్ జరుగుతోందని కొత్త ఓట్లను సృష్టిస్తున్నారని ఉన్న ఓట్లను మాయం చేస్తున్నారనే మాట నిజమేననిపిస్తోంది.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## అసత్య ప్రచారాన్ని నమ్మకూడదు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచేది తామేనని మా సీటు మాకే దక్కబోతోందని నవంబరు 14వ తారీఖు నుంచి బిఆర్ఎస్ దశ తిరగబోతోందని ఆ రోజు నుంచే కాంగ్రెస్ పతనం కూడా ప్రారంభం కాబోతోందని రెండేళ్ల నుంచి రేవంత్ రాష్ట్రానికి ఏమీ చేయలేదని ఎన్నికల ప్రచార సభల్లో చెప్పుకున్నారు బి.ఆర్.ఎస్‌నాయకులు.అయితే వారు అన్నవి ఏవీజరగలేదు. వారుకన్న కలలు కల్లలయ్యాయి.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## భగవద్గీత గురించి తెలుసుకోవాలి

భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించే నాటికి అమెరికా రష్యాలు రెండుఅద్వితీయ శక్తులుగా ఉండేవి.స్వతంత్ర భావాలతో జీవించాలనే ఉద్దేశంతో వాటికిదూరంగా ఉంటూనే శత్రుత్వం పెంచుకోకుండా రెండిట్లోని మేలువిధానాలను ఎంచుకొని అలీన విధానాన్ని రూపొందించారు ప్రథమ భారత ప్రధాని, నవభారత నిర్మాత,పండిట్ జవహర్లాల్ నెహ్రూగారు.ఇటీవల రష్యా అధ్యక్షులు పుతిన్ గారు భారత పర్యటనకు వచ్చినప్పుడు ఆయనకు నరేంద్ర మోడీ జీ భగవద్గీతను బహుకరించారు. నిజానికి భగవద్గీతను మోడీజీ ఏనాడూ చదవలేదు,చదవలేరు కూడా. ఎవరైనా చెప్తే వినడంతెప్పించి దానిని స్వతంత్రంగా అర్థం చేసుకునే శక్తి ఆయనకు లేదు. నిజానికి ఆ పుస్తకం మీద ప్రమాణం చేసి న్యాయస్థానాల్లో న్యాయాన్ని చెప్పడం కూడా అర్థరహితమే అనిపిస్తూ ఉన్నది. ఆ పుస్తకంలో ఏముందో జడ్జిలకు కూడా తెలియదు అన్నది కఠోర సత్యం. ఇక నేరస్తులకు ,నేరస్తులనే పేరుతో బోనులో ప్రవేశపెట్టిన వారికి కూడా తెలియదన్నది కూడా నిజం. జననంఎంత సహజమో మరణం అంతే సహజం. చంపడానికి దేవుడే కారణం అని చెప్పడం అర్థరహితం.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## శబ్దకాలుష్యాన్ని నియంత్రించాలి

భారత్ క్రికెట్‌జట్టు మ్యాచ్ గెలిచినా ఏదైనా టోర్నమెంట్‌లో కప్ కొట్టుకొచ్చినా క్రికెట్ అభిమానులు హ్యాపీగా ఫీలవుతారు. అయితే ఆ హాపినెస్‌ని పరస్పరంఅభినందనలు తెలుపుకోవటంతోనుమిఠాయిలు పంచుకోవటంతోను ఆపేయాలి. లేదూ చిచ్చుబుడ్లు,చక్రాలు, కాకరపువ్వొత్తులు, మతాబులతోను సరిపెట్టుకోవాలి. అంతేకాని వృద్ధులు, రోగులు, మహిళలు, పసిపిల్లలు నిద్రించే సమయంలో పెద్ద శబ్దాలు వచ్చే బాంబులు, సీమటపాకాయలు పేల్చటం సరికాదు. ఒకరి సంతోషం మరొకరిని ఇబ్బంది పెట్టేలా ఉండకూడదు.

- మిథునం, హైదరాబాద్

## క్షేత్ర స్థాయి విచారణలు అవసరం

వివిధ రకాల సమస్యలు పరిష్కరించాలని ప్రజలు ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదులు చేసిన దరఖాస్తుదారుని వద్దకు వెళ్లి క్షేత్ర స్థాయిలో సమస్య పరిష్కారం చేయాలి. విచారణ చేయకుండా రిపోర్ట్ రాయడం సరి కాదు. అధికారులు పరిస్థితిని ఫోటోలు తీయాలి. అడగాలి పరిశీలించి న్యాయం చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అమెరికా, ఉక్రెయిన్ శాంతిచర్చలకు బ్రేక్!

## జెలెన్‌స్కీ ముందుకురావడం లేదంటూ ట్రంప్ వ్యాఖ్య



**ఫ్లోరిడా, డిసెంబరు 8:** ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా మధ్యవర్తిత్వంతో జరుగుతున్న శాంతి చర్చలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా ప్రతిపాదించిన శాంతి ప్రణాళికను ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ ఇంకా చదవలేదని, చర్చలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన సిద్ధంగా లేరని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఫ్లోరిడాలో మూడు రోజుల పాటు అమెరికా, ఉక్రెయిన్ అధికారుల మధ్య చర్చలు ముగిసిన తర్వాత ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. కెన్నెడీ సెంటర్ ఆనర్స్‌కు హాజరయ్యే ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇంకా ప్రతిపాదనను చదవలేదని తెలిసి నేను కాస్త నిరాశ చెందాను. ఉక్రెయిన్ అధికారులు దీన్ని ఇష్టపడుతున్నారు. కానీ, ఆయన మాత్రం సిద్ధంగా లేరని అన్నారు. రష్యా ఈ ప్రతిపాదనకు అనుకూలంగానే ఉందని తాను భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ విషయంపై జెలెన్‌స్కీ స్పందించారు. చర్చల్లో పాల్గొన్న అమెరికా అధికారులతో తాను ఫోన్‌లో మాట్లాడానని, పూర్తి వివరాలు తెలుసుకున్నానని వెల్లడించారు. "శాంతిని సాధించడానికి అమెరికాతో కలిసి చిత్తశుద్ధితో పనిచేయడానికి ఉక్రెయిన్ కట్టుబడి ఉంది" అని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అయితే, శాంతికి మార్గం చాలా సంక్లిష్టంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు ఈ ప్రతిపాదనను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అధికారికంగా ఆమోదించలేదు. గత వారం ఆయన మాట్లాడుతూ, ఈ ప్రణాళికలోని కొన్ని అంశాలు ఆచరణ సాధ్యం కావని అన్నారు. కానీ, అమెరికా కొత్త జాతీయ భద్రతా వ్యూహాన్ని క్రెమ్లిన్ స్వాగతించింది. చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి మొగ్గు చూపడాన్ని తాము స్వాగతిస్తున్నామని తెలిపింది. ఈ రాజకీయ చర్చలు ఒకవైపు జరుగుతున్నప్పటికీ, ఉక్రెయిన్‌పై రష్యా దాడులు మాత్రం ఆగలేదు. వారాంతంలో జరిగిన దాడుల్లో నలుగురు మృతి చెందారు. నిన్న ఒక్కరోజే ఖార్కివ్ ప్రాంతంలో జరిగిన షెల్లింగ్‌లో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోగా, మరో 10 మంది గాయపడ్డారు.

## ప్రియుడి నిర్లక్ష్యంవల్లనే పర్వతారోహకురాలు మృతి

### ఆస్ట్రియా పోలీసులు కేసు నమోదు



**వియన్నా, డిసెంబరు 8:** ఆస్ట్రియాలో అత్యంత ఎత్తైన గ్రాస్‌గ్లాక్నర్ పర్వతంపై జరిగిన ఒక విషాద ఘటనలో 33 ఏళ్ల కెర్‌స్టిన్ గర్ట్‌నర్ అనే మహిళ చలికి గడ్డకట్టి ప్రాణాలు కోల్పోయింది. ఆమె మృతికితీవ్ర నిర్లక్ష్యమే కారణమన్న ఆరోపణలపై ఆమె ప్రియుడు, అనుభవజ్ఞుడైన పర్వతారోహకుడు థామస్ ప్లాంబర్గర్ (39)పై అధికారులు హత్య కేసు నమోదు చేశారు. ఈ ఏడాది జనవరిలో కెర్‌స్టిన్, థామస్ ఇద్దరూ గ్రాస్‌గ్లాక్నర్ పర్వతాన్ని అధిరోహించడం ప్రారంభించారు. అనుకున్న సమయం కంటే రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరడంతో వారు తీవ్ర ప్రతికూల వాతావరణంలో చిక్కుకున్నారు. మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, పెనుగాలుల ధాటికి కెర్‌స్టిన్ తీవ్రంగా అలసిపోయి, నీరసించిపోయింది. పర్వత శిఖరానికి కేవలం 150 అడుగుల దూరంలో ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రాసిక్యూటర్ల కథనం ప్రకారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో థామస్ సహాయం కోసం వెళ్తున్నానని చెప్పి కెర్‌స్టిన్‌ను అక్కడే ఒంటరిగా వదిలి వెళ్లాడు. చలి నుంచి రక్షణ కల్పించేందుకు తన వద్ద ఉన్న ఎమర్జెన్సీ దుప్పట్లు లేదా ఇతర సామగ్రిని కూడా ఆమెకు ఇవ్వలేదని వారు ఆరోపించారు. సహాయక బృందాలకు సమాచారం ఇవ్వడంలో గంటల తరబడి ఆలస్యం చేయడమే కాకుండా, తొలి కాల్ తర్వాత తన ఫోన్‌ను సైలెంట్‌లో పెట్టాడని తెలిపారు. తీవ్రమైన గాలుల కారణంగా సహాయక బృందాలు మరుసటి రోజు ఉదయానికి కానీ అక్కడికి చేరుకోలేకపోయాయి. అప్పటికే కెర్‌స్టిన్ మరణించింది. ఈ కేసులో థామస్‌పై తీవ్ర నిర్లక్ష్యంతో హత్యకు పాల్పడినట్లు అభియోగాలు మోపారు. నేరం రుజువైతే అతనికి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అయితే, ఇది కేవలం ఒక దురదృష్టకర ప్రమాదమని అతని తరఫు న్యాయవాది వాదిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ 2026 ఫిబ్రవరి 19న జరగనుంది.

## ఎస్సీఎస్టీలకూ క్రీమీలేయర్ వర్తింపచేయడంపై కట్టుబడి ఉన్నా!

### చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు కూడా క్రీమీలేయర్ విధానాన్ని వర్తింపజేయాలని తాను ఇచ్చిన తీర్పుపై సొంత వర్గం నుంచే తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నానని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ వెల్లడించారు. రిజర్వేషన్ల ఫలాలు నిజంగా వెనుకబడిన వర్గాలకు చేరాలన్నదే తన ఉద్దేశమని ఆయన తన వైఖరిని గట్టిగా సమర్థించుకున్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి కుమారుడికి, గ్రామ పంచాయతీ పాఠశాలలో చదివిన ఒక కూలీ కుమారుడికి ఒకే రకమైన కొలమానం వర్తింపజేయడం రాజ్యాంగం చెప్పిన సమానత్వం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. రిజర్వేషన్ ప్రయోజనాలు పొంది సుప్రీంకోర్టు జడ్జి అయ్యాక, ఇప్పుడు ఇతరులకు ఆ ఫలాలు అందకుండా చేస్తున్నానని తనపై ఆరోపణలు చేశారని గవాయ్ గుర్తు చేసుకున్నారు. ఈ విమర్శలు రాజ్యాంగ నిబంధనలపై అవగాహన లేమితో చేస్తున్నారని ఆయన అన్నారు.



# నెహ్రూ సేవలకు మరకలంటించలేరు

**స్వాతంత్ర్యపోరాటంలో బిజెపి పూర్వీకులేంచేశారు?**
**నెహ్రూ పేరు లేకుండా ఏ చర్చయినా జరపగలరా?**
**ప్రధాని మోడీ వ్యాఖ్యలకు గౌరవ్ గగోయ్ కౌంటర్**
**వందేమాతరంపై చర్చ ప్రజల దృష్టి మరల్చేవ్యూహామే: ప్రియాంకగాంధీ**
**అంతా రాజకీయమేనా? ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్**

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన చర్చ సందర్భంగా కాంగ్రెస్ ఉప నాయకుడు గౌరవ్ గొగోయ్ ఆవేశపూరితంగా మాట్లాడుతూ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. జాతీయ గీతంపై కాంగ్రెస్ పార్టీ 1937 నిర్ణయంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన విమర్శలకు ప్రతిస్పందిస్తూ, స్వాతంత్ర్య పోరాటానికి బిజెపి రాజకీయ పూర్వీకుల సహకారాన్ని గొగోయ్ ప్రశ్నించారు. "మీ రాజకీయ పూర్వీకులు వందేమాతరం ఉద్దేశాన్ని ఎప్పుడు నెరవేర్చారో నేను అడగాలనుకుంటున్నా? మీరు బ్రిటిషు వారికి వ్యతిరేకంగా ఎప్పుడు తిరుగుబాటు చేశారు? బెంగాల్, రవీంద్రనాథ్ ఠాగూర్ సాంస్కృతిక వారసత్వాన్ని అర్థం చేసుకోవడంలో పాలక పార్టీ విఫలమైంది" అని తీవ్ర ఆరోపణలు చేశారు. అసోంలో డి-ఓటర్ సమస్యను ఎదుర్కొంటున్న బెంగాలీల దుస్థితిని ఎత్తి చూపారు. వందేమాతరం గీతానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చి జాతీయగీతం చేసిందని గౌరవ్ గొగోయ్ వివరించారు. చర్చ ఏదైనా జవహర్‌లాల్ నెహ్రూ పేరు వాడకుండా మోడీ ప్రసంగం ఉండటం లేదన్నారు. "వందేమాతరం గీతానికి కాంగ్రెస్ సపోర్ట్ చేసింది. ఎంతో ప్రాధాన్యతనిచ్చి జాతీయగీతం చేసింది. ప్రధాని ప్రతి డిబేట్‌లోనూ నెహ్రూ పేరు, కాంగ్రెస్ పేరు వాడుకుంటారు. ఆపరేష్ సింధూర్‌పై చర్చలో పండిట్ నెహ్రూ పేరును 14 సార్లు, కాంగ్రెస్ పేరు 50 సార్లు వాడారు. 75వ రాజ్యాంగ దినోత్సవంలో నెహ్రూ పేరు 15 సార్లు, కాంగ్రెస్ పేరు 26 సార్లు వాడారు. 2022లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో నెహ్రూ పేరు 20 సార్లు ఉపయోగించారు. మోడీకి, ఆయన టీమ్‌కు నేను ఒకటి చెప్ప దలచుకున్నాను. మీరెంత కష్టపడినా సరే పండిట్ నెహ్రూజీ దేశానికి అందించిన సేవలపై ఎలాంటి మరక అంటదు" అని గౌరవ్ గొగోయ్ అన్నారు. ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని, వాటి గురించి ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడరని, ఢిల్లీ పేలుళ్ల ప్రస్తావనే లేదని, ఢిల్లీ అయినా పహల్గాం అయినా ప్రజలను రక్షించే పరిస్థితిలో మనం లేమని గొగోయ్ విమర్శించారు. దేశవ్యాప్తంగా విమానాల రద్దుతో రోజుల తరబడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, దీనిపై పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ సభ ద్వారా ప్రజలకు పరిస్థితిని వివరించాలని కోరారు. ప్రయాణికుల్లో అనేక మంది డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని, కొందరి ఇళ్లల్లో పెళ్లిళ్లు ఉన్నాయని, వృద్ధులైన బంధువులను చూసేందుకు వెళ్తున్న వారున్నారని, జనం డబ్బులు నష్టపోతున్నారని, విమానాశ్రయాల్లో ఎక్కడ చూసిన ఈ అలజడే కనిపిస్తోందని అన్నారు.

వందేమాతరంపై చర్చను ప్రభుత్వం దృష్టి మరల్చే వ్యూహమని వయనాడ్ కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ గీతం దేశ ఆత్మలో ఒక భాగమని, దానిపై ఎటు వంటి చర్చ జరగదన్నారు. సోమవారం లోక్ సభలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ... బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కథనాన్ని ఏర్పాటు చేయడం, ప్రజల దృష్టిని మళ్లించడానికి స్వాతంత్ర్య సమరయోధులపై కొత్త ఆరోపణలు చేయడం అనే ద్వంద్వ ఉద్దేశ్యంతో అధికార పార్టీ ఈ అనవసరమైన చర్చను పిలిచిందని మండిపడ్డారు. "దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్ల గురించి, పేపర్ లీకేజీలు, నిరుద్యోగం కారణంగా యువత బాధపడుతున్నారు. పేదలకు రిజర్వేషన్లు నిరాకరించబడుతున్నాయి. మహిళలకు అన్యాయం జరుగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం పెరిగిపోతున్నది. ప్రభుత్వం వీటిపై చర్చించ కూడదని, గతం నుండి వచ్చిన పరిణామాలను తవ్వి ప్రజల దృష్టిని మళ్లించాలని కోరుకుంటున్నది" అని ప్రియాంక గాంధీ ఘాటుగా సమాధానమిచ్చారు. మాజీ ప్రధాని నెహ్రూపై ప్రధాని మోడీ చేసిన విమర్శలను ప్రియాంక గాంధీ తిప్పికొడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సుభాస్ చంద్రబోస్ వంటి జాతీయ నాయకులు పాటపై తీసుకున్న నిర్ణయాల గురించి ప్రధానమంత్రి కీలక విషయాలను పంచుకోలేదని, కథలోని ఒకవైపు మాత్రమే ప్రస్తావించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. వందేమాతరంలోని కొన్ని భాగాలను తొలగించాలనే డిమాండ్‌కు మతతత్వ మనస్తత్వం ఉందంటూ నెహ్రూ రాసిన లేఖను సభలో ప్రియాంక గాంధీ చదవి వినింపించారు. జాతీయ గీతం కాంగ్రెస్ రక్తంలోనే ఉందని, అది అలాగే ఉంటుందని, గత పరిణామాలకు సంబంధించిన వ్యర్థమైన చర్చలోకి లాగకూడదని సూచించారు. ప్రతిదీ స్వంతం చేసుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తోందని, తమది ప్రత్యేకమైన జాతీయ వాదమని చెప్పుకుంటోందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఎంపి అఖిలేష్ యాదవ్ ఆరోపణలు గుప్పించారు. ఇది నిజానికి జాతి వ్యతిరేకమని మండిపడ్డారు. వందేమాతరం జాతీయ గీతం ప్రతి భారతీయుడిదని, దానిని రాజకీయం చేయలేమన్నారు. అధికార బిజెపిని లక్ష్యంగా చేసుకుని యాదవ్ ఆరోపణలు గుప్పించారు. "మనదేశంలోని పాలక పార్టీ ప్రతిదీ సొంతం చేసుకోవాలనుకుంటోంది.

### చిన్నారుల్లో ఏకాగ్రతను దెబ్బతీస్తున్న

# సోషల్‌మీడియా!

## స్వీడన్ శాస్త్రవేత్తల పరిశోధనలో తేలిన నిజాలు



**స్టాక్‌హోమ్, డిసెంబరు 8:** ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై రోజుకు అరగంటకు మించి గడిపే పిల్లల్లో క్రమేపీ ఏకాగ్రత తగ్గుతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. దాదాపు 8,000 మందికి పైగా చిన్నారులపై నాలుగేళ్లపాటు నిర్వహించిన ఈ పరిశోధనలో ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. స్వీడన్‌కు చెందిన కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్, అమెరికాలోని ఒరెగాన్ హెల్త్ సైన్స్ యూనివర్సిటీ పరిశోధకులు సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో 9 నుంచి 14 సంవత్సరాల వయసున్న 8,324 మంది పిల్లల స్క్రీన్ అలవాట్లపై చేసిన సర్వేలో ఏకాగ్రత తగ్గుతున్నట్లు తేలింది. 9 ఏళ్ల వయసులో సగటున 30 నిమిషాలుగా ఉన్న సోషల్ మీడియా వాడకం, 13 ఏళ్లు వచ్చేసరికి రోజుకు 2.5 గంటలకు పెరిగింది. అనేక ప్లాట్‌ఫామ్‌లు 13 ఏళ్ల వయసును కనీస అర్హతగా నిర్దేశించినప్పటికీ, వాడకం అంతకంటే ముందే మొదలవుతున్నట్లు తేలింది. ఆసక్తికరంగా, టీవీ చూడటం లేదా వీడియో గేమ్‌లు ఆడటం వల్ల పిల్లల్లో ఏకాగ్రత లోపం కనిపించలేదని పరిశోధకులు స్పష్టం చేశారు. కేవలం సోషల్ మీడియా వాడకం మాత్రమే వారి ఏకాగ్రత సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నట్లు గుర్తించారు. ఈ పరిశోధన బృందానికి చెందిన ప్రొఫెసర్ టోర్కెల్ క్లింగ్‌బర్గ్ మాట్లాడుతూ.. "సోషల్ మీడియాలో నిరంతరం వచ్చే సందేశాలు, నోటిఫికేషన్లు పిల్లల దృష్టిని మరల్చుతాయి. ఏదైనా మెసేజ్ వచ్చిందేమోనన్న ఆలోచన కూడా వారి ఏకాగ్రతను దెబ్బతీస్తుంది. ఇదే ఈ సమస్యకు ప్రధాన కారణమని వివరించారు. పిల్లల సామాజిక, ఆర్థిక నేపథ్యం లేదా వారికి జన్యుపరంగా ఏడీహెచ్‌డీ లక్షణాలు ఉన్నాయాఅనే దానితో సంబంధం లేకుండా ఈ ప్రభావం కనిపిస్తోందని తెలిపారు. ఇప్పటికే ఏకాగ్రత లోపంతో బాధపడే పిల్లలు సోషల్ మీడియాను ఎక్కువగా వాడటం లేదని, సోషల్ మీడియా వాడకమే ఏకాగ్రత లోపానికి దారితీస్తోందని స్పష్టమైంది. వ్యక్తిగతంగా ఒక్కో చిన్నారిపై ఈ ప్రభావం తక్కువగా అనిపించినప్పటికీ, జనాభా స్థాయిలో చూస్తే ఇది సమాజంపై గణనీయమైన ప్రభావం చూపుతుందని పరిశోధకులు హెచ్చరించారు. ఈ అధ్యయన వివరాలు పీడియాట్రిక్స్ ఓపెన్ సైన్స్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

## నటికిడ్నాప్, లైంగిక వేధింపుల కేసులో నటుడు దిలీప్‌కు రిలీఫ్

### నిర్దోషి అని తేల్చిన ఎర్నాకుళం కోర్టు



**ఎర్నాకుళం, డిసెంబరు 8:** మళయాళనటి కిడ్నాప్, ఆమెపై లైంగిక దాడికి పాల్పడిన కేసు ఎనిమిదేళ్లక్రితం కేరళలో సంచలనం సృష్టించింది. ఏళ్లుగా సాగుతున్న విచారణ ఈకేసు ఇపుడు కీలక మలుపు తిరిగింది. నిందితుల్లో ఒకరైన ప్రముఖ నటుడు దిలీప్‌ను కేరళలోని ఎర్నాకుళం కోర్టు సోమవారం నిర్దోషిగా తేల్చింది. అత్యాచారం కుట్ర వంటినేరాలకింద ఆరుగురిని న్యాయస్థానం దోషులుగా తేల్చింది. మళయాళం, తమిళం తెలుగుచిత్రాల్లో నటించిన ప్రముఖ నటి 2017 ఫిబ్రరి 17న కిడ్నాప్‌కు గురయింది. ఆరోజు రాత్రి రెండు గంటలపాటు ఆమెను తన కారులోనే లైంగిక వేధింపులకు గురిచేసిన దుండగులు తర్వాత అక్కడినుంచి పారిపోయారు. కోచ్చిలో జరిగిన ఈ ఘటనలో పోలీసులు పదిమందిపై కేసునమోదుచేసారు. వారిలో దిలీప్‌కూడా ఒకరు. వారిపై కిడ్నాప్ లైంగిక వేధింపులు గ్యాంగ్‌రేప్, ఉద్దేశ్యపూర్వకంగా ఆధారాలు చెరిపివేయడం వంటి అభియోగాలకింద కేసులునమోదయ్యాయి. ఈ కేసులో 2017లో తొలిఛార్జిషీటు నమోదయింది. అదే ఏడాదిజులైలో దిలీప్ అరెస్టు అయ్యాడు. నాలుగునెలల తర్వాత బెయిల్‌పై వచ్చాడు. కేరళపోలీసులు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారనిఆరోపించిన దిలీప్ సిబిఐ దర్యాప్తునకు డిమాండ్‌చేసారు. ఆ అభ్యర్థన తిరస్కరించింది. ఈకేసులో తనకు ఎలాంటిప్రమేయం లేదని చెపుతూ వచ్చిన దిలీప్ తాజాతీర్పుపై స్పందించాడు. ఇదినాపై జరిగిన కుట్ర అన్నారు.

# సంక్షిప్తంగా..

## భారత్‌తో యుఎస్ బలమైన బంధంతోనే చైనాపై ఆధిపత్యం



**వాషింగ్టన్, డిసెంబరు 8:** ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనాతో జరుగుతున్న వ్యూహాత్మక పోటీలో ఆధిపత్యం పొందేందుకు భారత్‌తో సంబంధాలు బలోపేతం చేసుకోవాలని అమెరికా వార్షిక డిఫెన్స్ పాలసీ బిల్లు పేర్కొంది. 'ది నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్-2026ను కాంగ్రెషనల్ నాయకులు ఆదివారం విడుదల చేశారు. దీనిలో అమెరికా రక్షణ మంత్రి భారత్‌తో డిఫెన్స్ రంగంలో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఇందుకోసం విదేశాంగ శాఖ మంత్రితో సమన్వయం చేసుకోవాలని వెల్లడించింది. అప్పుడే ఇండో-పసిఫిక్‌లో చైనాపై ఆధిపత్యం సాధ్యమవుతుందని వెల్లడించారు. ఇందుకు క్వాడ్ కూటమి వంటివి ఉపయోగపడతాయని వెల్లడించింది. అమెరికా విదేశాంగ మంత్రి యుఎస్-ఇండియా స్ట్రాటజిక్ సెక్యూరిటీ డైలాగ్ వంటి సంప్రదింపుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని సదరు బిల్లులో పేర్కొంది. ఇది భారత్-అమెరికా మధ్య 2008లో జరిగిన పౌర అణుఒప్పంద పురోగతిని సమీక్షించాలని సూచించింది. ఇక ఈ చట్టం అమల్లోకి వచ్చిన 180 రోజుల్లో అమెరికా విదేశాంగ మంత్రి సంయుక్త అంచనాలను నివేదిక రూపంలో ఇవ్వాలని సూచించింది.

## హరిద్వార్ శౌర్యయాత్రలో ఉద్రిక్తతలు




**హరిద్వార్, డిసెంబరు 8:** ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. భజరంగ్ దళ్ నిర్వహించిన శౌర్య యాత్రపై గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు రువ్వడంతో జ్వాలాపూర్ ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సమాచారం అందుకున్న పోలీసులు, ఉన్నతాధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. భజరంగ్ దళ్ ఆదివారం సాయంత్రం హరిద్వార్‌లోని మూడు వేర్వేరు ప్రాంతాల నుంచి శౌర్య యాత్రను ప్రారంభించింది. ఈ యాత్ర జ్వాలాపూర్‌లోని రామ్ చౌక్ వద్దకు చేరుకోగానే కొందరు దుండగులు రాళ్లతో దాడి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో ఆగ్రహానికి గురైన భజరంగ్ దళ్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఇంతలో కొందరు కార్యకర్తలు బుల్డోజర్‌తో అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది.

## కర్ణాటక సిఎం సిద్ధరామయ్యకు సుప్రీం నోటీసులు



**బెంగళూరు, డిసెంబరు 8:** కర్ణాటక రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై చర్చ జరుగుతున్న వేళ, సీఎం సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో వరుణ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె. శంకర అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనల ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆ అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించడంతో, ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. తాజాగా, శంకర పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యకు జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది.

## థాయ్ - కంబోడియా సరిహద్దుల్లో మళ్లీ ఘర్షణలు : సైనికుని మృతి



**బ్యాంకాక్, డిసెంబరు 8:** థాయ్‌లాండ్-కంబోడియా సరిహద్దుల్లో మరోసారి ఘర్షణలు భగ్గుమన్నాయి. ఉబోన్ రాట్చథాని ప్రావిన్స్‌లో థాయ్ దళాలపై కంబోడియా కాల్పులు జరిపాయి. దీంతో థాయ్ సైన్యం వైమానిక దాడులకు దిగింది. కంబోడియా పోస్టులు, ఆయుధ డిపోలే లక్ష్యంగా బాంబుల వర్షం కురిపించారు. ఈ క్రమంలో సరిహద్దుల్లో మరోసారి ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ఓ థాయ్ సైనికుడు మృతి చెందినట్లు థాయ్ సైన్యం వెల్లడించింది. ఈ ఘర్షణలకు సంబంధించి ఇరు పక్షాలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాయి. కంబోడియా సైన్యం తొలుత దాడులను మొదలు పెట్టినట్లు థాయ్ అధికారులు చెబుతుండగా..ఈ వాదనను కంబోడియా ఖండించింది. థాయ్ దళాలే తొలుత కాల్పులు జరిపినట్లు కంబోడియా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

# సిద్ధూ భార్యను మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలి!

## కర్ణాటక డిప్యూటి సిఎం డికెశివకుమార్



**బెంగళూరు, డిసెంబరు 8:** పంజాబ్ ముఖ్యమంత్రి పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ ఉందని, రూ.500 కోట్లు చెల్లిస్తే ఎవరైనా ముఖ్యమంత్రి కావొచ్చని కాంగ్రెస్ నేత నవజ్యోత్ సింగ్ సిద్ధూ భార్య నవజ్యోత్ కౌర్ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఐదారుగురు సీనియర్ నేతలు ఆ పదవిని ఆశిస్తున్నారని చెబుతూ సిద్ధూను వారు ఎదగనివ్వడం లేదని ఆరోపించారు. రూ.500 కోట్లు ఇచ్చే స్థోమత తమకు లేకపోవడంతో సిద్ధూకు సీఎం సీటు దక్కలేదని ఆమె చెప్పారు. ఈ వ్యాఖ్యలు అటు పంజాబ్ తో పాటు ఇటు కాంగ్రెస్ పార్టీలోనూ సంచలనంగా మారాయి. నవజ్యోత్ కౌర్ చేసిన ఆరోపణలపై బీజేపీ నేతలు స్పందిస్తూ పంజాబ్ సీఎం పోస్టుకే 500 కోట్లు ఉంటే కర్ణాటక సీఎం పోస్టుకు ఎంత చెల్లించాలో అంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో నవజ్యోత్ కౌర్ ఆరోపణలు, బీజేపీ నేతల విమర్శలపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. సీఎం పోస్టుకు కోట్లు చెల్లించాలన్న వ్యాఖ్యలను ఖండిస్తూ అలాంటి ఆరోపణలు చేసిన వారిని వెంటనే మెంటల్ హాస్పిటల్ లో చేర్పించాలని అన్నారు. ఓ మంచి పిచ్చాసుపత్రి చూసి వారిని అందులో చేర్పించాలని, మంచి వైద్యం అందేలా చూడాలని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. ఆమెను మంచి మానసిక ఆసుపత్రిలో చేర్చాల్సి అన్నారు. డీకే శివకుమార్ సోమవారం కర్ణాటక గవర్నర్ గులాబ్ చంద్ కటారియాను కలిశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేశారా అని ప్రశ్నించగా అందులో ఏమాత్రం నిజం లేదన్నారు. రూ.500 కోట్ల సూట్‌కేస్ ఇచ్చినవారు మాత్రమే సీఎం అవుతారనడంలో అర్థం లేదన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలల్లో నిజం లేదన్నారు.

# శ్రీకృష్ణుని పెళ్లాడిన యువతి! బరాత్, వైభవంగా వేడుక

**లక్నో, డిసెంబరు 8:** ఉత్తరప్రదేశ్‌లోని బదౌన్‌కు చెందిన యువతి ఏకంగా శ్రీకృష్ణుడినే పెళ్లాడింది. అమితంగా ఆరాధించే యువతి, సాక్షాత్తూ ఆ శ్రీకృష్ణుడినే భర్తగా ప్రకటించుకుంది. గ్రామమంతా తరలివచ్చి ఈ పెళ్లి తంతును ఆసక్తిగా తిలకించడం విశేషం. బుడాన్ జిల్లాకు చెందిన 28 యేళ్ల మహిళ హిందూ సంప్రదాయ వేడుకలో కృష్ణుడి విగ్రహాన్ని వివాహం చేసుకోవడం విస్తృత చర్చకు దారితీసింది. పోస్టు గ్రాడ్యుయేట్ అయిన పింకీశర్మ కుటుంబం, బంధువులు, గ్రామ నివాసితుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా ఈ వివాహ తంతు ముగించారు. ఇస్లాంనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని బైయూర్ కాశీమాబాద్ గ్రామంలో జరిగిన ఈ ప్రత్యేకమైన వేడుక పలువురి దృష్టిని ఆకర్షించింది. దైవిక వరుడితో సంప్రదాయ వివాహం ఈ సందర్భంగా పింకీ ఇంటిని అలంకరించారు. ఆమె సమీప బంధువు ఇంద్రేష్‌కుమార్ వరులి అలంకరించిన శ్రీకృష్ణుడి విగ్రహాన్ని వివాహ మండపానికి తీసుకొని వచ్చారు. దాదాపు 125 మందితో ఊరేగింపుగా తరలివచ్చారు. పింకీ విగ్రహాన్ని తన చేతులతో ఎత్తుకొని ఆచారాల కోసం వేదికపైకి అడుగుపెట్టింది. ఆమె దేవుడితో దండలు మార్చుకుంది. తరువాత సిందూర వేడుక జరిగింది. వేడుకల్లో భాగంగా బృందావనం నుంచి వచ్చిన కళాకారులు భక్తి నృత్యాలు చేశారు. మొత్తం గ్రామమంతా వివాహ విందును సిద్ధం చేశారు. పింకీ ఏడు సంప్రదాయ వివాహ రౌండ్ల కోసం కృష్ణ విగ్రహాన్ని మోసుకెళ్లి పవిత్ర అగ్ని చుట్టూ ప్రదక్షిణ చేసింది. వీడ్కోలు వేడుక మరుసటి రోజు ఉదయం జరిగింది. ప్రస్తుతం ఆమె తన తల్లిదండ్రుల ఇంట్లో నివసిస్తోంది. దాదాపు నాలుగు నెలల క్రితం, ఆమె దైవిక జోక్యంగా భావించిన ఒక అనుభవాన్ని అనుభవించిందట. బాంకే బిహారీ ఆలయంలో ప్రసాదం స్వీకరిస్తున్నప్పుడు, ఒక బంగారు ఉంగరం ఆమె కండువాలో పడింది. దీంతో ఇది వరమని పింకీ నమ్మింది. అందుకే తానిక ఏ మానవుడిని వివాహం చేసుకోనని, కృష్ణుడిని మాత్రమే వివాహం చేసుకుంటానని నిర్ణయించుకుంది. ఇటీవల అనారోగ్యంగా ఉన్నప్పుడు బృందానం ద్వారా బరువైన కృష్ణ విగ్రహాన్ని మోసుకెళ్లి గోవర్ధన పరిక్రమను పూర్తిచేసిన



తర్వాత కోలుకుంది. ఇది తన వివాహానికి మరొక సంకేతంగా భావించిదట. తన జీవితం దేవునికి అంకితమని పింకీ వెల్లడించింది. తన జీవితంలో విద్యతోపాటు, భక్తి, కృష్ణుడికి లొంగిపోవడంతోనే తనకు శాంతి అని తెలిపింది. కాగా ఇలా కృష్ణుడ్ని వివాహమాడిన ఘటనలు యుపిలో గతంలోనూ కూడ నమోదయ్యాయి.

9-12Pg6exHMNWJQE.qxd:9-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:05 AM Page 1





ఎమ్మెల్యే మాధవి ప్రోటోకాల్ వివాదం

# ప్రివిలేజ్ కమిటీ గరంగరం

## - తప్పును అంగీకరించి కమిటీకి సూపరింటెండెంట్ క్షమాపణలు

విజయవాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి: కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి విషయంలో ప్రోటోకాల్ పాటించడంలో నిరక్ష్యంపై పివిలేజ్ కమిటీ విచారించింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ప్రివిలేజ్ కమిటీ సోమవారం సమావేశమైంది. ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ పితాని సత్యనారాయణ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి విషయంలో ప్రోటోకాల్ పాటించడంలో నిరక్ష్యంపై కమిటీ విచారించింది. రిమ్స్‌లో క్యాథ్‌ల్యాబ్ ప్రారంభోత్సవ శిలా ఫలకంలో ఎమ్మెల్యే పేరు లేకపోవడంపై చర్చ జరిగింది. ఈ వ్యవహారానికి సంబంధించి అప్పటి మెడికల్ సూపరింటెండెంట్, డీఆర్వోను కమిటీ ప్రశ్నించింది. గత వాయిదాకు ఇరువురు హాజరుకాకపోవటంపై తీవ్రంగా మందలించింది. ప్రభుత్వం మారిందనే స్పృహ లేకుండా పనిచేస్తున్నారా? అని కమిటీ మండిపడింది. తీరు మారకుండా ఎమ్మెల్యేల పట్ల అగౌరవంగా ఉంటున్నారని కమిటీకి మాధవీ రెడ్డి ఫిర్యాదు చేశారు. జరిగిన తప్పును అంగీకరించి కమిటీకి నాటి సూపరింటెండెంట్ క్షమాపణలు చెప్పారు. తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. అయితే ఈ వ్యవహారంపై పొంతన లేని సమాధానాలు చెప్పిన నాటి డీఆర్వోపై కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోసారి విచారణకు రావాలని ఇరువురునీ ఆదేశించింది. అలాగే 2019- 24 మధ్య ఎమ్మెల్యేగా తనకు జరిగిన ప్రోటోకాల్ ఉల్లంఘనలపై జోగేశ్వరరావు ఇచ్చిన ఐదు ఫిర్యాదులపైనా కమిటీ చర్చించింది. ఐదు ఫిర్యాదులపై నాటి అసెంబ్లీ సిబ్బంది నోటీసులు కూడా పంపకపోవటంపై కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. నాటి ప్రభుత్వ పెద్దల ఒత్తిడికి తలొగ్గే ప్రోటోకాల్ పాటించలేకపోయామని అధికారులు వివరణ ఇచ్చారు. కమిటీని క్షమాపణలు కోరి, తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

# రోడ్డెక్కిన 'కలువాయి సేవ్'

## • రోజురోజుకు ఉధృతమౌతున్న నిరసనలు • దాచూరు గ్రామపంచాయతీ ఏకగ్రీవ తీర్మానం • నేడు ఎమ్మెల్యేను కలవనున్న జెఎసి నేతలు




కలువాయి (నెల్లూరు), డిసెంబరు 8 ప్రభాతవార్త: "కలువాయి సేవ్" తిరుపతి మాకొద్దు- నెల్లూరు జిల్లానే ముద్దు అనే నినాదంతో జెఏసి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఈకార్యక్రమాలకు నిరసన కారులు పెద్దఎత్తున చేరుకొని నిరసనలు తెలియజేస్తు న్నారు. సోమవారం స్దానిక బస్టాండ్ సెంటర్ నందు అన్ని వర్గాల వారు నల్ల బ్యాడ్జిలు దరించి బైటాయించి నిరసన తెలిపారు. అదే విధంగా ప్రధాన రోడ్లుపై చేరుకొని ఒంటి కాలితో నిరసన తెలుపుతు నినదించారు. కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే ఉంచాలన్న నినాదంతో బస్టాండ్ కూడలి హోరెత్తింది. ఈ సందర్భంగా నిరసన కారులు మాట్లాడుతు ప్రజాభిప్రాయం లేకుండా విభజన ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. వీరితోపాటు మండలంలోని వికలాంగులు యూనియన్ సభ్యులు సేవ్ కలువాయి నినాదంతో బైఠాయించారు. మండలంలోని దాచూరు,పర్లకొండ, చీపినాపి, కేశమనేనిపల్లి గ్రామాలతోపాటు పలు పంచాయితీల సర్పంచ్‌లు ఏకగ్రీవ తీర్మానంతో నెల్లూరు జిల్లాలోనే కలువాయి మండలాన్ని కొనసాగించాలంటూ తీర్మానం చేస్తూ గ్రామాలలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

### దాచూరు సర్పంచ్ ఏకగ్రీవ తీర్మానం

ఈ సందర్భంగా దాచూరు సర్పంచ్ రాజుల అనురాధ సచివాలయంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లా నుండి తిరుపతి జిల్లాకు మార్చలనుకోవడం దారుణమని అమె ఖండించారు. ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ నుండి గూడూరు రెవిన్యూకి డివిజన్‌కు కలువాయిని మారుస్తూ గెజిట్ నోటిపికేషన్ విడుదల చేయడం పట్ల ప్రజలు ఆందోళనకు గురౌతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అన్ని విధాలా తీవ్ర నష్టాన్ని గురిచేసే ఈ విభజన కార్యక్రమాన్ని ప్రభుత్వం స్పందించి విరమించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణను నేడు కలువాయి జెఎసి నాయకుల ఆద్వర్యంలో అన్ని వర్గాల వారు కలిసి కలువాయి సేవ్ నినాదాన్ని ఆయనకు తెలియజేయనున్నట్లు వారు తెలిపారు.




బిసిఎస్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

# బాలచైతన్య స్ఫూర్తి క్రీడోత్సవాలు షురూ!

జగ్గయ్యపేట, డిసెంబరు 8 ప్రభాతవార్త: క్రీడలపట్ల ఆసక్తి, యువతకు నైతిక విలువలు తెలియజెప్పే కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించటం, ఆత్మస్థైర్యంలో వృద్ధిలోకి తీసుకురావాలనే తపనతో ఈ ఎమ్మెల్యే సొంత ఖర్చుతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బాలలతో మూడు రోజుల క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సొంత ఖర్చుతో 14వ సంవత్సరం కూడా చేపట్టిన బాలచైతన్య స్ఫూర్తి (బిసిఎస్) క్రీడోత్సవాలు సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలలకు చెందిన వేలాదిమంది బాలలు ఈక్రీడోత్సవాల్లో తమ ప్రతిభను చాటుతున్నారు. స్పోర్ట్స్ కమిటి కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పిఇటీలు తమ టీమ్స్‌ను ఈస్పోర్ట్స్ మీట్‌లో ప్రవేశపెట్టారు. తొలుత ఎమ్మెల్యే తాతయ్య జ్యోతి ప్రజ్వలనచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా బాలల్లో పోరాటపటిమ పెరుగుతుందన్నారు. నవ్యాంధ్ర నిర్మాణం కోసం సమాజంలోని అందరికి కలుపుకుపోతూ సమగ్ర వ్యక్తిత్వ వికాసంతో బాలలు ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. బాలల్లో క్రీడా నైపుణ్యం-స్ఫూర్తిని పెంపొందించటం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించటం, నైతిక విలువలను ఆచరింపజేయటం లక్ష్యంగా శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ ప్రేరణతో తాను 2008 నుండి బాలచైతన్యస్ఫూర్తితో (బిసిఎస్) కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఈక్రీడోత్సవాలను నిర్వహించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థల ప్రతినిధులు అందిస్తున్న తోడ్పాటు మరువలేనిదన్నారు. ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ బాలచైతన్య స్ఫూర్తి (బిసిఎస్) స్పోర్ట్స్‌మీట్ ఏర్పాటుచేయటంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేస్తున్న కృషి అభినందిస్తూ శుభ సందేశం పంపారు. సభలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, ఉభయ తెలుగు రాష్ట్రాల సీనియర్ న్యాయవాది గెంటేల అశోక చక్రవర్తి, గోపాలకృష్ణ సొసైటీ అధ్యక్షులు దూళిపాళ లక్ష్మణరావు, నేతలు యలమంచిలి రాఘవేంద్రరావు (రాఘవ), కట్టా వెంకటనరసింహారావు, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, కానూరి కిషోర్, ఎంఇఓ చిట్టిబాబు, హెచ్‌ఎం పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు అన్నాప్రగడ శివరామకృష్ణ ప్రసాద్ మృతి



విజయవాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి: సుప్రసిద్ధ రచయిత, సీనియర్ పాత్రికేయుడు అన్నాప్రగడ శివరామకృష్ణ ప్రసాద్ (ఏఎస్ఆర్ ప్రసాద్) మృతి చెందారు. ఆర్ఎస్ఎస్ క్రియాశీలక కార్యకర్త, బిజెపి కృష్ణా జిల్లా శాఖ వ్యవస్థాపక సంస్థాగత కార్యదర్శిగా వ్యవహరించిన ఏఎస్ఆర్ ప్రసాద్(72) గత రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత మరణించారు. వృత్తిరీత్యా ఆడిటర్ అయిన ఏఎస్ఆర్ ప్రసాద్ గుంటూరు జిల్లా ప్రాంతం నుంచి వచ్చి ఎన్టీఆర్ జిల్లా నందిగామలో స్దిరపడ్డారు. అనంతర కాలంలో హైదారాబాద్‌కు మకాం మార్చారు. జాగృతి, జనసందేశ్ పత్రికల్లో ఆయనది క్రియాశీలక బాధ్యత. ఇప్పటికి బిజెపి అధికార పత్రిక జనసందేశ్‌కు కార్యనిర్వహక సంపాదకునిగా ఉన్నారు. దగ్గరదగ్గర 30 దశాబ్దాలు ఆయన ఒక దినపత్రికలో విలేకరిగాను పనిచేసారు. సుపస్రిద్ధ చలనచిత్ర సంగీత దర్శకుడు, గాయకుడు మాధవపెద్ది రమేష్‌కు ప్రసాద్ వియ్యంకుడు. ఆయన పెద్ద కుమారుడు చలనచిత్ర రంగంలో కీబోర్డు ఆపరేటర్‌గా మంచి గుర్తింపు పొందారు, ద్వితీయ కుమారుడు చిత్రకారునిగా గుర్తింపు పొందారు ప్రసాద్‌కు కుమార్తె ఉంది. ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రచారగీతాలెన్నో రాసిన ప్రసాద్, దివంగత చలనచిత్ర గీత రచయిత విశ్వమోహినికి కావ్యానికి రాసిన పీఠిక గత శతాబ్దం 90వ దశకంలో సంచలనాత్మకమైంది. హోమియో వైద్యం చేయడంలో దిట్టయిన ప్రసాద్ మృతి పట్ల పలువురు తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు.

# విగ్రహాల ఏర్పాటుపై బందరులో ఉద్రిక్తత

## - పోటాపోటీగా టిడిపి, బిజెపి శ్రేణుల ఆందోళన



విజయవాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నంలో టిడిపి, బిజెపి వర్గాల మధ్య తమ నాయకులు విగ్రహాల విషయంలో వివాదం తలెత్తింది. ఎన్టీఆర్, వాజ్ పేయీ పేర్ల వివాదం తలెత్తింది. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారంలో ఉంది. ఇందులో టిడిపి, బిజెపి భాగస్వాములుగా ఉన్నాయి. అయితే పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ కు వాజ్ పేయి పేరు పెట్టాలని బిజెపీ నిర్ణయించింది. దీనిపై టిడిపి నేతలు మండిపడుతున్నారు. ఈ ప్రయత్నాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారు నిరసనకు దిగారు. మచిలీపట్నంలోని న్యూహౌసింగ్ బోర్డు వద్ద దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ నిర్మాణానికి తాజాగా స్థానిక బిజెపి నేతలు పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా వారు అక్కడే ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ లో ఆ విగ్రహం తీసేసి వాజ్ పేయ్ విగ్రహం తయారు చేయించి పెట్టాలని భావించారు. ఇందుకోసం వాజ్ పేయ్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపనకు ప్లాన్ చేశారు. దీన్ని చివరి నిమిషంలో టిడిపి నేతలు అడ్డుకున్నారు. రాష్ట్రంలో అధికార టిడిపి, కేంద్రంలో అధికార బిజెపి మధ్య ఇలా విగ్రహాల విషయంలో వివాదం చోటు చేసుకోవడం ఇదే తొలిసారి. కూటమిలో భాగస్వాములుగా ఉన్న ఇరు పార్టీల మధ్య రాష్ట్రంలో గతంలో ఎక్కడా ఇలాంటి వివాదం చోటు చేసుకోలేదు. కేవలం పార్టీలు, నేతల మధ్య వివాదాలు కాస్తా ఇప్పుడు విగ్రహాల వరకూ రావడంతో బందరులో ఏం జరుగుతుందని ఇరు పార్టీల సీనియర్ నాయకులు తెలుసుకుంటున్నారు.



హుండీ లెక్కింపులు పర్యవేక్షిస్తున్న ఇఒ, ఛైర్మన్లు


# దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.5 కోట్లు

## - నూతన లడ్డూపోటు ప్రారంభం

## - భవానీ దీక్షల ఏర్పాట్లు పరిశీలించిన ఆర్‌డిఓ

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 8 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం సంకటహర చతుర్ధి సందర్భంగా శ్రీ గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం వద్ద వున్న పాత యాగశాలలో గణేశునికి అభిషేకాది పూజాదికాలు నిర్వహించారు. ఇఒ, ఛైర్మన్‌లు పాల్గొన్నారు. దుర్గమ్మ వారి ఆలయంలో భక్తులు హుండీల ద్వారా 26 రోజుల్లో సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించగా రు.5,22,18.647ల నగదు, 415 గ్రాముల బంగారం, 7కెజిల 465గ్రాముల వెండితో పాటు యుఎస్‌ఏ డాలర్లు 489, సింగపూర్ డాలర్లు 109, కెనడా డాలర్లు 125, యుఎఇ దిర్హామ్స్ 860, సౌదీ రియాల్స్ 125, మలేషియా రింగెట్స్ 4, ఖతార్ రియాల్స్ 3, ఆస్ట్రేలియా డాలర్లు 105, ఇంగ్లాండ్ పౌండ్లు 10, స్టెర్లింగ్ పౌండ్లు 10, మాల్దీవులు రుపియా 20, బహ్రెయిన్ దినార్ 1, యూరప్ యూరోలు 20 లభించాయని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. లెక్కింపు లను ఇఒ, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి వారు పర్యవేక్షించారు.

### నూతన లడ్డూపోటు ప్రారంభం



సంకటహర చతుర్ధి పూజల్లో గణేశునికి అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీ దుర్గమ్మ వారి ఆలయంలో సోమవారం నూతన లడ్డూపోటును ఇఒ వికె శీనా నాయక్ లాంఛనంగా ప్రారంభించారు. ఆలయ స్థానాచార్యులు వి. శివప్రసాద్, అర్చక బృందం వేద మంత్ర పఠనాల నడుమ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. ఈఓ కొబ్బరికాయ కొట్టి పోటును ప్రారంభించారు. అనంతరం శీనా నాయక్ మాట్లాడుతూ భవానీ దీక్షలకు తరలివచ్చే భక్తులకు రుచికరమైన శ్రీ అమ్మవారి లడ్డూ ప్రసాదం అందించడానికి ఈ పోటు సిద్ధం చేశామన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,023ల విరాళాన్ని విశాకపట్నంకు చెందిన కె వరప్రసాద్ కుటుంబసభ్యులతో కలిసి అందించారు.

### ముమ్మరంగా భవానీ దీక్షల విరమణల ఏర్పాట్లు

దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 11 నుండి 15 వరకు జరగబోయే శ్రీ భవానీ దీక్షల విరమణలకోసం త్వరితంగా ఏర్పాట్లను ఆర్‌డిఓ కావూరి చైతన్య, ఏడిసిపి రామకృష్ణతో కలిసి పరిశీలించారు. సోమవారం ఇఒ వికె శీనా నాయక్‌తో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన లడ్డూ ప్రసాదం పోటును, అన్నదాన కేంద్రం, హోమగుండాలు, కేశఖండనశాల తదితర ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ భక్తులకు నిరంతరం అన్నప్రసాదం అందించాలన్నారు. పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలన్నారు. ఏర్పాట్లలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆటో క్యాడ్ ద్వారా అధికారులు ఆయనకు వివరించగా పలు సూచనలు చేశారు.

# కాణిపాకంలో వేదపాఠశాల ఏర్పాటు

## • రూ.2.50 కోట్లతో ఆలయ పుష్కరిణి పునర్నిర్మాణం • భక్తులకు అందుబాటులోకి నూతన వంద గదులు • పాలక మండలి సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం



కాణిపాకం, డిసెంబరు 8 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నిత్య పారాయణంలో భాగంగా వేద పాఠశాలను ఏర్పాటు చేయాలని పాలకమండలి ఏకగ్రీవంగా తీర్మానించింది. కాణిపాకం దేవస్థానం నూతన పాలకమండలి తొలి సమావేశం సోమవారం స్థానిక ఈవో కార్యాలయ సమావేశ మందిరంలో పాలకమండలి ఛైర్మన్ మణి నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవస్థానం విధివిధానాలు ఆలయంలో పూజా విధానాలు, సాంప్రదాయాలు, మాస్టర్ ప్లాన్ అమలు తదితర అంశాలపై పాలకమండలిలో సుదీర్ఘంగా చర్చించారు. పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలను ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ పాలకమండలి ఛైర్మన్ మణి నాయుడు, ఈవో పెంచల కిషోర్‌లతో కలిసి విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌లో భాగంగా భవిష్యత్తులో సుమారు 60, 70 ఏళ్ళ వరకు బహుళ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని ఆలయం ముందు భాగంలోని స్వామివారి పుష్కరిణిని సుమారు 70 అడుగుల వరకు ముందుకు జరిపి పునర్నిర్మించాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. అలాగే దేవస్థానంలో అతిథి గృహాలు,సామూహిక కళ్యాణ మండపాల నిర్మాణం కోసం 20 కోట్ల రూపాయలను ఆర్థిక సాయం అందించిన టిటిడి ఛైర్మన్, ఈవోలకు ధన్యవాదాలు తెలియజేస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. అలాగే ఆలయ ప్రాశిస్త్యాన్ని, హిందూ ధర్మాన్ని ప్రచారం చేసేందుకు వీలుగా పాత ప్రచార రథం స్థానంలో నూతన ప్రచార రథం వాహనాన్ని సుమారు 13 లక్షల రూపాయలతో కొనుగోలు చేయాలని తీర్మానం చేసినట్లు ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. దేవస్థానం పరిపాలన సౌలభ్యంలో భాగంగా సుమారు ఐదు లక్షల రూపాయలతో అవసరమైన నూతన కంప్యూటర్లను కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన వంద గదుల సత్రాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని పాలకమండలి తీర్మాంచినట్లు ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. అలాగే పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా ఉభయదారుల అంగీకారంతో దేవస్థానంలో అమలు జరుగుతున్న పలు రకాల ఆర్జిత సేవా కార్యక్రమాల్లో మార్పులు చేర్పులపై చర్యలు తీసుకోవాలని కూడా సమావేశం తీర్మానించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పూర్తయిన వంద గదులను 10 లక్షల రూపాయలు చెల్లించే దాతల పేరున మార్చాలని కూడా సమావేశంలో తీర్మానించినట్లు ఎమ్మెల్యే మురళి తెలిపారు. ముఖ్యంగా ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులకు సకల సౌకర్యాలతో స్వామివారి సంతృప్తికర దర్శనం కలి ్పంచాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ఛైర్మన్ మణినాయడు, ఈఓ పెంచల కిషోర్, డిప్యూటీ ఈవో సాగర్ బాబు, ఈఈ వెంకటనారాయణ, ఏఈఓలు ధనంజయ, ప్రసాద్, రవీంద్రబాబు, ధనపాల్, హరి మాధవరెడ్డిలతోపాటు బోర్డు సభ్యులు కత్తి సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ బివి.నరేష్, చంద్రకళ, కెఎస్.అనుసూయమ్మ, సంధ్యారాణి, సునీత, కొత్తపల్లె శివప్రసాద్, టివి.రాజ్యలక్ష్మీ, ఊట్ల నాగరాజు నాయుడు, శ్రీపతి సతీష్, పెరుమాళ్ సుబ్రమణ్యంరెడ్డి, చల్లా కృష్ణవేణి, పద్మలత, వసంత, వి.శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్య కల్యాణం మృత్యుంజయ అభిషేకాలు

## భక్తులతో ఆలయం కళకళ

శ్రీకాళహస్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబ డుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతు దోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుం జయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు సోమవారం సుమారు పాతికవేల మంది స్వామి అమ్మవార్లను దర్శించుకోగా రాహుకాల సమయంలో సుమారు 5వేల మంది భక్తులు పూజలు జరిపించుకున్నట్లు సమాచారం. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకల్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్య ధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

### మృత్యుంజయునికి షోడశాభిషేకాలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చ కర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయ మానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## నేలపాడులో సిఆర్‌డిఏ అడిషనల్ కమిషనర్ పర్యటన

విజయవాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి: రైతుల సమస్యలు, సూచనలు తీసుకునే క్రమంలో రాజధాని అమరావతి పరిధిలోని నేలపాడులో సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ తేజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.ఎస్.భాగ్యరేఖ పర్యటించారు. సోమవారం వారు ఈ గ్రామంలో పలు అంశాలను పరిశీలించారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్, మున్సిపల్ శాఖా పి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. త్రిసభ్య కమిటీ రైతుల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామకంఠాల సమస్యను నెలరోజుల్లో పరిష్కరిస్తామని చెప్పింది. నేపథ్యంలో అధికారులు గ్రామకంఠాలను పరిశీలించారు. గ్రామకంఠాల సమస్యల గురించి రైతులు, స్థానికులు అడిషనల్ కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకుని వెళ్ళారు.

## సావిత్రి బాయిపూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

విజయవాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి: సావిత్రి భాయిపూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయుల టీచర్స్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె ప్రకాష్‌రావు, ఎంజి మెహిది ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలోనే తొలిసారిగా 1848లో బాలికల పాఠశాలను సావిత్రిభాయి ప్రారంభించారని తెలిపారు. ఆమె జయంతి జనవరి 3వ తేదిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించిందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆమె జయంతిని జరపడంతో పాటు మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రిని కోరారు.

# పంట వ్యర్థాలను కాల్చకుండా, పొలాల్లోనే కలియదున్నటం మేలు

## వ్యవసాయ సంచాలకులు మనజీర్ జిలాని సమూన్



సచివాలయం, డిసెంబర్ 8 ప్రభాత వార్త: పంట వ్యర్థాలను కాల్చకుండా, పొలాల్లోనే కలియదున్నటం మేలని వ్యవసాయ సంచాలకులు డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ వరిపంటలో కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని, ఇప్పటికే కోతలు పూర్తయిన చోట కొందరు రైతులు రబీ పంట సాగు కోసం వరి కొయ్యలను, దుబ్బలను కాల్చే పనుల్లో నిమగ్నమై ఉన్నారని, దీనివల్ల వచ్చే పొగతో పర్యావరణానికి నష్టం కాలుష్యం పెరగటమే కాకుండా పంట పొలాలకు అంతకు మించి నష్టంజరుగుతుందని శాస్త్రవేత్తలు తెలియజేశాయరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక సూచన మేరకు గ్రామస్థాయి సచివాలయ రైతు సేవా కేంద్రం సిబ్బందిచే రైతులకు పంట వ్యర్థాలను తగుల పెట్టవద్దు భూసారానికి, పర్యావరణానికి హాని తలపెట్టవద్దనే అంశంతో అవగాహన పెంచేలా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. కాల్చడం వల్ల నేలకు పర్యావరణానికి పౌరసమాజానికి కలిగే నష్టాలను తెలియజేస్తూ... పోషకాలు నశిస్తాయని, భూమిలోని సేంద్రీయ కర్బనం తగ్గుతుంది. సూక్ష్మ జీవులు నశిస్తాయి, తేమను నిలుపుకునే శక్తి తగ్గుతుంది. నేలల్లో ఆమ్ల గుణం పెరుగుతుంది. పర్యావరణ కాలుష్యం పెరిగి ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. వీటికి భిన్నంగా వ్యర్థాలను నేలలోనే కలియబెట్టడం వల్ల కలిగే లాభాలను తెలియజేస్తూ పైరు ఎదుగుదలకు దోహదపడే అన్ని రకాల పోషకాలు భూమిలో కలిసి భూసారం పెరుగుతుందని, నేలలోని కార్బన్ శాతం పెరిగి తదుపరి పంటల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు.



# ప్రజలన్నా, దేవుడు అన్నా జగన్‌కు భయం లేదు

## తిరుమలలో మాఫియా రాజ్యం నడిపారని మంత్రి రామానాయుడు ఆరోపణలు

పాలకొల్లు, డిసెంబరు 8 ప్రభాతవార్త: పవిత్ర తిరుమలలో మాఫియా రాజ్యం నడిపిన వ్యక్తి జగన్ అని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆరోపించారు. పాలకొల్లులో మీడియాతో మాట్లాడుతూ పరకామణిలో చోరీని చిన్న దొంగతనమని జగన్ మాట్లాడటం భక్తుల నమ్మకాన్ని అవమానించడమేనన్నారు. పరకామణిలో 75 వేలు చిన్నపాటి చోరీకే శిక్ష వేస్తారా అని జగన్ ప్రశ్నిస్తున్నాడని, దేవుడు హుండీ సొమ్ము చిన్నదవుతుందా అని మంత్రి ప్రశ్నించారు. పరకామణిలో చిన్న చోరీ అనడం గజదొంగ, ఇంకో దొంగను సపోర్టు చేసినట్టుగా ఉందన్నారు. దేవుడు హుండీ దొంగతనాన్ని కూడా జగన్ సమర్థించడం సిగ్గుచేటన్నారు. 16చార్జిషీట్లలో ఎ1గా ఉన్న వ్యక్తి, రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరుగుతుంటే 75 వేలు చోరీ చిన్నదిగా కనిపిస్తుంది కాబోలన్నారు. జగన్‌కు ప్రజలన్నా, దేవుడు అన్నా భయం లేదన్నారు. దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమవుతుందో జగన్ పాలనే నిదర్శనమన్నారు. జగన్‌కు ప్రజల మీద కన్నా, నేరగాళ్ళు, దోపిడీదారులు, బెట్టింగ్ మాఫియా, లిక్కర్ మాఫియా మీదే ప్రేమ ఎక్కువన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేకుండా, ప్రజలు తీర్పిచ్చినా జగన్ వైఖరిలో మార్పు కనిపించడం లేదన్నారు. వైసీపీ బ్రతుకంతా అబద్ధాలు, అసత్య లేనన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని ఇరవై ముప్పై ఏళ్లు వెనక్కి తీసుకెళ్లి రాష్ట్రాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేశాడన్నారు.

# పిహెచ్‌సి స్థాయిలోనే స్క్రబ్ టైఫస్ నిర్ధారణ పరీక్షలు

- 9 మరణాలు అనుమానిత కేసులు మాత్రమే
- లోతైన పరీక్షల కోసం జీనోమ్ స్వీకెన్సీ చేయిస్తాం
- ప్రభావిత ప్రాంతాలకు ఆర్ఆర్ టీములు పంపుతున్నాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ స్పష్టీకరణ



విజయవాడ, డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి: స్క్రబ్ టైఫస్ జ్వరాల నిర్ధారణ పరీక్షల నమూనాలను జ్వర పీడితుల్లో అవసరమైన వారి నుంచి పీహెచ్ సీల స్థాయిలోనూ సేకరిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడించారు. స్క్రబ్ టైఫస్ జ్వరాలు సాధారణమైన వాటిల్లో ఒకటని తెలిపారు. స్క్రబ్ టైఫస్ వల్లే మరణాలు జరిగినట్లు ఇప్పటివరకు నిర్ధారణ జరగలేదని స్పష్టంచేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 1,566 స్క్రబ్ టైఫస్ జ్వరాల కేసులు (పాజిటివ్) నమోదైనట్లు తెలిపారు. ఈ జ్వరం వచ్చి మరణించిన వారిలో తొమ్మిది మంది ఉన్నా, ఇవి దేనివల్ల జరిగాయన్న దానిపై పరిశోధన జరగాల్సి ఉందని వెల్లడించారు. ఇందుకు కనీసం రెండు నెలల నుంచి మూడు నెలల వరకు సమయం పట్టే అవకాశం ఉందని సూత్రప్రాయంగా తెలిపారు. బాధితుల నుంచి సేకరించిన నమూనాలను జీనోమ్ స్వీకెన్సీ (గుంటూరు, తిరుపతి) ద్వారా పరీక్ష చేయించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కంటే రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు తక్కువగా ఉన్నాయన్నారు. పరీక్షలు విస్తృతంగా చేస్తున్నందువల్లే ఇవి ఎక్కువగా బయటపడుతున్నాయని చెప్పారు. గత మూడేళ్లలో నమోదైన కేసులు పరిశీలించినప్పుడు ఈ సారి అసాధారణ పరిస్థితులు కనిపించలేదన్నారు. అధికారికంగా మరణాలు జరగలేదని తెలిపారు.

### ఆర్.ఆర్.టీంల ద్వారా లోతైన పరిశీలన!

మంగళగిరిలోని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం వైద్య నిపుణులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో కమిషనర్ వీరపాండియన్ మాట్లాడారు. బోధనాసుపత్రుల్లో ఉండే ర్యాపిడ్ రెస్పాన్స్ టీం (ఆర్ఆర్)లు అధిక కేసులు లేదా అసాధారణ మరణాలు సంభవించినచోట పరిశోధన (ఎపిడెమీయలాజికల్ ఇన్వెస్టిగేషన్) చేస్తాయని తెలిపారు. ఈ క్రమంలోనే స్క్రబ్ టైఫస్ బారినపడిన వారి కేసుల వివరాలు, నివాస పరిసరాల ప్రాంతాలను సైతం ఆర్ఆర్టీ టీమ్లు పరిశీలించి ప్రభుత్వానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియచేయనున్నాయని వెల్లడించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఆర్ ఆర్ టీంలు ఉన్నాయని తెలిపారు. అన్ని బోధనాసుత్రుల్లో స్క్రబ్ టైఫస్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నామన్నారు. వీటితోపాటు హిందూపురం, టెక్కలి, పాడేరు, తెనాలి జిల్లా ఆసుపత్రుల్లోనూ ఈ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. దిగువ స్థాయి ఆసుపత్రుల నుంచి వచ్చే నమూనాలను ఈ ల్యాబ్‌లో పరీక్షిస్తున్నారని తెలిపారు. అధిక కేసులు నమోదైన ప్రాంతాలను గుర్తించి వ్యవసాయ, పంచాయతీరాజ్, ఇతర శాఖలతో కలిపి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

### శరీర భాగంపై నల్లటి మచ్చ కనిపించి... జ్వరం వస్తే జాగ్రత్తపడాలి"

కీటకం కుట్టిన శరీర భాగంపై నల్లటి మచ్చ దద్దురుతో వస్తుంది. ఈ మచ్చ స్క్రబ్ టైఫస్ సంకేతం. దీనికి అనుగుణంగా వైద్యులు రోగుల ఇతర అనారోగ్య వివరాలు పరిగణనలోకి తీసుకుని వైద్యం అందిస్తారు. అవసరమైన రక్త నమూనాలు సేకరించి, పరీక్షలు కూడా చేయిస్తారు. ముఖ్యంగా ఎలీశా పరీక్ష చేయించి, స్క్రబ్ టైఫస్‌అవగాహనకు వస్తారు. గుంటూరు జీజీహెచ్‌లో గడిచిన 38 రోజుల్లో 26 స్క్రబ్ టైఫస్ కేసులు వచ్చాయి. ఇందులో ముగ్గురు ఐసీయూలో ఉన్నారు. ఇతర దీర్ఘకాల వ్యాధులు ఉండి, చనిపోయిన వారిలో న్యూరాలజికల్ సమస్యలు కూడా కనిపించాయి. ఇక్కడికి రాకముందు. సరైన వైద్యాన్ని పొందకుండా విషమించిన పరిస్థితుల్లో రావడం, ఉన్నత చికిత్సకు శరీరం సహకరించక ప్రాణాలు విడుస్తున్నారు. దీర్ఘకాల వ్యాధులు లేనివారు వెంటనే నాలుగైదురోజుల్లో కోలుకున్నారని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వీ వెల్లడించారు. "మా వద్దకు ఎన్టీఆర్, బాపట్ల, కృష్ణా, ప్రకాశం, పల్నాడు జిల్లాల నుంచి కేసులు వచ్చాయి. పల్నాడు, బాపట్ల జిల్లాలకు ఆర్ఆర్ టీంలు పంపాం. రొటీన్‌గా రోగులకు ఇచ్చే డాక్సిసైక్లిన్, అజిత్రోమైసిన్ మాత్రలతో స్క్రబ్ టైఫస్ బాధితులు పూర్తిగా కోలుకుంటున్నారు బాధితుల నుంచి సేకరించిన రక్త నమూనాల్లో స్క్రబ్ టైఫస్‌వచ్చిందా? లేదా అన్న దాని గురించి ఎలిశా టెస్టు ద్వారా 24 గంటల్లో తెలిసిపోతుందని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ పద్మావతి, అదనపు సంచాలకులు డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి, జాయింటు డైరెక్టర్ మల్లీశ్వరి వెల్లడించారు. ఇన్ఫెక్షియస్ డీసీజెస్ వైద్య నిపుణులు డాక్టర్ కల్యాణచక్రవర్తి మాట్లాడుతూ మరణాలు స్క్రబ్ టైఫస్ ద్వారానే జరిగినట్లు నిర్ధారించాలంటే సదరు వ్యక్తుల నుంచి సేకరించిన రక్త నమూనాలను జీనోమ్ స్వీకెన్సీ ద్వారానే నిర్ధారించాల్సి ఉందన్నారు. భవిష్యత్తు అవసరాలకు ఇది చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత సమాచారంతో 9 మరణాలు స్క్రబ్ టైఫస్ ద్వారా జరిగిందని చెప్పలేమన్నారు. విలేకర్ల సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### కర్ణాటక, తమిళనాడుల్లో కేసులు అత్యధికం!

కర్ణాటకలో 2024లో 1,689, తమిళనాడులో 6,925, తెలంగాణాలో 195 రాగా ఏపీలో 1,613 కేసులు వచ్చాయి. 2025లో ఇప్పటివరకు కర్ణాటకలో 1,870, తమిళనాడులో 7,308, తెలంగాణాలో 309, ఏపీలో ఇప్పటివరకు 1,566 చొప్పున కేసులు వచ్చాయని కమీషనర్ వీరపాండియన్ వివరించారు.




# నెల్లూరు జిల్లాలో విభజనను వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ ముట్టడి

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబరు 8 ప్రభాతవార్త: సోమవారం నెల్లూరు జిల్లాలో విభజనను వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో నెల్లూరు నుండి మండలాల విభజనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు జవాబు చెప్పాలని బిజెపి నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు. కండలేరు జలాశయం విభజన మూలంగా జలవివాదాలు నెలకొంటాయి. కరువు సమయంలో నెల్లూరు జిల్లాలో పొదలకూరు మనుబోలు ఆయ కట్టుదారులు నీటి సమస్యను ఎదుర్కొంటారు.

తిరుపతి నెల్లూరు అధికారుల మధ్య జలవివాదాలు ఏర్పడతాయని రమేష్ తెలిపారు. కండలేరు ముంపు నిరుద్యోగుల ఉద్యోగాల సమస్య జటిలమవుతుందని కలవాయి నుండి నెల్లూరు 60 కిలోమీటర్లు తిరుపతికి 140 కిలో మీటర్లు దూరంలో ఉన్నందున ప్రజలు ప్రయాణ భారాన్ని ఎదుర్కొంటారని వివరించారు. 1882 బ్రిటిష్ కాలం నుండి రాపూర్ అటవీ క్షేత్రం కలువాయి మండలాలు ఒకే డివిజన్లో ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత నాణ్యత కలిగిన ఎర్రచందనం నెల్లూరు జిల్లా రాపూర్‌లో మాత్రమే ఉన్నందున ప్రపంచంలోనే నెల్లూరుకు గుర్తింపు ఉందని మిడతల రమేష్ వివరించారు. 44 లక్షల సంవత్సరాల నుండి పెనుశీల లక్ష్మినరసింహస్వామి ఆలయం నెల్లూరు జిల్లాలోనే ఉందని. వీటిని దూరం చేసుకునేందుకు నెల్లూరు జిల్లా ప్రజల సిద్ధంగా లేరని పేర్కొన్నారు. ఎందుకు విభజన చేస్తున్నారో ఎవరి కోసం చేస్తున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల్లూరు ప్రజలకు జవాబు చెప్పాలని రమేష్ డిమాండ్ చేశారు. చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బుధవరపు బాలాజీ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ప్రజలకు అన్యాయం జరుగుతుంటే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారు అని ప్రశ్నించారు. ఇద్దరు ముగ్గురు వ్యక్తుల కోసం నెల్లూరు నుండి రాపూరు కలువయి సైదాపురం వేరు చేయడం బ్రిటిష్ పాలన కంటే దుర్మార్గంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కందికట్ల రాజేశ్వరి, బైరి శ్రీనివాస్, నరాల సుబ్బారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు సమాధి శ్రీనివాసులు, సోమ అనురాధ, బీసీవై పార్టీ నేతలు హజరత్ యాదవ్, సోమ గోపాల్, మనోహర్ హిండ్, ఆనందు, నరేష్, చింత గింజల సుబ్రమణ్యం, పూల ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలీవుడ్ దర్శకుడు విక్రమ్‌భట్ దంపతుల అరెస్టు



జైపూర్, డిసెంబరు 8: ప్రముఖ బాలీవుడ్ ఫిల్మ్‌మేకర్ విక్రమ్ భట్, ఆయన భార్య శ్వేతాంబరి భట్‌ను రాజస్థాన్ పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు రూ. 30 కోట్ల మోసం కేసుకు సంబంధించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఉదయ్‌పూర్‌కు చెందిన ఇందిరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ యజమాని డాక్టర్ అజయ్ ముర్దియా చేసిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. విక్రమ్ భట్ దంపతులను కస్టడీలోకి తీసుకున్న పోలీసులు, వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ట్రాన్సిట్ రిమాండ్ పొందిన తర్వాత వారిని ఉదయ్‌పూర్‌కు తరలించారు. ఈ కేసులో ఆరుగురు నిందితులకు పోలీసులు గతంలోనే నోటీసులు జారీ చేసారు. డాక్టర్ అజయ్ ముర్దియా దివంగత భార్య జీవితంపై బయోపిక్ తీస్తామని విక్రమ్ భట్, ఆయన బృందం నమ్మించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా రూ. 200 కోట్ల లాభాలు వస్తాయని చెప్పి, తన నుంచి రూ. 30 కోట్లు తీసుకుని మోసం చేశారని అజయ్ ముర్దియా ఆరోపించారు. ఈ మేరకు ఉదయ్ పూర్‌లోని భూపాల్‌పురా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణలపై విక్రమ్ భట్ స్పందించారు. మీడి యాతో మాట్లాడుతూ, తనపై నమోదైన ఎఫ్ఐఆర్ తప్పుదారి పట్టించేలా ఉందని, అందులోని ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు. పోలీసులను నమ్మించడానికి నకిలీ పత్రాలు సృష్టించి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విరాట్ అనే సినిమాను డాక్టర్ అజయ్ ముర్దియానే మధ్యలో ఆపేశారని, టెక్నీషియన్లకు ఇంకా రూ.250 కోట్లు చెల్లించాల్సి ఉందని విక్రమ్ ఆరోపించారు. ఆ బకాయిలు ఎగ్గొట్టేందుకే ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని ఆయన అన్నారు. తాను విచారణకు పూర్తిగా సహకరిస్తానని, తన వద్ద ఉన్న అన్ని ఆధారాలను పోలీసులకు చూపిస్తానని, అప్పుడు నిజానిజాలు బయట పడతాయని విక్రమ్ భట్ తెలిపారు

# ఢిల్లీ విమానాశ్రయంలో రూ.4.8 కోట్ల విదేశీ గంజాయి జప్తు

హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త: ఢిల్లీలో ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం రాత్రి బ్యాంకాక్ నుంచి ఢిల్లీ వచ్చిన ఒక ప్రయాణీకుడి వద్ద నుంచి 4.08 కిలోల విదేశీ గంజాయిని కస్టమ్స్ అధికారులు జప్తు చేశారు. సదరు ప్రయాణీకుడి లగేజిని తనిఖీ చేస్తుండగా ఒక బ్యాగుపై అనుమానం వచ్చిన కస్టమ్స్ అధికారులకు దానిని స్కానింగ్ చేయగా విదేశీ గంజాయి ప్యాకెట్లు చక్కగా ప్యాక్ చేసి వుండడం కనిపించింది. చిన్నపాటి సంచుల్లో దీనిని ప్యాక్ చేసి వుండగా పట్టుకున్నారు. దీని విలువ 4.8 కోట్ల రూపాయలుగా కస్టమ్స్ అధికారులు తెలిపారు. పట్టు బడ్డ ప్రయాణీకుడు భారత్‌కు చెందిన వాడుగా తేలింది. అతనిపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండుకు తరలించారు. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలలో విదేశీ గంజాయి పట్టుబడడం ఇటీవల కాలంలో ఎక్కువయ్యింది. శంషాబాద్, ముంబాయి, బెంగళూరు, చెన్నై అంత ర్జాతీయ విమానాశ్రయాలలో పదుల కిలోల విదేశీ గంజాయి పట్టుబడగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు అరెస్టయ్యారు. ఇందులో కొందరు విదేశీయులు కూడా ఉన్నారు.

# తెలంగాణలో అనూహ్యంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

## 12 జిల్లాల్లో సింగిల్ డిజిట్‌కు దిగజారిన వైనం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో చలి తీవ్రత మరింత పెరిగింది. ఒక్కరోజులోనే అనూహ్యంగా పలు జిల్లాలలో నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. 12 జిల్లాలలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవడంతో పాటు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. సంగారెడ్డిలో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా వికారాబాద్‌లో 7.8, ఆదిలాబాద్ లో 7.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జోగుళాంబ గద్వాల్ జిల్లాలోనే అత్యధికంగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. వచ్చే వారం రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోయే అవకాశం వుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో చలి పులి వణికిస్తోంది. శనివారంతో పోలిస్తే ఆదివారం రాత్రి, సోమవారం ఉదయం 12 జిల్లాలలో ఉష్ణోగ్రతలు మరింత తగ్గాయి. ఉత్తరాది రాష్ట్రాల నుంచి చలిగాలుల తీవ్రత పెరగడంతో పాటు హిమాలయాల నుంచి శీతలగాలుల ప్రభావం కారణంగా తెలంగాణలో చలి తీవ్రత పెరిగిందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. చలి తీవ్రత పెరగడం వల్ల చాలాచోట్ల ప్రజలు చలి మంటలను ఆశ్రయించాల్సి వస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో చలి ప్రభావం ఎక్కువగా వుంది. ఇదే సమయంలో పొగమంచు రహదారులను కమ్మేస్తుండడంతో వాహనదారులు రహదారులపై వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం రాత్రి ఆయా జిల్లాలలో నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఇలావున్నాయి. సంగారెడ్డిలో శని వారం రాత్రి 11.1 డిగ్రీలుగా వున్న ఉష్ణోగ్రత ఆదివారం రాత్రి ఒక్కసారిగా 3.9 డిగ్రీలు తగ్గి 7.2 డిగ్రీలకు పడిపోయింది. వికారాబాద్‌లో శనివారం రాత్రి 11.8 డిగ్రీల ఉష్ణోగ్రత వుండగా ఆదివారం రాత్రి నాలుగు డిగ్రీలు తగ్గి 7.8 డిగ్రీలకు పడిపోయింది. ఆదిలాబాద్‌లో శనివారం రాత్రి ఎనిమిది డిగ్రీల ఉష్ణోగ్రత వుండగా ఆదివారం రాత్రి 7.9 డిగ్రీలుగా వుంది. కామారెడ్డిలో శనివారం రాత్రి 11.2 డిగ్రీల ఉష్ణోగ్రత వుండగా ఆదివారం రాత్రి మూడు డిగ్రీలు తగ్గి 8.2 డిగ్రీలుగా వుంది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 9.1 డిగ్రీల నుంచి 8.2 డిగ్రీలకు, మెదక్‌లో 11.5 డిగ్రీల నుంచి 8.5 డిగ్రీలకు, నిజామాబాద్‌లో 11.3 నుంచి 8.4 డిగ్రీలకు, రంగారెడ్డి జిల్లాలో 12.2 డిగ్రీల నుంచి 8.4 డిగ్రీలకు, సిద్దిపేటలో 11.3 డిగ్రీల నుంచి 8.9 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. నిర్మల్‌లో 10.5 డిగ్రీల నుంచి 9 డిగ్రీలకు, సిరిసిల్లాలో 10.9 డిగ్రీల నుంచి 9.2 డిగ్రీలకు, జగిత్యాలలో 11.4 డిగ్రీల నుంచి 9.9 డిగ్రీలకు, పెద్దపల్లిలో 11.8 డిగ్రీల నుంచి 10.1 డిగ్రీలకు, మేడ్చల్ 12.9 డిగ్రీల నుంచి 10.2 డిగ్రీలకు, భూపాల పల్లిలో 12.1 డిగ్రీల నుంచి 10.3 డిగ్రీలకు, భువనగిరిలో 13.2 డిగ్రీల నుంచి 10.4 డిగ్రీలకు, మంచిర్యాలలో 11.4 డిగ్రీల నుంచి 10.4 డిగ్రీలకు, కరీంనగర్ 12.2 డిగ్రీల నుంచి 10.4 డిగ్రీలకు, ములుగులో 12 డిగ్రీల నుంచి 10.5 డిగ్రీలకు, జనగాంలో 12.4 డిగ్రీల నుంచి 10.7 డిగ్రీలకు, హనుమకొండలో 12.1 డిగ్రీల నుంచి 11.2 డిగ్రీలకు, మహబూబ్‌నగర్‌లో 15.2 డిగ్రీల నుంచి 11.4 డిగ్రీలకు, వరంగల్‌లో 12.5 డిగ్రీల నుంచి 11.7 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. నారాయణ్‌పేట్‌లో 14.3 డిగ్రీల నుంచి 11.8 డిగ్రీలకు, మహబూబాబాద్‌లో 13.1 డిగ్రీల నుంచి 11.8 డిగ్రీలుగా నమోదైంది.

# సికింద్రాబాద్‌లో యువతి హత్య

## పెళ్లికి నిరాకరించిందని కత్తితో పొడిచి చంపిన బావ



పవిత్ర (ఫైల్)

హైదరాబాద్ (సికిందరాబాద్), డిసెంబరు 8, ప్రభాతవార్త: పెళ్లికి నిరాకరి స్తుందన్న కోపంతో ఓ యువకుడు.. యువతిని తల్లి ముందే దారుణంగా కత్తితో పొడిచి చంపాడు. ఈ సంఘటన వారాసిగూడ పోలీస స్టేషన్ పరిధి లోని బాపూజీనగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటర్ మీడియట్ పూర్తిచేసిన పవిత్ర (19) ఇంట్లోనే ఉంటోంది. వరుసకు బావ అయిన రహమత్‌నగర్‌లో నివాసం ఉండే ఉమాశంకర్(25) టైల్స్ పని చేసేవాడు. కాగా తరచుగా బాపూజీనగర్‌లోని పవిత్ర ఇంటికి వచ్చి ఆమె తనను వివాహం చేసుకోవాలని ఒత్తిడి తెచ్చాడు. అతని ప్రవర్తన నచ్చని కారణంగా పెళ్లి చేయడానికి పవిత్రకు, ఆమె తల్లితండ్రులకు ఇష్టం లేదు. సోమవారం కూడా పవిత్ర తల్లిముందే తనను వివాహం చేసుకోవాలని ఒత్తిడి తెచ్చాడు. అంగీకరించకపోవడంతో తనవెంట తెచ్చుకున్న కత్తితో పవిత్ర మెడపైన తీవ్రంగా పొడిచి హత్యచేసి పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

# 'ఫీనిక్స్' పక్షి స్ఫూర్తితోనే 'తెలంగాణ రైజింగ్'కు శ్రీకారం



## ప్రతి అడుగు, ఆలోచన భావితరాల కోసమే.. ఫ్యూచర్ సిటీలో ఎఐ యూనివర్సిటీ

## గ్లోబల్ సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగం

హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త: 'ఫీనిక్స్' పక్షి స్ఫూర్తితోనే 'తెలంగాణ రైజింగ్'కు శ్రీకారం చుడతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా దార్శనికతతో కూడిన అడుగులు వేస్తామన్నారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2047 ప్రారంభోత్స వంలో మంత్రి శ్రీధర్ బాబు భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా... దానిని మనం నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మేం వేసే ప్రతి అడుగు... చేసే ఆలోచన భావితరాల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగా 'రేపటి తెలంగాణ' కోసమేనని వివరించారు. 'ఫీనిక్స్' పక్షి స్ఫూర్తితో ఇన్నోవేషన్, హ్యూమన్ క్యాపిటల్, సస్టైనబులిటీ, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ డెస్టినేషన్‌గా తెలంగాణను మార్చాలనే లక్ష్యంతోనే "తెలంగాణ రైజింగ్"కు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న ఎకనామిక్ రీ అలైన్‌మెంట్స్, టెక్నలాజికల్ డిస్రప్షన్, క్లైమేట్ అన్‌సెర్టెనిటీ లాంటి సవాళ్లను అవకాశాలుగా మార్చుకొని 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేందుకు దార్శనికతతో కూడిన అడుగులు వేస్తున్నామన్నారు.

ఈ ప్రయాణంలో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో తమ ప్రభుత్వం వేసిన తొలి అడుగు "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025" అన్నారు. భౌగోళిక విస్తీర్ణం, జనాభాలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ చిన్నదే అయినప్పటికీ దేశ జీడీపీలో మాత్రం 5 శాతం వాటాను కలిగి ఉందన్నారు. 2024-25లో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.1 శాతం కాగా, జాతీయ సగటు 9.9 శాతంగా నమోదు అయ్యిందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3.79 లక్షలు, జాతీయ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ అని వివరించారు.

రాష్ట్ర ఇండస్ట్రియల్, మాన్యుఫ్యాక్చరింగ్ ఎకానమీ వృద్ధి రేటు 7.6 శాతం కాగా, జాతీయ సగటు 6.6 శాతం మాత్రమే అన్నారు. రాష్ట్ర సేవల రంగం వృద్ధి రేటు 11.9 శాతంగా కాగా, అదే జాతీయ సగటు 10.7 శాతంగా ఉందన్నారు. రాష్ట్ర ఇండస్ట్రియల్ జీఎస్ వీఏ 12.6 శాతం వృద్ధి రేటుతో రూ.2.46 లక్షల కోట్ల నుంచి రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందన్నారు. మాన్యుఫ్యాక్చరింగ్, కన్ స్ట్రక్షన్, మైనింగ్, క్వారీయింగ్, ఎలెక్ట్రిసిటీ, గ్యాస్, వాటర్, ఇతర యుటిలిటీస్ లాంటి ఇండస్ట్రియల్ సబ్ సెక్టార్లలోనూ తెలంగాణ వృద్ధి రేటు జాతీయ సగటు కంటే ఎక్కువగా నమోదు కావడం తమ ప్రభుత్వ పనితీరుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. దేశంలోనే తొలి ఏఐ పవర్డ్ విలేజ్‌గా మారిన మంథని నియోజకవర్గంలోని ఒక మారుమూల గ్రామం "రేపటి తెలంగాణ"కు మార్గదర్శిగా నిలిచిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

భారత్ ఫ్యూచర్ సిటీ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, ఏఐ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్డ్ ఐటీఐలు, ఏఐ ఆధారిత అకడమిక్ కరిక్యులం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, లైఫ్ సైన్సెస్ హబ్ "వన్ బయో", సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటం టెక్నాలజీ లాంటి విప్లవాత్మక అడుగులు ప్రపంచపటంలో "తెలంగాణ"ను ప్రత్యేకంగా నిలుపుతాయన్నారు. రేపటి కోసం, భవిష్యత్ తరాలకు భరోసాగా తెలంగాణతో కలిసి భవిష్యత్తును నిర్మించేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, నిపుణులకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు.

9-12pg10exT.qxd:9-12pg10exT.qxd 1/1/02 6:11 AM Page 1



# సూపర్ కప్ ఛాంపియన్‌గా గోవా



**న్యూఢిల్లీ:** ఎఐఎఫ్‌ఎఫ్ సూపర్ కప్ ఛాంపియన్‌గా గోవా ఫుట్‌బాల్ జట్టు నిలిచింది. పెనాల్టీ షూటౌట్‌లో ఈస్ట్ బెంగాల్ ఎఫ్‌సిని 6-5 తేడాతో ఓడించి, ఎఫ్‌సి గోవా రికార్డు స్థాయిలో మూడోసారి ఎఐఎఫ్‌ఎఫ్ సూపర్ కప్ ఛాంపియన్‌గా అవతరించింది. రెండు జట్లు గోల్ చేయడంలో విఫలమవడంతో పెనాల్టీ షూటౌట్‌కు వెళ్లింది. సూపర్ కప్ ఫైనల్‌లో ఇలా జరగడం ఇదే మొదటిసారి. గోవా కెప్టెన్ బోర్జా హెర్రెరా, మొహమ్మద్ బాసిమ్ రషీద్ రెగ్యులేషన్ పెనాల్టీలలో తమ స్పాట్‌కిక్‌లను మిస్ చేసుకున్నారు. కెవిన్ సిబిల్లే, కెప్టెన్ సౌల్ క్రెస్పో, మిగ్యుల్ ఫెర్రీరా మరియు అన్వర్ అలీ తూర్పు బెంగాల్ తరపున తమ పెనాల్టీలను గోల్ చేయగా, జేవియర్ సివేరియో, డెజాన్ డ్రాజిక్, ముహమ్మద్ నెమిల్, డేవిడ్ టిమోర్ నీది గోవా తరపున గోల్ చేయడంతో మ్యాచ్ సడన్ డెత్‌కు చేరుకుంది. ఉదంత కుమామ్ మరియు సాహిల్ తవోరా ఆతిథ్య జట్టు తరపున తమ పెనాల్టీలను గోల్స్‌గా మార్చగా, తూర్పు బెంగాల్ తరపున హమీద్ అహదద్ గోల్స్ చేశారు, కానీ విష్ణు గోల్స్ చేయడంలో విఫలమయ్యాడు. తూర్పు బెంగాల్‌కు మొదటి అవకాశం 12వ ఆటలో వచ్చింది. మొదటి అర్ధభాగం చివరిలో మహేష్ కు మరో రెండు క్లోజ్ అవకాశాలు వచ్చాయి. 43వ ఆటలో బిపిన్ తో కలిసి రెండోసారి గోల్ చేశాడు. ఆయుష్ ఛెత్రి లాంగ్ రేంజ్ నుండి తన అదృష్టాన్ని ప్రయత్నించినా ఫలించలేదు. 49వ నిమిషంలో తైమూర్ డ్రాజిక్‌ను గోల్ గా మార్చింది. రెండోది ఆఫ్‌సైడ్‌గా మారింది. 81వ నిమిషంలో గౌర్స్ డిఫెండర్ పోల్ మోరెనో దాదాపు గోల్ చేశాడు. సివేరియో రీబౌండ్ నుండి చేసిన ప్రయత్నాన్ని 107వ నిమిషంలో గిల్ పాయింట్‌బ్లాంక్ రేంజ్‌లో సేవ్ చేశాడు. ఈస్ట్ బెంగాల్ గోల్ కీపర్ 114వ నిమిషంలో తైమూర్ హెడర్‌ను పట్టుకుని తన జట్టును పోటీలో నిలుపుకున్నాడు.

## మహిళల ప్రపంచ కప్
# భారత్ ఘన విజయం




**న్యూఢిల్లీ:** ఎఫ్ఐహెచ్ జూనియర్ మహిళల ప్రపంచ కప్ 2025 ప్లేఆఫ్స్‌లో వేల్స్‌ను భారత్ ఓడించింది. సోమవారం శాంటియాగోలోని ఎస్టాడియో నేషనల్‌లోని సెంట్రో డిపోర్టివో డి హాకీ సెస్పెడ్‌లో జరిగిన టోర్నీలో భారత జూనియర్ మహిళల హాకీ జట్టు తన ప్లేఆఫ్‌లో వేల్స్‌పై 3-1 తేడాతో ఘన విజయం సాధించింది. దూకుడుగా ఆడిన భారత్, తొలి 30 సెకన్లలోనే పెనాల్టీ కార్నర్‌ను సంపాదించింది. గోల్‌ను నియంత్రించుకుని, లైన్ల మధ్య ఆడి రెగ్యులర్ ఓపెనింగ్స్‌ను సృష్టించింది. కానీ ప్రారంభంలోనే స్ట్రైక్ చేయలేకపోయింది. వేల్స్‌కు పెనాల్టీ స్ట్రోక్ ద్వారా ఆధిక్యంలోకి వెళ్లే అవకాశం లభించి గోల్ కీపర్ నిధి పదునైన సేవ్ చేసి స్కోర్‌లను సమం చేశాడు. సాక్షి రాణా రాణించడంతో, 14వ నిమిషంలో హినా బానో ట్యాప్‌ఇన్ ద్వారా తొలి క్వార్టర్ చివరిలో భారత్ ప్రతిష్టంభనను ఛేదించింది. రెండవ క్వార్టర్ వరకు ఒత్తిడి కొనసాగింది. సాక్షి ప్రారంభ ప్రయత్నం సునెలిటా టోప్పో (24)కు దగ్గరగా ముగిసింది. బ్రేక్ తర్వాత వెంటనే వెల్ష్ గోల్ కీపర్ షాట్‌ను పట్టుకోవడంలో విఫలమైన తర్వాత ఇషికా (31) రీబౌండ్‌ను గోల్‌గా మార్చడంతో ఆధిక్యం పెరిగింది. 52వ నిమిషంలో ఎలోయిస్ మోట్ ద్వారా వేల్స్ ఒక గోల్ చేసింది, కానీ భారత్ చివరి దశలను బాగా నిర్వహించి విజయాన్ని ఖాయం చేసింది.




## ప్రపంచ కప్ ఫైనల్..
# సిమ్రాన్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** ఐఎస్‌ఎస్‌ఎఫ్ ప్రపంచ కప్ ఫైనల్‌లో ఒలింపిక్ ఛాంపియన్‌ను ఓడించి సిమ్రాన్‌ప్రీత్ బ్రార్ స్వర్ణంతో మెరిసింది. ఖతార్‌లోని దోహాలో జరిగిన ప్రపంచ కప్ ఫైనల్ 2025లో 21 ఏళ్ల సిమ్రాన్‌ప్రీత్ కౌర్ బ్రార్ మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె 50 షాట్లలో 41 హిట్‌లతో పారిస్ ఒలింపిక్స్ ఛాంపియన్ దక్షిణ కొరియాకు చెందిన యాంగ్ జిఇన్ జూనియర్ ప్రపంచ రికార్డును కూడా సమం చేసింది. ఫైనల్‌లో, ఆమె తన తొలి మేజర్ సీనియర్ అంతర్జాతీయ బంగారు పతకాన్ని సాధించే మార్గంలో ఎయిర్ పిస్టల్‌లో పారిస్ ఒలింపిక్ ఛాంపియన్ యాంగ్ మరియు ఓహ్ యేజిన్‌లను అధిగమించింది. మరోవైపు, ఈ ఈవెంట్‌లో భారత్ తరపున పోటీ పడిన మరో ఫైనలిస్ట్ ఈషా సింగ్ 25 షాట్‌లలో 15 హిట్‌లతో 7వ స్థానానికి పరిమితమైంది. దీంతో ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్ రజతం గెలుచుకుంది. ఇక ఈ సీజన్ ఫైనల్‌లో పురుషుల 50 మీటర్ల 3 పొజిషన్స్ ఈవెంట్‌లో రజత పతకంతో అనుభవజ్ఞురాలైన క్రీడాకారిణి ఐశ్వరీ తోమర్ భారత్‌కు మొట్టమొదటి, ఏకైక రైఫిల్ పతకాన్ని గెలుచుకుంది. అతను కొత్తగా ప్రవేశపెట్టిన 50 ఎం 3 పి ఫైనల్స్ ఫార్మాట్‌లో 413.3 స్కోర్‌చేశాడు.ఇంతలో, ఆసియా క్రీడల ఛాంపియన్ సిఫ్ట్‌కౌర్ సమ్రా మరోసారి నిరాశపరిచింది, మహిళల 50 మీటర్ల 3 పాయింట్‌లో 10వ స్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరుకోలేకపోయింది.

## డబ్ల్యూటిసి పాయింట్లలో..
# అగ్రస్థానంలో ఆస్ట్రేలియా
### టీమిండియా ఔట్..?



**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించడంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి) పాయింట్ల పట్టికలో పెను మార్పులు చోటుచేసుకుని భారత జట్టు ర్యాంకింగ్స్‌లో కిందకు పడిపోయింది. బ్రిస్బేన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఇంగ్లాండ్‌ను ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించి యాషెస్ సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ విజయంతో ఆస్ట్రేలియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఇంగ్లాండ్ ఏడో స్థానానికి పడిపోయింది. ఈ నిర్ణయాత్మక విజయం ప్రస్తుత డబ్ల్యూటిసి ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసింది. ఆస్ట్రేలియా 2025-27 డబ్ల్యూటిసి స్టాండింగ్స్‌లో 100 శాతం పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వారి ఐదు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది.

ఇంతలో, ఇంగ్లాండ్ ఈ ఓటమితో గణనీయమైన ఓటమిని చవిచూసింది, వారి మునుపటి ఆరవ స్థానం నుండి ఏడవ స్థానానికి పడిపోయింది. మరోపక్క ఆస్ట్రేలియా విజయంతో భారత జట్టుకు పాయింట్ల పట్టికలో భారీ నష్టం వాటిల్లింది. దాయాది దేశం పాకిస్తాన్ జట్టు తర్వాత భారత జట్టు ఏకంగా ఐదోస్థానానికి పడిపోయింది. ఈ సైకిల్‌లో భారత్ ఇప్పటివరకు 9 టెస్టులు ఆడగా, అందులో 4 గెలిచి, 4 ఓడిపోయింది. ఫలితంగా ర్యాంకింగ్స్‌లో వెనుకబడింది. ప్రస్తుత సమీకరణాలను బట్టి చూస్తే, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు జూగిది ఫైనల్ చేరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆస్ట్రేలియా అద్భుతమైన ఫామ్‌లో ఉండగా, దక్షిణాఫ్రికా కూడా నిలకడగా రాణిస్తోంది. భారత్ ఫైనల్ రేసులో నిలవాలంటే రాబోయే టెస్టుల్లో అద్భుత ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. స్వదేశంలో భారత్‌కు దారుణమైన ఓటమిని చవిచూసింది. గౌహతి టెస్ట్‌ను దక్షిణాఫ్రికా 408 పరుగుల తేడాతో గెలిచింది. రెండు మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో భారత్‌ను వైట్‌వాష్ చేసింది. కోల్‌కతా టెస్ట్‌ను దక్షిణాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలిచిన బావుమా నేతృత్వంలోని ప్రొటీస్ జట్టు గౌహతి టెస్టులో భారత్‌కు 549 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో భారత్‌ను 140 పరుగులకు ఆలౌట్ చేసి 408 పరుగుల తేడాతో సిరీస్‌ను గెలిచింది. ఇది టెస్ట్ క్రికెట్‌లో, స్వదేశంలో పరుగుల పరంగా భారత్‌కు అతిపెద్ద ఓటమి. ఇక శ్రీలంక పాయింట్ల పట్టికలో మూడోస్థానంలో కొన సాగుతున్నది. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి.

# మూడోసారి చైనాకు వరల్డ్ కప్ టైటిల్

**న్యూఢిల్లీ:** వరుసగా మూడోసారి ఐటీటీఎఫ్ మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్ టైటిల్-2025ను చైనా గెలుచుకుంది. అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్‌లో చైనా 8-1 తేడాతో జపాన్‌ను ఓడించి వరుసగా మూడోసారి టైటిల్‌ను గెలుచుకుంది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్లో దక్షిణ కొరియా, జర్మనీలను ఓడించిన తర్వాత చైనా, జపాన్ తుది పోరుకు సిద్ధమైంది. బెస్ట్‌ఆఫ్ 15 ఫైనల్లో, చైనా జంట వాంగ్ చుకిన్-సన్ యింగ్షా మిక్స్‌డ్ డబుల్స్‌లో సోరా మట్సుషిమా-సత్సుకి ఓడోపై 11-4, 11-4, 11-6 తేడాతో విజయం సాధించారు. ఆ తర్వాత మహిళల సింగిల్స్‌లో వాంగ్ మాన్యు 11-6, 11-7, 11-6 తేడాతో మివా హారిమోటోను ఓడించి చైనా ఆధిక్యాన్ని 6-0కి పెంచడంలో సహాయపడింది. ఆ తర్వాత పురుషుల సింగిల్స్‌లో చైనాకు చెందిన లిన్ షిడోంగ్ 6-11, 11-5, 11-6 తేడాతో టోమోకాజు హారిమోటోను ఓడించి జట్టు విజయాన్ని ఖాయం చేశాడు.

# ఐబిపిఎల్ విన్నర్ ముంబై స్మాషర్స్
### ఫైనల్‌లో 5-1తేడాతో హైదరాబాద్ రాయల్స్ ఓటమి




**హైదరాబాద్, డిసెంబరు 8,ప్రభాతవార్త:** ఇండియన్ పికిల్‌బాల్ లీగ్ (ఐబీపీఎల్)లో ముంబై స్మాషర్స్ విజేతగా నిలిచింది. గ్రాండ్ ఫైనల్‌లో స్మాషర్స్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ గుర్తింపుతో జరిగిన ఈ లీగ్ టైటిల్ పోరులో ముంబై జట్టు 5-1 తేడాతో హైదరాబాద్ రాయల్స్‌ను చిత్తు చేసింది. లీగ్ దశలో ఆరో స్థానంలో నిలిచి, చివరి మ్యాచ్ వరకు ఒక్క విజయం కూడా లేని ముంబై, నాకౌట్ దశలో వరుస విజయాలతో అనూహ్యంగా ఫైనల్ చేరి ఛాంపియన్‌గా నిలవడం విశేషం. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సమక్షంలో కేడీ జాదవ్ ఇండోర్ హాల్‌లో ఆదివారం రాత్రి జరిగిన ఈ మ్యాచ్‌లో ముంబై తమ సత్తా చాటింది. ముంబై స్టార్ ప్లేయర్ క్వాంగ్ దుయోంగ్ సింగిల్స్‌లో తేజస్ గులాటిని, డబుల్స్‌లో అమోల్ రామ్‌చందానీతో కలిసి హైదరాబాద్ జోడీని ఓడించి జట్టుకు 20 ఆధిక్యాన్ని అందించారు. నిర్ణయాత్మకమైన గ్రాండ్ ర్యాలీలో కూడా ముంబై 21-14 స్కోరుతో గెలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. లీగ్ ఆద్యంతం అద్భుతంగా రాణించిన క్వాంగ్ దుయోంగ్ పురుషుల విభాగంలో మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ (ఎంవీపీ) బెస్ట్ సింగిల్స్ ప్లేయర్‌గా నిలవగా, మేగన్ ఫడ్జ్ మహిళల ఎంవీపీ అవార్డును దక్కించుకున్నారు.

# మార్కెట్లకు ఫెడ్‌రిజర్వు భయాలు!
### ఒక్కరోజే బిఎస్‌ఇలో రూ.7 లక్షలకోట్లు నష్టం
### భారీ నష్టాలతో ముగిసిన సెన్సెక్స్ నిఫ్టీ




**ముంబయి, డిసెంబరు 8:** ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్ల భయాలతో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులు భారీగా విత్‌డ్రా చేయడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలను చవిచూశాయి. ఈ వారం వెలువడనున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయంపై ఇన్వెస్టర్లు అప్రమత్తత వహించడం, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు అమ్మకాలు కొనసాగించడంతో అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ఒక్కరోజులోనే బిఎస్‌ఇలో లిస్ట్ అయిన కంపెనీలవిలువ సుమారు రూ.7 లక్షలకోట్లు ఆవిరి అయింది. రూ.463 లక్షలకోట్లకు క్షీణించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బిఎస్‌ఇ సెన్సెక్స్ 609.68 పాయింట్లు నష్టపోయి 85,102.69 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్ సమయంలో ఒక దశలో 84,875.59 కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 225.90 పాయింట్లు క్షీణించి 25,960.55 వద్ద ముగిసింది. ఈ వారం యూఎస్ ఫెడ్ పాలసీ నిర్ణయం ఉండటంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. దేశీయ వృద్ధి గణాంకాలు బలంగా ఉన్నప్పటికీ, ఆర్బీఐ వడ్డీ రేట్లు తగ్గించినా.. అంతర్జాతీయ ద్రవ్య విధాన ఆందోళనలు, ఎడతెరిపిలేని ఎఫ్ఐఐల అమ్మకాలు, రూపాయి బలహీనత వంటివి మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ విశ్లేషించారు. జపాన్ బాండ్ల అంశం కూడా ఆందోళనను మరింత పెంచిందన్నారు. సెన్సెక్స్ 30 షేర్లలో టెక్ మహీంద్రా మినహా మిగిలినవన్నీ నష్టాల్లోనే ముగిశాయి. టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్, ఏషియన్ పెయింట్స్, టాటా మోటార్స్, టైటాన్, ఎన్‌టిపిసి, కోటక్ బ్యాంక్ వంటివి ప్రధానంగా నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, బ్యాంక్, ఆటో, ఎఫ్ఎంసిజి, ఐటి సూచీలన్నీ పతనమయ్యాయి. బ్రాడర్ మార్కెట్‌లోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 1.83 శాతం మేర పడిపోయాయి. మరోవైపు, డాలర్‌తో రూపాయి మారకం విలువ 13 పైసలు క్షీణించి 90.06 వద్ద స్థిరపడింది. ఈ వారంలో వెలువడనున్న ఫెడ్ పాలసీ, భారత ద్రవ్యోల్బణ గణాంకాల నేపథ్యంలో మార్కెట్లలో అస్థిరత కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 1.73శాతం, స్మాల్‌క్యాప్ సూచీలు 2.20శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్‌ఇలో 950 షేర్లు లాభాలతో ముగిస్తే 3348 కంపెనీలషేర్లు పతనం అయ్యాయి. మరో 198 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. ఇక ఎంసిఎక్స్‌లో బంగారం ఫ్యూచర్స్ రూ.1.30, 584వద్ద స్థిరపడింది. బ్రెంట్‌ముడిచమురు బ్యారెల్ ఒక్కింటికి 8 సెంట్లు పెరిగి 63.83 డాలర్లుగా కొనసాగాయి.

# స్టార్‌లింక్ సేవలు షురూ!
### నెలవారీ చందా రూ.8600 మాత్రమే!




**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ శాటిలైట్ వ్యవస్థ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించేందుకు భారత్‌లో రంగం సిద్ధమైంది. ఇప్పటికే మన దేశానికి చెందిన జియో, ఎయిర్‌టెల్‌తో స్టార్‌లింక్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలి సిందే. త్వరలో ఇండియాలో కమర్షియల్ సేవలు అందించేందుకు సంస్థ సిద్ధమవుతోంది.ఇందులో భాగంగానేనెలవారీ సబ్‌స్క్రి ప్షన్ ప్లాన్ ధరలను సంస్థ తాజాగా వెల్లడించింది. స్టార్‌లింగ్ ఇండియా వెబ్‌సైట్ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ సేవలు పొందాలంటే రెసిడెన్షియల్ కస్టమర్లు నెలకు రూ.8,600 చెల్లించాల్సి ఉంటుంది. హార్డ్‌వేర్ కిట్‌కు అదనంగా రూ.34వేలు చెల్లించాలి. ఈప్యాకేజీలో సాటిలైట్ డిష్, వైఫై రౌటర్, మౌంటింగ్ స్టాండ్, కేబుల్స్, పవర్ అడాప్టర్‌తో కూడిన ప్లగ్‌అండ్‌ప్లే కిట్ వినియోగదారులకు ఇవ్వనున్నారు. ఈప్లాన్‌లో అపరిమిత డేటాతోపాటు 30 రోజులపాటుఫ్రీ ట్రయల్‌ను ఆస్వాదించొచ్చు. 99.9 శాతం కంటే ఎక్కువ నెట్‌వర్క్ అప్‌టైమ్‌తో ఎలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనైనా నిర్విరామంగా ఇంటర్నెట్‌సేవలు అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు దీన్ని కొనుగోలు చేసిన వెంటనే ప్లగ్‌ఇన్ చేసి సేవలను ప్రారంభిం చొచ్చు.అయితే బిజినెస్‌కేటగిరీ చందాలు వివరాలు వెల్లడించలేదు. బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంకల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నట్లు వెబ్‌సైట్‌లో చూపుతోంది. ముందుగా హైదరాబాద్, చండీగఢ్, కోల్‌కత్తా, లక్నో, ముంబయి, నోయిడా వంటినగరాల్లో గేట్‌వే ఎర్త్‌స్టేషన్లను స్పేస్ ఎక్స్ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించింది.

# ఆనాణేలన్నీ చెల్లుబాటవుతాయ్
### విడియో విడుదలచేసిన ఆర్బీఐ



**ముంబయి, డిసెంబరు 8:** 50 పైసల నాణేంతో సహా వివిధ విలువలు కలిగిన నాణేలు,నోట్లు చలామణిలోఉన్నాయని భారత రిజర్వుబ్యాంకు స్పష్టం చేసింది. నకిలీ నోట్ల గుర్తింపు, కరెన్సీకి సంబంధించిన అపోహల గురించి ప్రజలకు ఆర్బీఐ ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉంటుంది. తాజాగా, నాణేలపై ప్రజల నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసే ప్రయత్నం చేసింది. ఇందులో భాగంగా వాట్సాప్‌ద్వారా వ్యక్తిగతసందేశాలు పంపుతోంది. నాణేలపై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను రూపొందించింది. ఈ వీడియో ప్రకారం, ఒక కొనుగోలుదారు రూ.10నాణేన్ని తీసుకువస్తే, దుకాణదారు అది చెల్లదని చెబుతాడు. అయితే ఆనాణేలు చెల్లుబాటు అవుతాయని కొనుగోలుదారుడు దుకాణదారుకు సమాధానమిస్తాడు. చివరగా, అన్నీ నాణేలు చెల్లుబాటు అవుతాయని రూ.10నాణేంతో మాట్లాడిస్తున్నట్లుగా ఈ వీడియో ఉంటుంది. నాణేలు వేర్వేరు డిజైన్‌లతో ఉన్నప్పటికీ అవన్నీ చలామణిలో ఉన్నాయని ఆర్బీఐ ఈ వీడియో ద్వారా స్పష్టం చేసింది. 50పైసలు, రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 నాణేలు అన్నీ చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ తెలిపింది. నాణేల గురించి తప్పుదోవపట్టించే సమాచారంలేదా వదంతులను నమ్మవద్దని సూచించింది.

# రిజర్వేషన్ వ్యవస్థలో ఎయిరిండియా మార్పులు




**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** విమానయాన సంస్థ ఇండిగోలో కార్యకలాపాలు నిలిచిపోయి, విమానాలు రద్దు కావడంతో టికెట్ ధరలు అమాంతం పెరిగాయి. ఈ పరిణామంపై స్పందించిన పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఎకానమీ క్లాస్ టికెట్ ధరలపై పరిమితులు విధిస్తూ 6న ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలకు అనుగుణంగా ఎయిర్ ఇండియా గ్రూప్ తమ రిజర్వేషన్ సిస్టమ్స్‌లో కొత్త ధరల విధానాన్ని అమలు చేయడం ప్రారంభించింది. ఇప్పటికే ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఈ మార్పులను పూర్తి చేయగా, ఎయిర్ ఇండియా విమానాల్లో కూడా అన్ని బుకింగ్ ఛానళ్లలో కొత్త ధరలను క్రమంగా అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించింది. మరికొన్ని గంటల్లో ఈ మార్పులు అన్ని సిస్టమ్స్‌లో కనిపిస్తాయని తెలిపింది. థర్డ్‌పార్టీ రిజర్వేషన్ ప్లాట్‌ఫామ్‌లతో సమన్వయం చేసుకోవాల్సి ఉన్నందున, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దశలవారీగా ఈ ప్రక్రియను అమలు చేస్తున్నామని ఎయిర్ ఇండియా వివరించింది. ఈ మార్పుల సమయంలో, ప్రభుత్వం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ బేస్ ఫేర్‌తో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు అదనంగా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని కూడా ఎయిర్ ఇండియా స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తర్వాత విమానయాన సంస్థల ధరలపై ప్రభుత్వం నిఘా పెట్టింది. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే వరకు టికెట్ ధరలను అదుపులో ఉంచాలని అన్ని సంస్థలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# నిలకడగా పసిడి, వెండి ధరలు

**ముంబయి, డిసెంబరు 8:** కొంతకాలంగా పెరుగుతున్న బంగారం ధరలకు సోమవారం స్వస్తి పలికింది. దేశీయ మార్కెట్లో పసిడి ధరలు స్థిరంగా కొనసాగుతుండగా, వెండి ధర స్వల్పంగా పెరిగింది. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. దీనికి తోడు డాలర్‌తో రూపాయి మారకం విలువ క్షీణించడం కూడా పసిడి ధరలు అధిక స్థాయిలో నిలకడగా ఉండటానికి కారణంగా భావిస్తు న్నారు. సోమవారం ఉదయం మార్కెట్ ధరప్రకారం హైదరాబాద్, విజయవాడ మార్కెట్లలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,30,140 వద్ద స్థిరంగా ఉంది. అదేవిధంగా, 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,19,300గా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి రూ. 1,30,290 పలుకుతుండగా, 22క్యారెట్ల బంగారం రూ.1,19,440 వద్ద ఉంది. ముంబై, చెన్నై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో కూడా దాదాపు ఇవేధరలు కొనసాగుతున్నాయి. మరోవైపు వెండిధరలో స్వల్ప పెరుగుదల కనిపించింది. నిన్నటితోపోలిస్తే కేజీ వెండిపై రూ.100 పెరిగింది. దీంతో హైదరాబాద్, విజయవాడలలో కేజీ వెండిధరరూ.1,95,800కి చేరింది. అయితే ఢిల్లీ, ముంబైలలో దీని ధర రూ. 1,89,900గా ఉంది. బంగారం, వెండి ధరలు ప్రాంతాన్ని బట్టి, పన్నులను బట్టి మారుతుంటాయి. కొనుగోలుదారులు గమనించి, తాజా ధరలను తెలుసుకున్న తర్వాతే కొనుగోలు చేయడం మంచిది.

# ఐటి రిఫండ్‌లపై అపోహాలు వద్దు
### సిబిడిటి చీఫ్ రవి అగర్వాల్




**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ఐటీ రిటర్న్లు ఫైల్ చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ చాలామందికి రిఫండ్ రాలేదు. నిత్యం కొన్ని వేల మంది ఇంకా రిఫండ్ కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. ఐటీ రిటర్న్లు కోసం దాఖలు చేసిన వివరాలను సరిచూసుకుని అధికంగా కట్టిన మొత్తాన్ని పన్నుదారుడికి తిరిగివ్వడం చాలా పెద్ద ప్రక్రియ అని సిబిటిడి చీఫ్ రవి అగర్వాల్ తెలిపారు. రిటర్న్లు ఫైలింగ్‌లో పేర్కొన్న లావాదేవీలను పరిశీలించడం, సరిచూసుకోవడానికి కొంత ఆలస్యం జరగడం సాధారణమేనని చెప్పారు. పెద్ద మొత్తంలో రిటర్న్లు కోసం దాఖలు చేసిన వాటిని, అనుమానిత వ్యవహారాలను మరింత నిశితంగా పరిశీలించాల్సి వస్తుందన్నారు. అయితే, ఈ నెలాఖరులోగా అందరికీ టాక్స్ రిఫండ్ చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రిటర్న్లు కోసం ఫైలింగ్ చేసినప్పుడు పన్నుదారుడు చేసే ఐదు పొరపాట్ల కారణంగా కూడా రిఫండ్ ఆలస్యం కావొచ్చని ఆయన చెప్పారు. రిఫండ్ కోసం ఎదురుచూస్తుండడం కాకుండా పొరపాట్లు ఉన్నాయా అనేది చెక్ చేసుకోవాలని, ఐటీ శాఖనుంచి వచ్చే మెయిల్స్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించారు. ఐటీఆర్ ఫైలింగ్‌లో చాలామంది చేసే సాధారణ పొరపాటు బ్యాంకు ఖాతా వివరాల్లో తప్పులు. ఖాతా నెంబర్ కానీ, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ తప్పుగా ఎంటర్ చేయడం వల్ల కానీ రిఫండ్ ఆలస్యమవుతుంది. బ్యాంకు ఖాతాలోని పేరుకు, పాన్ కార్డు మీద ఉన్న పేరు సరిగ్గా మ్యాచ్ కాకపోతే రిఫండ్ ఆలస్యమవుతుంది. ఇన్ కంటాక్స్ పోర్టల్‌లో ప్రి వాలిడేట్ అయిన బ్యాంకు ఖాతాల్లోనే రిఫండ్ జమవుతుంది. ప్రి వాలిడేట్ కాని ఖాతాల విషయంలో రిఫండ్ ఆగిపోతుంది. పాన్ కార్డ్‌ను ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవడం తప్పనిసరి. కార్డులను లింక్ చేయని ఖాతాదారులకు చెల్లించాల్సిన రిఫండ్‌ను ఐటీ శాఖ విత్ హోల్డ్ చేస్తుంది. రిఫండ్ కోసం దాఖలు చేసిన మొత్తాన్ని లెక్కించడంలో పొరపాటు చేసినా, మినహాయింపు కోరిన లావాదేవీలు వాలిడ్ కాకపోయినా రిఫండ్‌ను ఆపేసి అధికారులు విచారణ చేపడతారు. ఇన్ కం టాక్స్ ఇ ఫైలింగ్ పోర్టల్‌లోకి వెళ్లి యూజర్ ఐడీ, పాస్ వర్డ్‌తో లాగిన్ కావాలి. ఇ ఫైల్ సెక్షన్‌లో ఇన్‌కంటాక్స్ రిటర్న్లుపై క్లిక్ చేసి వ్యూ ఫైల్డ్ రిటర్న్లును సెలక్ట్ చేయాలి. అక్కడ అసెస్‌మెంట్ ఇయర్ ఆధారంగా రిఫండ్ స్టేటస్ చెక్ చేసుకోవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం 9, డిసెంబర్ 2025


# వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

## వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్



విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త:

వీఎంఆర్డీఏ ప్రజా దర్బార్‌కి వచ్చిన వినతులను నిశితంగా పరిశీలించి, వాటిలో పరిష్కారయోగ్యమైన టువంటి వాటిని త్వరగా పరిష్కరించేందుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ ఆదేశించారు. సోమవారం ఉదయం వీఎంఆర్డీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కి వచ్చిన పిటిషనర్ల నుంచి వినతులు స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను 10వ పేజీలో

# అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు

## స్థిరమైన ధర- ట్రేడర్స్ అసోసియేషన్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ చర్యలు



పాడేరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త

అరకు కాఫీకి అంతర్జాతీయ మార్కెట్‌లో స్థిరమైన ధర, అత్యుత్తమ గుర్తింపు లభించేలా జిల్లా యంత్రాంగం పటిష్టమైన ప్రణాళికలు రూపొందిస్తోందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. కాఫీ రైతులు, వ్యాపారులు, ఎఫ్‌పీఓలు, ఎన్జీఓలతో సోమవారం నిర్వహించిన అవగాహన, చర్చా కార్యక్రమంలో కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో కాఫీ ట్రేడర్స్ అందరూ కలిసి ట్రేడర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకుంటే, దానికి చట్టబద్ధత కల్పించి, దాని ద్వారానే వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పిస్తామని కలెక్టర్ ప్రకటించారు. ఈ అసోసియేషన్ ద్వారా నాణ్యమైన పంటకు స్థిరమైన ధర లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు తమ కాఫీ పంటను మధ్య దళారుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్ముకోవడానికి జిల్లాలో కాఫీ రైతు బజార్లను ఏర్పాటు చేయనున్నారు. కాఫీ రైతులు ముందుకు వస్తే, యూనిట్ వ్యయంలో 30% రాయితీతో యంత్ర పరికరాలను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. వ్యాపారం చేసే ప్రతి ఒక్క ట్రేడర్ తప్పనిసరిగా కాఫీ ట్రేడ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని ఆదేశించారు. లేనిపక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అరకు కాఫీ నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన 10వ పేజీలో

# ఘనంగా కొండగుడి ఉత్సవం



**మేరీ మాతను దర్శించుకునేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు రద్దీగా మారిన రోడ్లు**

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

కులమతాలకతీతంగా భక్తిభావం వెల్లివిరిసే అపురూప వేడుక పాత పోస్ట్ ఆఫీస్ దగ్గర ఉన్న "రోజ్ మేరీ కొండగుడి" పండుగ సోమవారం ఘనంగా నిర్వహించారు. సుమారు 175 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన విశాఖపురి మేరీమాత(అమలోద్భవి) వార్షిక మహోత్సవం క్రైస్తవ పూజా కార్యక్రమాలతో వైభవంగా నిర్వహించారు.సోమవారం జపమాల, దివ్యపూజ, స్వస్థత ప్రార్థన లతో కొండ గుడి పండుగ ప్రారంభమైంది. అమలోదేవీ మాత పట్ల అపారమైన నమ్మకంతో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా గోదావరి, కృష్ణా జిల్లాల నుంచి వేలాదిగా పండగకు హిందూ, ముస్లిం, క్రైస్తవ భక్తులు అశేషంగా భక్తులు తరలివచ్చారు. ఉత్సవ కమిటీ భారీ ఏర్పాట్లు చేసింది.

**భక్త జనంతో కిక్కిరిసిన రోడ్లు..**

సుదూరాల నుంచి వచ్చిన క్రైస్తవ భక్త జనంతో రోడ్లన్నీ నిండిపోయాయి. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పిల్లలు, పెద్దలు ప్రభువు ఆశీర్వాదాలు పొందారు. జీసెస్ సేవ్స్ అజ్ అంటూ భక్తజనం మోకరిల్లింది. నెల రోజుల క్రితమే మొదలైన కొండ గుడి పండగ ఉత్సవాలు సోమవారం రాత్రితో ముగుస్తాయి. కొండంతా భక్తుల రాకతో మెరిసిపోయింది. విద్యుత్ కాంతుల ధగధగలతో వెలుగులీనింది. విశాఖ కొండ గుడి ప్రత్యేకతే వేరు. ఏడాదంతా ఒక ఎత్తు..పండగ 10వ పేజీలో

# ప్రజా ఫిర్యాదులపై తాళం....?



**మధ్యాహ్నం దాటినా తెరుచుకోని గాజువాక తూనికలు-కొలతల కార్యాలయం - నిరాశతో వెనుతిరిగిన అర్జీదారులు**

10లో

# అదాని గంగవరం పోర్టులో ఉద్రిక్తత

**చెల్లింపులు చేయాలంటూ నిర్వాసిత మత్స్యకారుల ఆందోళన -కార్మికుల సమస్యలు పరిష్కారానికి హామీ ఇచ్చిన యాజమాన్యం**



గాజువాక,డిసెంబర్ 08,ప్రభాతవార్త :

గంగవరం పోర్టు వద్ద సోమవారం ఉదయం పరిస్థితులు ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారాయి. నిర్వాసిత మత్స్యకారులు పెద్ద ఎత్తున పోర్టును ముట్టడించి, పోర్టు యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదాని గంగవరం కోర్టు యాజ మాన్యం మత్స్యకార కార్మికులకు వన్ టైం సెటిల్మెంట్ 27 లక్షలు ఒప్పందం చేసింది. అందులో భాగంగా రెండేళ్ల క్రితం 24 లక్షల80వేలు చెల్లించింది. మిగిలిన డబ్బులు రెండు లక్షల 20వేలు , ప్రావిడెంట్ ఫండ్, గ్రాడ్యుటి చెల్లించలేదని మత్స్యకార కార్మికులు ఆందోళన బాట పట్టారు. రెండేళ్లుగా డబ్బులు చెల్లించకుండా కార్మికులను ఇబ్బంది పెడుతుందని కార్మికులు ఆందోళన వ్యక్తం 10వ పేజీలో

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రతిష్టను దిగజార్చేందుకు భారీ కుట్ర

## పాలకవర్గ విధానాల ఫలితమే ఇండిగో సంక్షోభం -సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు



10లో

# విశాఖ స్టీల్ నిర్వాసితులకు న్యాయం చేయాలి

## ఉక్కు మెయిన్ గేట్ వద్ద నిర్వాసితుల భారీ నిరసన

గాజువాక,డిసెంబర్ 8,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు పరిశ్రమ నిర్వాసితుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని నిర్దేశిస్తూ సోమవారం స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ వద్ద నిర్వాసితులు భారీగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై ఆవేదన వ్యక్తం చేస్తూ, తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిరసనలో పాల్గొన్న మాజీ ఎంపీ వడ్డే శోభనాదేశ్వర రావు మాట్లాడుతూ భూములు సేకరించినప్పటికీ నిర్వాసితులకు సరైన పరిహారం ఇవ్వకపోవడం అన్యాయమని విమర్శించారు. కార్మికుల శ్రమతో ఎదిగిన పరిశ్రమపై నేతలు అవమానకర వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. గనుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయకపోవడాన్ని హెచ్చరించారు. నిర్వాసిత సంఘం నాయకుడు మహాదేవ మాట్లాడుతూ 40 ఏళ్లుగా నిర్వాసితులకు న్యాయం జరగకపోవడంతో ఉద్యమాలు తప్పని పరిస్థితి ఏర్పడిందన్నారు. వైఖరి మారకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. గాజువాక వైస్సార్సీపీ సమన్వయ కర్త తిప్పల దేవాన్ రెడ్డి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఏఐటీయూసీ నేత ఆదినారాయణ మాట్లాడుతూ ప్లాంట్‌ను ప్రైవేటు చేతులకు అప్పగించే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఐ ఎన్ టి యు సి నేత మంత్రి రాజశేఖర్ 1979 నుంచి పెండింగ్‌లో ఉన్న



నిర్వాసితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిర్వాసిత సంఘం నాయకుడు పితాని భాస్కరరావు, భూములు ఇవ్వకపోతే నెలకు రూ.25 వేల జీవన భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి అప్పారావు, వంశీకృష్ణలు నిర్వాసితుల దుస్థితిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు రమణమూర్తి, సీఐటీయూ నేత పరందామయ్య, నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో

# స్క్రబ్ టైఫస్ పాజిటివ్ తొలి కేసు నమోదు

## అందుబాటులోనే టెస్టింగ్ కిట్లు -ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



చింతూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త.

చింతూరు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మడివి లక్ష్మయ్య ఈ నెల 4న జ్వరంతో చింతూరు సిహెచ్‌సిలో చేరాడు. ఒంటిపై దద్దుర్లు ఉండి అన్ని రకాల పరీక్షలు చేసిన ఏ పరీక్షలను నిర్ధారణ కాకపోవ డంతో అనుమానం వచ్చిన వైద్యులు స్క్రబ్ టైఫస్ అనే పరీక్షను నిర్వహించగా పాజిటివ్ ఉన్నట్టు నిర్ధారణ అయింది. చింతూరు సి హెచ్ సి లో సోమవారం ఈ కేసును తొలి కేసుగా నిర్ధారించారు. అధిక జ్వరం, శరీర నొప్పుల ఫిర్యాదుల తర్వాత రోగిని పరీక్షించారు. రోగనిర్ధారణ పరీక్షలు స్క్రబ్ టైఫస్‌కు కారణమైన బ్యాక్టీరియా (నల్లి)గా నిర్ధారించారు. బాధితుడు ప్రస్తుతం చింతూరులో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిసింది. స్క్రబ్ టైఫస్ అనేది అటవీ, కొండ లేదా 10వ పేజీలో

## అర్జీదారుల సమస్యలపై

# అధికారులు నిర్లక్ష్యం వహించొద్దు

## పిజిఆర్ఎస్‌కు 288 అర్జీలు : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



10లో

# చింతకుంట రత్నమ్మ మృతి తీరని లోటు..

## ఏపీ బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్



10లో

# గీతం వేదికగా 9 నుంచి సౌత్ జోన్ టి.టి పోటీలు




విశాఖపట్నం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయు) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా డిసెంబర్ 9 నుంచి 11వ తేదీ వరకు దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల టేబుల్‌టెన్నిస్(టి.టి) పోటీలను నిర్వహిస్తున్నట్లు గీతం కెంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్తిక్ తెలియజేశారు. గీతం విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గీతంలో జరిగే సౌత్ జోన్ టిటి పోటీలకు దక్షిణ భారత దేశంలోని 84 విశ్వవిద్యాలయాల నుంచి 400 మంది టిటి క్రీడాకారిణులు పోటీలలో పాల్గొంటారని వీరిలో 50 మంది జాతీయ స్థాయి క్రీడాకారులు ఉన్నారని తెలిపారు. పోటీలకు అత్యధికంగా కర్ణాటక నుంచి 28 జట్లు, తమిళనాడు నుంచి 22 జట్లు, ఆంధ్రప్రదేశ్ నుంచి 18 జట్లు, తెలంగాణా, కేరళ నుంచి 7 జట్లు చొప్పున, పాండిచ్చేరి నుంచి 2 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. సౌత్ జోన్ పోటీలలో విజేతలు త్వరలో తెలంగాణ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే ఫైనల్ పోటీలలో టైటిల్ కోసం తలపడతాయని పేర్కొన్నారు. టేబుల్ టెన్నిస్ వరల్డ్ ర్యాంకింగ్ 84వ స్థానం క్రీడాకారిణి యశస్విని గోర్పాడే ఈ పోటీలలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారని తెలిపారు. విలేకరుల సమావేశంలో గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఎన్. శ్రీనివాస్, గీతం క్రీడా విభాగం సీనియర్ మేనేజర్ కె.తపస్య, ఎస్.రేణిక్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 8 ప్రభాతవార్త



దేశంలోని యువతలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్ మరియు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసిటిఇ) జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్" ఫైనల్ పోటీలు సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు గీతంలో జరిగే స్మార్ట్ఇండియా హ్యాకథాన్ పోటీలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 25 విద్యార్థి బృందాలు, 171 యువతీ యువకులు హాజరయ్యారు. పోటీలను గీతం ప్రొ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ప్రారంభిస్తూ యువతలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఎఐసిటిఇ గత ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న స్మార్ట్ఇండియా హ్యాకథాన్ దేశంలో పలు స్టార్టప్‌లకు ఊపిరి పోసిందని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాన్ని యువతరం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్, విశాఖ నోడల్ సెంటర్ కన్వీనర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ, ఇతర శాఖలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించిపాటికి పరిష్కారం కనుగొనాల్సిందిగా సూచించడం వినూత్న ప్రయత్నం అన్నారు. విశాఖ పర్యవేక్షకుడిగా వ్యవహరిస్తున్న గీతం విడిసి కోచ్ బి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ గీతం పోటీలలో పాల్గొనే జట్లు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్), ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి)కి సంబంధించిన 5 అంశాలపై పరిష్కార మార్గాలు సూచించవలసి ఉంటుందన్నారు. న్యాయ నిర్ణేతల సమక్షంలో స్మార్ట్ఇండియా హ్యాకథాన్ జట్లు ఆలోచనలను పరిశీలించి ఈ నెల 12న విజేతలను ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు వివేక్, అభిజిత్ తదితరులు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా 60 విద్యాలయాలలో జరుగుతున్న స్మార్ట్ఇండియా హ్యాకథాన్ పోటీలలో పాల్గొంటున్న యవతను ఉద్దేశించి ఎఐసిటిఇ చైర్మన్ టి.జి.సీతారామ్ వర్చ్యువల్‌గా ప్రసంగించారు.

# రైతులు, మహిళల భద్రతే లక్ష్యం

## - తంపరమూల చేలకు వీధిదీపాలు ఏర్పాటు చేసిన కర్రి సాయికృష్ణ

యలమంచిలి,డిసెంబర్ 8 ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, మునగపాక పరిధిలో రైతులు, మహిళలు రాత్రివేళ చేలకు వెళ్లి తిరిగే సమయంలో ఎదుర్కొంటున్న భద్రతా, చీకటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ కీలక ముందడుగు వేశారు. గత నెల రైతు సంఘ సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు, సొంత నిధులతో 12 మూల సంఘాల పరిధిలో వీధిదీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, ఇప్పటికే ములబందగోడి, పేటకట్టు, ముసిలితల్లి మూల సంఘాల చేల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు పూర్తి చేశారు. ఈ ప్రాంతాల్లో వెలుగు విరజిమ్మడంతో రైతులు, మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ సాయికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా తంపరమూల సంఘం మరియు పల్లపు కాలువ సంఘాల పరిధిలో కూడా చేల్లో వీధిదీపాల ఏర్పాటు పనులు చేపట్టారు. రైతుల సమక్షంలో స్విచ్ ఆన్ చేసి విద్యుత్ వెలుగులను ప్రారంభించారు. రైతులు, మహిళలు మాట్లాడుతూ ఇప్పటివరకు చీకటి కారణంగా ఎదుర్కొన్న అనేక ఇబ్బందులకు ఈ లైట్లు శాశ్వత పరిష్కారం అయ్యాయని, ఇకపై భయం లేకుండా చేలకు వెళ్లి తిరిగి రావచ్చని ఆనందం వ్యక్తం చేశారు. కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ, మునగపాక పరిధిలో మిగిలిన 8 మూల సంఘాల చేలకు కూడా త్వరలోనే వీధిదీపాల ఏర్పాటు పూర్తిచేస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమం అనంతరం తంపరమూల సంఘం కమిటీ సభ్యులు, రైతులు సాయికృష్ణ ను సాలువాతో సన్మానించారు.టిడిపి మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, ప్యాక్స్ అధ్యక్షులు విల్లూరి నరసింగరావు, తంపరమూల సంఘం అధ్యక్షులు శరగడం జగన్, మాజీ సర్పంచ్ టెక్కలి రమణ బాబు, కాంద్రేగుల భాగ్యరాజ్, క్రాంతితో పాటు తంపరమూల సంఘం కమిటీ సభ్యులు,రైతులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింహగిరిపై పునర్వసు హోమం వైభవం

గోపాలపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



సింహగిరి క్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో వెలుగుతుదుతుంది. శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి గంగధార సమీపంలో కొలువై ఉన్న పురాతన ఉప ఆలయం శ్రీ రామాలయంలో, పర్యవేక్షణాధికారి సత్య శ్రీనివాస్ పర్యవేక్షణలో, లోకారాధ్యుడు శ్రీరాముని జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని నేడు పునర్వసు హోమ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేదఘోషలు, మంత్రనాదాలు, నాదస్వర వాద్యాల దివ్యనాదాల మధ్య ఈ పవిత్ర హోమం భక్తిశ్రద్ధలతో, కనులపండువగా నిర్వహించబడింది. ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎన్ సుజాత ఆదేశాల మేరకు, అర్చక స్వాములు, వేదపండితుల ఆధ్వర్యంలో ఉదయం నుంచే ప్రత్యేక అర్చనలు, హోమ కార్యక్రమాలు, మంగళ దీపారాధనలతో ఆలయ ప్రాంగణం దైవీక వాతావరణంతో నిండిపోయింది. పునర్వసు హోమంలో ముఖ్య భాగంగా, భక్తులు భక్తిపారవశ్యంతో మునిగి తేలేలా శ్రీరామ షడక్షరి పారాయణం, పవిత్ర సంక్షిప్త రామాయణ పారాయణం, వేదమంత్ర పఠనాలను అత్యంత నిష్ఠతో?దివ్యమైన ఆధ్యా త్మిక పారాయణాలు నిర్వహించారు. వేద పండితులు మాట్లాడుతూ, "పునర్వసు నక్షత్రం శ్రీరాముని అవతారస్మరణకు ప్రతీక. ఈ రోజున ఆచరించిన పునర్వసు హోమం ద్వారా లోకక్షేమం, విశ్వశాంతి మరియు ధర్మ పరిరక్షణ సిద్ధించాలని భగవంతుడిని మనసారా ప్రార్థిస్తున్నాము" అని తెలిపారు. ఈ మహోత్తర కార్యక్రమంలో భక్తులు, ఆలయ ఉద్యోగులు, సింహగిరి స్థానిక గ్రామ ప్రజలు పాల్గొని శ్రీరాముని దివ్య గుణగణాలను స్మరించుకుంటూ, అపారమైన పరమానంద భరితమైన ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.




# నేను నా.....కార్యకర్త

## "కార్యకర్తలే పార్టీకి పునాది" -ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌తో...బలివాడ

గాజువాక,డిసెంబర్ 8,ప్రభాతవార్త

కార్యకర్తలే తెదేపాకు బలమైన పునాది అని ఏపీ టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం గాజువాక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు సీనియర్ టీడీపీ నేత, గాజువాక శిష్ట కరణ సామాజిక వర్గం సంఘంకన్వీనర్ బలివాడ సత్యారావుతో "నా.....కార్యకర్త" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బలివాడ సత్యారావు పల్లా దృష్టికి తమ సామాజిక,ఆర్థిక సమస్యలను వివరించారు. నివాస సదుపాయాలు, సంక్షేమ పథకాల్లో తగిన గుర్తింపు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తమ వర్గానికి ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్ సి సీబీసీ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని, తమ వర్గానికి హక్కులు, న్యాయం కల్పించాలని కోరారు. ఈ వినతులపై స్పందించిన పల్లా శ్రీనివాసరావు, "సామాజికంగా వెనుకబడి ఉన్న వర్గాలకు తగిన న్యాయం కల్పించడమే పార్టీ ప్రధాన లక్ష్యం. మీ సమస్యలను పార్టీ వేదికలో, ప్రభుత్వ స్థాయిలో తప్పకుండా పరిష్కరిస్తాం" అని భరోసా ఇచ్చారని బలివాడ తెలిపారు. అదేవిధంగా అక్కుమహంతి నాగేశ్వరరావుకు తగిన గుర్తింపుతో చైర్మన్ పదవి కల్పించే అంశంపై కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారని బలివాడ తెలిపారు.



# కొండ గుడి భక్తులకు అన్నదానం

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాత వార్త:

వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో కొండ గుడి పండగ సందర్భంగాత సోమవారం అన్న సంతర్పణ నిర్వహించారు. ఏటా మాదిరి దాదాపు 2వేల మందికి ఈ సారి కూడా అన్నదానం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివేకానంద సంస్థ ఆశ్రమ వాసులకు బంగారు ఉంగరాల్ని ఆయన బహూకరించారు. వంశీ మాట్లాడుతూ వివేకానంద సంస్థ నిర్వాహకులు ఏటా వృద్ధులకు బంగారు ఉంగరాలు అందిస్తుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో 39వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ సాధిక్, జనసేన పార్టీ నాయకురాలు కొల్లి సింహాచలం, టీడీపీ నాయకులు దానేష్, జనసేన నాయకులు ప్రణీత్, ఇల్ల రాజు, తాతారావు, రమణ, కోటమ్మ, లడ్డూ, సలీంతో పాటు వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు సత్తిబాబు, భానోజీ రావు, అప్పలకొండ, సూర్య చంద్రరావు, కూటమి నేతలు జీకే, శ్రావణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధాని గంగవరం పోర్టులో భయానక ఉద్రిక్తత

9వ పేజీ తరువాయి ..

చేసారు. ముఖ్యంగా గంగవరం పోర్టు యాజమాన్యం మత్స్యకార కార్మికులపై కేసులు పెట్టిందని, ఒప్పందంలో కేసులు ఎత్తేస్తామని హామీ ఇచ్చి నేటికీ కేసులను తొలగించకపోవడంతో ఏ కంపెనీలో పనికెళ్లిన గేట్ పాసులు ఇవ్వడం లేదని మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేసారు. అదానీ గంగవరం పోర్ట్ యాజమాన్యం 499 మందికి రావలసిన డబ్బులను చెల్లించే వరకు గేటు నుంచి కదిలేదని, మత్స్యకార కార్మికులు వన్‌టైం సెటిల్‌మెంట్ కింద మిగిలిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పోర్టు గేట్ల వద్ద నినాదాలు చేశారు. పోర్టు గేట్లను బలవంతంగా తోసుకుని లోపలికి చొరబడే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో భారీగా మోహరించిన పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట, ఉద్రిక్తత చోటుచేసుకున్నాయి.."మా బకాయిలు ఇప్పటికీ చెల్లించకపోతే పోర్టు పనులను పూర్తిగా నిలిపేస్తాం" అంటూ మత్స్యకారులు హెచ్చరికలు జారీ చేశారు. పరిస్థితి చేయి దాటకుండా ఉండేందుకు పోలీసులు పోర్టు పరిసరాల్లో బందోబస్తు పెంచారు. బందోబస్త్‌లో న్యూ పోర్ట్ సిఐ, ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### కార్మికుల డిమాండ్లను పరిష్కరిస్తాం.....

అదాని గంగవరం పోర్ట్ యాజమాన్యం మత్యకారకార్మికులకు 14 రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు గంగవరం పోర్ట్ కార్మికులకు తెలిపారు. అనుకున్న సమయానికి పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించకపోతే మళ్లీ ఆందోళన చేస్తామని మత్స్యకార కార్మికులు గంగవరం పోర్ట్ యాజమాన్యానికి హెచ్చరించారు.

# అర్జీదారుల సమస్యలపై...

అనకాపల్లి (కలెక్టరేట్ ), డిసెంబర్ 8, ప్రభాతవార్త:

తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, డి అర్యో వై. సత్యన్నారాయణ రావు లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు అధికారులకు సూచించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1 1 0 0 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 288 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జి.రామారావు, డ్వామా, మెప్మా, గృహనిర్మాణ పథక సంచాలకులు పూర్ణిమ దేవి, కె సరోజినీ, శ్రీనివాస్, డి ఈ ఓ జి.అప్పారావు నాయుడు, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి హైమవతి, జిల్లా ఎక్సయిజ్, రవాణా శాఖ అధికారులు వి సుదీర్, జి మనోహర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంట రత్నమ్మ మృతి తీరని లోటు..

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త:

అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ తల్లి చింతకుంట రత్నమ్మ మృతి తీరనిలోటని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ గాఢ సంతాపం వ్యక్తం చేశారు. కడప జిల్లా, ఎర్రగుంట్ల మండలం, పొట్లదుత్తి గ్రామంలో జరిగిన రత్నమ్మ పెద్దకర్మ కార్యక్రమానికి పీవీయన్ మాధవ్ వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా పీవీయన్ మాధవ్ మాట్లాడుతూ రత్నమ్మ సాదాసీదా జీవన శైలి, మానవీయ విలువలు, సేవాభావం కలిగిన మహనీయురాలని, ఆమె సంతానంగా దేశానికి సేవ చేసే రమేష్ వంటి నాయకులు ఎదగడానికి కారణమైన ఆమె మహనీయులను పేర్కొన్నారు. ఆమె మృతి రమేష్ కుటుంబానికే మాత్రమే కాదు, ఆమె గొప్ప వ్యక్తిత్వం గురించి తెలిసిన అందరికీ తీరని లోటు అని అన్నారు.బీజేపీ తరఫున చింతకుంట కుటుంబానికి పూర్తి సానుభూతి వ్యక్తం చేసిన మాధవ్, 'రత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యసాహసాలు ప్రసాదించాలని' ప్రార్థించారు.ఈ సంతాప కార్యక్రమంలో వెన్నా శ్రీరామమూర్తి, గాదే శ్రీనివాసరావు, కోట్నీ బాలాజీ, వెంగమాంబ శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రతిష్టను దిగజార్చేందుకు భారీ కుట్ర

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

రూ. లక్షల కోట్లు పెట్టు బడులు, లక్షల ఉద్యోగాలంటూ చంద్రబాబు ప్రభుత్వం కబుర్లు చెప్పి అందుకు తగ్గట్లు కార్యాచరణ లేకుండా వ్యవహరిస్తుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివిరాఘవులు ఎద్దేవా చేశారు. సోమవారం జగదాంబ జంక్షన్ సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో వేల ఏకరాల భూములను రైతుల నుంచి తీసుకున్నా, ఏ పరిశ్రమా రాలేదని, భూముల కోసం తప్ప పెట్టుబడి ఆసక్తి కనిపించడం లేదన్నారు. ఐటి మంత్రి లోకేష్ కూడా గడచిన 17 నెలల్లో రూ.20లక్షల కోట్లు పెట్టుబడులను తెచ్చామన్నారని, ఈ డబ్బంతా ఎక్కడికి వెళ్లిపోయిందో చెప్పాలని కోరారు. 20ఏళ్ల క్రితం రైతులు నెల్లూరు జిల్లా కృష?పట్నంలో అదానీ కోసం 2800 ఎకరాలు, కాకినాడలో సెజ్ ల పేరుతో 10వేల ఎకరాలు, అనంతపురంలో 8వేల ఎకరాలు లేపాక్షి కోసం, ప్రకాశం జిల్లా పనుకొండలో 80వేల ఎకరాలు ఇచ్చారన్నారు. ఈ భూములన్నీ పెట్టుబడిదారుల స్పెక్యులేషన్ వ్యాపారానికి వాడుకున్నారు తప్ప, పరిశ్రమలు రాలేదని, భూములిచ్చిన రైతులకు ఏం పరిహారం ఇచ్చారంటూ ప్రశ్నించారు. డేటా సెంటర్లలో వచ్చే ఉద్యోగాలు 300 కంటే మించవని, గూగుల్ కి చౌకగా నీరు, విద్యుత్ ఇవాల్సిన అవసరం లేదన్నారు. ఆదాని, టాటా కోసం కాకుండా, నిజంగా ఉపాధి కల్పించాలనుకుంటే ఉపాధి సృష్టించగల ఫుట్వేర్, గార్మెంట్, టెక్స్టైల్ ఇండస్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు పెట్టాలని రాఘవులు డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రతిష్టను దిగజార్చి, కార్మికుల జీతాల్లో కోత పెట్టడానికి యాజమాన్యం ఉత్పత్తితో లింకు పెట్టి ఉద్యోగాలను కార్మికులు అంతిమంగా పదులుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యం కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తుందని తెలిపారు. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమన్నారు. కేంద్రం స్పందించకపోవడం వెనుక ప్రైవేట్ విమాన యాన సంస్థతో కుమ్మక్కయిందా? అని ప్రశ్నించారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం, జిల్లా కార్యదర్శి ఎం జగ్గు నాయుడు పాల్గొన్నారు.

# షాపు అద్దె బకాయి చెల్లించని వ్యక్తిపై చర్య తీసుకోవాలి : షాపు యజమాని ఈ.కిరణ్ కుమార్




విశాఖపట్నం, డిసెంబర్-8ప్రభన్యూస్

షాపును లీజుకు తీసుకొని లీజు గడువు ముగిసినప్పటికీ ఖాళీ చేయకుండా,మరి కొంతకాలం అద్దె కెంపు లేకుండా షాపులో కొనసాగుతూ నెలనెలా చెల్లించాల్సిన అద్దె చెల్లించకుండా, ఆకస్మికంగా షాపు ఖాళీ చేసి నష్టం చేసిన లీజు మహమ్మద్ ఇక్బాల్‌పై తగు చర్యలు తీసుకొని,తనకు న్యాయం చేయాలని షాపు యజమాని ఈ.కిరణ్ కుమార్ కోరారు. సోమవారం డాబా గార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, విశాఖపట్నం ఆశీలు మెట్ట ప్రాంతంలో నివసిస్తున్న తమకు, ఆశీలు మెట్ట నుంచి రామా టాకీస్ వెళ్లే మార్గంలో పెద్ద షాపు ఉందన్నారు. షాపును 2008లో మొహమ్మద్ ఇక్బాల్ అనే వ్యక్తికి లీజుకు ఇవ్వగా, అందులో టెక్నో సాఫ్ట్ సొల్యూషన్స్ వ్యాపారం ప్రారంభించారని చెప్పారు. ప్రారంభంలో నెలనెలా అద్దె సక్రమంగా చెల్లించారన్నారు. లీజు గడువు ముగిసే 10 సంవత్సరాలు అయిన తర్వాత షాపు ఖాళీ చేయమని అడగడం జరిగిందన్నారు. తమ అనుమతి లేకుండా షాపు టెర్రస్ పై స్టీల్ షెడ్ నిర్మించి దానిని కూడా వినియోగించాడని ఆరోపించారు. షాపు కరెంట్ బిల్లులు చెల్లించకుండా బకాయి పెట్టాడన్నారు. దీనిపై పోలీసులకు తాను ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పోలీసులు నేటి వరకు ఎటువంటి చర్య తీసుకోలేదన్నారు. ఎప్పటికైనా ముహమ్మద్ ఇక్బాల్‌పై చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని కిరణ్ కుమార్ కోరారు.


# 11న ఘంటసాల సినీ సంగీత విభావరి

## -పోస్టర్ ఆవిష్కరించిన విసి ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు



విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

ఈ నెల 11 సాయంత్రం 6 గంటలకు డాబాగార్డెన్స్ ప్రేమ సమాజం ఆడిటోరియంలో స్వరార్చన, స్వరాంజలి సంయుక్త నిర్వహణలో ఘంటసాల సినీ సంగీత విభావరి నిర్వహించనున్నట్లు సంస్థల నిర్వాహకులు భూపతి రావు, కృష్ణంరాజు తెలిపారు. సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి ఎస్ ఎన్ రాజు ఆయన నివాసంలో కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఘంటసాల ఆలపించిన పాటలు గుర్తు చేసుకుంటూ ఎంతో వ్యయప్రయాసలతో చేస్తున్న ఈ కార్యక్రమానికి సంగీత ప్రియులు అందరూ హాజరవ్వాలని విజ్ఞప్తి చేసారు. పట్టం వెంకటేష్, ఎంవిఆర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# 21న పల్స్ పోలియో కార్యక్రమం

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త:

ఈ నెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పల్స్ పోలియో పై అధికారులకు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ 100 శాతం పోలియో చుక్కలు వేయించాలని భావితరాన్ని పోలియో బారిన పడకుండా చూడాలన్నారు. జిల్లాలో 2,09,652 మంది ఐదు సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలు ఉన్నారని వారిలో అర్బన్ లో 1,93,090 మంది గ్రామీణ ప్రాంతాల్లో 16,562 మంది ఉన్నారని, వారికి పోలియో చుక్కలు వేయడం కోసం 1062 పల్స్ పోలియో బూత్ లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇంచార్జ్ డి ఆర్ ఓ సత్తిబాబు, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వర్మ, డి ఎం హెచ్ ఓ డా. జగదీశ్వరరావు, డా. శంకర ప్రసాద్,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.అప్పారావు ,పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : కలెక్టర్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై సమీక్షించిన ఆయన వివిధ అంశాల్లో అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని, సమస్యల శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకే సమస్యపై పదేపదే ఫిర్యాదులు వస్తే ఇక నుంచి ఉపేక్షించేది లేదని కలెక్టర్ ఈ సందర్భంగా తేల్చిచెప్పారు. నిర్ణీత సమయంలో ఫిర్యాదుపై చర్య తీసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే అర్జీదారునికి ఎందుకు పరిష్కారం కాలేదో సహేతుక కారణాలతో వివరించాలని చెప్పారు. సీఎంవో గ్రీవెన్స్ పై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆడిట్ బృందాలు కీలకంగా వ్యవహరించాలని సూచించారు.

# వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

9వ పేజీ తరువాయి ..

అడిగి తెలుసుకొని, ఆయా వినతులను నిర్దేశించిన గడువు లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కి విభాగాల వారీగా ప్రణాళికా విభాగం-08, పరిపాలనా విభాగం-04, ఎస్టేట్ విభాగం -07, సాంకేతిక విభాగం - 02 మొత్తంగా 21 వినతులు వచ్చాయి. ఈ సమావేశంలో విభాగాధిపతులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండగుడి ఉత్సవం

9వ పేజీ తరువాయి ..

రోజు మరో ఎత్తు. ఒక వైపు వేంకటేశ్వర స్వామి వైభవం.. మరో వైపు మసీదు రక్షణ.. మధ్యలో రక్షణ గిరి ఆధ్యాత్మికతతో విశాఖ పోర్టు, ఫిషింగ్ హార్బర్ రోడ్లు కిక్కిరిసిపోయాయి. అన్నీ ఉన్నా నీవే అండ అనుకుంటూ క్రైస్తవ సోదరులు కొండ గుడికొచ్చి పండగ చేసుకున్నారు.

# అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు

9వ పేజీ తరువాయి ..

పార్చిమెంట్ అందించాలని, పండ్ల సేకరణ నుండి తయారీ వరకు అత్యున్నత ప్రమాణాలు పాటించాలని కోరారు. అరకు, డుంబ్రిగూడ మండలాల్లో బెర్రీ బోరర్ తెగులు ఆశించినందున, పంట సేకరణ, పల్పింగ్ మరియు డ్రైయింగ్‌లలో తగు జాగ్రత్తలు పాటించాలి. తెగులు నివారణకు సంబంధించిన వీడియోలను కాఫీ బోర్డు తరచుగా పోస్ట్ చేయాలని ఆదేశించారు. పంట అక్రమ రవాణాపై నిరంతర నిఘా కోసం చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, అగ్రికల్చర్ సిబ్బంది, ఐటీడీఏ, రెవెన్యూ సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణ చేపట్టనున్నారు. కాఫీ పంట రవాణాకు ప్రభుత్వ అనుమతి పొందిన పత్రాలు తప్పనిసరి. అనుమతులు లేని పక్షంలో సరుకును సీజ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సంతలు, కొనుగోలు కేంద్రాల్లో తూకాలలో మోసం జరగకుండా, జీసీసీ, ఐటీడీఏ సహకారంతో డిజిటల్ తూనిక యంత్రాలను ఏర్పాటు చేయాలని పాడేరు ఐటీడీఏ పీవోను ఆదేశించారు. చింతపల్లిలో ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీని ద్వారా ఎఫ్‌పీఓలు, ఆసక్తిగల ఎంటర్‌ప్రైజెస్ లబ్ధి పొందుతారని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో తిరుమాన శ్రీపూజ మాట్లాడుతూ జీసీసీ ద్వారా కాఫీ పండ్ల సేకరణ జరుగుతుందని, రైతులు కొనుగోలు కేంద్రాలను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులు, కాఫీ బోర్డు శాస్త్రవేత్తలు, రైతులు మరియు వ్యాపారులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై తాళం....?

గాజువాక, డిసెంబర్ 8 ప్రభాతవార్త

ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాల్సిన లీగల్ మెట్రాలజీ కార్యాలయమే ప్రజల సేవలకు తాళం వేసింది. గాజువాకలోని తూనికలు.. కొలతల శాఖ కార్యాలయం సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట దాటినా తెరుచుకోకపోవడం తీవ్ర విమర్శలకు కారణమైంది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి సోమవారం నిర్వహించాల్సిన పిజిఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్) కార్యక్రమాన్ని పూర్తిగా పట్టించుకోకుండా, కార్యాలయం మొత్తం మూసివేయడం ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలించింది.

### అందుబాటులో లేని సిబ్బంది..

కార్యాలయాలపై బాధ్యత వహిస్తున్న డిప్యూటీ కంట్రోలర్ కే.థామస్ రవికుమార్, అసిస్టెంట్ కంట్రోలర్, పీఐఓఎస్.ఎం.రాధాకృష్ణ, ఇన్‌స్పెక్టర్, (ఏపీఐఓ)కె.రాజా రమేష్ విధి వేళల్లో అందుబాటులో లేకపోవడంపై ప్రజా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సమస్యల పరిష్కారానికి వచ్చిన పౌరులు, "ప్రజా సేవలకే తాళాలు వేస్తే మేం ఎక్కడికి వెళ్లాలి?" అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ తిరిగి వెళ్లిపోయారు. కార్యాలయంలో నలుగురు ఇన్‌స్పెక్టర్లు పనిచేస్తున్నా, ఒక్క సిబ్బందీ కనిపించకపోవడం మరింత అనుమానాలకు తావిచ్చింది.

### వినియోగదారులకు తరుచూ ఇదే పరిస్థితి..

ఈ కార్యాలయంలో ఇది మొదటిసారి కాదని, తరచూ ఇలాగే కార్యాలయం మూసివేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల ఫిర్యాదులకు వేదికగా ఉండాల్సిన పీజీఆర్ఎస్‌కు కూడా తాళం వేయడం ప్రజాస్వామ్యానికి అవమానంగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు. సంభంధిత అధికారులు చొరవ చూపి కార్యాలయం తెరిచే విధంగా సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో..

9వ పేజీ తరువాయి ..

వ్యవసాయ ప్రాంతాలలో సాధారణంగా కనిపించే చిగ్గర్ మైట్స్ (లార్వా మైట్స్) కాటు ద్వారా వస్తుంది.

### సాధారణ లక్షణాలు..

ఆకస్మికంగా ప్రారంభమయ్యే అధిక జ్వరం,తీవ్రమైన తలనొప్పి శరీర నొప్పులు మరియు కండరాల నొప్పులు ,కొన్ని సందర్భాల్లో దద్దుర్లు, మైట్ కాటు జరిగిన ప్రదేశంలో ఒక లక్షణమైన "ఎస్చార్" (నల్లటి పొర లాంటి పాచ్) చలి, అలసట, అప్పుడప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కాబట్టి చింతూరు పరిసర ప్రాంతాల ప్రజలు ఇటువంటి లక్షణాలు ఉంటే చింతూరు సిహెచ్‌సిలో పరీక్షకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉండటంతో పాటు వైద్యము కూడా అందు బాటులోనే ఉందని ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి కోటిరెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. ప్రజలు అప్రమ త్తంగా ఉండి, ఈ క్రింది నివారణ చర్యలను అనుసరించాలని, పొలాల్లో లేదా అటవీ ప్రాంతాలలో పనిచేసేటప్పుడు పూర్తి చేతుల దుస్తులు, పొడవాటి ప్యాంటు ధరిం చండి. బహిర్గతమైన చర్మం, దుస్తులపై కీటక వికర్షకాలను ఉపయోగించండి. పరిశుభ్రమైన పరిసరాలను నిర్వహించాలని, నేలపై పడుకోకండని, తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎటువంటి అనుమానం వచ్చిన వైద్యాధికారులను సంప్రదించండి.

# నిర్వాసితులకు అండగా వైకాపా

## -గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి

గాజువాక,డిసెంబర్ 08,ప్రభాతవార్త

స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ దగ్గర విశాఖ ఉక్కు నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన నిరసన కార్యక్రమంలో గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి పాల్గొని ఉక్కు నిర్వాసితులకు పూర్తిగా న్యాయం జరిగే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వాసితులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 86వ వార్డు అధ్యక్షులు చేగొండి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు భూపతి రాజు శ్రీనివాసరాజు, మండల జెసిఎస్ కన్వీనర్ వాడపల్లి రామచంద్ర రాజు, సోషల్ మీడియా కన్వీనర్ మానాపురం శ్రీనివాస్ పట్నాయక్, వెంకట్రావు, నాగరాజు, హరీష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం-I రికవరీ సెక్షన్, విశాఖపట్నం | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

**ఇ-వేలం ద్వారా బంగారు ఆభరణములు అమ్మకం**
https://bankeauctions.com

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన కెనరా బ్యాంకు బ్రాంచ్‌లలో బంగారు నగలు తాకట్టు పెట్టి, ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరినను, ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినను, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము బకాయి అయినందున సదరు బంగారు నగలను https://www.bankeauctions.com ద్వారా 23.12.2025వ తేదీన ఆన్‌లైన్ ఇ-వేలం వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| సం. | ఖతా నెంబర్లు | ఖాతాదారుల పేర్లు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|---|
| | | గోకివాడ బ్రాంచ్ (8877), విశాఖపట్నం జిల్లా, ఫోన్: 8332983033 ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలసిన అకౌంట్ నెం. 209272434, IFSC: CNRB0008877 | |
| 1 | 180361005800 | చదరం రామునాయుడు, తండ్రి: చదరం నూక అప్పారావు, హెచ్‌నెం.1 99, గణపర్తి, మునగపాక, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్ | 12 గ్రా |
| | | రామాటాకీస్ బ్రాంచ్ (13589), విశాఖపట్నం జిల్లా, ఫోన్: 7382616747 ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలసిన అకౌంట్ నెం. 209272434, IFSC: CNRB0013589 | |
| 2 | 180098859494 | యల్లా దేవి ప్రసాద్, తండ్రి: వై. శంకరరావు, డినెం. 10 5 8, స్వర్ణసౌధ అపార్ట్‌మెంట్, జివియంసి, రామ్‌నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ | 8.60 గ్రా |
| 3 | 180098857855 | | 9.40 గ్రా |

వేలం నియమనిబంధనలు: (1) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (2) ఖాతాదారులు సదరు గడువులోగా రుణం చెల్లించి మీ బంగారు నగలను విడిపించుకోవాలని చివరగా మరొకసారి కోరడమైనది. లేని యెడల తేది.23-12-2025 మంగళవారం రోజున మ॥ 12.00 గం.ల నుండి మ॥ 2.00 గం.ల వరకు https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం వేయబడును. (3) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 25,000/- ధరావత్తు సొమ్మును తేది 22-12-2025 సా॥ 4 గం.లోపు పైన తెలిపిన సంబంధిత బ్రాంచ్ కలెక్షన్ అకౌంట్ నెం.కు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (4) వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (5) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (6) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (7) మరిన్ని వివరములకు ఫోన్: 83310 36926 సంప్రదించండి మరియు సవివరమైన నియమనిబంధనల కొరకు https://www.bankeauctions.com చూడండి.

తేది : 08.12.2025, ప్రదేశం : విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

vsp - 11_vsp - 11.qxd 12/8/2025 9:49 PM Page 1






# ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**అనకాపల్లి (కలెక్టరేట్), డిసెంబర్ 8, ప్రభాతవార్త**

ఐదేళ్లలోపు చిన్నారులకు ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆధార్ కార్డుల నమోదు, నవీకరణ ప్రక్రియపై జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమన్వయ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలలో ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డు నమోదు తక్షణమే చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి, జిల్లా సమగ్ర శిశు అభివృద్ధి పథక సంచాలకులకు సూచించారు. తల్లి బిడ్డకు జన్మనివ్వగానే వైద్యశాల లోనే ఆధార్‌నమోదు చేయాలన్నారు. ఏదైనా కారణం చేత నమోదు కాలేకపోతే అంగన్వాడి కేంద్రం పరిధిలోనే ఆధార్ నమోదు తప్పనిసరిగా జరగాలన్నారు. ఐదు నుంచి ఏడు సంవత్సరాల లోపు బాలలకు బయోమెట్రిక్ నవీకరణ విధిగా నిర్వహించాలన్నారు. లేకుంటే ఆధార్ కార్డులు రద్దయే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే 15 నుంచి



17 సంవత్సరాల లోపు యువతి యువకుల ఆధార్ కార్డులలో బయోమెట్రిక్ నవీకరణ తప్పనిసరిగా చేపించాలన్నారు. లేకుంటే వారికి ఆధార్ కార్డులు రద్దు కానున్నాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 23,891 ఐదు నుంచి ఏడేళ్లలోపు బాలలు ఆధార్ కార్డులు నవీకరణ పెండింగ్‌లో ఉందన్నారు. అలాగే 19,689 మంది 15 నుంచి 17 సంవత్సరాల లోపు యువతీ యువకుల ఆధార్ నవీకరణ పెండింగ్‌లో ఉండడంపై ఆరా తీశారు. జిల్లాలో 124 ఆధార్ నమోదు కేంద్రాలు ఉండగా, ప్రస్తుతం 63 కేంద్రాలు పని చేయడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయాలలో బదిలీల ప్రక్రియ నేపథ్యంలో ఏర్పడిన సాంకేతిక సమస్యల ద్వారా 29 కేంద్రాలు పనిచేయడం లేదని ఆధార్ కార్డుల రీజినల్ మేనేజర్ వరప్రసాద్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఐదు నుంచి ఏడు సంవత్సరాలలోపు బాలల బయోమెట్రిక్ నవీకరణ, 15 నుంచి 17 సంవత్సరాల లోపు యువతీ యువకుల ఆధార్ నవీకరణ ప్రక్రియకు ఎలాంటి రుసుము లేదన్నారు ఆ రెండు వయస్సుల వారి నవీకరణ ప్రక్రియకు ఉచిత సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ వై. సత్యన్నారాయణ రావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయల సమన్వయ అధికారి మంజులవాణి, జిల్లా విద్యాశాఖ అధికారి జి అప్పారావు నాయుడు, జిల్లా సమగ్ర శిశు అభివృద్ధి పథక సంచాలకులు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హైమావతి, సంక్షేమ శాఖ పిడి జిల్లా ఆధార్ కోఆర్డినేటర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లు హైస్కూల్ నిసందర్శించిన పర్యవేక్షణ సభ్యులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు సోమవారం మండలంలో చినదొడ్డిగల్లు హైస్కూల్ ను మండల పర్యవేక్షణ సభ్యులు ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో బోధనకు సంబంధించిన అంశాలతోపాటు పలు అంశాలను సభ్యులు పరిశీలించారు. ముఖ్యంగా పదవతరగతి వందరోజుల ప్రణాళికలు ఏ మేరకు చేపడుతున్నారో స్వయంగా పరిశీలించారు .మద్యాహ్న భోజనం పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతో హెచ్.ఎమ్ బాలాజీని అభినందించారు. విద్యార్థుల హాజరు, విద్యార్థుల పఠననైపుణ్యాలు, తోపాటు వ్రాతపుస్తకాలను పరిశీలించారు. మండలవిద్యాశాఖాధికారి కే. నరేష్, మండలవిద్యాశాఖాధికారి రుత్తల నాగన్నదొరతోకూడిన బృందంలో తెలుగు ప్రభావతి, హిందీ రమణీకుమారి, ఇంగ్లీష్ వై వి రమణ, లెక్కలు రమేష్, సైన్స్ ప్రభాకర్, శేషగిరిరావు, సోషల్ ఏసుదేవుడు పాల్గొన్నారు.

## ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

**ఎలమంచిలి, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలంటూ వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో ర్యాలీ ,ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రజలకు అనుకూలంగా ఉండాలంటే తప్ప భారంగా ఉండకూడదని అన్నారు. ఎలమంచిలి కేంద్రముగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే అన్ని మండలాలలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, మాజీ ఎంపీపీ బోద్దపు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, కౌన్సిలర్లు, పిట్టా సత్తిబాబు, త్రినాధ్, కొర్రిబిల్లి శీను, కొటారు కొండబాబు, చంటి, కోఆప్షన్ సభ్యులు దూది నరసింహమూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లు ఖాళీ చేసేందుకు నిర్వాసితులకు కొంత సమయం ఇవ్వండి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పెద్ద బోదు గల్లం రెవిన్యూ పరిధిలో ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా నిర్వాసితుల కోసం ప్రత్యేకంగా నిర్మిస్తున్న లే అవుట్ నందు ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మండలంలోని అమలాపురం ,వేంపాడు, డీల్ పురం, చందనాడ, బుచ్చిరాజుపేట పంచాయతీల పరిధిలో ఉన్న నిర్వాసితులకు ఇల్లు ఖాళీ చేసి వెళ్లేందుకు మరికొంత సమయం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కొప్పిశెట్టి వెంకటేష్ తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తికి కోరారు. సోమవారం నిర్వాసితులతో కలిసి వారి పరిస్థితులను వివరించారు. ప్రస్తుతం మంచి రోజులు లేకపోవడంతో లబ్ధిదారుల కోరిక మేరకు గడువు ఇవ్వాలని వెంకటేష్ తెలియజేశారు. స్పందించిన తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ఆర్డీవోతో చర్చించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. వెంకటేష్ తో పాటు తాసిల్దార్ని కలిసిన వారిలో తెదేపా మండల అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, తెలుగు యువత అధ్యక్షులు కమ్మల శివరామకృష్ణంరాజు ,గ్రామ నాయకులు ఎరిపల్లి అప్పలరాజు, కుర్ర బాబ్జి, హరికృష్ణ పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యక్రమం

**చోడవరం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



చోడవరం మండలం నరసయ్య పేట పంచాయతీలో "ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం డిజాస్టర్ మేనేజ్మెంట్ జాగ్రత్తలు " జాతీయ సేవా పథకం1వారు నిర్వహిస్తున్న ఐదవ రోజు సోమవారం ప్రత్యేక సేవా పథకం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసయ్య పేట గ్రామపంచాయతీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు, గ్రామ ప్రజలకు డిజాస్టర్ మేనేజ్మెంట్ జాగ్రత్తల గురించి ఫైర్ స్టేషన్ హెడ్ రాముయు వి ఎస్ శ్రీనివాస్, ఏ శ్రీనివాస్ సిబ్బంది విద్యార్థులకు మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదువుతోపాటు జీవితంలో తెలుసుకోవలసిన విషయములపై అవగాహన కలిగించారు. విద్యార్థులు పరిశుభ్రత, పచ్చదనం పై వివిధ రకాల ప్రదర్శనలు ఎన్ఎస్ఎస్ యూనిట్1 ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స డి మాల్యాద్రి, ఇతర అధ్యాపక బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంపీ సీఎం రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన బోడపాటి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ కుటుంబాన్ని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్ పరామర్శించారు. ఎంపీ సీఎం రమేష్ తల్లి రత్నమ్మ కొద్దిరోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసినదే.! ఈ మేరకు సోమవారం కడప జిల్లా లోని సీఎం రమేష్ ఇంటి వద్ద జరిగిన వర్ధంతి కార్యక్రమం సందర్భంగా తల్లి రత్నమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ సేవాకార్యక్రమాలు

**చోడవరం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**




చోడవరం మండలం అంకుపాలెం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2 విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను దత్తత తీసుకొని మరిన్ని సేవలు అందజేస్తున్నారు. పోగ్రాం అధికారిని బి పిచ్చమ్మ నిర్వహణలో జరుగుతున్న కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సర్పంచ్ కుడా పాల్గొన్నారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి ఆరోగ్యం కోసం విద్యార్థులకు తెలియజేసారు. ఈ మేరకు వాలంటీర్లకు సిబ్బంది అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా పి కిరణ్ కుమార్, రామలక్ష్మీ, కోమల, సుమారు 50 విద్యార్థులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానంలో అవంతి విద్యార్థులు

**మాకవరపాలెం డిసెంబర్ 8 ప్రభాతవార్త**



అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలలో అవంతి విద్యార్థులు రెండవ స్థానంలో నిలిచారు. ఈ మేరకు సోమవారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సి. మోహన్ రావు ప్రత్యేకంగా అభినందించారు. డిసెంబర్ 5,6 తేదీలలో ఎంవిజిఆర్ లో నిర్వహించిన జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (విజయనగరం) 3వ అంతర్ కళాశాలల విశ్వవిద్యాలయాల బాలుర విభాగంలో అవంతి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జెఎన్ టియు, జివి పరిధిలో ఉన్న 18కళాశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతి దశలోనూ ఆదిపత్యం సాధించి తుది పోటీల్లో ద్వితీయ స్థానం సాధించినట్లు యాజమాన్యం తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మోహన్ రావు మాట్లాడుతూ అంతర విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలలో అవంతి కళాశాల విద్యార్థులు కనబరిచిన ప్రతిభను కొనియాడారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జి.సతీష్ కళాశాల పరిపాలనాధికారి డానియల్ రాజ్ పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించిన ఓబీసీ అసోసియేషన్

**మాకవరపాలెం డిసెంబర్ 8 ప్రభాతవార్త**



అఖిలభారత ఓబీసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించారు. ఈ మేరకు ఆల్ ఇండియా ఓబీసీ అసోసియేషన్ అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు ఆదేశాల మేరకు అసోసియేషన్ సభ్యులు ఆయా పాఠశాలలకు నగదు చెల్లించారు. మాకవరపాలెం మండలంలోని 6 జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 414 మంది విద్యార్థులకు రూ, 52,200, నర్సీపట్నం మండలం వేములపూడి జిల్లాపరిషత్ హైస్కూల్, మోడల్ స్కూల్ చెందిన 194మంది విద్యార్థులకు రూ, 38,800 పదవ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించినట్లు ఆల్ఇండియా ఓబీసీ అసోసియేషన్ అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆరు హైస్కూలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు ఉతీర్ణతలో మొదటి స్థానంలో నిలిచిన 5గురు తరపున 30మంది విద్యార్థులకు ఇంటర్ ప్రవేశములో అవసరమైన ఫీజ్ చెల్లించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఇంటర్ తర్వాత ఉన్నత చదువుకు అవసరమైన పూర్తి సహకారం ఆల్ ఇండియా ఓబిసి అసోసియేషన్ బాధ్యత తీసుకుంటుందని నాయుడు తెలిపారు. అదేవిధంగా పేద మధ్యతరగతి విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన కోచింగ్ ఇప్పించడం, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ అందించడం తోపాటు సివిల్ సర్వీసు కు సిద్ధమైన విద్యార్థులకు అసోసియేషన్ పూర్తి బాధ్యత తీసుకోవడం జరుగు తుందన్నారు. అదే కాకుండా ఆర్థికంగా వెనుకబడిన కులాలకు చెందిన ఓబిసి, ఎస్ సి, ఎస్ టి, విద్యార్థులకు స్కాలర్షిప్ అందించేందుకు ఓబీసీ అసోసియేషన్ నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు.

## సమస్యలు పరిష్కారానికి దశల వారి ఆందోళన

**చోడవరం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



దీర్ఘకాలంగా పరిష్కారం కానీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సహకార సంఘాలు ఉద్యోగులు దశలవారి ఆందోళన చేపడుతున్నట్టు సహకార సంఘాల ఉద్యోగులు తెలిపారు. దానిలో భాగంగా సోమవారం చోడవరం డిసిసిబి బ్రాంచ్ వద్ద ఆందోళన బాట పట్టారు. ఇప్పటికే ఈ నెల 6న నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన ఉద్యోగులు రానున్న రోజుల్లో వివిధ రూపాల్లో నిరసన తెలుపుతామని చెప్పారు. జీవో నెంబర్ 36 ను అమలు చేయాలని, ఐదేళ్లకు ఒకసారి వేతన సవరణ చేయాలని, 2019 24 మధ్య పెండింగ్లో ఉన్న వేతన సవరణ చేపట్టి మధ్యంతర మృతి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే చట్ట ప్రకారం గ్రాడ్యుటి చెల్లింపులు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల వలె సహకార సంఘాల ఉద్యోగులకు కూడా 62 ఏళ్ల పదవి విరమణ చట్టం అమలు చేయాలని, ఐదులక్షల తక్కువ కాకుండా ప్రతి ఒక్కరికి ఆరోగ్య భీమ సౌకర్యం కల్పించాలని, ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించాలని కోరుతున్నారు. ఉద్యోగుల డ్యూ టు పద్దులను రద్దు చేయాలని కోరుతున్నారు. సందర్భంగా సోమవారం చోడవరం సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ వద్ద వారంతా ఆందోళన చేపట్టి డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్కు వినతిపత్రం అందజేశారు. తమ ఆందోళనలో భాగంగా విశాఖ సహకార కార్యాలయం వద్ద, విశాఖ డిసిసిబి ప్రధాన కార్యాలయం వద్ద, విజయవాడ రాష్ట్ర సహకార కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని చెప్పారు. అప్పటికే ప్రభుత్వ స్పందించకపోతే జనవరి 5 నుంచి విజయవాడ సహకార కేంద్ర బ్యాంక్ వద్ద రిలే అధ్యక్షులు చేస్తామని స్పష్టం చేశారు.

## ఎంపీ సీఎం రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజు

**చోడవరం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



అనకాపల్లి పార్లమెంటు సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ కుటుంబాన్ని చోడవరం శాసన సభ్యులు కెఎస్ఎంఎస్ రాజు పరామర్శించారు. సీఎం రమేష్ మాతృమూర్తి రత్నమ్మ స్వర్గస్తులైనారని తెలిసిన విషయమే ఈ మేరకు సోమవారం కడప జిల్లాలోని సీఎం రమేష్ ఇంటి వద్ద జరిగిన పదవరోజు కార్యక్రమంలో మాతృ మూర్తికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, స్టేట్ బిజెపి కౌన్సిలర్ మెంబర్ ఈర్లే శ్రీరామమూర్తి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, ఎక్స్ ఎంపీపీ గూనురు వెంకట సత్యనారాయణ, జనసేన సీనియర్ నాయకులు సిరిపురపు రమేష్, పిఎసిఎస్ అధ్యక్షులు మూలి నాయుడు, రావికమతం మండల అధ్యక్షుడు కొండనాయుడు, టిడిపి యువనేత సకురు కోటేశ్వరరావు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలపై ఐసీడీఎస్ కార్యాలయం వద్ద వినతి

**నర్సీపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో నర్సీపట్నం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నాయకులు మాట్లాడుతూ కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని, పెండింగ్ మినీలు ప్రమోషన్లు, హెల్పర్స్ ప్రమోషన్స్ గైడెన్స్ ఇవ్వాలని, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గౌరవ వేతనం పొందుతున్న అంగన్వాడీలకు ప్రభుత్వ ఉద్యోగులు అనే దానిని తొలగించాలని కోరారు. అలాగే ఐసిడిఎస్ కు సరిపడా మెనూ చార్జీలు ఇవ్వాలని, గ్యాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఈ నెల 12న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు డి.మహాలక్ష్మీ, ఆర్.రమణమ్మ, కృష్ణవేణి, నాగమణి, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## గబ్బాడ హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**నర్సీపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



నర్సీపట్నం మండలం గబ్బాడ హైస్కూల్ లో సోమవారం సంకల్పం, అవేర్నెస్ ఆన్ వీల్స్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ డిఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు విద్యార్థులకు అవేర్నెస్ ఆన్ వీల్స్ వాహనం ద్వారా గంజాయి, ఇతర మత్తు పదార్థాల వాడకపు ప్రమాదాలు వీడియోల రూపంలో చూపిస్తూ వాటి దుష్ప్రభావాలను వివరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, గంజాయి లేదా ఇతర డ్రగ్స్ కు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే 112, 1972 నెంబర్లకు కాల్ చేసి తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా, ట్రాఫిక్ నియమాలు మరియు వాటి అనుసరణ ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులను క్రమశిక్షణతో, ఉన్నత విలువలతో ఎదగాలని, బాధ్యతగల పౌరులుగా మెలగాలని కూడా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంలో, చట్టాలపై అవగాహన పెంచడంలో ముఖ్యపాత్ర వహించింది. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఏ సీ శ్రీధర్ రెడ్డి

**ఎలమంచిలి, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



మండలంలోని మున్సిపాలిటీ పరిధిలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను అసిస్టెంట్ కంట్రోలర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ అధికారి ఏ శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. రాబోయే 2026 మార్చి నెలలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లు సమీక్షించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ కొత్తపేట, జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్, చైతన్య పాఠశాల, సెయింట్ మేరీస్ పాఠశాల కొత్తపేట పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా పరీక్షల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులను పూర్తిస్థాయిలో సిద్ధం చేయుటకును, తాగునీటి అందుబాటులో ఉండేటట్లు, పరీక్షా కేంద్రాల వల్ల పరిశుభ్రత, విద్యుత్ సరఫరా, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు కూర్చుని పరీక్షను రాసే వీలును, ప్రశాంతంగా పరీక్షలు జరిగే పరిస్థితిలో కల్పన, పరీక్షా కేంద్రాల వద్దకు రోజు రాకపోకలు, భద్రత, పర్యవేక్షణ చర్యలు, ప్రశ్నాపత్రాల రక్షణ భద్రత విధానాలు అదనంగా, పరీక్షా కేంద్రాలకు రావడానికి 2026 పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు హాల్ టికెట్ లోనే క్యూఆర్ కోడ్ను ఏర్పాటు చేయడంతో సులభంగా పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా కొత్త పద్ధతిని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్ సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

## కలెక్టరుకు వినతిపత్రం ఇచ్చిన ఎలమంచిలి రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు

**ఎలమంచిలి, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ కి స్పందన కార్యక్రమంలో ఎలమంచిలి కేంద్రముగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలంటూ ఎలమంచిలి రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు మల్ల కొండబాబు మాట్లాడుతూ ఎలమంచిలి కేంద్రం అన్ని విధాలుగా రెవెన్యూ డివిజన్ కు సరిపోతుందని, పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, రైల్వే స్టేషన్, సబ్ జైల్, సబ్ కోర్ట్, ఇరిగేషన్ కార్యాలయాలు, పట్టణంలోని అందరికీ అందుబాటులో ఉన్నాయని ఎలమంచిలి కేంద్రముగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే 8 మండలాలు అనగా మునగపాక, అచ్చుతాపురం, అచ్యుతాపురం, రాంబిల్లి ఎలమంచిలి , ఎస్ రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట, కోటవురట్ల మండలాలకు మధ్యస్థంగా ఎలమంచిలి ఉండడంతో అన్ని మండలాలలో ఉన్న గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని దీనిని ప్రత్యేక చొరవ చూపి ఎలమంచిలి ని మండల రెవెన్యూ కేంద్రంగా ఏర్పాటు చేయాలని తెలియజేశామ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు విశ్రాంతి ఉద్యోగులు సిహెచ్ సోమేశ్వరరావు, ఆడారి పూరి జగన్నాథం, కరణం శ్రీహరి, ఎల్లపు రాజు, మల్ల జగన్మోహన్, అడపా శేషగిరిరావు, వేగి నాయుడు, అతికిన శెట్టి పైడికొండ, సేలం సెట్టి ప్రకాష్ రావు, ఎల్లపు శేషు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ

**ఎలమంచిలి డిసెంబర్ 8, ప్రభాతవార్త**




పట్టణంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకుండా ఆపాలని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు విద్య అనేది దూరం అవుతుందని, విద్యార్థులు చదువుకునేందుకుగాను చాలా కష్టంగా మారుతుందని ఆ విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రభుత్వ రంగంలోనే నడపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్యార్థులకు ఇవ్వవలసిన వంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, సంక్షేమ హాస్టల్ లో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని పీజీ విద్యార్థులకు శాపంగా మారినటువంటి జీవో నెంబర్ 77 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గౌతమ్, కృప, రాజేష్, రాఘవేంద్ర, భాగ్య, భవాని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్యవివాహల నిర్మూలన గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్

**అనకాపల్లి (కలెక్టరేట్), డిసెంబర్ 8, ప్రభాతవార్త**



బాల్ వివాహ్ ముక్త భారత్" 100 రోజుల బాల్య వివాహ నిర్మూలనా కార్యక్రమం గోడ పత్రిక ను సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో "బాల్ వివాహ్ ముక్త భారత్" 100 రోజుల బాల్య వివాహ నిర్మూలనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని . దీనిలో భాగంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు మొదటి విడత గాను, హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలకు రెండో విడతగాను, గ్రామ స్థాయిలో నాయకులు మరియు సంబంధిత శాఖ సిబ్బందితో మూడవ విడతలోను నవంబర్ 27 నుండి జనవరి 8 2026 వరకు 100 రోజులు కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో సంబంధిత శాఖల అందరి సహకారంతో బాల్య వివాహ రహిత అనకాపల్లి జిల్లా గా చేయుటకు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని. ప్రతి పాఠశాల నందు బాల్యవివాహారహిత భారతదేశం ప్రతిజ్ఞను చేయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్వో. వై. సత్యన్నారాయణ రావు, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ సాధికార అధికారి ఎన్.సూర్య లక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హైమావతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్ లో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు, ఆంధ్ర క్రికెట్ కోచ్ ప్యానెల్ సభ్యులు మన్నాజీ ముందుకొచ్చి పెద్ద బోదుగల్లం హై స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు . సోమవారం ఆయన చేతుల మీదుగా హెచ్ఎం జయశ్రీ, పీడీ అమ్మాజీ లు అందుకున్నారు అందజేశారు .ప్రతి ఏట ఇకనుంచి విద్యార్థులకు టీ షర్ట్ లు, స్పోర్ట్స్ కిట్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈయన 2002 లో స్థానిక ఉన్నతపాఠశాలలో వ్యాయామఉపాధ్యాయుడిగా పనిచేసినట్లు విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీకుమారి, పాల్గనరావు ,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎన్విఎస్ ఆచార్యులు ఉన్నారు.

# నిమ్మ చెక్కలతో ఇలా..



నిమ్మకాయల నుంచి రసం పిండుకున్న తర్వాత వాటి చెక్కలను చాలామంది పడేస్తా" కానీ వాటిని కూడా పలు రకాలుగా ఉపయోగించు కోవచ్చంటున్నారు నిపుణులు.


◆ బీట్రూట్, స్ట్రాబెర్రీ, నేరేడు వంటి పండ్లను కట్ చేస్తున్నప్పుడు చేతులు రంగు మారుతుంటాయి ఆ మరకలు పోవాలంటే నిమ్మ చెక్కతో రుద్దుకుంటే సరిపోతుంది.

◆ జిడ్డుగా మారిన వంటింటి సింకును నిమ్మ చెక్కతో రుద్ది చూడండి.. తళతళ మెరిసిపోతుంది దుర్వాసనలూ దూరమవుతాయి. ◆చెమట వల్ల షూస్ దుర్వాసన వస్తుంటాయి. అలాగని ప్రతిసారీ వాటిని శుభ్రం చేయలేం. అలాంటప్పుడు ఎండబెట్టిన నిమ్మచెక్కలని షూలో వేసి ఉంచితే దుర్వాసన రాకుండా ఉంటుంది ◆. టవాల్స్‌పై పడిన కొన్ని మరకలు ఓ పట్టాన వదలవు. ఇలాంటప్పుడు నిమ్మతొక్కలు, వంటసోడ నీటిలో వాటిని నానబెట్టి ఉతికితే ఎంత మొండి మరకైనా తొలగి పోతుంది. ◆. వాడేసిన నిమ్మచెక్కలని ఉప్పులో ముంచి వాటితో కాయగూరల బోర్డుని రుద్దితే.. అది శుభ్రపడుతుంది. అలాగే వాటిపై కొన్ని మరకలున్నా అవి తొలగిపోతాయి. ◆ వెనిగర్లలో నిమ్మతొక్కలను వేసి రాత్రంతా నానబెట్టి, మరుసటి రోజున కాసిన్ని నీళ్లు కలిపి సీసాలో పోసుకోవాలి. ఈ మిశ్రమంతో అద్దాలు, బాత్రూమ్ గోడలు శుభ్రం చేసుకోవచ్చు. ◘

# ఐ-లైనర్ చెదిరిపోకుండా..

కంటిని ఇంపుగా తీర్చిదిద్దుకోవడానికి ఎంతో కష్టపడి ఐలైనర్ పెట్టుకుంటాం. అయితే రోజంతా ఐలైనర్ అలాగే నిలిచి ఉంటుందా అంటే. కష్టమే అని చెప్పాలి. అయితే చిట్కాలు పాటిస్తే ఇది సాధ్యమేనంటున్నారు నిపుణులు. అవేంటంటే..!

◘ ముఖానికి మాయిశ్చరైజర్ రాసుకునే ఉంటుంది కళ్లు, కనురెప్పల చుట్టూ కూడా అప్లై చేసుకొని.. ఆపై ఐలైనర్ పెట్టుకుంటారు చాలామంది. అయితే దీనివల్ల ఐలైనర్ తెదిరిపోయే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి కళ్లకు ఐలైనర్ పెట్టుకోవాలంటే ఆ ప్రదేశంలో మాయిశ్చరైజర్ రాసుకోకపోవడమే మంచిది. ◘ పదే పదే ముఖం కడుక్కోవడం, చెమట పట్టడం వల్ల కూడా ఐలైనర్ ఎక్కువ సమం నిలిచి ఉండదు. అలాంటప్పుడు వాటర్ ప్రూఫ్ లేదా జెల్ తరహా ఐ-లైనర్ ఎంచుకోవడం మేలు. ◘ అద్దీ అద్దనట్లుగా కొద్దిపాటి



పౌడర్ని ఉపయోగిస్తే ఐలైనర్ మెరుపు తగ్గకు అలాగే ముందు పౌడర్ రాసుకొని ఆపై ఐలైనర్ అప్లై చేసుకున్న ఫలితం ఉంటుంది. ◘ ముఖానికి మేకప్ వేసుకునే ముందు ప్రైమర్ ఎలాగైతే రాసుకుంటామో.. పెట్టుకోవడానికి ముందు కూడా ఐ ప్రైమర్ అప్లై చేయడం వల్ల



చాలా అందంగా ఉంటారు నిపుణులు. అయితే అది కూడా తక్కువ మొత్తంలో ఎక్కువసేపు నిలిచి ఉంటుంది. ◘. ఐషాడో కూడా ఐ-లైనర్ ఎక్కువ సమయం నిలిచిఉంటుంది. ◘ ఐషాడో కూడా ఐ-లైనర్ ఎక్కువ సమయం నిలిచి ఉండేందుకు సహకరిస్తుంది. ఈ క్రమంలో ఐ-లైనర్ వేసుకోవడం పూర్తయ్యాక.. బ్రష్ సహాయంతో కనురెప్పలపై షాడోని పైపైన తీర్చిరద్దితే సరిపోతుంది. ◘ ఐ-లైనర్ అప్లై- చేసుకున్న తర్వాత కన్సీలర్‌తో టచప్ ఇచ్చినా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ◘

# ఎంతో మంది మహిళలకు ఉపాధి కల్పిస్తూ..

**రంగమేదైనా అభివృద్ధికి పాత పద్ధతులు పునాదులు కావాలే కానీ..ఆటంకాలుగా మారి ఎదుగుదలను నియంత్రించే విధంగా ఉండకూడదు. 'మా పెద్దలు ఏం చేశారో, మేమూ దాన్నే అనుసరి స్తాం' అంటూ కూర్చుంటే ఎక్కడి వేసిన గొంగడి అక్కడే ఉంటుంది. దాని గమనించే వైవిధ్యసాగుకు శ్రీకారం చుట్టారు లకేశ్ బాయ్ .**



జైన్.ఛత్తీస్‌గఢ్, కంకేర్ జిల్లాలోని నరహర్‌పుర్ గ్రామంలో పుట్టి పెరిగారు లకేశ్. వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. వరి ఎక్కువగా పండిస్తారు ఇక్కడ. అందుకే ఈ జిల్లాను 'రైస్ బౌల్'గానూ పిలుచుకుంటారు. కష్టమైనా నష్టమైనా మారింది. అది గమనిచిన లకేశ్ ఈ పద్ధతుల్లో మార్పు తేవాలనుకున్నారు. ఆ మార్పు తన పొలం నుంచే ప్రారంభమవ్వాలని భావించారు. 'నాకు పదిహేడు ఎకరాల పొలం ఉంది. దానిలో ప్రతిసారీ వరి వేసేవాళ్లం. లాభనష్టాలకు అతీతంగా నా చిన్నప్పట్నుంచీ ఇలానే చేసేవారు. ఓసారి మా పొలానికి వ్యవసాయ అధికారులు వచ్చారు. భిన్న రకాల పంటల్ని వేయడం వల్ల వచ్చే లాభాల్ని వివరించారు. నేను ప్రయత్నించాలి అనుకున్నా. స్థానిక వ్యవసాయ కేంద్రంలో శిక్షణ తీసుకున్నా. ట్రైనింగ్ పూర్తయ్యాక నాలుగు ఎకరాల్లో కూరగాయలూ, ఆకుకూరల్నీ సాగుచేయడం మొదలుపెట్టా. అనతి కాలంలోనే దిగుబడి వచ్చింది. సేంద్రియ పద్ధతిలోనే పండించాకాబట్టి మంచి ఆదాయాన్నీ అందుకొన్నా. అది మొదలు పదేళ్లుగా ఇదే విధానాల్ని కొనసాగిస్తున్నా అంటారు లకేశ్.



**ఎన్నో అవార్డులు..** ఈమె 2016 నుంచి సేంద్రియ పద్ధతుల్ని అనుసరించి సాగు చేస్తున్నారు. 20 రకాలకు పైగానే కూరగాయల్ని పండిస్తున్నారు. పశుపోషణ, ఆక్వా కల్చర్‌నూ అందిపుచ్చుకు న్నారు. రకరకాల పంటల్ని వేయడం, పశువుల పెంపకాన్ని చేపట్టను ఈ వ్యర్థాలతోనే ఎరువులు తయారు చేయడంవల్ల భూసారం కూడా పెరిగింది. మొదట్లో నా సంపాదన రూ.50వేలు మాత్రమే కానీ ఇప్పుడు నా వార్షిక ఆదాయం రూ.20 లక్షలకు చేరుకుంది. పదిహేను మంది మహిళలకు ఉపాధి కూడా కల్పిస్తున్నా. రోజుకి పది, పదిహేను మందికి పైగానే రైతులు మా వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తుంటారు. సాగులోని మెలకువల్ని అడిగి తెలుసుకుంటారు. ఇక్కడికి వచ్చే అవకాశం లేని వారు ఫోన్ల ద్వారానూ సలహాలు అడుగుతుంటారు. నేను తీసుకున్న ఆ నిర్ణయం నా జీవితాన్నే మార్చేసింది అనే లకేశ్‌కు ఇందిరాగాంధీ అగ్రికల్చరల్ విశ్వవిద్యాలయం 2016లో ఫార్మర్ ఫెలోషిప్ అవార్డును ఇచ్చింది. 2018లో ఇన్నోవేటివ్ ఫార్మర్ పురస్కారాన్నీ, ఈ ఏడాది ఉత్తమ రైతు అవార్డునూ అందుకున్నారీమె. అందరిలానే మూసధోరణిలో కొట్టుకుపోకుండా ఓ మార్గాన్ని నమ్మి అడుగేసి.. శ్రమా పట్టుదలతో తన లక్ష్యాన్ని నెరవేర్చుకున్న లకేశ్ ప్రయాణం స్ఫూర్తిదాయకమే

# కరుణించే దైవం వరుణుడు

సకల జీవరాశికీ మేలుచేసేది భగవంతుడు ఒక్కడే కరువు కాటకాలు సంభవించే దేవుడికే మొర పెట్టుకుంటారు. చెట్టుకో, పుట్టకో, రాయికో మొక్కుకుంటారు. పూజలు చేస్తారు. విరాటపర్వం చదువుతారు. కష్టాల నుంచి విముక్తి ప్రసాదించమని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారు. మన మొర ఆలకించేది, కరువు లేకుండా కరుణించేది వరుణుడే ఈ లోకాన్ని సదా సంరక్షి ంచే వరుణదేవుడి కరుణ అందరూ పొందాలి. పడమటి దిక్కుకు పాలిస్తూ తెల్లని, చల్లనివాడైన వరుణుడి ప్రస్తావన భారత, విష్ణు ధర్మోత్తర పురాణాల్లో కనిపిస్తుంది. ఈ జలాధిదేవత మనల్ని కరుణించాలంటే. నీళ్లను జాగ్రత్తగా వినియోగిస్తూ జలసంపదను వృద్ధిచేయాలి. జలాన్ని పూజించాలి. మేఘాలు వరుణుడి అధీనంలో ఉంటాయి. వరుణుడు వర్షాలు కురిపించడంలో సిద్ధహస్తుడే కానీ, నీళ్లను నిరక్ష ్యం చేస్తే ఆగ్రహిస్తాడని గ్రహించాలి. వరుణుడు శాంతస్వభావం గల దైవం. ఈ స్వామికి నక్షత్రాలు నేత్రాలని వాటితో విశ్వాన్ని గమనిస్తూ, ఎక్కడ కరువు సంభవించినా తక్షణం కరుణ చూపిస్తే పురాణ కథలు చెబుతు న్నాయి. వరుణదేవుడు సముద్రగర్భంలో విశ్వకర్మ నిర్మించిన మణిమయ మందిరంలో కొలువుదేరి ఉంటాడు. ఓం జలబింబాయ విద్మహే నీల పురుషాయ ధీమహి తన్నో వరుణః ప్రచోదయాత్ అనే మంత్రంతో ఈ జలాధిదేవతను స్మరించాలి. పుష్కరుడు, మనువు... వరుణుడి సంతానం. వరుణ దేవుడు చతుర్భుజాలతో దర్శనమిస్తాడు. భక్తితో ప్రార్థిస్తే ఇట్టే కరిగిపోయే దయామూర్తి. ఆ స్వామి కరుణిస్తే అకాల వర్షాలు రావు. అతివృష్టి, అనావృష్టి ఉండవు. సకల సౌభాగ్యాలూ చేకూరుతాయి. ◘

# వాళ్ల ధైర్యం.. మనమే



తమ పిల్లలు ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా ఎదగాలి అని కోరుకోని తల్లులు ఉండరు. వాళ్లు పెరగాలంటే అది మన మీదే అలా ఉంటుందని తెలుసా? మనతో అనుబంధమే పిల్లల భవిష్యత్తును నిర్ణయిస్తుందని అధ్యయనాలు కూడా! అమ్మానాన్నలకు నేనంటే చాలా ప్రేమ. నాకేమైనా వాళ్ల తోడు ఎప్పుడూ ఉంటుంది. ఏదైనా వాళ్లతో పంచుకోగలనన్న భరోసా ఉన్న పిల్లలు ఆత్మవిశ్వాసంతో ఉంటారట. ఎదుటివారిపై నమ్మకం ఉంటుంది. బంధాలపట్ల విలువతో ఉంటారు. ఏదైనా సాధించడానికి వెనకాడరు. ఏదైనా సాధించినప్పుడు విపరీతమైన ప్రేమ... చిన్న తప్పుకే కోప్పడటం, చేయించడం లాంటివి జరుగుతోంటే పిల్లల్లో ఆందోళన చెందుతుంది. పొరపాటు చేయడానికే జంకుతాతో కొత్తవి ప్రయత్నించారు.

ఇక ఏదైనా ఎలా సాధించగలరు. తల్లిదండ్రులిద్దరి ఉద్యోగాలు, వ్యాపారాలతో బిజీబిజీగా గడిపేస్తున్న రోజులివి. బాధ, సంతోషం ఏది పంచుకోవడానికి వచ్చినా... 'ఇప్పుడు కాదు పనిలో ఉన్నా' అని పంపేస్తున్నారా? ఇలాంటప్పుడు తామంటే అమ్మానాన్నలకి ఇష్టం లేదనుకుంటారు. నిరక్ష్యానికి గురవ్వడం కొనసాగుతుంది... కొంతకాలానికి ఎవరికీ చేరువకారు. అందరికీ దూరంగా ఉండటం అలవాటు చేసుకుంటా ఇలాంటివాళ్లు దారితప్పే అవకాశాలే ఎక్కువ. కాబట్టి, పిల్లలతో ఎలా గడుపుతున్నాం అన్న గమనించుకోవాలి అంటున్నారు పరిశోధకులు. ఏం చేసినా ప్రేమనే కురిపించాలనేం లేదు. అవసరమైతే సరిచేయొచ్చు. కానీ ఏం చేసినా... మీ ప్రేమ, భరోసా, తోడు దొరుకుతాయ. ధీమా కల్పించ గలిగితే చాలు. ఆనందకర బాల్యం సొంతతమైన వాళ్లు... పెద్దయ్యాక ఆత్మ విశ్వాసంతో, ధైర్యంగా సాగగలుగుతారు. అలాంటి బాల్యాన్నే ఇస్తున్నారా మరి? ◘

**చెలి చిట్కా:**

- వాము, ధనియాలు, జీలకర్ర ఈ మూడింటిని దోరగావేయించి కషాయం చేసి తీసుకుంటే జ్వరం తగ్గిపోతుంది.
- వాము, మిరియాలు, ఉప్పు సమాభాగాలుగా తీసుకొని చూర్ణంచేసి ప్రతిదినం భోజనానికి ముందు సేవిస్తే అజీర్ణం ఉదరశూల తగ్గును
- వామునూనె వాత వ్యాధులకు ఎంతో ఉపయోగం

# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

- గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ముగ్గులు క్లీయర్‌గా, రంగు లతో కనిపించాలి.
- మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.Gmail: cheli@vaartha.com

# 'ఫెయిల్యూర్ బాయ్స్' ప్రీ రిలీజ్



క్రాంతి, అవితేజ్, ప్రదీప్, సుపర్ణ, పవని ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా ఫెయిల్యూర్ బాయ్స్. ఇతర కీలక పాత్రల్లో సుమన్, నాజర్, తనికెళ్ల భరణి నటించారు. ఈ చిత్రాన్ని శ్రీ గురుదక్షి ణ మూర్తి ఫిలింస్ బ్యానర్ పై వి ఎస్ ఎస్ కుమార్, ధన శ్రీనివాస్ జామి, లక్షి ్మ వెంకట్ రెడ్డి నిర్మించారు. వెంకట్ త్రినాథ రెడ్డి ఉసిరిక దర్శకత్వం వహించగా విజయ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'ఫెయిల్యూర్ బాయ్స్' సినిమా డిసెంబర్ 12వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు సిద్ధమైంది. విడుదల తేదీ దగ్గరవుతున్న సమయంలో ఈ చిత్ర బృందం రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది.ఫెయిల్యూర్ బాయ్స్ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ కు ముఖ్యఅతిథిగా వచ్చిన బాబు మోహన్ గారు మాట్లాడుతూ... 'అందరికీ నమస్కారం. ఈ సినిమా ఎంతో అద్భుతంగా ఉండబోతుంది. ముఖ్యంగా ఈ సినిమాకు పాటలు ఎంతో బలాన్ని చేకూరుస్తాయి. ప్రేక్షకులంతా ఇటువంటి సినిమాలను సపోర్ట్ చేసి విజయాన్ని

తెర

# హారర్ థ్రిల్లర్ 'ఈషా' ట్రైలర్..




ఈషా ట్రైలర్: డిసెంబర్ 12న ప్యూర్ ఫియర్ అండ్ ఎడ్జ్‌ఆఫ్‌ది సీట్ ఎక్స్‌పీరియెన్స్ లోడింగ్‌ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా ఖిఈషాఖి పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్నిడిసెంబరు 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అ ఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 12న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ట్రైలర్ చివర్లో వచ్చే ట్విస్ట్ లు, ఫాస్ట్ కట్స్ సినిమా మీద ఒక క్యూరియాసిటీని అయితే క్రియేట్ చేశాయి. ఒక పక్కా హార్రర్ థ్రిల్లర్ ను చూడాలనుకునే ప్రేక్షకులకు అంతకు మించి సమ్‌థింగ్‌ను ఈ సినిమా అందించబోతున్నాయని ట్రైలర్ చూసిన అందరూ అంటున్నారు.

# 'సూర్య 47' షూటింగ్ ప్రారంభం



కోలీవుడ్ స్టార్ సూర్య ప్రస్తుతం మల్టీ ప్రాజెక్టులతో బిజీగా వున్నారు. తన 47వ చిత్రం కోసం 'ఆవేశం' ఫేమ్ మలయాళ ఫిల్మ్ మేకర్ జితు మాధవన్‌తో కలిసిపనిచేయ బోతున్నాడు. ఈ ప్రాజెక్ట్ ఈ సంవత్సరం అత్యంత ఎదురు చూస్తున్న అనౌన్స్‌మెంట్స్ లో ఒకటిగా నిలిచింది, అభిమా నులు, ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఈ చిత్రంలో నజ్రియా నజీమ్ కథానాయికగా నటించగా, విజయవంతమైన చిత్రాలతో అలరిస్తున్న యంగ్ ట్యాలెంటెడ్ నస్లెన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. జఘరమ్ స్టూడియోస్ ఈ ప్రాజెక్టు కు మద్దతు ఇస్తోంది. సూర్య47 ఈరోజు చెన్నైలో సాంప్రదాయ పూజా కార్యక్రమంతో అధికారికంగా లాంచ్ అయింది. ఈ కార్యక్రమంలో చిత్ర తారాగణం, సిబ్బంది , పరిశ్రమ నుండి అనేక మంది శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ వేడుకకు చిత్ర నిర్మాత శ్రీమతి జ్యోతిక, నటుడు కార్తీ, రాజశేఖర్ పాండియన్ (2డీ ఎంటర్‌టైన్‌మెంట్), నిర్మాతలు S.R. ప్రకాష్, S.R. ప్రభు (డ్రీమ్ వారియర్ పిక్చర్స్) వంటి విశిష్ట అతిథులు హాజరయ్యారు, వీరందరూ సినిమా విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పూజ తర్వాత, చిత్రీకరణను ప్రారంభించారు, అధికారికంగా మొదటి షూటింగ్ షెడ్యూల్‌ను ప్రారంభమైయింది.

# 'అన్నగారు వస్తారు' సాంగ్ రిలీజ్



స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'అన్నగారు వస్తారు' ఈ నెల 12న వరల్డ్ వైడ్‌గాగ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్ లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. .ఈ రోజు 'అన్నగారు వస్తారు' చిత్రం నుంచి 'అలాపిక్కే ఉమ్మక్' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ను సంతోష్ నారాయణన్ ట్రెండీ ట్యూన్ తో కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించి పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే 'వలయ అహ్ కలయ, గోలయ్య, జై బాలయ్య, కలలే వలరా, గురువా నా మాటే వినరా..' అంటూ కార్తి ఎనర్జిటిక్ స్టెప్స్ తో ఆకట్టుకుంటోంది పాట. రీసెంట్ గా పవర్ ఫుల్ డైరెక్టర్ హరీశ్ శంకర్ రిలీజ్ చేసిన 'అన్నగారు వస్తారు' సినిమా ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఇదే రెస్పాన్స్ థియేటర్స్ లోనూ వస్తుందనే భారీ అంచనాలు ఈ సినిమా మీద ఏర్పడుతున్నాయి.


# 'రీ దీక్ష' చిత్ర ట్రైలర్ లాంచ్..

ఆర్ కె ఫిలిమ్స్ , సిద్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణగౌడ్ నిర్మాణ దర్శకత్వంలో బిఎస్ రెడ్డి సమర్పణలో ఢీ జోడి ఫేమ్ అక్స ఖాన్, అలేఖ్యరెడ్డి హీరోయిన్స్‌గా, కిరణ్ హీరోగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'రీ దీక్ష. తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి రాజ్ కిరణ్ సంగీతం అందించగా మేఘన శ్రీను ఎడిటర్ గా పనిచేశారు. విడుదల దగ్గర పడుతున్న సందర్భంగా హీరో సుమన్ గారి చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మాత సి కళ్యాణ్, తెలుగు ఫిలిం చాంబర్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, తెలుగు చిత్ర నిర్మాత మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. చిత్ర దర్శక నిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ గారు మాట్లాడుతూ... ఈరోజు మా ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి వచ్చిన అంద రికీ నా



ధన్యవాదాలు. ట్రైలర్ లాంచ్ చేయాలి అని పిలిచిన వెంటనే హీరో సుమన్ గారు షూటింగ్ నుండి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషం. అలాగే ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి అతిథికి, మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

# 'అవతార్' ఒక ఎమోషనల్ జర్నీ!



'అవతార్' ఫైర్ అండ్ యాష్ ఇది కేవలం సినిమా కాదు, ఒక ఎమోషనల్ జర్నీ!" ?'అవతార్: ఫైర్ అండ్ యాష్' కోసం దేశవ్యాప్తంగా అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అయితే ఈ ఫ్రాంచైజీకి భారతీయులు ఇంతలా కనెక్ట్ అవ్వడానికి కారణం.. కేవలం అందులోని విజువల్స్, టెక్నాలజీ లేదా ఐమాక్స్ (IMAX) స్కేల్ మాత్రమే కాదు; ఆ కథలో అంతర్లీనంగా ఉన్న పక్కా భారతీయ భావోద్వేగాలే అసలు కారణం. 'అవతార్' సిరీస్‌లో హీరో జేక్ సల్లి పాత్ర అచ్చం మన భారతీయ కుటుంబ పెద్దల తరహాలోనే ఉంటుంది. కుటుంబానికి అండగా నిలబడటం, పిల్లల రక్షణే పరమావధిగా బతకడం, నైతిక విలువలు, త్యాగనిరతి... ఇవన్నీ ఆయన పాత్రలో స్పష్టంగా కనిపిస్తాయి. ఇక నేటిరి విషయానికి వస్తే ఆమె ఒక తల్లిగా, యోధురాలిగా ఇంటికి దొరికిన బలం. కుటుంబం కోసం దేన్నైనా ఎదిరించే ఆమె పాత్ర, మన సంస్కృతిలోని శక్తివంతమైన స్త్రీ మూర్తికి నిలువుటద్దంలా అనిపిస్తుంది.

## హక్కులను కాలరాస్తున్న కూటమి పాలకులు.. వైసీపీ నాయకుల ధ్వజం..

చీపురుపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త



ఉచిత విద్య.. ఉచిత వైద్యం వంటి ప్రజల హక్కులను కూటమి పాలకులు కాలరాస్తున్నారు అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దశమెత్తారు. సోమవారం చీపురుపల్లి పట్టణంలో మూడు రోడ్డుల కూడలిలలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనుష సారథ్యంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. చీపురుపల్లి నియోజకవర్గ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీకృష్ణ, చీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి, రాష్ట్ర రైతువిభాగం జాయింట్ సెక్రెటరీ ధన్నాన జనార్ధన, నియోజకవర్గం వాలంటీర్ల విభాగం అధ్యక్షులు బెల్లాన త్రినాథరావు,చీపురుపల్లి మండల పార్టీ నాయకులు పతివాడ రాజారావు, అధికారుల శ్రీనుబాబు, రేవళ్ల సత్తిబాబు, బమ్మిడి కార్తిక్, చీపురుపల్లి పంచాయతీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అబకాస్ పోటీల్లో సత్తా చాటిన కౌముది విద్యార్థిని

శృంగవరపుకోట,డిసెంబర్8,ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి అబకాస్ పోటీల్లో ఎస్.కోట మహంతి కౌముది గ్లోబల్ స్కూల్కు చెందిన విద్యార్థిని అద్భుతమైన సత్తా చాటింది. నాలుగవ తరగతి చదువుతున్న కొట్యాడ శరణ్య తన ప్రతిభను నిరూపించుకుని రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించింది. ఈ సందర్భంగా స్కూల్ అధినేత శాంతి మహంతి మాట్లాడుతూ పోటీ పరీక్షలే పిల్లలకు సృజనాత్మకత పోటీ తత్వాన్ని పెంపొదిస్తాయని ఆమె తెలిపారు. అనంతరం శరణ్యను ఆమెతో పాటు స్కూల్ ఉపాధ్యాయులు అభినందించారు.

## ఫిల్టర్ నీరు త్రాగే మీరు.. కొళాయి నీటిపై ఫిర్యాదులు ఎందుకు?..

**ఫిర్యాదు దారులను హెచ్చరించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్.. ఆందోళనకు సిద్ధమవుతున్న కాలనీవాసులు..**

చీపురుపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త



ఫిల్టర్ నీరు తాగే మీరు కొళాయి ద్వారా సరఫరా అయ్యే మురుగు నీటిపై ఫిర్యాదులు ఎందుకు చేస్తున్నారు.. అంటూ చీపురుపల్లి పంచాయతీ పరిధి లోని సచివాలయం 3లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ అరవింద్ అనే ఉద్యోగి సోమవారం నాడు ఫిర్యాదుదారుల పట్ల వ్యంగంగా మాట్లాడుతూ భయభ్రాంతులకు గురి చేయడం పట్ల కాలనీవాసులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ పనితీరుపైన ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడానికి సిద్ధపడుతున్నారు. సోమవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో యధావిధిగా సోమవారం రామాంజనేయ కాలనీ, అంబేద్కర్ కాలనీ ప్రాంతాలకు త్రాగునీటి సరఫరాను చేశారు. ఈ సంఘటనకు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ స్థానికంగా నీటి నిల్వలను సేకరించి రెండు రోజుల్లో ఎటువంటి సమస్య లేకుండా పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది. ఇదిలా ఉండగా ఫిర్యాదుదారుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ పైన చర్యలు తీసుకోవాలంటూ కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటనపైన స్థానిక ఎంపీడీవో సురేష్ను వివరణ కోరగా.. సదరు ఇంజనీరింగ్ అసిస్టెంట్పైన చర్యలు తీసుకుంటామని, త్రాగు నీటలో కలుషితం జరగకుండా చర్యలు చేపడతామన్నారు.

## ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి విక్రయించండి :ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

వేపాడ, డిసెంబర్ 8, ప్రభాతవార్త



రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి విక్రయించాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కోరారు. సోమవారం వేపాడ మండలం కొండగంగుబాడి గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ఎంతైనా హర్షనీయమన్నారు. అగ్రికల్చర్ ఏఓ స్వాతి, కూటమి నాయకులు, అధికారులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తోటపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సత్యనారాయణ

గరుగుబిల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త



తోటపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం నిమిత్తం స్వామి వారి ఆలయంనకు విచ్చేసిన బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సత్యనారాయణ వారికి తోటపల్లి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మార్కొండ పకీరు నాయుడు, ఆలయ అర్చకులు, టి.టి.డి.ఎస్.టి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి దర్శనం చేసుకొని అనంతరం వేద ఆశీర్వచనం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు టి.టి.డి. యస్.టి సభ్యులు డి.పారినాయుడు, ఎం.ప్రకాష్, టి.దుర్గారావు, ఎం.వాసునాయుడు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యలు తగ్గాలంటే ప్రకృతి వ్యవసాయమే శరణ్యం

**ఆంధ్ర ప్రదేశ్ బి.సి. సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ**

తోటపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త



తోటపల్లి జట్టు ట్రస్టు కార్యాలయంలో గత పది రోజులుగా సబల్ – రైతు సాధికార సంస్థ బయో గ్రామాల అభివృద్ధి విభాగం ద్వారా సీనియర్ కన్సల్టెంట్ డా.డి. పారినాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ కళాకారులకు శిక్షణ కార్యక్రమం ముగింపు ఉత్సవంలో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ (ఐఏఎస్) జట్టు ట్రస్టు, రైతు సాధికార సంస్థ ద్వారా జరుగుతున్న కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ కళాకారులు అభ్యసిస్తున్న కార్యక్రమాలకు అవసరమైన కాన్సెప్ట్స్ అందజేసి వారికి శుభాకాంక్షలు అందజేశారు. సత్యనారాయణ (ఐఏఎస్) మాట్లాడుతూ పూర్వపు వ్యవసాయ విధానాలతోనే రైతు సంతోషంగా ఉండగలరని సంపూర్ణ ఆరోగ్యం కోసం తప్పనిసరిగా రసాయన వ్యవసాయ విధానాలను అవలంభించడంతో వ్యవసాయ సాగు ఖర్చులు పెరిగి నికరాదాయం తగ్గడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని, ఇప్పుడు అన్ని రకాల పంటలు విషాలతో కలుషితం అయిపోయి దీనితో నేల, రైతుల ఆరోగ్యాలు పాడవ్వడంతో పాటు, వ్యవసాయ రంగం కుదేలైందని అన్నారు. సిబ్బంది కన్సల్టెంట్ శివాజీ, జట్టు ట్రస్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సరోజ్ ప్రహరాజ్, సబల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శిరీష, బయో గ్రామాల అభివృద్ధి జూనియర్ కన్సల్టెంట్ పి.ఉమా మహేశ్వర, కల్యాల్ కన్సల్టెంట్ వి.నన్నారావు, మార్కెటింగ్ కన్సల్టెంట్ పి. విరాజిత కళాకారులు, జట్టు ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## స్క్రబ్ టైఫస్పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎం కె.తిరుమలప్రసాద్ వెల్లడి భయం వద్దు, అప్రమత్తతే మందు... డాక్టర్ తిరుమల ప్రసాద్ జ్వరం రెండు రోజులు తగ్గక పోతే తప్పనిసరి నిర్ధారించాలి**

గరుగుబిల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త



స్క్రబ్ టైఫస్ గురించి భయ పడాల్సిన అవసరం లేదని అయితే సకాలం లో గుర్తిస్తే నయం చేయ వచ్చని...అదే విధంగా భయం వద్దని అప్రమత్తతే మందు అని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ వెల్లడించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. స్క్రబ్ టైఫస్ అంటే ఇది ఒక బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధి "మైట్" అనే చిన్న కీటకం(నల్లి లాంటిది) కుట్టడం వల్ల ఈ బ్యాక్టీరియా మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుందన్నారు. ఈ కీటకాలు ఎక్కువగా పొదలు, గడ్డి బయళ్ళలో ఉంటాయన్నారు. కుట్టినప్పుడు ఆప్రదేశంలో నల్లని మచ్చ ఏర్పడు తుందన్నారు. ఈమేరకు ఈవ్యాధి ప్రజలు ఆందోళన చెందకుండా మందులు వాడాలని ఇందు కు సంబంధించిన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిద్ధంగా ఉన్నాయని వైద్యాధికారి డా.ఎన్ఎంకె తిరుమలప్రసాద్ పేర్కొన్నారు. స్క్రబ్ టైఫస్ ప్రాణాంతక వ్యాధి కాదని అయితే నిర్లక్ష్యం చేస్తే మాత్రం ప్రమాదమని డా.తిరుమల ప్రసాద్ పేర్కొన్నారు.

## కోటి సంతకాలు కార్యక్రమంకి ప్రజా మద్దత్తు లభించింది..

**టీడీపీ పాలన పట్ల ప్రజలకు విశ్వాసం పోయింది జడ్పీ చైర్మెన్ మజ్జి శ్రీను**

లక్క వరపుకోట, డిసెంబర్ 8, ప్రభాతవార్త



ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటువ్యక్తులకు పిపిపి రూపంలో అప్పజెప్పేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని తిప్పికొట్టేందుకు ప్రతిపక్ష నేత వైసిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంకు ప్రజల నుంచి పూర్తి మద్దతు లభించిందని విజయనగరం జిల్లా జెడ్పీ చైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు సోమవారం ఎల్ కోట మండలంలోని గోల్డ్ స్టార్ జంక్షన్ వద్ద గల కళ్యాణ మండపంలో మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశంలో జడ్పీ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్రంతో మాట్లాడి రాష్ట్రానికి తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీలలో ఐదింటిని వైసీపీ ప్రభుత్వంలో పూర్తి చేయగా ఇంకా మిగిలిన 12 కళాశాలలను సీఎం చంద్రబాబు తన వారికి అప్పగించే క్రమంలో ప్రవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని ఈ విధంగా ప్రైవేటుపరం చేస్తే పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్ష అవుతుందని ఇప్పటికే కార్పొరేటు హాస్పిటల్స్ దోపిడీ వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వైద్య విద్యను కూడా కార్పొరేట్ పరం చేస్తే ప్రజలు మరింత ఇబ్బంది పడతారని దీనికి ఉదాహరణగా ప్రస్తుతం ఇండిగో విమానయాన సంస్థ చేస్తున్న వ్యవహారంను మచ్చుకగా చెప్పవచ్చు అన్నారు. ఈనెల 15న ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ర్యాలీ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నామని ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కోటి సంతకాల సేకరణ పూర్తి అయిన వెంటనే ఈ కాపీలను అధినేత జగన్ మోహన్ రెడ్డి గవర్నర్కి అందజేస్తారని దీని ద్వారా ప్రభుత్వ కళాశాలల ప్రైవేటీ కరణ పట్ల ప్రజల వ్యతిరేకత ఎంత ఉందో గవర్నర్ ద్వారా ప్రభుత్వానికి తెలియ జేయడం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. టిడిపి ప్రభుత్వ పాలన పట్ల ప్రజలకు విశ్వాసం పోయిందని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలకు సంబంధించిన వాటిలో కొన్ని అమలు చేయడంలో విఫలం అయిందని ఈ విషయంపై ప్రజల్లో వ్యతిరేకత ఇప్పటికే మొదలైందని ప్రతిపక్షంగా ప్రజలకు మద్దతుగా ఉంటూ ప్రజల పక్షాన పోరాడేందుకు మనమందరం సిద్ధంగా ఉండాలని తెలిపారు. అన్ని మండలాల ఎంపీపీలు జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు శోభా హైమావతి స్వాతి రాణి నెక్కల నాయుడు బాబు ఎల్ కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు జడ్పీటీసీ తూర్పటి వరలక్ష్మి మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోఆప్షన్ మెంబర్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

**ఈనెల 11న ఎంపీడీవో కార్యాలయంలో కోఆప్షన్ మెంబర్ ఎన్నిక : ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి**

గరుగుబిల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త



మండల పరిషత్తు కో ఆప్షన్ నెంబర్ ఎన్నికకు సంబంధించి మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యం అధికారులు ఎన్నికల నోటిఫి కేషన్ ను విడుదల చేశారు. కోఆప్షన్ నెంబరు ఎన్నిక నిర్వహణకు సంబం ధించి రాష్ట్ర ఎన్నికల అధికారి నీలంసాహ్ని ఎన్నికల నోటిఫికేషన్ను విడుదల చేశారు. ఈమేరకు కో ఆప్షన్ నెంబర్ ఎన్నికకు సంబంధిం చిన నోటిఫికేషన్ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి ఆదివారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోని నోటీసు బోర్డులో అతికించారు. మండల పరిషత్తు కో ఆప్షన్ మెంబర్ గా ఉన్న షేక్ మదర్ సాహెబ్ ఈ ఏడాది జూలై 15వ తేదీన మృతి చెందారు. మండల పరిషత్కు సంబంధించి కోఆప్షన్ మెంబర్ ఖాళీ అయిన విషయమును రాష్ట్ర, జిల్లా ఎన్నికల అధికారులకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం అధికారులు తెలియజేశారు. కో ఆప్షన్ నెంబర్ ఎన్నికకు సంబంధించి ఈనెల 11వ తేదీన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నామినేషన్ దాఖలు చేయాల్సి ఉందని ఎంపీడీవో జి పైడితల్లి పేర్కొన్నారు. అదే విధంగా మధ్యాహ్నం ఒంటి గంటకు కో ఆప్షన్ నెంబరు ఎన్నిక జరుగుతుందని తెలి పారు. మండల పరిషత్తు కో ఆప్షన్ మెంబర్ ఎన్నికకు ఎన్నికల అధికారిగా పార్వతీపురం మన్యం జిల్లా డుమా పీడీ రామచంద్రరావును ఉన్నతాధికారులు నియమించారు.

## జిల్లా అధ్యక్షుడిగా కాళ్ళ

రామభద్రపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



సమగ్ర శిక్ష ఆర్ట్ క్రాఫ్ట్ వ్యాయామ ఉపాధ్యాయుల యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ విజయనగరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కాళ్ల సురేష్, సిహెచ్ శేఖర్ ప్రసాద్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ భవనంలో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఏపీ జెఏసి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్ధాన కార్యదర్శులు శివకుమారి రెడ్డి శంకరరావు ఆధ్వర్యంలో వీరిని నియమించడం జరిగినదని సురేష్ శేఖర్ తెలిపారు. మండల జిల్లా స్థాయిలో అధిక సభ్యత్వాలతో సంఘ పురోభివృద్ధికి కృషి చేయాలని సంఘానికి నాయకత్వానికి సభ్యత్వమే ప్రధాన బలమని అన్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేష్ శేఖర్ ప్రసాదులు మాట్లాడుతూ రాష్ట్ర శాఖ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సంఘ పటిష్టతకు, సంఘ పురుగు అభివృద్ధికి, కృషిచేసి విజయనగరం జిల్లాశాఖన రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో వెళ్తామని వారు అన్నారు. రాష్ట్ర జనరల్ సెక్రటరీ శంకర్, కన్వీనర్లు వెంకటరమణ,కామేశ్వరరావు,పాల్గొని వీరిని అభినందించారు.

## బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ కుక్ సస్పెండ్ :రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ సత్యనారాయణ

కురుపాం డిసెంబర్ 8 ప్రభాతవార్త.



నూతనముగా నిర్మించిన బాత్రూమ్స్ సద్వినియోగం చేయక పోవడంతో కురుపాం బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ శ్రీనివాసరావు, కుక్ సోమేశ్వరరావులను సస్పెండ్ చేయాలని జిల్లాకలెక్టర్ కురాష్ట్ర బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ సత్యనారాయణ ఆదేశించారు. సోమవారం మండలంలో గల బిసి వెల్ఫేర్ హాస్టల్లను పాఠశాలలను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా కురుపాం మహాత్మ జ్యోతి బాపులే బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.అనంతరం బీసీ వెల్ఫేర్ హాస్టల్ ను సందర్శించి అక్కడ నూతనంగా నిర్మించిన బాత్రూమ్స్ను పరిశీలించి, బాత్ రూమ్స్ సద్వినియోగం చేయకుండా విద్యార్థులు స్నానాలు బయట చేస్తున్నారని వార్డెన్ చెప్పడంతో అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు మేరకు రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం కోసం హెల్త్ యాప్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని హెచ్ఎంకు సూచించారు. రాష్ట్రంలో ఉన్న బిసి వెల్ఫ ర్ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆయన వెంట జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటుకే భూములిచ్చాం..జిందాల్ నిర్వాసితులు

శృంగవరపుకోట,డిసెంబర్8,ప్రభాతవార్త



అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటుకు మాత్రమే భూములిచ్చామని వేరొక పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఒప్పుకోమని జిందాల్ నిర్వాసితులు తెలిపారు. మండలంలోని బొడ్డవరలో జిందాల్ నిర్వాసితుల నిరాహారదీక్షల కార్యక్రమం సోమవారంతో 178వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ 2006లో అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటు చేస్తామని నమ్మించి జిందాల్ సంస్థకు భూములిచ్చామని ఇప్పుడు మాభూముల్లో వేరొక పరిశ్రమ ఏర్పాటు చేస్తామనడం తగదన్నారు. మాసమస్యలు పరిష్కారించేవరకు ఎటువంటి పరిశ్రమలు ఏర్పాటు చేసిన ఊరుకోమన్నారు.మాకు న్యాయం జరిగే వరకు మాపోరాటాలు సాగిస్తామని నిర్వాసితులు స్పష్టం చేశారు.

## బస్సును పునరుద్ధరించండి..

కొమరాడ డిసెంబర్ 8 ప్రభాతవార్త



గడిచిన నాలుగున్నర సంవత్సరాల నుండి తొలగించిన పార్వతీపురం నుంచి కూనేరు మీదుగా లంజి గ్రామం కు బస్సులను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ సిపిఎం పార్టీ నాయకులు సాంబమూర్తి డిమాండ్ చేశారు.డిసెంబర్ 21లోగా బస్సు వేయని పక్షంలో కొమరాడ మండల కేంద్రంలో రాస్తారోకో చేస్తామన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలు కాలంగా పార్వతీపురం నుండి కూనేరు వరకు నైట్ హాల్ట్ బస్సు తో పాటు లంజి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో సుమారు 4 గిరిజన గ్రామ పంచాయతీ ప్రజలతో పాటు మైదాన గ్రామాల ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని అన్నారు తక్షణమే బస్సు పునరుద్దించకపోతే ఆందోళన చేపడతామన్నారు.

## పిజిఆర్ఎస్ ఉద్దేశం ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం :జిల్లా ఎస్పీ

పార్వతీపురం, డిసెంబర్8, ప్రభాతవార్త




ప్రజా సమస్య పరిష్కార వేదిక ముఖ్య ఉద్దేశం పోలీసు-ప్రజల మధ్య పరస్పర విశ్వాసాన్ని బలోపేతం చేయడం, ప్రజల సమస్య లను వేగంగా పరిష్కరించడమే అని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ఎస్పి అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. బాధితుల సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10గం., నుండి మధ్యాహ్నం 1గం, వరకు జరుగుతుందని ఈ కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు పరిష్కరిస్తామని, జిల్లా కేంద్రానికి రానివారు దగ్గరలో గల పోలీస్ స్టేషన్లో కూడా పిర్యాదు చేయవచ్చు, వాటిని కూడా ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" పిర్యాదుగా పరిగణిస్తామని జిల్లా ఎస్పీ అన్నారు. అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు, డిసిఆర్బీ సిఐ ఆదాం, ఎస్సై రమేష్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై స్పెషల్ డ్రైవ్

**-ముమ్మరంగా వాహనాల తనిఖీ :బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు**

రామభద్రపురం, డిసెంబర్8, ప్రభాతవార్త



రహదారి భద్రత కోసం వాహనచోదకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.నారాయణరావు సూచించారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై సోమవారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండడంతో అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా హెల్మెట్ వాడకం, మద్యం తాగి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి కారణాలతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇప్పటికే ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. చాలా ప్రాంతాల్లో వాహనచోదకులు రాష్ డ్రైవింగ్ వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించామని తెలిపారు. అలాగే వాహనాలపై ఎక్కువ చనానాలు ఉన్నవాటిపై గురించి అపరాధ రుసుం విధిసు న్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ దామోదరరావు ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై ఎన్ఎస్ఎస్ అవగాహనా ర్యాలీ

మక్కువ డిసెంబర్ 8 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల నేషనల్ సర్వీస్ స్కీమ్ ను కాశీపట్నం లో గల మోడల్ ప్రైమరీ పాఠశాల లో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి మంజుల వీణ ప్రారంభించారు. కాశీపట్నం గ్రామం వారం రోజులు దత్తత తీసుకొని మోడల్ ప్రైమరీ పాఠశాలలో మొక్కలు నాటడం, గ్రామంలో బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలన, మురుగు కాలువలను శుభ్రపరచుట, త్రాగునీరు పై అవగాహన గ్రామంలో మాదకద్రవ్యాల నిర్మూలన వంటి కార్యక్రమాలు చేపడతామని ఆమె గ్రామస్తులకు వివరించారు. తమ గ్రామాన్ని దత్తత తీసుకుని పలు కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామ సర్పంచ్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కు కళాశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కోట జయలక్ష్మి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## మృతదేహాలకు నివాళులర్పించిన ప్రముఖులు

దత్తిరాజేరు డిసెంబర్ 7 ప్రభాతవార్త



ఇటీవల తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దత్తిరాజేరు మండలం కే కొత్తవలస గ్రామానికి చెందిన మార్పినఅప్పలనాయుడు మరడరాము వంగర రామకృష్ణ గజపతినగరం మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన బండారు రామచంద్ర రావు మృతదేహాలకు ప్రముఖులు పరామర్శించి పార్థివదేహాలకు నివాళులర్పించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రఘువర్మ మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ ఎంపీపీ సింహాద్రి అప్పల నాయుడు మాజీ జెడ్పిటిసి మంత్ర అప్పలనాయుడు వైసీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు కుటుంబ సభ్యులు నివాళులర్పించారు మంత్రి వెంట మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనీస వేతన చట్టాన్ని అమలు పరచాలి

మక్కువ డిసెంబర్ 8 ప్రభాతవార్త



మండలంలో వెలుగు ఉద్యోగుల సమావేశంలో పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్వై నాయుడు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె గంగు నాయుడు, వెలుగు ఉద్యోగుల సంఘం ప్రతినిధులు దేవి మాట్లాడారు. ప్రభుత్వం 5జి సిమ్ములు, ఫోన్లు ఇవ్వకుండా ఆన్లైన్ వర్కులు చేయమనడం వెలుగు ఉద్యోగులను తీవ్ర పని ఒత్తిడి కి గురిచేస్తుందని తెలిపారు. ఉద్యోగులకు ఇస్తున్న జీతాన్ని నేరుగా ఉద్యోగుల ఖాతాలకు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేసి, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్ అవకాశం కల్పించాలని, కనీస వేతనాల చట్టాన్ని అమలు చేసి జీతం ఇవ్వాలని ఈ సమస్యలపై అనేక దఫాలుగా ఆందోళనలు నిర్వహించి వినతిపత్రాలు ఇచ్చిన ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయడంలో ముందుకు రావడంలేదని, ఇప్పటికైనా వెంటనే వెలుగు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని తెలిపారు. అలాగే ఈనెల 31 జనవరి 1 ,2 ,3,4లో విశాఖలో జరిగే అఖిలభారత సిఐటియు మహాసభలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అభ్యుదయం సైకిల్ యాత్ర ఘన స్వాగతం

పార్వతీపురం, డిసెంబర్8, ప్రభాతవార్త



మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించాలనే సంకల్పంతో విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టీ అభ్యుదయం సైకిలు యాత్ర అనే పేరుతో సైకిల్ యాత్రను సుమారు 1000 కి.మీ పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు నిర్వహించేందుకు ఒక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఆ సైకిల్ యాత్ర మన్యం జిల్లాకు చేరుకోవడంతో డిజె, పోలీస్ బ్యాండ్ బృందం, కోలాటం, తప్పెటగుళ్ళు, మధ్య జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం సైకిల్ యాత్ర బృందంతో పాటుగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఇతర జిల్లా అధికారులు సైకిల్ తొక్కుతూ ర్యాలీగా ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్ పై నినాదాలు చేస్తూ, మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిపిస్తూ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మానవహారంగా ఏర్పడి మాదకద్రవ్యాలకు వ్యతిరకంగా నినాదాలు చేసారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా బాగా చదువుకుంటూ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని అన్నారు. ప్రజలు గంజాయి, ఇతర అసాంఘిక కార్యక్రమాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే 1972కు, 100/112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు.

## ఉత్తమ ఫలితాలే ధ్యేయంగా ఉన్నత శిక్షణలో నిమగ్నమైన విద్యాశాఖ

గరివిడి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

విద్యార్థులను మెరికల్లా తీర్చిదిద్దే క్రమంలో విద్యా శాఖ ముందుకు సాగుతోంది. ఉత్తమ ఫలితాలే ఆశయంగా, అత్యధిక మార్కులే సాధనగా విద్యాశాఖ ప్రణాళికలతో అడుగులు వేస్తోంది. టెన్త్ ఫలితాలు తో పాటు ఆరు నుండి 9 తరగతి విద్యార్థుల్లో కూడా పఠనా శక్తి, జ్ఞాన సంపత్తి పెంపొందించే క్రమంలో విద్యా శాఖ నిమగ్నమైంది. గతంలో కంటే భిన్నంగా విద్యాశాఖ విద్యార్థుల్లో ప్రత్యేక బోధనతో విద్యార్థుల్లో ఉత్తమ ఫలితాలు సాధించే పనిలో పురోగమిస్తుండటం ముదావహం. గరివిడి మండలంలో 13 ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న 497 మంది విద్యార్థులకు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో వంద రోజులు ప్రణాళికతో ప్రత్యేక స్టడీ అవర్స్, ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ ఉత్తమ ఫలితాలు, అత్యధిక మార్కుల సాధనకి పాటు పడుతున్నారు. అలాగే ఆరు నుండి 9 తరగతి చదువుతున్న విద్యలో వెనుకబడిన విద్యార్థులకు విద్యాశక్తి కార్యక్రమం కింద సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల మధ్య ప్రత్యేక తరగతులు తీసుకునే కార్యక్రమం నిర్వహించడం ముదావహం. ఈ ఏడాది ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ ఫలితాలు సాధన దిశగా ప్రణాళికలతో విద్యాశాఖ ముందుకు వెళ్లడం ప్రశంసనీయం. విద్యార్థుల్లో విజ్ఞాన సుమాలు విరబూయాలని ఆశిద్దాం..టెన్త్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణతతో పాటు అత్యధిక మార్కులు సాధిస్తారని అభిలషిద్దాం. విద్యాశాఖ కృషి ఫలప్రదమవ్వాలని ఆకాంక్షిద్దాం.

## ప్రకృతి సేద్యంతో దేశీ వరి రకాల సాగకు అనుకూలం

పాచిపెంట, డిసెంబర్ 8, ప్రభాతవార్త



ఎలాంటి రసాయన ఎరువులు, క్రిమిసంహారిక మందులు వాడకుండా పురాతన దేశి వరి రకాలను ప్రకృతి సేద్యపై సాగు చేయడానికి అనుకూలమని సిఆర్పి కర్రి శ్రీనివాసరావు రైతులు సూచించారు. మండలంలో పాంచాలి గ్రామంలో రెండు ఎకరాలు కవులకి తీసుకొని రసాయన ఎరువులకు అలవాటు పడడం వలన పూర్తిగా రసాయన ఎరువులు వేయకపోతే పంట పండదు అన్న అపోహతో ఉన్న రైతులకు ఈ ప్రయోగం ఒక చక్కటి పరిష్కార మార్గం అని వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు అన్నారు. సిద్ధ సన్నాలు ఢిల్లీ బాస్మతి కుజు పటాలియా వంటి పురాతన రకాలను ఎలాంటి ఎరువులు వెయ్యకుండా పురుగుమందుల పిచికారి చేయాల్సిన అవసరమే లేకుండా పండించడం జరిగిందని తెలిపారు. రైతులు భూమి రసాయనాలకు అలవాటు పడింది అనే అపోహను వీడాలని సూచించారు. మామిడి చెట్ల మధ్య ఉండే ఖాళీ స్థలంలో కూరగాయలు వేరుశనగ వంటి పంటలను పండించడం ద్వారా అదనపు ఆదాయాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు తిరుపతి నాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పిక్నిక్ సరదా ప్రాణం మీదకి తెచ్చుకుంటున్న యువత

**దళాయివలస వాటర్ ఫాల్స్లో స్నానంకు దిగి యువకుడు మృతి**

సాలూరు డిశంబర్ 8 ప్రభాతవార్త



నేటి యువత సరదాలకు వారి ప్రాణాలను పణంగా పెడుతూ తల్లిదండ్రులకు గర్భశోకం మిగిలిస్తున్నారు. సాలూరు మండలం దళాయివలస సమీపంలో ఉన్న వాటర్ ఫాల్స్ (జలపాతం) దగ్గర ఎంజాయ్ చేద్దామని రామభద్రపురం మారుతీ నగర్ కాలనీకి చెందిన యువకుడు స్నేహితులతో కలిసి పిక్నిక్ వచ్చి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. రూరల్ ఎస్.ఐ. నరసింహమూర్తి తెలియజేసిన వివరాలు ప్రకారం రాంభద్రపురం నుండి ఆటోలో గర్భాపు హరి తన స్నేహితులతో వాటర్ ఫాల్స్కు రావడం జరిగిందన్నారు. జలపాతం దగ్గర జనాలు ఎక్కువగా ఉండడంతో వాటర్ ఫాల్స్ మరింత కిందకు దిగి అక్కడ సరదాగా స్నానం చేయాలను కున్నారని తెలిపారు. కానీ హరి తనకు ఈత వచ్చుననే ధీమాతో స్నేహితులు వారించిన ఫ్లోటింగ్ ఎక్కువున్న వాటర్లో దిగగా జలపాతంలో గల్లంతై మృతి చెందాడని తెలియజేశారు. దీనిపై స్నేహితులు కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ.స్థానిక విలేకరులకు తెలిపారు.

## పాఠశాలకు టార్పాలిన్ల వితరణ

నెల్లిమర్ల, డిసెంబర్ 8, ప్రభాతవార్త



మండలంలోని పారసాం ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి తండ్రి మునకాల సన్యాసి నాయుడు పాఠశాల గ్రౌండ్లో విద్యార్థులు అందరూ కూర్చోనేందుకు రూ.5వేల విలువైన టార్పాలిన్లను వితరణ చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధాంతం త్రినాధరావు తెలియజేశారు. వితరణ చేసిన వ్యక్తిని ఆయన అభినందించారు.

## లోక్ అదాలత్ ద్వారా సత్వరమే కేసులు పరిష్కారం : సివిల్ కోర్టు జడ్జి కనకలక్ష్మీ

శృంగవరపుకోట,డిసెంబర్8,ప్రభాతవార్త



లోక్ అదాలత్ ద్వారా సత్వరమే కేసులు పరిష్కారించడం జరుగుతుందని ఎస్.కోట సివిల్ కోర్టు జడ్జి బి.కనకలక్ష్మీ తెలిపారు.సోమవారం ఎస్.కోట కోర్టు న్యాయవాదులతో ఆమె సమావేశం నిర్వహించారు. అనంతరం జడ్జి కనకలక్ష్మీ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నామని లోక్ అదాలత్ కు ఎక్కువ వ్యాజ్యాలను పంపించడం ద్వారా అధిక సంఖ్యలో రాజీ పరిష్కారం చేయుటకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయవాదులు వారి కక్షిదారులను సమన్వయం చేయడం వలన అధిక సంఖ్యలో కేసులు రాజీ ద్వారా పరిష్కారమయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. సివిల్ కేసులలో రాజీ జరగడం ద్వారా వాది చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి వాపస్ ఇవ్వడం జరుగుతుందని కక్షిదారులకు తెలియజేయడం ద్వారా అధిక సంఖ్యలో రాజీకి ప్రోత్సహించేందుకు అవకాశముంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈసమావేశంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రజకులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలి -రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్ రాము



రణస్థలం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

రజకులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సీట్లు కేటాయించి వారి అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర బీసీ కార్పోరేషన్ డైరెక్టర్ గురజాపు రాము శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో బీసీ కార్పోరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఆయా కుల సంఘాలతో నిర్వహించిన సమావేశానికి విచ్చేసిన ఆ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాము మాట్లాడుతూ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్న రజకులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సీట్లు కేటాయించి వారిని రాజకీయంగా ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రజక యువతకు ఉపాధి కల్పించే దిశగా రుణాలు మంజూరు చేయాలని కోరారు. జిల్లా అభివృద్ధి రజక కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ కార్యాలయాల్లో దోబీ పనులకై దేవాలయాల్లో ఉద్యోగాలు, కాంట్రాక్టర్లు రజకులకే కేటాయించాలని, యాభై ఏళ్ల నిండిన రజక వృత్తిదారులకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని, దేవాలయాల్లో ఆలయ కమిటీల్లో రజకులకు కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరారు. జిల్లా కేంద్రంలో రజక సామాజిక భావనాన్ని ఏర్పాటు చేయాలని అలాగే రజక వృత్తిదారులకు మోపెడ్ వాహనాలను అందించాలని, ఆదరణ3 పై ప్రభుత్వం అందిస్తున్న వృత్తి పనిముట్లు కొరకై నగదు రూపంలో ఆర్థిక సహాయం అందించాలని, రజక యువతి యువకులకు మోడ్రన్ యంత్రాలపై ధోబి శిక్షణ కల్పించాలని కోరారు. ఎంతో వెనుకబడి ఉన్నటువంటి సామాజిక వర్గమైన రజకులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సోపేటి రామారావు, ధర్మవరపు శంకర్, దమరసింగి మహలక్ష్మి, నౌపడ రామారావు, తామాడ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఎ ప్రజా గ్రీవెన్స్‌కు 35 వినతలు



సీతంపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త

ఐటిడిఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌కు 35 వినతులు వచ్చినట్లు ఇన్‌చార్జ్ ఏపీవో వెంకట గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ భూప విద్యాశాఖ అధికారి జి.రామ్మోహన్రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయ పార్వతి. ఈఈ రమాదేవి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

## యువకుడు అనుమానస్పద మృతి



కోటబొమ్మాళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

మండలం తాటిపర్తి పంచాయతీ గోపాలపురం గ్రామానికి చెందిన మన్యాల సాయి (24) నరసన్నపేట మండలం చోడవరం గ్రామ సమీపంలో వంశధార కాలువలో పడి అనుమానస్పదంగా మృతి చెందాడు. గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు మృతుడు సాయి గొర్రెల వ్యాపారం నిమిత్తం ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి చోడవరంకు చెందిన పలువురు గొర్రెల వ్యాపారుల నుంచి డబ్బులు రావాల్సి ఉండగా వసూళ్ల కోసం వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు మన్యాల అప్పన్న, సావిత్రమ్మలతో, బంధువులు, గ్రామస్థులు ఆందోళన గురయ్యారు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకొని పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చారు. వృద్దులైన తల్లిదండ్రులు గొర్రెలు కాసుకొని జీవనం సాగిస్తున్నారు. చేతికందిన కుమారుడు మృతి చెందాడని వార్త తెలుసుకొని కన్నీరు మున్నీరు అయ్యారు. మృతుడుకి తల్లిదండ్రులతో పాటు తమ్ముడు చరణ్‌లు ఉన్నాడు. అందరిలో కలిసిమెలిసి సంతోషంగా ఉండే సాయి మృతి చెందాడన్న విషయం తెలియటంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి.

## ఏపీటీఎఫ్ కంచిలి మండల స్థాయి ప్రతిభ పరీక్ష



కంచిలి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

ఏపీటీఎఫ్ 257 ఉపాధ్యాయ సంఘం కంచిలి శాఖ మండల స్థాయి ప్రతిభ పరీక్షను నిర్వహించింది. కార్యక్రమంలో 75 జట్లు పాల్గొన్నాయి. తెలుగు, ఒరియా మీడియంలలో కంచిలి మండలం ఎంపీపీ పాఠశాల సిర్తలి గ్రామంలో పరీక్షలు నిర్వహించారు. 1వ బహుమతి ఎంఎస్ పల్లి పాఠశాల, 2వ బహుమతి అంపురం, 3వ బహుమతి పురుషోత్తపురం, 4వ బహుమతి కొత్తంపురం, 5వ బహుమతి గోర్లడ్డపురం పాఠశాలలు సాధించాయి. ముఖ్యఅతిథులుగా ఎంఈవో 1 సప్పటి శివరాంప్రసాద్, ఎంఈవో 2 కుంబి బిల్లెజాలు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, ఎంటీఏస్ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దిల కామేష్‌రెడ్డి, రెడ్డి కామరాజా, రెడ్డి షణ్ముఖరావు, నయన్ కుమార్ పాండా, జెడ్పీహెచ్ఎస్ కంచిలి, హెచ్ఎం వాణిశ్య, బల్లెడ లక్ష్మణరావు, దిక్కల దామోదర్, మల్లా లక్ష్మీ నారాయణ, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్, గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయం : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, నవంబర్ 8,(ప్రభాతవార్త)

ఏసుక్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలో నిర్వహించిన ఐక్య క్రిస్మస్ వేడుకల్లో సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒకటేనని, ఇతరుల సహాయం కోవడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. యేసు సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలిపారు. శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం వంటి క్రిస్మస్ సందేశాలను అందరికీ చేరవేసేలా పనిచేయాలని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో క్రైస్తవ సంఘం పాత్ర విశేషమని, అందరి మద్దతుతో ప్రాంత అభివృద్ధి కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. క్రిస్మస్ వేడుకల కేకును కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, పట్టణ టిడిపి అధ్యక్షులు సంపదరావు మురళి, బోర గోవిందరావు, మొదలవలస రమేష్, పలువురు పాస్టర్లు స్టీవెన్, షడక్ బాబు, ఆనందపాల్, రావి విజయ్ కుమార్, రవీంద్రబాబు, మెండ శ్రీను, డేవిడ్, ప్రేమ్ కుమార్, యోసేపు, మురళి, శామ్యూల్ జాన్, నవీన్, భాస్కరరావు, రాగోలు ప్రసాద్, సొండి ప్రసాద్, రామారావు, కృష్ణ, ప్రభుదాసు, పాస్టర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం :ప్రభుత్వ విప్ బెందాళం అశోక్



కవిటి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మండలం రామయ్యపుట్టుగ తమ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అంద జేశారు.లబ్ధిదారులతో ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల పక్షాన ఎల్లప్పుడూ నిలిచి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడమే తమ ధ్యేయమని అన్నారు. ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్, శ్రీనివాస్ రౌలో, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు, బాస్‌దేవ్ రౌలో, మాదిన ప్రదీప్, భీమారావు రౌలో తదితరులు పాల్గొన్నారు.

## చీటింగ్ కేసులో వ్యక్తి అరెస్ట్

పాతపట్నం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

పాతపట్నం పోలీస్ స్టేషన్‌లో నమోదైన చీటింగ్ కేసులో టెక్కలి మండలం లింగాలవలస గ్రామానికి చెందిన యడ్ల గోపిని జె.ఎఫ్.సి.ఎం వారు ఇచ్చిన నాన్ బెయిలబుల్ వారెంట్‌పై అరెస్టు చేసినట్లు ఎస్ఐ కె.మధుసూదనరావు తెలియజేశారు. స్థానిక ప్రశాంతి నగర్‌లో నివాసం ఉంటున్న చెల్లి శ్రీనివాసరావుకు 2024 సంవత్సరంలో పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని అమ్మవారి గుడి సమీపంలో గల ఒక ఇంటి స్థలంను బాడాన వెంకటరావు, జోగి రమేష్, ఎడ్ల గోపి మరికొంతమంది కలిసి టి.శేశారావు అను వారి 220 గజాల స్థలంను అమ్మడానికి అగ్రిమెంట్ చేశారు. ఆ స్థలంను 31,50,000 రూపాయలకు అమ్ముతామని చెప్పి ఒక నకిలీ అగ్రిమెంట్ చూపించి తన వద్ద 1,50,000 రూపాయలు టోకెన్ అడ్వాన్స్‌గా తీసుకున్నారని, అనంతరం పలు దఫాలుగా మొత్తం 13,50,000 రూపాయలు తీసుకొని మోసం చేశారని 2025 ఫిబ్రవరి 25న చెల్లి శ్రీనివాసరావు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సదరు ఫిర్యాదుపై అప్పటి ఎస్ఐ బి.లావణ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, ఈ కేసులో ఎ.1 బాడాన వెంకటరావును, ఎ.2 జోగి రమేష్‌ను గతంలో అరెస్ట్ చేయగా ఎ.3గా ఉన్న ఎడ్ల గోపి అప్పటి నుండి తప్పించుకొని తిరుగుతుండగా జెఎఫ్సిఏం వారు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయగా సోమవారం యడ్ల గోపిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా ఈ నెల 15వ తేదీ వరకు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ మధుసూదనరావు మీడియాకి తెలిపారు.

## దేశ ప్రతిష్టను మంటగలిపిన కేంద్రమంత్రి

### రీల్స్‌పై ఉన్న శ్రద్ధ పరిపాలనపై లేదు -ప్రజల మనోభావాలను దెబ్బతీశారు -వైసిపి సమన్వయకర్త చింతాడ రవికుమార్

ఆముదాలవలస డిసెంబర్ 8 (ప్రభాతవార్త)



జిల్లా ప్రజలు ఎంతో నమ్మకంతో కింజరాపు కుటుంబానికి అధికారం కట్టబెడితే దేశ ప్రతిష్టను మంటగలిపే విధంగా కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు వ్యవహరించిన తీరుతో విమానయాన పాతాళానికి పడి పోయిందని వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతాడ రవికుమార్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మంత్రి తీరు ఉందని దీంతో జిల్లా ప్రతిష్టతో పాటు ప్రపంచ దేశాల ముందు భారత ఖ్యాతి కూడా దిగజారిందని విమర్శించారు. డిజిసిఐ నిబంధనలతో ఎఫ్డిటిఎల్ రూల్స్‌ను నవంబరు ఒకటి నుంచి పైలెట్ల రెస్ట్ విధానం అమలు జరుగుతుందని తెలిసికూడా ఇండిగో యాజమాన్యంతో సమీక్షించకపోవడం చూస్తుంటే ఆ శాఖ పట్ల కనీస అవగాహన లేదని తెలుస్తుందన్నారు. విమానామంత్రి రీల్స్‌పై ఉన్న శ్రద్ధ శాఖపై లేదని విమర్శించారు. ఇండిగో సంక్షోభంతో ప్రధానమంత్రి హైలెవెల్ మీటింగుకి సంబంధిత శాఖ మంత్రిని పిలవకుండా సమీక్షించడం వారిని తెలుగుదేశం పార్టీని అగౌరవపరిచినట్లు కాదా అని ప్రశ్నించారు. ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా, జిల్లా ప్రజలు కింజరాపు కుటుంబంపై పెట్టుకున్న ఆశలను నీరుగాచేరని ఆక్షేపించారు. ఇన్నేళ్ల పాటు పదవులు కల్పించినప్పటికీ జిల్లాకు ఒక్క ప్రాజెక్ట్ కూడా తెచ్చు కోలేని ఘనత ఆ కుటుంబానికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్జ సరుబుజ్జిలి మండల నాయకులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వంలో క్రీడలకు ప్రోత్సాహం



ఇచ్ఛాపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం ఇస్తుందని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. స్థానిక సురంగి రాజా మైదానంలో 76వ నియోజకవర్గస్థాయి అంతర పాఠశాలల గ్రిగ్స్ పోటీలు నిర్వ హిం చారు. ఈ పోటీలను జ్యోతి వెలిగించి ప్రారం భించారు. సురంగిరాజా మైదానం అభివృద్ధికి 2కోట్ల రూపాయల నిధులు గతంలో మంజూరు చేసిందని పనులు పునఃప్రారంభించేలా చర్యలు తీసు కుంటామని అన్నారు. నియోజకవర్గస్థాయిలో 750 మంది పోటీలో పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీ బాల్, బాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండ శంకర్‌రెడ్డి, డిప్యూటీ డీఈఓ విలియమ్స్, తహశీల్దార్ వెంకటరావు, ఎంపీడీఓ ప్రభాకరరావు,ఎంఈఓలు అప్పారావు, విశ్వనాధం, ఏఎంసి చైర్మన్ మణిప్రకాష్, పీఏసీఎస్ అధ్యక్షులు పెదిని బాబ్జీ, పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు పత్రి తవిటయ్య, ఆశి లీలారాణి, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

## కంచిలి విద్యుత్ ప్రమాద బాధితులను ఆదుకోండి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

కంచిలి చిల్లపుట్టుగలో మేలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు చనిపోయిన విషయం తెల్సిందే. ఆ కుటుం బాలను ఆదుకోవాలని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ నియోజక వర్గ రాష్ట్ర కార్యదర్శి సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు విశాఖపట్నం విద్యుత్ కార్యాలయంలో ఆపరేషన్స్ డైరెక్టర్ పి.సూర్యప్రకాష్‌కు వినతిపత్రం అంద జేశారు. ఇప్పటికే మూడుసార్లు దృష్టికి తీసుకు వచ్చినట్లు చెప్పారు.

## చెత్తకుప్పలా మారిన కోపరేటివ్ సొసైటీ పరికరాలు..!



కొత్తూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త :

కొత్తూరు కోపరేటివ్ సొసైటీలోని యాజమాన్యం నిర్లక్ష్యం కార ణంగా సభ్యుల సంక్షేమం కోసం సొసైటీ నిధులతో కొనుగోలు చేసిన ఆస్తులు చెత్తకుప్పలా మారిపోయాయి. గ్రామ రైతులు, సభ్యులకు ఎంతో ఉప యోగకరంగా ఉండాల్సిన ట్రాక్టర్, కొన్ని వ్యవసాయ



పరికరాలు సంవత్సరాలుగా సంరక్షణ లేక పూర్తిగా పాడై పోయే స్థితికి చేరాయి. నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉన్న స్థలం సొసైటీ కార్యాలయం సమీపంలో ఉన్న ప్రాంగణాన్ని పరిశీలిం చినప్పుడు, అక్కడ కన్పించిన దృశ్యం నిర్వహణలో ఉన్న దారుణ నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది. సొసైటీ నిధులతో కొన్న ట్రాక్టర్ అనేక సంవత్సరాలుగా వినియోగం లేకపోవడంతో తుప్పు పట్టి, చెత్త మధ్య వదిలేయబడి ఉంది. దానిపై కనీస రక్షణ చర్యలు కూడా చేపట్టలేదు. తుప్పుపట్టిన నాగలి, ఇతర వ్యవ సాయ పనిముట్లు బహిరంగ ప్రదేశంలో ఉంచ డంతో వాతావరణ ప్రభావానికి గురై, తుప్పుపట్టి పూర్తిగా పనికిరాని స్థితికి చేరాయి. సభ్యుల నిధులతో కొన్న ఆస్తులను పునరుద్ధరించి రైతులకు అందు బాటులో ఉంచాల్సిన బాధ్యతను యాజమాన్యం విస్మరించడం సభ్యులు తీవ్రంగా ఆగ్రహిస్తున్నారు. సొసైటీ ఆస్తులు ఇలా నిర్లక్ష్యంతో వృథా కావడం దురదృష్టకరం. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని సంఘ నిర్వహణను పునఃపరిశీలించి, పరికరాలను రిపేర్ చేసి రైతుల వినియోగానికి అందించాలి అని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. సొసైటీ ఆస్తుల పరిరక్షణపై అధికారులు ఎప్పుడు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకుంటారన్న ప్రశ్న ఇప్పుడు కొత్తూరులో చర్చనీయాంశంగా మారింది.

## బోరు మోటారుకు మరమ్మతు పనులు



సంతబొమ్మాళి, డిసెంబర్8, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మేజర్ పంచాయతీ లక్ష్మీపురం, తెలుగుపెంట గ్రామాలకు తాగు నీరందించే బోర్ల పాడవ్వంతో పై రెండు గ్రామాలకు తాగు నీరు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ విషయం స్థానిక సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టిలో పెట్టగా సోమవారం సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు దగ్గరుండి మరమ్మతు పనులు చేయించి తాగు నీరు పునరుద్దరణ చేయించారు. అలాగే అంట్లవరం బోర్లు మరమ్మతు చేసి నీటి సమస్యను తొలగించారు.

## విద్యా వైజ్ఞానిక యాత్రకు వెళ్లిన విద్యార్థులు



జలుమూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని జలుమూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులను విద్యా వైజ్ఞానిక యాత్రకు తీసుకు వెళ్లినట్లు పాఠశాల ఉపాధ్యాయులు మెండ రామారావు పేర్కొన్నారు. విద్యార్థులను తమ సొంత నిధులతో ఆంధ్ర, ఒరిస్సాలలో గల ప్రసిద్ధి చెందిన కొన్ని ప్రాంతాలైన పాతపట్నం, పర్లాకిమిడి గండహర్తి తదితర ప్రాంతాలకు తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందాలి : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, డిసెంబర్ 8 ప్రభాతవార్త



అర్జీదారులు అధికారులు ఇచ్చే సమాధానంపై సంతృప్తి చెందేలా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలకు సంబంధించి వివిధ శాఖల 169 అర్జీలు స్వీకరించారు. అర్జీల స్వీకరణలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, ఇన్‌చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, పలాస ఎయిర్ పోర్ట్ ప్రత్యేక అధికారి ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ:

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం నేరం. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది. అందువల్ల, నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తాను. నా కుటుంబం, నా పరిసరాలు, నా గ్రామం, సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూస్తాను. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ, ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తాను. బాలల విద్య, భద్రత కోసం నా గళాన్ని వినిపిస్తాను, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇస్తాననే ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోస్టర్ ఆవిష్కరించారు.

## పెన్షన్ అందక అర్ధాకలితో జీవనం సాగిస్తున్న త్రినాథ్



సీతంపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త

పెన్షన్ అందక అర్ధాకలితో జీవనాన్ని కొనసాగిస్తున్నాడు త్రినాథ్ రావు. సీతంపేట మండలం పొల్ల పంచాయితీ పరిధిలో ఉన్న గడిగుజ్జి గ్రామానికి చెందిన ఊయక త్రినాధరావుకు భార్య ఊయక అప్పమ్మతో కలిసి జీవనం సాగించేవాడు. అనారోగ్యంతో భార్య మృతి చెందింది. భార్యకు పెన్షన్ గతంలో అందేది. అయితే అనారోగ్యంతో భార్య చనిపోవడంతో ఆ పెన్షన్ నిలిచిపోయింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక పెన్షన్ మంజూరు కాక త్రినాధరావు గ్రామం విడిచి సిరికొండ గ్రామానికి సమీపంలో గడిచిన ఐదేళ్లుగా ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు. ప్రతిరోజు సిరికొండ నుంచి పాలకొండ సీతంపేట వైపు రోజుకు 20 కిలోమీటర్లు నడుచుకుంటూ ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు ఏరుకొని వాటి మీద వచ్చిన డబ్బులతో ఒక పూట కడుపు నింపుకొని ఒక పూట ఆకలితో జీవనం సాగిస్తున్నాడు. కనీసం వృద్ధ్యాప్య పెన్షన్ మంజూరైనా కొంతవరకు ఆర్థిక ఇబ్బందుల నుండి ఉపసమనం కలిగి ఉండేదని త్రినాథ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వృద్యాప పెన్షన్ మంజూరు చేయాలని కోరుతున్నాడు.

## సచివాలయ ఉద్యోగుల తీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి

సీతంపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త



గొట్టమంగళాపురం గ్రామంలో అన్నదాత సుఖీభవ పథకంలో బ్యాంకు ఖాతాలో డబ్బులు పడని రైతుల పేర్లు అడిగిన ఎమ్మెల్యే జయకృష్ణకు సమాధానం చెప్పలేని సచివాలయ సిబ్బంది. కనీసం డేటా లేకుండా ఏం చేస్తున్నారంటూ ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. సోమవారం గొట్ట మంగళాపురం గ్రామంలో పర్యటించారు. సచివాలయ గతవారం పార్టీ కార్యాలయం వద్ద జరిపిన జనవాణి కార్యక్రమంలో ఆ గ్రామం నుండి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నిధులు తమ ఖాతాలో జమ కాలేదని పిర్యాదులు అందిన నేపథ్యంలో ఆయన ముందస్తు సమాచారంతో సచివాలయాన్ని సందర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ పరిధిలో ఉండి కూడా అన్నదాత సుఖీభవ రాని వారు ఎంతమంది వారి వివరాలు ఇస్తే వారికి న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే జయకృష్ణ కోరగా ప్రస్తుతం ఆ డేటా మా దగ్గర లేదని సిబ్బంది బదులు ఇచ్చారు. దీనిపై ఎమ్మెల్యే జయకృష్ణ మండిపడ్డారు. ఎమ్మెల్యే మీ గ్రామానికి వస్తున్నాడని తెలిసి కూడా ఇంత అజాగ్రత్త ఏమిటని ప్రశ్నించారు. మీ లాంటి కొందరి వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దని ఇది ప్రజల ప్రభుత్వం అని సచివాలయసిబ్బందిని మందలించారు.

# శ్రీకాకుళం వార్త



## క్రీడలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు

### 69వ అంతర పాఠశాల గ్రిగ్స్ క్రీడాపోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే 'కూన'



ఆమదాలవలస, డిసెంబర్ 8, (ప్రభాతవార్త)

క్రీడలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని రాష్ట్ర పీయూసీ చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 69వ అంతర పాఠశాలల బాల, బాలికల గ్రిగ్స్ క్రీడా పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్యవంతమైన జీవనశైలి, సమగ్రమైన వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన వందలాది మంది బాల, బాలికలు పాల్గొంటుండగా, నిర్వాహకులు క్రీడల విజయవంతమైన నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

మండలంలోని సీధి, తీమర, తామర, పాసిగంగుపేట గ్రామాల్లో సోమవారం వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ అమలులో జాప్యం చేస్తూ పేదల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘం ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను తక్షణమే నెరవేర్చాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను తక్షణమే పరిష్కరించాలని కోటబొమ్మాళి సహకార సంఘ సీ.ఈ.వో మెండ సత్యం, సంతబొమ్మాళి సహకార సంఘం సీ.ఈ.వో ఇచ్ఛాపురం మాధురి ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి 11 డిమాండ్లు చేశారు. అవి జీవో నెంబర్ 36ను వెంటనే అమలు పరిచి, 2019-24 తాలూకా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ చేసి, అప్పటి మధ్యంతర భృతిని ఇవ్వాలని, ఉద్యోగులకు చెల్లించే గ్రాడ్యుటి సీలింగ్ విధించి రెండు లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారని, గ్రాడ్యుటి చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం గ్రాడ్యుటి చెల్లించాలని, సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేసే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలుగా అమలు పరచాలని, ఉద్యోగులకు ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించి, ఉద్యోగ సర్వీసులో మరణిస్తే ఆ కుటుంబం ఆధారం లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి, ఆ కుటుంబాలకు భరోసా కల్పించాలని, అనేక సంఘాలలో ఉద్యోగుల జీతాలను జ్యూట్ నందు ఉంచడం జరిగిందని, ఉద్యోగులకు జ్యూట్ పద్దులను రద్దు చేయాలని, ఏ.పీ.సి.ఎస్ ద్వారా కాకుండా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ద్వారా రైతులకు రుణాలు డైరెక్ట్‌గా ఇస్తున్నారని, దీనివలన రైతులకు సరైన సమయంలో అప్పు దొరక్క పోవడమే కాకుండా, ఆ ఏరియా పి.ఎ.సి.ఎస్ నిర్వీర్యం అయిపోతుందని, ఈ విధానాన్ని మార్పు చేసి అన్ని సేవలు సహకార సంఘాల ద్వారా రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రైతులకు ప్రతి సంవత్సరం వారు చెల్లించిన షేరు ధనంపై డివిడెంట్ లేదా కనీసం ఆరు శాతం వడ్డీ చెల్లించాలని, వెంటనే దీనిపై చర్య తీసుకొని 2011వ సంవత్సరం నుండి చెల్లించవలసిన డివిడెంట్ లేదా వడ్డీ చెల్లించి రైతులకు న్యాయం చేయాలన్నారు. అలాగే సహకార సంఘ సిబ్బంది బదిలీలకు మేము వ్యతిరేకం కాదు అని, ఈ బదిలీలు జరగాలంటే డి.ఎల్.ఎస్.ఎఫ్‌ను ఆప్కబ్ డి.సి.సి.బిలు పి.ఎ.సి.ఎస్ ద్వారా ఏర్పాటు చేసి, మూడు సంవత్సరాల నిబంధన కాకుండా, నిరవధికంగా కొనసాగించి బదిలీ చేయాలన్నారు. అలాగే 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేసి, వారికి కూడా హెచ్.ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. అలాగే కెపాసిటీ టు పే నిబంధనలకు సంబంధం లేకుండా ఉద్యోగుల జీతభత్యాలను ద్వారా నిరవధికంగా చెల్లించాలి అన్నారు. అలాగే ప్రస్తుతం పని చేస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ లేదా క్లర్కులను కంప్యూటర్ ఆపరేటర్ సీనియారిటీ ప్రాతిపదికన జిల్లాలో ఖాళీగా ఉన్న సీ.ఈ.వో పదవులకు వీరికి భర్తీ చేయాలన్నారు. అలాగే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్‌లను మాత్రమే డీ.ఎల్.ఈ.సి ద్వారా రిక్రూట్మెంట్ జరగాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఎన్‌సిసి స్టాఫ్‌తో సమీక్ష సమావేశం



పాతపట్నం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

పాతపట్నం మండల కంప్యూటర్ సెంటర్ (ఎన్ఆర్ఈజిఎస్)లో పాతపట్నం మరియు మెళియాపుట్టి మండలాల ఎన్‌సీసీ స్టాఫ్‌తో సోమవారం డ్వామా పీడీ బి.లవరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. లేబర్ రిపోర్ట్, హార్టికల్చర్, పలు అంశాలపై సమీక్ష చేశారు. సిబ్బంది పనితీరుపై పలు సూచనలు పిడి లవరాజు చేశారు. మెళియాపుట్టి మండల ఏపిఓ తెంబూరు రవి, పాతపట్నం మండల ఏపిఓ అంగూరు సురేష్, రెండు మండలాల సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఈసి హాజరయ్యారు.

## మండల మహిళా సమాఖ్య సమావేశం



వంగర, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

వంగర మండల మహిళా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశాలో సిఐ ఎఫ్, స్త్రీ నిధి, ఉన్నతి, హెచ్డీఎఫ్, వసూళ్లు గురించి చర్చించడం జరిగింది. చిన్న సంఘాల సమావేశాలు షెడ్యూల్ ప్రకారం పెట్టాలని అలాగే గ్రామ సంఘాల సమా వేశాలు షెడ్యూల్ ప్రకారం జరిపించాలని దానిలో భాగంగా చిన్న సంఘాల పుస్తకాలు గ్రామ సంఘాల పుస్తకాలు ఎప్పటికప్పుడు రాసుకోవాలని చర్చించడం జరిగింది. చిన్న సంఘాల నుంచి పొదుపులో గ్రామ సంఘానికి అలాగే వాటా దనము సభ్యత రుసుము ప్రతి సంవత్సరము చెల్లించాలని చర్చిం చుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ సీ ఎన్ ఎఫ్ వారు కన్వర్జెన్సీలో భాగంగా 11 గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం నిమిత్తము మహిళా సంఘాలకు అవగాహన తెలిపియున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం టార్గెట్ స్త్రీనిధి 7.50 లక్షలు ఇంతవరకు 1. 90 లక్షలు ఇవ్వడం జరిగింది రికవరీ స్పీడ్ చేసి మిగతా టార్గెట్ అమోంట్ అప్పుల రూపంలో ఇ వ్వాలని చెప్పడం జరిగింది. 75 లక్షలు లోన్స్ చెయ్యడం జరిగింది ఈ సమావేశంలో ఈ సి మెంబర్లు వీఓఏలు సీసీలు ఏపిఎం పాల్గొనడం జరిగింది.

## ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలి : జిల్లా ఎస్పీకె.వి మహేశ్వర రెడ్డి

### పోలీసు ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమానికి 62 వినతులు



శ్రీకాకుళం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

ప్రజా పిర్యాదులు స్వీకరణ, పరిష్కారం కార్యక్రమంలో (పబ్లిక్ గ్రీవెన్స్)లో స్వీకరించే ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలి అని, నిరక్ష్యం వహించకుండా, త్వరితగతిన ఆయా ఫిర్యాదులపై విచారణ జరిపి అర్జీదారులు సంతృప్తి పొందేలా పూర్తి స్థాయిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరి ష్కార వేదికలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి 62 మంది ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరి స్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ కాల్ (జూమ్ కాన్ఫరెన్స్) ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిరక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచిం చారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పీ అధికారులు ఆదేశించారు. మొత్తం 62 స్వీకరించగా కుటుంబ సమస్యలు, తగాదాలు, మోసపూరితమైనవి,ఆస్తి తగాదాలు,సివిల్, ఇతరత్రా

9-12P8exfHMNWJQE.qxd:9-12P8exfHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1



# విశ్వవిద్యా కేంద్రంగా తెలంగాణ



## 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధనలో విద్య, వైద్య రంగాలే వెన్నెముక

### విద్యారంగ అభివృద్ధిపై గ్లోబల్ సమ్మిట్ ప్యానెల్ డిస్కషన్‌లో మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ప్రపంచ విద్యా కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌లో నాలెడ్జ్ షేరింగ్, స్కిల్ ట్రైనింగ్‌కే అధిక ప్రాధాన్యం ఉంటుంది తప్పితే, కేవలం లాభార్జన ధ్యేయంగా ఉండే విద్యా వ్యవస్థ ఉండబోదని మంత్రి స్పష్టం చేశారు. సోమవారం ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ -2047ఖి విజన్‌లో భాగంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడంలో వైద్య, విద్యారంగాలే వెన్నముకగా నిలుస్తాయన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా ..తెలంగాణ యాజ్ ఏ గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్.. అనే అంశంపై జరిగిన చర్చా వేదికలో మంత్రి దామోదర రాజనర్సింహ ప్రసంగించారు. బాలికా విద్యకు పెద్దపీట వేస్తూ, బాలికా విద్య ప్రాముఖ్యతపై మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "పేద, మధ్య తరగతి కుటుంబాల నుంచి వచ్చే అమ్మాయిలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నర్సింగ్ వంటి వృత్తి విద్యా కోర్సులు ఎంతో దోహదపడతాయని.. వారి కలలను సాకారం చేసేందుకే తెలంగాణ ప్రభుత్వం గతేడాది కొత్తగా 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభించిందన్నారు. కేవలం డిగ్రీలు ఇవ్వడమే కాదని, అంతర్జాతీయ స్థాయిలో వారికి ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని.. ఇందుకోసం నర్సింగ్ విద్యార్థులకు జర్మన్, జపనీస్, ఇంగ్లిష్ భాషల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. తద్వారా తెలగాణ ఆడబిడ్డలు విదేశాల్లోనూ రాణించేలా తీర్చిదిద్దుతున్నామని మంత్రి స్పష్టం చేశారు.

నైపుణ్యంతో కూడిన విద్యే అసలైన ఆస్తి అని, సామాన్యుడి ఆశయ సాధనకు విద్యే ప్రధాన ఆయుధమన్నారు. ప్రస్తు త ప్రపంచంలో కేవలం పుస్తక జ్ఞానం ఉంటే సరిపోదని, నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ మిళి తమైన విద్య అవసరమని తెలిపారు. అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 47 విశ్వవిద్యాలయాలు, 1,951 ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయన్నారు. దేశంలోనే అత్యధిక కళాశాల సాంద్రత కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. గ్రాస్ ఎన్‌రోల్ మెంట్ రేషియోలో తెలంగాణ దేశంలోని టాప్5లో నిలిచిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంస్కరణ లను మంత్రి వివరిస్తూ.. సామాజిక అసమా నతలను తొలగించి, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ (వైఐఆర్ఎస్)ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పామన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆస్ట్రియాకు చెందిన ఆల్ఫా సంస్థతో కలిసి డ్యుయల్ అప్రెంటిస్‌షిప్ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 2047 నాటికి ప్రతి పౌరుడిని నైపుణ్యవంతుడిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందని, ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలని అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు, విద్యావేత్తలకు మంత్రి పిలుపునిచ్చారు. తాను చదువుకుని రాజయకీయాల్లోకి వచ్చే సమయంలో కేశవరావు గారు విద్యాశాఖ మంత్రిగా ఉండేవారని, ఇప్పుడు ఆయనతో కలిసి విద్యా రంగానికి సంబంధించిన చర్చలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నిపుణులు ఇచ్చిన సూచనలను తప్పకుండా పరిగణలోకి తీసుకుంటామని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు.



# ఐఎఎస్ ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

### క్యాట్ ఉత్తర్వులపై స్టే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్8:** ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి తెలంగాణహైకోర్టులో చుక్కెదురైంది. ఆమెను తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై ఉన్నత న్యాయస్థానం స్టే విధిం చింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ అక్టోబ ర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీవోపీటీ) ఉత్తర్వులు జారీ చేసింది. దాన్ని ఆమె క్యాట్‌లో సవాల్ చేయగా ఆమ్ర పాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదే శాలు జారీచేసింది. ఆ ఉత్తర్వు లను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీల్ చేయగా విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి రాష్ట్ర విభజన నేపథ్యంలో తనను ఏపీ పర్యాటక క్యాడర్‌కు కేటాయిస్తూ కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. ఆమెను ఏపీ క్యాడర్‌కు పంపడంతో అక్కడ జాయిన్ అయి విధులు నిర్వహిస్తూనే క్యాట్‌ను ఆశ్రయించారు. ఆ సమయంలో ఆమ్రపాలి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమ్రపాలి పిటిషన్‌పై క్యాట్ జ్యుడిషియల్ సభ్యురాలు లతా బస్వరాజ్ పట్టే, పరిపాలనా సభ్యురాలు వరుణ్ సింధు కుల్ కౌముదిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

# కాలుష్యం తగ్గింపునకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం

### చర్చలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** కాలుష్యాన్ని తగ్గించడానికి ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచుతున్నట్టు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గ్లోబల్ తెలంగాణ రైజింగ్ సమ్మిట్-2047 లో భాగంగా మొదటిరోజైన సోమవారం రవాణా రంగంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణ కొత్త ఆశయంతో పురోగమిస్తున్నందున, తమ ప్రజా ప్రభుత్వం క్లీన్ మొబిలిటీని కేవలం పర్యావరణ లక్ష్యంగా కాకుండా, ప్రజారోగ్యం, ఆర్థిక వృద్ధి, ఇంధన భద్రతతోపాటు పట్టణ నివాసయోగ్యతకు ప్రాథమిక స్తంభంగా చూస్తుందన్నారు. 2047 నాటికి తెలంగాణ జీరో ఎమిషన్ మొబిలిటీలో దిక్సూచిగా ఎదగాలన్నారు. మా దీర్ఘకాలిక దృష్టి భారతదేశం నికరజీరో నిబద్ధతలు, తెలంగాణ రైజింగ్ విజన్ 2047తో సమానంగా ఉంటుందన్నారు.

తాము సురక్షితమైన, స్మార్ట్, డిజిటల్, పారదర్శకమైన, స్థిరత్వ లక్ష్యాలతో పూర్తిగా అనుసంధానించబడిన రవాణా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నామని.. అందులో ఆధునికీకరించబడిన మౌలిక సదుపాయాలు, అధునాతన సాంకేతికతలు, బలమైన పాలన సంస్కరణలు ఉన్నాయన్నారు. ఎలక్ట్రిక్ మొబిలిటీని వేగవంతం చేయడానికి, తెలంగాణ దేశంలో అత్యంత ఉదారమైన ఈవిలకు ప్రోత్సాహక విధానాలలో ఒకదాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జీవెం ఎంఎస్ నం. 41 (16.11.2024) కింద, మేము డిసెంబర్ 31, 2026 వరకు అన్ని ఈవిలకు రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ రుసుమును 100 శాతం మినహాయింపు మంజూరు చేశామన్నారు. ఇది ఈవి స్వీకరణలో గణనీయమైన పెరుగుదలకు దోహదపడిందన్నారు. ఈవి వ్యాప్తి 0.60శాతం (డిసెంబర్ 2023) నుండి 1.39 శాతం (నవంబర్ 2025)కి పెరిగింది... డిసెంబర్ 2023, నవంబర్ 2025 మధ్య, రూ. 806.85 కోట్ల విలువైన పన్ను రాయితీలు 1,59,304 ఈవిలకు మద్దతు ఇచ్చాయని.. ఈ సంఖ్యలు వేగంగా పెరుగుతున్న వినియోగదారుల విశ్వాసం, పరిశ్రమ ప్రతిస్పందనను సూచిస్తాయన్నారు. తేది 30.09.2024న నోటిఫై చేయబడిన వాహన స్క్రాపేజ్ పాలసీలో గ్రీన్ టాక్స్ మినహాయింపు, పెండింగ్ జరిమానాల మినహాయింపు, పాత వాహనాలను స్క్రాప్ చేసిన తర్వాత కొత్త వాహనాలను కొనుగోలు చేసినందుకు పన్ను రాయితీలు ఉన్నాయన్నారు. తెలంగాణలో 3 ఫంక్షనల్ రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీస (ఆర్‌విఎస్)లు ఉన్నాయన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, 2,000 కంటే ఎక్కువ ప్రభుత్వ వాహనాలు స్క్రాప్ చేయబడ్డాయన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో (నవంబర్ 2025 వరకు), 2,390 ప్రభుత్వ, 1,097 ప్రైవేట్ వాహనాలు స్క్రాప్ చేయబడ్డాయని మంత్రి పొన్నం తెలిపారు.

ఇది పరిశుభ్రమైన గాలి, సురక్షితమైన రోడ్లు, వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుందన్నారు. పారదర్శక, సాంకేతికతతో నడిచే పరీక్షా పర్యావరణ వ్యవస్థను నిర్మించడం కోసం తాము 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను (ఏటిఎస్) ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# సమ్మిట్‌లో వ్యవసాయ ఉద్యాన స్టాళ్లు

### ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో వ్యవసాయ ఉద్యాన స్టాల్స్‌ను వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్ తో తెలంగాణ ఖ్యాతి విశ్వవ్యాప్తంమైందన్నారు. ముఖ్యంగా తెలంగాణ పురోభివృద్ధి లో వ్యవసాయ రంగం కీలక పాత్ర ప్రతిబింబిచేలా గ్లోబల్ సమ్మిట్ లో శాఖాపరమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో చోదక శక్తిగా వ్యవసాయ రంగం మారనుందని వెల్లడించారు.



# రాష్ట్రవ్యాప్తంగా 4 లేన్ల రోడ్లు

### గ్లోబల్ సమ్మిట్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తమ ప్రభుత్వ విజన్ ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా రానున్న రోజుల్లో పూర్తిగా 4లేన్ల రోడ్లు రాబోతున్నాయని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. సోమవారం గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ మంతా గ్లోబల్ సమ్మిట్ వైపు ఆసక్తిగా చూస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులందరం యూనిటీగా పని చేస్తున్నా మన్నారు. స

2034 వరకు 1 ట్రిలియన్ ఎకాన మీగా.. 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదా రులు, ఎలివేటెడ్ కారిడార్లు, కొత్త ఎయిర్పోర్టులు, డ్రైపోర్ట్ నుండి కోస్టల్ ఏరియా కనెక్టివిటీ, సౌత్ ఇండియా స్టేట్స్ కనెక్టివిటీ కారిడార్, గ్రీన్ ఫీల్డ్ హైవేలు లాంటి ప్రణాళికతో వెళ్తున్నామన్నారు. మా విజన్ ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా రానున్న రోజుల్లో పూర్తిగా 4లేన్ల రోడ్లు రాబోతున్నాయన్నారు. మంచి రోడ్లు ఉంటే.. గ్రామీణ తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమలు వస్తాయి. యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతా యన్నారు.

రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, భారత్ ఫ్యూచర్ సిటీ నుండి అమరావతి, భారత్ ఫ్యూచర్ సిటీ నుండి బెంగళూరు, చెన్నై గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బుల్లెట్ ట్రైన్ కారిడార్లు రాబోతున్నాయని.. ఇది రాష్ట్ర అభివృద్ధిలో గేమ్ చేంజర్‌గా నిలవబో తున్నాయన్నారు.

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నంబర్ వన్ చేయడమే మా లక్ష్యమని ప్రకటించారు.

తెలం గాణలో ప్రతిపక్షం లేదని, తమ కుటుంబంలో ఒక్కొక్కరు పదివేల కోట్లు తిన్నారని కవిత ఆరోపిస్తోంది.. కేసీఆర్ కేబినెట్ మంత్రులపై కవిత చేసిన ఆరోపణలపై సమాధానం చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.

# గాంధీ, నెహ్రూ మార్గంలో రేవంత్‌రెడ్డి పాలన

## 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణ రాష్ట్రం ఎదుగుతోంది

### నోబెల్ బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి



**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాంధీ, నెహ్రూ మార్గంలో పాలనను కొనసాగిస్తున్నారని తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2047లో పాల్గొన్న నోబెల్ బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి అన్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందన్నారు. ఈ రాష్ట్రం ప్రత్యేక విజన్ దిశగా ముందుకెళ్తోందన్నారు. రాష్ట్రంలోని 20 లక్షల మంది రైతుల రుణాలు మాఫీ చేశారని, మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పించారన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తుందన్నారు. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణ రాష్ట్రం మారుతుందని కైలాస్ సత్యార్థి అన్నారు. నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని పాలసీలు తేవాలని గాంధీజీ తొలి ప్రధాని అయిన నెహ్రూకు దిశానిర్దేశం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం సంస్కృతి, కళలు, టెక్నాలజీ, పరిశ్రమల హబ్‌గా ఎదిగిందన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అసాధ్యమన్నారు. సమస్యలకు ప్రతి భారతీయుడూ ఒక పరిష్కారం చూపిస్తాడని చెప్పానని,ఐకమత్యం, శాంతియుత పరిస్థితుల తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మారిన పరిస్థితుల్లో మొత్తం ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా చూస్తామని, ప్రతి మనిషి బాగుండాలని మనం కోరుకుంటామన్నారు. ప్రపంచవ్యాప్తంగా హింస, అశాంతి పెరుగుతోందని, ప్రపంచం ఎదుర్కొనే అనేక సమస్యలకు భారత్ వద్ద పరిష్కారాలున్నాయని కైలాస్ సత్యార్థి అన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిశ్రమల హబ్‌గా తెలంగాణ మారుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వాల నినాదం కావాలని కైలాస్ సత్యార్థి అన్నారు.

#### పదేళ్లలో రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మిస్తాం: ఎరిక్

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2047లో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ డైరెక్టర్ ఎరిక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వల్ప కాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకెళ్లాల్సి ఉంటుందన్నారు. స్పష్టమైన ఆలోచనలతో తెలంగాణ సీఎం పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎరిక్ పొగిడారు. భారత్‌లో నైపుణ్యానికి, సృజనాత్మకతకు కొదవ లేదని, సాంకేతిక పరిజ్ఞానంలో ఇక్కడి యువత ముందున్నారని అన్నారు. వచ్చే పదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మిస్తామని, రాష్ట్రంలో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ భారీ పెట్టుబడులు పెట్టనుందని, రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్న ఎరిక్ గ్లోబల్ సమ్మిట్‌లో స్పష్టం చేశారు.

# రూ.25 వేల కోట్లతో గ్రీన్‌డేటా సెంటర్

### పారిశ్రామికవేత్త కరణ్ అదానీ

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** సోమవారం ఫ్యూచర్ సిటీలో ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పలువురు జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, పరిశ్రమాధిపతులు పాల్గొన్నారు. అందులో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ కుమారుడు ఏపిసెజ్ ఎండీ కరణ్ అదానీ పాలొనగన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రూ.25 వేల కోట్లతో గ్రీన్‌డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ఆయన ప్రసంగిస్తూ.. తెలంగాణలో ఇప్పటికే అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టిందని అన్నారు. గ్రీన్ డేటా సెంటర్స్, రెన్యువబుల్ ఎనర్జీలో ఇప్పటికే పెట్టుబడులు పెడుతున్నామని వెల్లడించారు. సిమెంట్ రంగంలో కూడా అదానీ గ్రూప్ పెట్టుబడులు పెడుతోందన్నారు. దేశంలోనే తొలిసారిగా యూఏవీ టెక్నాలజీ హైదరాబాద్‌లో రూపొందిస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్‌లో తయారయ్యే యూఏవీలను సైన్యానికి అందిస్తామన్నారు. ఇక్కడ తయారయ్యే యూఏవీలను ప్రపంచ మార్కెట్‌లోనూ విక్రయించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో రూ. 25వేల కోట్లతో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. లాజిస్టిక్స్‌లో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలిపేందుకు అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోందని కరణ్ అదానీ అన్నారు.

# భారీ పోలీసు పహారాలో గ్లోబల్ సమ్మిట్

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** నగర శివార్లలోని కందుకూర్‌లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఫ్యూచర్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్ సోమవారం భారీ పోలీసు పహారా మధ్య అట్ట హాసంగా మొదలయ్యింది. విదేశీ ప్రముఖులతో పాటు అంతర్జాతీయ పా రిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్న ఈ సమ్మిట్‌లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ఉండేందుకు శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు అడుగడుగునా పోలీసు పహారాను ఏర్పాటు చేశారు. డిజిపి శివధర్ రెడ్డి సహా సీనియర్ అధికా రులందరు సమ్మిట్ జరిగిన ప్రాంగణంలోనే వుండడం విశేషం. ఈ సమ్మిట్ కోసం గ్రే హౌండ్స్‌తో పాటు ఆక్టోపస్ బలగాలు రంగంలో దిగిన విషయం తెలిసిందే. సమ్మిట్ జరిగిన ప్రాంగణంలో వెయ్యికి పైగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయగా అడుగడుగునా సాయుధ పోలీసులను పహారాగా మొహరించి భద్రతను సీనియర్ అధికారులు నిరంతరం పర్యవేక్షించారు.

**శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు అడుగడుగునా పహారా**

రాష్ట్ర సర్కారు కొత్తగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలో సోమవారం మొదలైన గ్లోబల్ సమ్మిట్‌కు ఉన్నతస్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ఇంతటి స్థాయిలో సమ్మిట్ జరగడం ఇదే తొలిసారి కాగా ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రముఖులతో పాటు వివి ధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరవడం సమ్మిట్ స్థాయిని మరింత పెంచింది. ఈ అంతర్జాతీయ సమ్మిట్ కోసం పోలీసు శాఖ నెల రోజుల నుంచి భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తుండడం తెలిసిందే. పోలీసు అధికారులతో పాటు పౌర అధికారులు ఫ్యూచర్ సిటీలోనే మకాం వేసి ఏర్పాట్లను ని రంతరం పర్యవేక్షిస్తుండడం విదితమే. సమ్మిట్ విజయవంతమై లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రంలో వచ్చేలా చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు కృషి చేస్తున్న తరుణంలో పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత చేబట్టింది. బందోబస్తు ఏర్పాట్లను డిజిపి శివధర్ రెడ్డి సహా సీని యర్ అధికారులు దగ్గ రుండి పర్యవేక్షించారు. సోమవారం నాటి మొదటి రోజు సదస్సులో అనేక మంది ప్రముఖులు పాల్గొనగా వీరిలో పలువురు శ ంషాబాద్ విమా నాశ్రయంలో దిగి ఫ్యూచర్ సిటీకి రాగా మరికొందరు రోడ్డు మార్గాన వచ్చారు. సమ్మిట్‌కు వచ్చిన ప్రతినిధులు, ప్రముఖుల కోసం ర హదారి వెంట ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫ్యూచర్ సిటీ సమీపంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సమ్మిట్‌కు ఆటంకం కలిగించేందుకు కొం దరు కుట్ర పన్నుతున్నట్లు అందిన సమాచారంపై పోలీసు శాఖ అప్రమత్త మయ్యింది. సమ్మిట్ జరగనున్న ప్రాంగణమంతో పాటు రాకపోకలు సాగిన ప్రాంతాలలో పోలీసు జాగిలాలచే క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముందస్తు భద్రత కోసం ఫైర్ సర్వీస్, వాటర్ వర్క్స్ విభాగాల సిబ్బందిని అక్కడ మొహరించారు.



#### ఆకట్టుకున్న పోలీస్ స్టాల్

కాగా సమ్మిట్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు స్టాళ్లను ఏర్పాటు చేయగా ఇందులో పోలీసు శాఖ స్టాల్ అందరిని ఆకట్టుకుంది. తెలంగాణ పోలీసు శాఖ తరపున సైబర్ సెక్యూరిటీ బ్యూరో, మహిళా భద్రతా విభాగం సాధించిన విజయాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు. ఆంగ్లంలో వున్న ఈ కరపత్రాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. దీంతో పాటు పోలీసు శాఖ సాధించిన విజయాలను కూడా వివరించారు.

# తొలిరోజు 12 అంశాలపై చర్చా వేదికలు ఏర్పాటు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రెండు రోజులపాటు జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2047లో భాగంగా సోమవారం 12 అంశాలపై చర్చలు జరిగాయి. సోమవారం మధ్యాహ్నం గ్లోబల్ సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ ప్రారంభించారు. ప్రారంభోత్సవ సమావేశం ముగియగానే వివిధ అంశాలపై చర్చ లు జరిగాయి. ప్రపంచంలో వస్తున్న మార్పులు, అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. ఈ చర్చలను సమ్మిట్‌ట్ ప్రధానవేదిక వద్ద ఏర్పాటు చేసిన హాళ్లలో ప్యానెల్ డిస్కషన్లు జరిగాయి. తొలిరోజు 12 అంశాలపై చర్చా వేదికలను మంత్రుల ఆధ్వర్యంలో నిపుణులు, మేధావులతో చర్చించారు. రాష్ట్ర భవిష్యత్తు ఇంధనం, గ్రీన్‌ఎనర్జీ దిశలో ముందడుగుపై తొలిరోజు చర్చ జరిగింది. ఎలక్ట్రిక్ వాహనాలు, నాన్‌ఎమిషన్ టెక్నాలజీపై, సాంకేతికరంగంలో సెమీకండక్టర్, ఫ్రంటియర్ టెక్నాలజీపై చర్చ, విద్యారంగంలో తెలంగాణను గ్లోబల్ సెంటర్‌గా తీర్చిదిద్దే వ్యూహంపై చర్చించారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణ అభివృద్ధిపై చర్చించారు. సాంకేతికత, నైపుణ్యాలు, పెట్టుబడి భాగస్వామ్యంపై ఆస్ట్రేలియా, కొరియాతో అనే అంశంపై చర్చించారు. ఆసియా దేశాలతో రాష్ట్ర ఆర్థిక భాగస్వామ్యంపై, గిగ్ వర్కర్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఉద్యోగాల భవిష్య త్తుపై, రైతుల ఆదాయం పెంపొందించే వ్యూహాలపై, కెనడాతో భాగస్వామ్యం, పారిశ్రామికవేత్తలుగా మహిళల సాధికారత వంటి అంశాలపై చర్చించారు.

vsp - 12_vsp - 12.qxd 12/8/2025 9:50 PM Page 1






# మన్యం బిడ్డకు సత్కారం: జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్

పాడేరు,డిసెంబర్8, ప్రభాతవార్త

అంతర్జాతీయ అండర్ 19 క్రికెట్ టి20 ప్రపంచ కప్ 2025 విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మన్యం బిడ్డ పాంగి కరుణాకుమారి నీ సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ దుస్సాలువా కప్పి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి జిల్లా వంట్లమామిడి గ్రామానికి చెందిన పీవిటీజి కుటుంబంలో పుట్టి అంతర్జాతీయ స్థాయిలో రాణించి కప్పు గెలిచేందుకు కీలక పాత్ర పోషించడం నిజంగా చాలా ఆనందకరమైన విషయం అని ఈ గెలుపు అల్లూరి జిల్లాకు గర్వకారణం అని అన్నారు. పాంగీకరణకుమారి కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వానికి లేఖ పంపించామని కలెక్టర్ తెలియజేశారు. పిఎం జన్మన్ పథకం ద్వారా ఇల్లు మంజూరు చేస్తామని అలాగే ఆమె చదువుకునేందుకు కూడా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పాంగీ కరణకుమారి బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే ప్రసాద్, పాంగి కరణకుమారి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సచివాలయాలను సందర్శించిన డిప్యూటీ ఎంపీడీవో

కొయ్యూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త



జిఎస్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీఓ టి. శ్రీనివాసరావు సోమవారం మండలంలోని కొయ్యూరు, రేవళ్ళు గ్రామ సచివాలయాలను సందర్శించారు. సచివాలయాల్లో సిబ్బంది యొక్క హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్ ఇతర రిజిస్టర్లు పరిశీలించారు. సచివాలయం ఉద్యోగులు అందరూ సమయ పాలన పాటించాలని సూచించార. ఈ సర్వీసులు అన్ని ప్రజలకు సకాలంలో అందించాలని, ఇటువంటి అలసత్వం ప్రదర్శించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామసచివాలయ సర్వేలను పూర్తి చేయండి: ఎంపిడిఓ

రాజవొమ్మంగి, డిసెంబరు 8, ప్రభాతవార్త



గ్రామ సచివాలయ పరిధిలో అన్ని సర్వేలను పూర్తి చేయాలని పంచాయితీ కార్యదర్శులకు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని పంచాయితీల కార్యదర్శులతో సమావేశం జరిగింది. సచివాలయం అసంపూర్తి భవనాలు పూర్తి అయ్యేలా కాంట్రాక్టర్లకు తెలుపాలన్నారు. ప్రతీ నెలా పింఛన్ల సొమ్ములు పంపిణీ చేయగా మిగిలిన సొమ్ములు, సచివాలయసేవల ఈసర్వీసు సొమ్ములు కూడా ప్రభుత్వ ఖాతాలో జమ చేయాలన్నారు. ప్రతీ గ్రామంలో పారిశుధ్య పనులను చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎం. పి. డి. ఓ లోకుల యాదగిరేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు నాగేశ్వరరావు, వరప్రసాద్, రవి, గంగాదర్, చిరంజీవి, శివ, మురళి, కిషోర్, హేమశ్రీ, శిరీష, శ్రీనివాస్, సంధ్యారాణి, వెంకటేష్, మహాలక్ష్మీ, బాలురెడ్డి, శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

## దూసరపాము జంక్షన్ వద్ద వాహన తనిఖీలు

రాజవొమ్మంగి, డిసెంబరు 8, ప్రభాతవార్త



దూసరపాము జంక్షన్ వద్ద సోమవారం సాయంత్రం రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్. ఐ. మాట్లాడుతూ ప్రతీ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని అవగాహనను కల్పించారు. రికార్డులు లేని వాహనదారులకు జరిమానాలను వేశారు. వేగనియంత్రణ పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ. వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ అవసరాన్ని తెలియజేస్తూ పోలీసుల బైక్ ర్యాలీ

అరకులోయ, డిసెంబర్ 8, ప్రభాతవార్త:



ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలని, హెల్మెట్ లేకపోవడం వలన ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలను కోల్పోతున్నారని పాడేరు డి ఎస్ పి షాభాజ్ అహ్మద్ తెలిపారు. సోమవారం అరకులోయలో పాడేరు డిఎస్పి షాబాజ్ అహ్మద్ నేతత్వంలో, అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి ఆధ్వర్యంలో అరకులోయ ఎస్ ఐ గోపాలరావు, డుంబ్రిగుడ ఎస్ ఐ పాపి నాయుడు, అనంతగిరి ఎస్ ఐ శ్రీనివాసరావు లు పోలీసు సిబ్బంది, ద్విచక్ర వాహన దారులతో కలిసి హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. డి.ఎస్.పి మాట్లాడుతూ హెల్మెట్ ప్రాధాన్యత, ఆవశ్యకతను వివరించారు. ద్విచక్ర వాహనదారులు అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ను వినియోగించాలని చెప్పారు. వాహనం నడిపే వాహనదారుడు తో పాటు వెనుక వైపు కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించి ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి జరపాలని పేర్కొన్నారు. ప్రతి వాహన చోదకుడు హెల్మెట్లను తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

## చెరుకుంపాలెంలో సంచార వైద్య శిబిరం



రాజవొమ్మంగి, డిసెంబరు 8, ప్రభాతవార్త

చెరుకుంపాలెం గ్రామంలో సోమవారం ప్రభుత్వ సంచార వైద్యశిభిరం జరిగింది. పి. హెచ్. సి డా. నాగార్జున 50 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. చలి తీవ్రత పెరుగుతున్న రీత్యా ప్రతీ ఒక్కరూ చలి నుండి రక్షణకు జాగ్రత్తలను పాటించాలన్నారు. ప్రతీ ఒక్కరూ వేడి నీటిని త్రాగాలన్నారు. గర్భిణీలు ఆరోగ్య, ఆహార జాగ్రత్తలను పాటించా లన్నారు. ఈకార్యక్రమంలో డా. నాగార్జున, హెచ్. వి. నీలాద్రి లక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్ సింగిరెడ్డి పద్దరాజు, ఎం. ఎల్. హెచ్. పి. రమ్య, 104 డి. ఈ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఏ. ఎన్. ఎం కొరకూటి లక్ష్మీ, వంతు నూకరత్నం, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## అరకు స్పోర్ట్స్ స్కూల్లో శాప్ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీలు..

- మెనూ పాటించకపోవడంపై ఆగ్రహం

అరకు రూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త :

అరకులోయ స్పోర్ట్స్ స్కూల్ ను సోమవారం శాఫ్ డైరెక్టర్ కె జగదీశ్వరి, తెలుగుదేశం పార్టీ అరకలోయ నియోజకవర్గం ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ నెల 5 వ తేదీన జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో అరకు స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణ లోపాలపై తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదుపై ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ బోర్డ్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆకస్మికంగా తనిఖీలు చేసారు. ముందుగా పాఠశాలలో మెనూ ఏ విధంగా అమలవుతుందని విషయంపై విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రతి తరగతి గదికి వెళ్లి ఒక్కొక్కరు అభిప్రాయాలు తెలుసుకున్నారు అనంతరం క్రీడా ప్రాంగణంలో నేర్పుతున్న శిక్షణపై విద్యార్థులతో మాట్లాడారు. అభిప్రాయాలు తెలుసుకున్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్లో మెనూ సక్రమంగా అమలు కావడం లేదన్న విషయం ఇటీవల జరిగిన పిటిఎం మీటింగ్ లో ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీకి ఫిర్యాదు చేశారని, ఈ నేపథ్యంలో రావడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదులో వాస్తవం ఉందని మెనూ సక్రమంగా అమలు చేయలేదన్న విషయం విద్యార్థులే స్వయంగా చెబుతున్నారన్నారు. ప్రభుత్వం ఇక్కడ వారిని క్రీడాకారులు తయారు చేయాలని ప్రపంచానికి అత్యుత్తమ ఆటగాళ్లు అందించాలని ఏ ఆశయంతో అయితే పనిచేస్తుందో ఆ లక్ష్యాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్న ప్రిన్సిపల్ పై చర్యలకు సిఫార్సు చేసినట్లు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి అరకు మాజీ మండలాధ్యక్షులు శెట్టి బాబురావు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏఎస్ఐ ఆడి బుజ్జియ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

పాడేరు,డిసెంబర్8, ప్రభాతవార్త



శక్తి పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు బ్యాచ్ కి సంబంధించిన ఏఎస్ఐ ఆడి బుజ్జియ్య అనారోగ్య కారణంగా మరణించిన సందర్భంగా ఈ దినము పెద్దకర్మ ఈ సందర్భంలో అతని బ్యాచ్ మీట్స్ అందరూ కలిసి అతని కుటుంబ సభ్యులకు బ్యాచ్ తరపున లక్ష రూపాయలు చెక్కును వారికి చిరు కానుకగా అందజేసారు. ఈ సందర్బంగా అసోసియేషన్ సభ్యులు అందరూ ఈ దినము హాజరై అతని ఆత్మ కు శాంతిని చేకూర్చాలని నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులకు ఎటువంటి సహాయ సహకారములు అవసరమైన వారందరికీ వెన్నుదన్ను అందించడానికి సిద్ధంగా ఉన్నారని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్యాచ్ మేట్స్ ప్రెసిడెంట్ అనిల్, కోశాధికారి వెంకటేశ్వర రావు, జాయింట్ సెక్రెటరీ పూర్ణచంద్రరావు, సభ్యులు కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, రామారావు, అచ్చయ్య గంగాధర్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, తాతయ్యలు, సభ్యులు హాజరయ్యారు.

## హిందూ స్మశాన వాటికకు మెరుగైన వసతులు

రంపచోడవరం డిసెంబర్ 8 ప్రభాతవార్త



రంపచోడవరం లో ఉన్న హిందూ స్మశాన వాటికలో కనీస వసతులు లేక దహన సంస్క రణ కార్యక్రమాలకి ఇబ్బందులు పడుతున్న గ్రామస్తుల కోరిక మేరకు రంపచోడవరం గ్రామపంచాయతీ నిధులతో రూ.7లక్షల 40 వేల రూపాయలతో స్మశాన వాటికలో మెరుగైన వసతులు నిర్మించడానికి సోమవారం రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో అలానే ఎండాకాలం లో దహన సంస్కరణ కార్యక్రమాలకు చాలా ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు తెలియజేయడంతో గ్రామపంచాయతీ నిధులతో స్మశాన వాటికకు పెరుగుదలైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉలవల ల, వార్డు మెంబర్లు వాసు, ఆనంద్, వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీరామ్ కుమార్ పండు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అరకు ఏరియా ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం

అరకులోయ, డిసెంబర్ 8, ప్రభాతవార్త



అరకలోయ ఏరియా ఆసుపత్రి ని సోమవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం సందర్శించారు. ఆసుపత్రి సందర్శన లో భాగంగా ముందుగా ఆసుపత్రి లోని వార్డ్ లలో ఉన్న రోగులలతో మాట్లాడారు. అలాగే శాస్త్ర చికిత్స థియేటర్ మరియు చిన్నపిల్లల వార్డులను తనిఖీ చేశారు . ఈ సందర్బంగా ఎస్టి కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం మాట్లాడుతూ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని , సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందు ఆసుపత్రి సందర్శనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం కు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాము ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో చినలబుడు మాజీ సర్పంచ్ వంతలా పూర్ణ, మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్, తెలుగు యువత అసెంబ్లీ దణ్ణయి రమేష్, పంచాయతీ ప్రధానకార్యదర్శి కామేష్, డుంబ్రిగుడ యువ నాయకుడు సునీల్, మాడగడ అధ్యక్షులు సుబ్బారావు బీజేవైఎం దేవా, బస్కి మాజీ ఎంపీటీసీ మాణిక్యం టీడీపీ ఆనంద్ బీమన్నా మాజీ ఎంపీటీసీ అప్పలరాజు, పెదలబుడు ఉపాధ్యక్షులు మోస్య దాసు, అరకు క్లస్టర్ ఇంచార్జి కిల్లో మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలి

పాడేరు,డిసెంబర్8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామ రాజు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కి సిపిఎస్ రద్దు కోరుతూ సిపిఎస్ పాత పెన్షన్ సాధన ప్రతినిధులు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడాదిన్నర పూర్తి అవుతున్నా సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేరలేదు సరికదా ఆ ఊసే లేదన్నారు. అధికారం లోకి వచ్చిన ఏడాది లో పరిష్కారం చూపిస్తామని ఇచ్చిన ఒట్టి మాటలేనా? తక్షణమే సి పి ఎస్ రద్దు చేయాలనీ, గత ప్రభుత్వం పెట్టిన టప్పుడు కేసులు ఎత్తివేయాలని, డి ఎ బకాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ 8 జిల్లాల కలెక్టర్లకు విజ్ఞప్తి వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమం లో రాష్ట్ర సహాధ్యక్షులు చీర్ల కిరణ్, వైస్ ప్రెసిడెంట్ ఉమా మహేష్, అల్లూరి జిల్లా అధ్యక్షులు ఏం.ఈశ్వర రావు, రాష్ట్ర కౌన్సిలర్ కె.రమేష్,అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ మోహన్, కిశోర్ తిరుపతి ,జిల్లా ఆర్థిక కార్యదర్శి బత్తులు చలపతి పాల్గొన్నారు.

## ఐటిడిఎ పిఒ శుభం నాక్వాల్‌కు వడ్డిగూడెం నిర్వాసితుల కృతజ్ఞతలు

వి.ఆర్.పురం,డిసెంబర్ 8, ప్రభాతవార్త



పోలవరం ప్రాజక్ట్ 41.15 కాంటూరు పరిధిలోని వి.ఆర్.పురం మండలం, వడ్డిగూడెం గ్రామస్తులు, తాము కోరుకున్న చోట పునరావాసం కల్పించినందుకు గాను, సోమవారం చింతూరు ఐటిడిఎ పిఒ శుభం.నాక్వాల్‌కు దృశ్యాలువాతో సన్మా నించి కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సంభందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలవరం ప్రాజక్ట్ ముంపు గ్రామమైన వడ్డిగూడెం గ్రామంలో వడ్డి తెగకు చెందిన 700 కుటుంబాల వారు ఉన్నారు. వీరిలో 700 మందికి గాను, 500 పై చిలుకు మంది ప్రజలు, తమకు తూర్పు గోదావరి జిల్లా, గోకవరం మండలం, కొత్తపల్లి గ్రామం వద్ద పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. పిఒ ను సన్మానించి వారిలో వడ్డిగూడెం గ్రామస్తులు కాపారపు.నాగు, పొద్దుల.శంకర్ రావు, శివగిరి.కామేశ్వరరావు, ముత్యాల.గౌతం, బ్యాగుల.అంజన్ రావు, బ్యాగుల. ప్రమీళ ఉన్నారు.

## కరాటే పోటీల్లో విజేతలకు హెచ్ఎం సంధ్య అభినందనలు

కొయ్యూరు,డిసెంబర్8, ప్రభాతవార్త



మేడమ్ రాణి రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మండలం లోని పెద మాకవరం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందినట్టు పాఠశాల హెచ్ఎం సుమర్ల సంధ్య తెలిపారు. ఈ నెల 6,7 తేదీల్లో అనపర్తిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనిన మండలంలోని పెద మాకవరం ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినులు సోమెల కీర్తి, లోచల రాజ్యలక్ష్మి కరాటేలో ప్రథమ, ద్వితీయ స్థానంలో గెలుపొందినట్టు హెచ్ ఎం సంధ్య తెలిపారు. తృతీయ స్థానంలో దేవరాజు దుర్గా, నాగ లక్ష్మీ లు(9.వ తరగతి) విజయం సాధించినట్టు తెలియజేసారు. వీరంతా నేషనల్ స్థాయి కారెట్ పోటీల్లో ఆడేందుకు ఎంపికైనట్లు హెచ్ ఎం తెలిపారు.

## హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ జిల్లా నూతన కార్యవర్గం

హుకుంపేట, డిసెంబర్ 8,ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా హ్యూమన్ రైట్స్ మరియు యాంటీ కరప్షన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింద ని రాష్ట్ర అధ్యక్షులు తర్మంగి మత్య రాజు తెలిపారు. గుంటూరు లో బయ్యరునేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఏ ఎస్ ఆర్ నూతన కార్యవర్గ ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుగా కె గణపతి ఎన్నిక కాగా వి. ఈశ్వరరావు జనరల్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. అలాగే అరకు నియోజకవర్గం అధ్యక్షులుగా కీముడు గణేశ్వరరావు ఎన్నిక కాగా ఆరుకు నియోజకవర్గ జనరల్ సెక్రెటరీగావి, వెంకటరమణ ఎన్నికయ్యారు. పాడేరు నియోజకవర్గం చైర్మెన్ గా,ఎల్.రామకృష్ణ, ముంచంగిపుట్టు మండల అధ్యక్షులుగాకె. నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కె, చంద్రబాబు,హుకుంపేట మండల అధ్యక్షులుగా టి, సురేష్,జి, మాడుగుల మండల అధ్యక్షులుగా జి, పెద్దబ్బాయి, అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కులు అంటే పుస్తకంలో వాడే మాటలు కాదని ప్రతి పేదవాడు కన్నీళ్లు లొదాగి ఉన్న న్యాయం కోసం పోరాడె తపన అని వారికోసం నిరంతరం చేయూతను అందిస్తూ వెన్నుదన్నుగా ఉండే హ్యూమన్ రైట్స్ ను ఆదరించి న్యాయం పొందాలని కోరారు. మానవ హక్కులను కాపాడుట కోసం జిల్లా ఎన్నిక నూతన కార్యవర్గ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ద్వారా ప్రజలు తమ హక్కులు కు భంగం కలిగినట్లయితే తప్పక సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇన్ రామకృష్ణ, రాష్ట్ర జనరల్ సెక్రటరీ చల్లంగి సూర్యనారాయణ, తరలు పాల్గొన్నారు.

## జి.కె వీధి విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డి.గోవింధ్ పడాల్

గూడెం కొత్తవీధి,డిసెంబర్ 8, ప్రభాతవార్త



మండలంలోని విద్యాశాఖ ఎఫ్.ఏ.సి అధికారిగా దేశగిరి గోవింద్ పడాల్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. పెదవలస జి.టి.డబ్ల్యు బాయ్స్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి మీద గూడెం కొత్త వీధి విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు.మండల విద్యాశాఖలో ఇద్దరు విద్యాశాఖ అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తుండగా రమణారావు రెగ్యులర్ విద్యాశాఖ అధికారిగా కొనసాగుతున్నారు.తగ్గి సత్యనారాయణ ఆరోగ్య కారణాల చేత సెల్ఫ్ రిజైన్ చేయగా ఆయన స్థానంలో నూతనంగా దేశగిరి గోవింద్ పడాల్ బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, విద్యాశాఖ సిబ్బంది పలువురు అభినందనలు తెలిపిన స్వాగతం పలికారు.

## వాలీబాల్ పోటీలు ప్రారంభం

డుంబ్రిగూడ: డిసెంబర్ 8:ప్రభాతవార్త



గంగమ్మ తల్లి పండుగ సందర్భంగా వాలీబాల్ టోర్నీ. శ్రీగంగమ్మ తల్లి గ్రామ దేవత పండుగ సందర్భంగా గసబ పంచాయితీ మొర్రిగూడ గ్రామంలో సోమవారం వాలీబాల్ పోటీలను ఆ పంచాయితీ సర్పంచ్ పాంగి. సునీత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ గంగమ్మ తల్లి గ్రామ దేవత పండగ పురస్కరించుకొని మొర్రిగూడ గ్రామంలో వాలీబాల్తో పాటు వివిధఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఈ పోటీలో గసబ పంచాయతీ పరిధిలోని గల క్రీడా కారులు పాల్గొని వారి యొక్క ప్రతిభను చక్కగా ప్రదర్శించడం జరిగిందని చెప్పారు. పోటీలో గెలుపొందిన వారికి మంగళవారం బహుమతు లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గసబ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పాంగి. సురేష్ కుమార్, వార్డ్ మెంబర్స్ పాంగి. సత్యనారాయణ, రాజ్ కుమార్, ఆనందరావు, పీసా అధ్యక్ష, కార్యదర్శులు బాస్కరరావు, రామేజీ రావు, శివ, సోమేశ్, కొత్తు, క్రిష్ణ మూర్తి, మొర్రిగూడ పాఠశాల చైర్మన్ రంజీత్ కుమార్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెటర్ పాంగి కరుణ కుమారిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ

పాడేరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త



మహిళ అంధుల టి20 క్రికెట్ కప్ సాధించడంలో కీలక భూమిక పోషించిన క్రికెటర్ పాంగి కరుణ కుమారిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, పాడేరు మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సోమవారం ఆ పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు, ఆమె తల్లిదండ్రులకు శుభాభినందనలు తెలిపారు. కరుణ కుమారిని సన్మానించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ చిన్నవయసులో ప్రపంచ స్థాయి విజయం సాధించడం నిజంగా అభినందనీయమని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. కరుణ కుమారి సాధించిన విజయం ఒక ఆదివాసీలు మాత్రమే కాకుండా భారతీయులందరికీ గర్వకారణం అన్నారు. అది అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వంట్లమామిడి కావడం, అది కూడా మన ఆదివాసి బిడ్డ కావడం మరింత సంతోషదాయకమన్నారు. అతి సామాన్య ఆదివాసి కుటుంబంలో పుట్టి పెరిగిన కరుణకుమారి ఈ స్థాయి విజయం సాధించడం నిజంగా ఓ గొప్ప విషయంగా అభివర్ణించారు. ఇంత గొప్పటి ఆణిముత్యానికి జన్మనిచ్చిన కరుణ కుమారి తల్లిదండ్రులు సంధ్య, రాంబాబులకు ఈ సందర్భంగా ఆమె శుభాభినందనలు తెలిపారు. తనకు కోచింగ్ ఇచ్చిన అజయ్ కుమార్ రెడ్డి ని కృతజ్ఞతలు తెలిపారు. కరుణ కుమారి కుటుంబ పరిస్థితిని వారి కుటుంబా నేపథ్యాన్ని త్వరలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి తెలియజేసి ఆయన ఆశీర్వాదాలు పొందేలా చూస్తామని ఆమె చెప్పారు. కరుణ కుమార్ కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందనిభాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్లో గిరి విద్యార్థినికి రజతం

డుంబ్రిగుడ: డిసెంబర్ 8: ప్రభాతవార్త



58కేజీల విభాగం వెయిట్ లిఫ్టింగ్లో గొల్లోరి.లెనిన్ ప్రియ అనే గిరి విద్యార్థిని రజతం సాధించింది. పోతంగి పంచాయతీ బోడిగుడ గ్రామానికి చెందిన విద్యార్థిని కడప జిల్లా పుట్టంపల్లిలోని డాక్టర్ వైఎస్సార్ స్పోర్ట్స్ స్కూల్లో పదో తరగతిలో విద్యనభ్యసిస్తోంది. కేరళ రాష్ట్రం త్రిసూర్లో జరిగిన అస్మిత ఖేలో ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీలో 58 కేజీల విభాగంలో రజతం సాధించింది. విద్యార్థిని తల్లికి దూరంగా వికలాంగుడి తండ్రి సంరక్షణలో చదువుకుంటూ వెయిట్ లిఫ్టింగ్లో రాణిస్తోంది. గిరి విద్యార్థిని ప్రతిభ పట్ల కుటుంబీకులు, గ్రామస్థులు మండల ప్రజలు అభినందించారు.